## అరటినార వత్తులు

సంతాన పురోగతికి, అరిష్ట ఉద్వాసనకు, విఘ్నాలు నశించడానికి, ప్రభుత్వ పరమైన పనులు అనుకూలించడానికి, నిష్కారణ శత్రుత్వాలు పోవడానికి, ఆకర్షణ కలగడానికి వీటితో దీపారాధన చేయాలి. పెళ్ళిచూపులు, చర్చలు జరుగుతున్నప్పుడు వీటితోనే దీపారాధన చేయడం మంచిది.

## ఓం నమశ్శివాయ వత్తులు

అత్యంత శుభప్రదమైన శివ పంచాక్షరీ మంత్రాన్ని జపిస్తూ ఈ వత్తులు తయారు చేస్తారు. ఈ వత్తులు సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజలలో ఈ వత్తులతో దీపారాధన చేయడం వల్ల మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయి. వంద వత్తులతో దీపారాధన చేయవచ్చును. వెయ్యి వత్తులతో, పదివేల వత్తులతో, లక్షవత్తులు, కోటి వత్తులతో కూడా దీపారాధన చేయవచ్చు. ఇందువల్ల జీవితం, కుటుంబం క్రమక్రమంగా వృద్ధిలోకి వస్తుంది.

## తెల్ల జిల్లేడు వత్తులు

శ్రీ గణపతి దేవుని అనుగ్రహం కలుగుతుంది. కోర్టు వ్యవహారాలు, వివాదాస్పద అంశాలు అనుకూలిస్తాయి. మానసిక అశాంతి, చిన్న చిన్న గొడవలు, మనస్పర్ధలు పోతాయి. పోటీ పరీక్షలలో విజయం. చేస్తున్న పనులలో కాలయాపన అంతరిస్తుంది. కార్యక్రమాలు స్తంభనలో ఉంటే ఆ స్తంభన పోతుంది. ఋణం లభిస్తుంది. ప్రభుత్వపరంగా, వ్యక్తులపరంగా రావలసిన ప్రయోజనాలు దక్కుతాయి. శత్రుపీడ, నరదృష్టి తొలగిపోతుంది.

## లక్ష్మీ తామరవత్తులు


ప్రధానంగా ధనాకర్షణ, అదృష్టప్రాప్తి, లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుంది. స్థిరాస్తులకు ముప్పు ఉండదు. ఋణంగా ఇచ్చిన ధనం తిరిగి వస్తుంది. సువర్ణలాభం, భూలాభం కలుగుతుంది. అన్ని విషయాల్లోను అదృష్టానికి దగ్గరగా, మంచికి, శుభానికి దగ్గరగా జీవితం నడుస్తుంది.

## ఓం నమోనారాయణ వత్తులు

సర్వదేవ నమస్కారం కేశవం ప్రతి గచ్ఛతి ఆకాశం నుండి జాలు వారిన వర్షపు చినుకులు సముద్రంలోనే కలుస్తాయి. ఏ దేవునికి నమస్కరించినా అది శ్రీమన్నారాయణునికే చెందుతుంది. ఓం నమోనారాయణ అని ఒక్కసారైనా జపించి స్వామికి నమస్కరించి ఓం నమోనారాయణాయ వత్తులతో దీపారాధన చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. విద్య, ఆరోగ్యం, ఉద్యోగం, వివాహం, సిరిసంపదలు ప్రాప్తిస్తాయి. ఈ విషయాన్ని అనేక శాస్త్రాలు, పురాణాలు, ఇతిహాసాలు స్పష్టంగా చెప్పాయి. ఈ వత్తులతో దీపారాధన చేసి వైష్ణవ దేవతా అనుగ్రహం పొందండి. వైష్ణవ దేవుళ్ళకు ఈ వత్తులతో దీపారాధన చేయడం చాలా మంచిది.

**శ్రీమతి ములుగు శివజ్యోతి గారి అపాయింట్‌మెంట్ గురించి సంప్రదించండి. సెల్ - 84669 32224, 84669 32225**

**www.mulugu.comలో మరియు www.youtube.com/muluguastro చూడండి.**



# 2023-2024 లో మేషరాశి ఫలితములు

| ఆదాయం - 05 | వ్యయం - 05 | రాజ - 03 | అవ - 01 |
|---|---|---|---|

**అశ్వని 1, 2, 3, 4 పాదములు, భరణి 1, 2, 3, 4 పాదములు, కృత్తిక 1వ పాదముల యందు జన్మించిన వారు "చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, ఆ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మేషరాశికి చెందినవారు.**

## 2023-2024 సంవత్సర ఫలితములు

ఈ రాశివారికి ఈ సంవత్సరం మంచి ఫలితాలు గోచరిస్తున్నాయి. లగ్న, వ్యయస్థానంలో గురురాహువుల సంచారం, షష్ఠమ, సప్తమ స్థానాలలో కేతుగ్రహ సంచారం, ఏకాదశ లాభస్థానంలో శనిగ్రహ సంచారం, రవిచంద్ర గ్రహణాలు, గురుశుక్ర మౌఢ్యమిలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. బిందుప్రస్థార అష్టకవర్గులో గురువు నాలుగు బిందువులతో, శని నాలుగు బిందువులతో, శుక్రుడు ఐదు బిందువులతో మంచి బలాన్ని చేకూరుస్తున్నారు. ఈ రాశివారు అనుకున్న కార్యక్రమాలలో విజయాన్ని సాధించ గలుగుతారు. కుటుంబంలో నుండి వేరుపడే ఆలోచనలు, విదేశీ ప్రయత్నాలు సఫలీకృతమవుతాయి. ఇబ్బందులను అధిగమించి, విద్యారంగంలో అనుకూలమైన ఫలితాలను సాధిస్తారు. విదేశీయాన సంబంధమైన విషయాలు, శుభకార్యాలు ముడిపడతాయి. జీవితాశయాన్ని నెరవేర్చుకో గలుగుతారు. నూతన విద్యను అభ్యసిస్తారు. ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. యూనియన్లను ఏర్పర్చడానికి అనుకూలమైన కాలం ప్రభుత్వం నుండి రావలసిన బిల్స్, చెక్స్, క్లైమ్స్ సరైన సమయంలో రాకపోవడం వల్ల ఋణాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వైరివర్గం చర్యల వల్ల ఉద్యోగంలో బదిలీ సూచిస్తుంది. సమాజంలో మీ ప్రతిష్ఠ పెంచే విధంగా ఓ మంచి అవకాశం వస్తుంది. సంఘంలో కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. ఖరీదైన వస్తువులపట్ల జాగ్రత్త వహించండి. చోరభయం పొంచి వుంది. మీ మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుని పనులు పూర్తిచేసుకుంటారు. తెలివిగా ఆలోచించి నిర్ణయాలు తీసుకునే వ్యక్తులు దగ్గరవుతారు. భూముల క్రయవిక్రయాలలో లాభపడతారు. సంవత్సర ప్రథమార్థంలో వృత్తి,ఉద్యోగాలపరంగా మంచి స్థానం లభిస్తుంది. తరతమభేదం లేకుండా అందరికీ సహాయం చేస్తారు. మీ సన్నిహిత వర్గాన్ని బలోపేతం చేసుకుంటారు. స్నేహితులు, ఆత్మీయవర్గంతో అవసరాలు అధికం అవుతాయి. వాళ్ళని పూర్తిగా నమ్మలేని పరిస్థితి ఏర్పడుతుంది. అపనమ్మకంతో ముఖ్యమైన కార్యక్రమాల నిర్వహణ అప్పగించవలసిన పరిస్థితి తప్పదు. సమాజంలోని ముఖ్యులతో నూతన సంబంధబాంధవ్యాలు ఏర్పడుతాయి. మీకు రావలసిన ధనం మాత్రం అంత సులభంగా చేతికి అందదు. లక్షల్లో ఇచ్చిన ధనాన్ని వేలల్లో వసూలు

చేసుకుంటారు. కుటుంబంలో అప్రశాంత వాతావరణం లేకుండా మీకు మీరుగా చాలా వరకు సర్దుకుపోతారు. స్త్రీల వల్ల చికాకులు, విభేదాలు సంభవిస్తాయి. జ్యేష్ఠ కుమార్తె లేక కుమారుడి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. ఇది మీకు లాభించే అంశం. కొన్ని విషయాలలో రెండు వైపులా ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు. కొన్ని విషయాలలో నిర్ణయం తీసుకోకపోవడమే మంచి నిర్ణయం అని భావిస్తారు. అభిప్రాయాలు కుదరక కొంతమంది వ్యక్తులతో శాశ్వతంగా లేక చట్టబద్ధంగా విడిపోవడం జరుగుతుంది. (ఇది కొంతమంది విషయంలో మాత్రమే అందరికీ కాదు). మధ్యవర్తి సంతకాలు ఎక్కడా పెట్టకండి. మధ్యవర్తిగా ఉండవద్దు. అత్యవసరంగా సంతకాలు చేయాల్సిన పరిస్థితి వస్తే నిపుణుల సలహాలు తీసుకుని సంతకాలు చేయండి. ప్రేమవివాహాలు కలిసిరావు. పునర్వివాహం కోసం ప్రయత్నించే వారికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. కాంట్రాక్టులు, సబ్–కాంట్రాక్టులు, లైసెన్స్‌లు, లీజులు పొడిగించేటువంటి అంశాలు వివాదాస్పదం కాకుండా జాగ్రత్తవహించండి. ప్రతి చిన్న విషయానికి పలుకుబడి ఉపయోగించవలసి వస్తుంది. రాజకీయ నాయకుల జోక్యం అనివార్యమవుతుంది. కొన్ని విషయాలలో మొండిగా ప్రవర్తిస్తారు. కొన్ని విషయాలలో సముచితమైన నిర్ణయాలు తీసుకుంటారు. విద్యార్థినీవిద్యార్థులు జ్ఞానచూర్ణాన్ని సేవించడం, సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించడం, మేధాదక్షిణామూర్తి రూపును మెడలో ధరించడం వలన మంచి ఫలితాలు పొందగలుగుతారు. నైతిక విలువలు లేనివారిని అతికష్టం మీద కొంతకాలం భరిస్తారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుండే లొంగి ఉండడం, ప్రతిదానికీ తలూపడం మీకు చేతకాదని తేల్చిపారేస్తారు. దైవానుగ్రహం ఉంటే ధర్మం నా వైపు ఉంటే నాకే చింతలేదు. పనికిమాలిన వాళ్ళ సహాయం అక్కర్లేదని తెగతెంపులు చేసుకుంటారు. బెదిరింపులకు లొంగరు. పెద్దవాళ్ళతో, సమాజంలో పరపతి కలిగిన వారితో కూడా విభేదాలు ఏర్పడుతాయి. నిర్మొహమాటమైన మీ మాటలు, చేతలు మిమ్ముల్ని రక్షిస్తాయి. మీడియా వల్ల మానసిక వేదనకు గురి అవుతారు. ప్రతిరోజు నుదుటన యజ్ఞభస్మం ధరించండి. స్నేహం పరమదుర్మార్గమైనదని రుజువులు, సాక్ష్యాలతో సహా రుజువవుతుంది. నైతికధర్మం కలిగిన సర్వదా మీ యందు ప్రేమానురాగాలు కలిగిన వ్యక్తులు మీ దృష్టిలో పడతారు. వాళ్ళకి ఇన్నాళ్ళు సహాయపడలేకపోయినందుకు విచారించి తగిన న్యాయం చేస్తారు. ఇందువల్ల మీ వర్గం బలోపేతం అవుతుంది. ప్రతిష్ఠాత్మకమైన సదస్సులు, విందులు నిర్వహించి మీ కార్యదక్షతను నిరూపించుకుంటారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల నిష్కారణ వేధింపులకు గురి అయ్యే అవకాశం ఉంది. దొంగలను తక్కువగా అంచనా వేయకండి. వాళ్ళ వలన ప్రమాదం పొంచి వుంది. భాగస్వాములతో సహేతుకమైన వివాదాలు వస్తాయి. మీ ప్రశ్నలకు వారి దగ్గర సమాధానం ఉండదు. మోసానికి సాక్ష్యం మౌనమే అవుతుంది. భూముల వల్ల అధిక లాభం పొందుతారు. భూమి సంబంధమైన వివాదాలు కూడా ఎదురవుతాయి. ఉద్యోగంలో బదిలీ వేటు ఆఖరి క్షణంలో తప్పుతుంది. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పూజించండి. ఆరోగ్య సంబంధిత విషయాలలో, సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. సహోదరసహోదరీ వర్గానికి గోప్యంగా సహాయం చేస్తారు. కీలక సమయాల్లో వాళ్ళని ఆదుకుంటారు. సన్నిహితులు, మిత్రులు మీ ద్వారా సహాయం పొందుతారు. నూతన వ్యాపారం కలిసొస్తుంది. ప్రస్తుతం

చేస్తున్న వ్యాపారంలో చాలా రకాల మార్పులు చేస్తారు. దీర్ఘకాలిక ఋణాలు తీర్చివేస్తారు. మానసిక ప్రశాంతత కలిగి ఉంటారు. మందుల వ్యాపారులకు, వైద్యులకు, లోహపు వ్యాపారులకు, కూరగాయల వ్యాపారులకు, చేతివృత్తి పనివారికి, విద్యారంగంలో ఉన్నవారికి, పరిశోధనా రంగంలో ఉన్నవారికి, ఆహారధాన్యాల వ్యాపారులకు ఈ సంవత్సరం కాలం అనుకూలంగా ఉంది. వస్త్ర వ్యాపారం చేసేవారికి ఫలితాలు మధ్యస్థంగా ఉన్నాయి. కళా,సాహిత్యరంగాలలో మంచి ప్రఖ్యాతి లభిస్తుంది. మీడియాపరంగా ఖ్యాతి లభిస్తుంది. హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులకు అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. పౌల్ట్రీఫామ్‌లు, పశువుల పెంపకం లాభిస్తాయి. వ్యాపారాన్ని విస్తరింపజేస్తారు. సిబ్బందికి మీ మనస్తత్వం అర్థంకాక విధిలేని పరిస్థితులలో మిమ్మల్ని అంటిపెట్టుకుని ఉంటారు. గ్రూపు రాజకీయాలకు దూరంగా ఉండటం మేలని గ్రహిస్తారు. రావలసిన ధనం చేతికి అందుతుంది. అన్యభాషలు నేర్చుకునే అవకాశం లభిస్తుంది. కొన్ని సందర్భాలలో చదివిన చదువుకు, చేసే ఉద్యోగానికి సంబంధం ఉండదు. కొత్త బాధ్యతలను సరిగ్గా నిర్వర్తించలేకపోతున్నారని ఆరోపణలు, అపనిందలు వచ్చే అవకాశం ఉంది. అన్నింటికీ మీ శక్తిసామర్థ్యాలే జవాబు అవుతాయి. విద్య, సాంస్కృతిక, వైజ్ఞానికరంగాలలో, వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. వాహనసౌఖ్యం ఏర్పడుతుంది. స్వగృహ నిర్మాణం అనే కల నెరవేరుతుంది. పాత శత్రువులే నూతన కోణంలో తారసపడతారు. వారిని ఎదుర్కొవలసిన పరిస్థితి ఉంటుంది శత్రువర్గానికి బలమైన అండదండలు ఉండవు, ఇది మీకు లాభించే అంశం. స్త్రీలతో వైరానికి ముందుకు దూకవద్దు. సాధ్యమైనంత వరకు చర్చలు వాయిదా వేయడం, తప్పుకోవడం మంచిది. వివాదస్పద విషయాలన్ని మధ్యవర్తుల సహాయసహకారాలతో, రాజకీయ పరపతితో పరిష్కారం అవుతాయి. మహోన్నతమైన ఆశయాలను అమలు చేసి మంచి ఫలితాలను సాధించడానికి ఉన్నతస్థాయి వ్యక్తులే కాక, సామాన్య జనం వల్ల కూడా సాధించవచ్చు అని నిరూపిస్తారు. సంతాన క్రమశిక్షణ విషయంలో సంవత్సర ద్వితీయార్థంలో కొన్ని ఇబ్బందికరమైన సంఘటనలు ఏర్పడుతాయి. మీ తెలివితేటలతో, నైపుణ్యంతో వాటిని సరిదిద్దగలుగుతారు. ఎముకలకు సంబంధించిన అనారోగ్యం ఇబ్బంది పెడుతుంది. జల, వాయు, ఆహార కాలుష్యం వలన స్వల్ప ఇబ్బందులు కలవరపెడతాయి. మీ కుటుంబసభ్యులు, ఆత్మీయులు మీ పరపతిని, పలుకుబడిని దుర్వ్యసనాలకు, స్వప్రయోజనాలకు వాడుకోవడం, మీ అధికారాన్ని ఉపయోగించుకొని వాళ్ళు పెత్తనం చెలాయించడం జరుగుతుంది. ఓం నమశ్శివాయ వత్తులతో, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. ఉన్నతాధికారుల వద్ద మంచి అభిప్రాయం, అభిమానం సంపాదించుకుంటారు. ఏదో విధంగా మిమ్ములను కూలదోయాలని కుట్రలు పన్నే వర్గం విజయం సాధిస్తారేమోనన్న దిగులు ఉంటుంది. కారణాలు ఎలాంటివైనా బాల్యమిత్రులు, బంధువర్గంలోని వాళ్ళతో ఏర్పడిన విభేదాలు వృత్తి, ఉద్యోగాలపై ప్రభావం చూపిస్తాయి. మీ ప్రతిష్ఠను, గౌరవాన్ని రక్తసంబంధీకులు ముఖ్యంగా సంతానం ఉద్దీపం చేస్తారు. సరైన సమయంలో చక్కని సలహాలు చెప్పేవాళ్ళు లభించడం దైవానుగ్రహం, దైవం అనుగ్రహించినట్లు పరిస్థితులు స్పష్టంగా తెలియజేసాయి. స్త్రీ దేవతామూర్తుల ఆరాధన వల్ల విశేషమైన మేలు జరుగుతుంది. పూజలలో ప్రథమతాంబూలాన్ని వాడండి. ఆర్థికంగా మాత్రం సంవత్సర ప్రథమార్థం అంత ప్రోత్సాహకరంగా ఉండదు. విద్యా సంబంధిత విషయాలకు ఖర్చులు అంతులేకుండా

పెరిగిపోతాయి. ఉద్యోగంలోనూ, వృత్తిలోనూ ప్రమాదకరమైన వ్యవహారాలను విజయవంతంగా ఎదుర్కొంటారు. సంతానానికి సంబంధించి వారి అభివృద్ధికి సంబంధించి, చేసే కృషికి, ఖర్చుపెట్టే ధనానికి అన్నింటికీ మించి మీ ఆరాటానికి తగిన విధంగా ప్రతిఫలం లభిస్తుంది. విదేశాలకు సంబంధించిన విషయ వ్యవహారాలు లభిస్తాయి. విదేశీ ప్రయాణం రెండవ ప్రయత్నంలో నెరవేరుతుంది. గతంలో కొనుగోలు చేసిన స్థిరాస్తులలో కొంత భాగమైన అమ్మాలని మీ మీద ఒత్తిడి పెరుగుతుంది. ఉన్న ఆస్తులను అతికష్టం మీద అమ్మకుండా కాపాడుకుంటారు. చెప్పుడు మాటలు మీ కుటుంబసభ్యుల మీద తీవ్ర ప్రభావం చూపించడం మీకు సమస్యగా మారుతుంది. గతంలో కంటే భిన్నంగా ఉన్న మీ ప్రవర్తన, ఆలోచనా విధానం అన్ని విధాలుగా అనుకూల ఫలితాలకు దారితీస్తుంది. దుర్వ్యసనాల ప్రభావం, స్నేహితుల ప్రభావం కొంత పెడదోవ పట్టించే అవకాశం ఉంది, జూదార్జిత సొమ్ము కోసం ఎదురుచూడకండి. బెట్టింగులకు దూరంగా ఉండండి. పది మందికి బాగోగులు చెప్పే స్థానంలో ఉన్న మీరు మీకంటే చిన్నవాళ్ళతో నీతులు చెప్పించుకోవలసిన పరిస్థితులు ఏర్పడకుండా జాగ్రత్తపడండి. మీ నిజాయితీ, శ్రమ, మంచితనం, వృత్తిపట్ల అంకితభావం, నోటి దురుసుతనం వలన మసిబారే అవకాశం ఉంది. ఆచితూచి మాట్లాడండి. అందువలన మీ ప్రత్యర్థులకు అవకాశం లభించదు. ఎంతో శ్రమచేసి ఒక్క చిన్న మాటతో ఫలితాన్ని పోగొట్టుకోవద్దు. మీ సహనానికి పరీక్షలు ఎదురవుతాయి. సంయమనం పాటించండి. బంధువర్గంలో బేధాభిప్రాయాలు తొలగిపోవడం వలన ముఖ్యమైన బాధ్యతల్ని తేలికగా నెరవేర్చే వీలు కుదురుతుంది. మీ స్వంత ఆలోచనలు అమలు చేసేముందు పూర్వాపరాలను సన్నిహితులతో, మిత్రులతో చర్చించడం మరువవద్దు. కలిసి వచ్చే కాలాన్ని జాగ్రత్తగా ఉపయోగించుకోండి. ఓర్పు, సంయమనం చాలా ముఖ్యమని గమనించండి. ప్రకృతి సుగంధ సంబంధిత, ఔషధ సంబంధిత మొక్కల పెంపకం మొదలైన ఆధునిక వ్యవసాయ విధానాలు చర్చలలో ప్రధానాంశం కావచ్చు. రాజకీయ లబ్ధి పొందుతారు. వ్యవసాయం, జల సంబంధిత విషయాలు అనుకూలిస్తాయి. మీకు అండదండలుగా ఉండే అధికారులకు స్థానచలనం కలుగుతుంది. తదుపరి వచ్చే అధికారుల వలన అంతకంటే ఎక్కువ మేలు జరుగుతుంది. ఇప్పటి మీ ఉన్నతస్థితికి కారణం వారసత్వంగా ఆస్తులు, భూములు లభించడమే కారణమని, ఆస్తి రావలసిన దాని కన్నా అధికంగా రావడం వల్లనే బాగుపడ్డారనే వదంతులు వ్యాపిస్తాయి. అందువల్ల మానసికంగా కొంత వైరాగ్యానికి లోనవుతారు. వృత్తిలో మీకు లభించవలసిన ప్రమోషన్ల కోసం అంతర్గత పోరాటం తప్పనిసరి అవుతుంది. మీకు న్యాయం జరుగుతుంది. ఉమ్మడి ధనంలో మీ వాడకాల కన్నా మీ భాగస్వాముల వాడకాలు అధికంగా అవుతాయి. పొదుపు జాగ్రత్తలు ఎక్కడ పాటించాలో, ఎక్కడ పాటించకూడదో మీకు అర్థం మవుతుంది. సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలగిపోవడానికి సర్పదోషనివారణా చూర్ణముతో సర్వరక్షాచూర్ణము కలిపి స్నానం చేయండి (తలస్నానం చేయరాదు). విద్యా సంబంధమైన విషయంలో, పోటీపరీక్షల సంబంధ విషయంలో ఎంతో శ్రమించి మంచి ఫలితాలు సాధిస్తారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలు, బ్యాంక్ పరీక్షలు, టీచర్ పరీక్షలు మొదలైన వాటికి ఎంపిక అవుతారు. ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్, ఐ.ఐ.టి వంటి ప్రతిష్ఠాత్మకమైన వాటికి ఎంపికవుతారు. సమాజంలో గౌరవాన్ని పెంచుకోగలుగుతారు. మీ వ్యక్తిత్వం మరింత ప్రకాశిస్తుంది. నలుగురికి సహాయపడాలనుకునే మీ మనస్తత్వాన్ని భగవంతుడు తగిన

విధంగా మంచి ఫలితాలను అందిస్తాడు. ఆప్యాయతలు, అనుబంధాలు, స్నేహాలు, బంధుత్వాలు ఇవన్నీ డబ్బుముందు ఎందుకూ కొరగావని తెలుసుకుంటారు. చిరునవ్వుల వెనుక ఉన్న వైషమ్యాన్ని గ్రహించలేరు. అందరూ మనవాళ్ళే కదా అని భావిస్తారు. ఇందువల్ల కొంత ఇబ్బందిపడతారు. సమాజం పోకడ పూర్తిగా అర్థమవుతుంది. రాజకీయపరమైన వ్యూహాలు లాభిస్తాయి. రాజకీయంగా వచ్చిన నూతన బాధ్యతలను వినూత్నంగా నిర్వహిస్తారు. శత్రువర్గాన్ని లెక్కచేయరు. రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులతో మంచి సంబంధబాంధవ్యాలు కలిగి ఉంటారు. మోసం చేస్తున్న వ్యక్తులను, సంస్థలను ప్రజాబలంతో ఎదుర్కొంటారు. అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తారు. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. ప్రింటింగ్, సమాచార సాధనాల ఖర్చు, స్టేషనరీ ఖర్చులు అధికం అవుతాయి. మధ్య వయస్సు నుండి జీవితం అత్యంత యోగవంతంగా ఉంటుంది. శ్రమించవలసిన సమయంలో బద్ధకించడం వల్ల ఇబ్బందులు కోరి తెచ్చుకుంటారు. ఇతరుల మాటలు వినని వ్యక్తులుగా ముద్రపడతారు. అందరి అభిప్రాయాలు తెలుసుకుని మీ మనస్సుకు తోచింది చేస్తారు. ప్రతిభావంతులు మానసికంగా స్థిరమైన భావాలు కలిగిన వాళ్ళు అనుచరవర్గంలో, భాగస్వాములలో ఉండరు. వ్యాపార విస్తరణలో భార్యవైపు సహాయసహకారాలు లభిస్తాయి. చాలా విషయాలలో నిక్కచ్చిగా వ్యవహరిస్తారు. లెక్కలు, పద్దులు, క్రమశిక్షణలో ఎక్కడా రాజీ ధోరణి ఉండదు. కానీ కూతురు విషయంలో విశేషమైన అభిమానం, మినహాయింపులు ఉంటాయి. కష్టాలు భయపెడతాయి. కానీ పడదోయవు. సహచరవర్గం ఉన్నతస్థానాలలో ఉంటారు. సహాయసహకారాలు అందించడానికి వాళ్ళకు స్వాతంత్ర్యం ఉండదు. సరైన సమయంలో వచ్చినటువంటి మంచి సంబంధం తిరస్కరించినందుకు ఇప్పుడు బాధపడే పరిస్థితి ఏర్పడుతుంది. అమ్మాయి నచ్చితే జాతకం కుదరకపోవడం, జాతకం కుదిరితే అమ్మాయి నచ్చకపోవడం, దగ్గరిదాకా వచ్చిన సంబంధాలు వెనక్కి వెళ్ళిపోవడం, మానసిక ఆవేదనకు కారణమవుతాయి. ఎట్టకేలకు ఒక మంచి సంబంధం కుదురుతుంది. మానసిక సంతోషం కలుగుతుంది. మీరు అభిమానించే ఆత్మీయవర్గాన్ని అందులో ముఖ్యమైన వారిని మీ వైరివర్గం విమర్శిస్తుంటారు. మీ ప్రతి విజయానికి మరొకరిని కారణంగా చూపిస్తారు. విలాసవంతమైన జీవితం చాలాకాలం గడుపుతారు. సామాన్య ప్రజలకు అవగాహన లేని చాలా విషయాలలో మీకు పరిజ్ఞానం, నిపుణత ఉంటాయి. సలహాలు చెప్పే మేధావులుగా మీరు రాణిస్తారు. ముఖ్యమైన స్థానాలలో ఉన్నవారికి సర్వస్వం మీరే అవుతారు. ప్రారంభ జీవితాన్ని పోల్చుకుంటే సాధించిన స్థాయి అధికంగా ఉంటుంది. జీవితంలో ఆధ్యాత్మిక విషయాలు, సేవా కార్యక్రమాలు ప్రధానపాత్ర వహిస్తాయి. మాట సహాయం చేయడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. లేని విషయాలు, నిందలు ప్రచారంలోకి వస్తాయి. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజ చేసేటప్పుడు అభిషేకంలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి. జరిగిపోయిన ఆత్మీయుల జ్ఞాపకాలు మానసిక అశాంతికి కారణం అవుతాయి. (కొంతమంది విషయంలో మాత్రమే). స్వంత విషయాలు, రహస్యాలు స్వంత మనుషులు బయట పెట్టనంత వరకు చెప్పుకోదగిన స్థాయిలో ఇబ్బందులు రావు. పెంపుడు జంతువుల పట్ల మమకారం ఉంటుంది. గార్డెనింగ్, ప్రకృతికి దగ్గరగా ఉండే వాతావరణాన్ని ఇష్టపడతారు. **ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం రుద్రపాశు**

**పత హోమం చేయాలి, చేతికి మహాపాశుపత కంకణం ధరించాలి.** ఎంతో శ్రమించి మీరు ఒక బాట ఏర్పరుస్తారు. ఆ దారిలో అందరూ లాభపడతారు. మీరు ఆశించిన కృతజ్ఞత చాలామందిలో కనిపించికపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అంతేకాదు మేదస్సు ఆలోచనా విధానం తిరస్కరణకు గురి అయ్యే అవకాశం ఉంది. ఇలాంటివి మీ ప్రయోజనాలను దెబ్బతీస్తాయి. మొత్తం మీద ఈ సంవత్సరం బాగుంటుంది.

**స్త్రీలకు ప్రత్యేకం :-** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. చాలా సందర్భాలలో మీకు ఇష్టంలేని విషయం పైనే చర్చించవలసి వస్తుంది. మీరు ఓ ప్రశాంతమైన దారిలో వెళ్తుంటే మిమ్మల్ని మరో మార్గంలోకి మీ మిత్రులు మళ్ళించాలని ప్రయత్నిస్తారు. ఆశలు చూపిస్తారు. పరుగెత్తి పాలు తాగేకన్నా నిలబడి నీళ్ళు తాగడానికి మొగ్గు చూపుతారు. మీ మీద ఎటువంటి ప్రలోభాలు పనిచేయవు. జీవితాశయాన్ని సాధిస్తారు. శుభకార్యాలు నిర్విఘ్నంగా జరుగుతాయి. మీ మీద ఉన్న బాధ్యతలను సక్రమంగా నెరవేర్చుతారు. కొన్ని విషయాలకు సంబంధించి మీరు అనుకున్నట్లుగా పనులు జరుగుతాయి. రాజకీయ పదవి లభిస్తుంది. గతంలో లభించిన రాజకీయ పదవి వల్ల లాభపడతారు. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. అయినవాళ్ళకి, సొంతవాళ్ళకి అరమరికలు లేకుండా ఎంతో సహాయం చేస్తారు. మీకున్న అవకాశాలు ఉపయోగించుకొని పదిమందికి ఉపయోగపడే పనులు చేస్తారు. విలువైన బంగారు ఆభరణాలు, స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. అవివాహితులైన వారికి వివాహ కాలం. సంతానం లేనివారికి సంతానప్రాప్తి కలుగుతుంది. చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి కాలం అనుకూలంగా ఉంది. వృత్తి ఉద్యోగాలపరంగా మీరు తీసుకున్న నిర్ణయాలు వివాదాస్పదం అవుతాయి. మీ నీతికి, నిజాయితీకి లభించేవి ఆరోపణలు, అపోహలు, ఎవ్వరు ఎంతగా భయపెట్టినా జంకకుండా మీ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తారు. వెన్నుచూపి పారిపోవటం మీ చరిత్రలో లేదని నిరూపిస్తారు. దివారాత్రులు వృత్తిఉద్యోగాలలో శ్రమించినా గుర్తింపు రాని ఉద్యోగాలను మానేసి మరొక చోట ఉద్యోగం చూసుకుందామని భావిస్తారు. చిన్నచిన్న వ్యాపారాలు చేస్తారు, లాభాలు గడిస్తారు. అలంకార సంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. జీవితాశయాన్ని సాధించుకోగలుగుతారు. సమాజంలో, బంధువులలో ప్రతిష్ఠ పెరుగుతుంది. సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలగిపోవడానికి సర్పదోషనివారణా చూర్ణముతో సర్వరక్షాచూర్ణము కలిపి స్నానం చేయండి (తలస్నానం చేయరాదు). విద్యారంగంలో అనుకూల ఫలితాలు ఉన్నాయి. మంచి మార్కులు వస్తాయి. పోటీపరీక్షలలో మంచి ఫలితాలు వచ్చినా ఇంటర్వ్యూలలో మాత్రం చేదు అనుభవాలు ఎదురవుతాయి. ఎట్టకేలకు మిమ్మల్ని అదృష్టం వరిస్తుంది. స్వయం శక్తితో కష్టించి ఉద్యోగం సాధిస్తారు. సన్నిహిత బంధువుల విమర్శలు బాధించినా పైకి లెక్కచేయనట్లు ఉంటారు. మీ నుండి ఎలాంటి వ్యతిరేకత లేకపోయినా ముఖ్యమైన వాళ్ళు మీ నుండి దూరంగా వెళ్ళిపోతారు. మిమ్మల్ని ఉద్దేశ్యపూర్వకంగా ఇబ్బందిపెట్టే వాళ్ళను వదిలించుకోవాలని నిర్ణయించుకుంటారు. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. ఉద్యోగపరంగా స్థానచలనానికి అవకాశం ఉంది. సంతాన విషయమై కొంత ఆందోళన ఏర్పడుతుంది. మీ మానసిక ఆందోళనలను పట్టించుకునే వారు లేరన్న భావన కలుగుతుంది. వాతావరణంలో వచ్చే

మార్పులు మీకు సరిపడవు. స్వయంశక్తితో స్థిరాస్తి కొనుగోలు చేస్తారు. ముఖ్యమైన విషయాలలో ఆశాభంగం కలుగుతుంది. పూజలలో, అభిషేకాలలో జవ్వాదిని ఉపయోగించండి. క్రీడా, సాహిత్య, సాంస్కృతిక రంగాలలో మంచి రాణింపు ఉంటుంది. ముఖ్యంగా సంగీత, నాట్యంలో అఖండ పేరుప్రఖ్యాతులు సంభవం. సినిమారంగంలో, టీ.వీలలో అవకాశాలు వస్తాయి. కోర్టుతీర్పులు అనివార్యం అవుతాయి. ముఖ్యులతో విడిపోవలసి వస్తుంది. మీ వ్యక్తిత్వానికి కొన్నిచోట్ల ఆదరణ లభించదు. కీలకమైన స్థానంలో నిరాదరణ ఎదురవడంతో కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి మీకు ఏర్పడుతుంది. ఖచ్చితమైన ఆదాయమార్గం దొరుకుతుంది. భవిష్యత్తు ఫలితాలకు మంచి పునాది ఏర్పడుతుంది. అతికష్టం మీద ఉన్నత విద్యను అభ్యసిస్తారు. మీ పేరుమీద చేసే వ్యాపారాలు మధ్యస్థంగా ఉంటాయి. కుటుంబ ఋణ బాధలన్నీ చాలావరకు తీరుస్తారు. స్త్రీకి స్త్రీయే శత్రువన్న సామెత మీ విషయంలో ఋజువు అవుతుంది. రహస్యంగా బంధువర్గానికి సహాయం చేస్తారు. నూతన బాధ్యతలని సక్రమంగా నిర్వహించి మంచిపేరు గడిస్తారు. ఆరోగ్యపరమైన సమస్యలు స్వల్పంగా తలెత్తుతాయి. ఎలర్జీ, వెన్నునొప్పి, కీళ్ళనొప్పులు, చెవికి సంబంధించిన సమస్యలు మధ్యమధ్యలో ఇబ్బందిపెట్టే అవకాశం ఉంది. క్రమశిక్షణ తప్పిన సంతానాన్ని అతికష్టం మీద దారిలో పెట్టగలుగుతారు. సంతానం ప్రయోజకులవుతారన్న నమ్మకం కుదురుతుంది. తల్లివైపు బంధువులకు కొంతకాలం అండగా నిలువవలసి వస్తుంది. మీ ఆత్మీయవర్గం విదేశాలలో స్థిరపడతారు. మీకు సహాయం చేస్తారు. చేతివృత్తులు, అలంకార కేంద్రాలు, వస్త్ర వ్యాపారం మొదలగు వాటిలో రాణిస్తారు. ఫైనాన్స్ మరియు చీటీల వ్యాపారం చెప్పదగినవి కావు. వీటికి వీలైనంత దూరంగా ఉండడం మంచిది. మొత్తం మీద ఈ సంవత్సరం బాగుంది.

**శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతకంలో ఉన్న విశేషాలను, దోషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 8466932224, 8466932225**

## కౌముది

ఇది మహావిష్ణువు చేతిలో ఉన్న గద మాదిరి ఉంటుంది. వైష్ణవాగమన పద్ధతిలో సుదర్శన హోమం చేసి, సంప్రాతాజ్యం చేసి, ఈ కౌముదిని తయారు చేస్తారు. ఇది దీనిని మెడలో ధరించడం వల్ల వైవాహిక దోషాలు నశించి, వివాహం జరుగుతుంది. వైవాహిక సంబంధమైన విషయాలు సానుకూలపడతాయి. దగ్గరగా వచ్చి దూరంగా వెళ్ళిపోతున్న సంబంధాల విషయంలో "కౌముది"ని ధరించడం వల్ల అలాంటి దోషాలు పోయి, వివాహం జరుగుతుంది. వైవాహిక జీవితంలో ఉన్నటువంటి ఇబ్బందులు నశించిపోతాయి. అన్యోన్య దాంపత్యం ఏర్పడుతుంది. మొత్తం మీద దీనిని ధరించడం వల్ల వైవాహిక విద్యాసంబంధిత, ఉద్యోగ సంబంధిత విషయాలు అద్భుతంగా సానుకూలపడతాయి. వంశం అభివృద్ధి, సంతానప్రాప్తి కలుగుతుంది. కోర్టుతీర్పులు మీకు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్య, ఆర్థికస్థితిగతులు మొదలైనవన్నీ లాభిస్తాయి.



www.mulugu.com



# 2023-2024 లో వృషభరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 14 | వ్యయం - 11 | రాజ - 06 | అవ - 01 |

**కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి 4 పాదములు, మృగశిర 1, 2 పాదముల యందు పుట్టినవారు మరియు "ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వు, వె, వో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృషభరాశికి చెందినవారు.**

## 2023-2024 సంవత్సర ఫలితములు

ఈ రాశివారికి ఈ సంవత్సరం అనుకూల ఫలితాలు ఎక్కువగా గోచరిస్తున్నాయి. పంచమ షష్ఠమ స్థానాలలో కేతువు, ఏకాదశ, వ్యయస్థానాలలో గురురాహువుల సంచారం, దశమస్థానంలో శని, రవిచంద్ర గ్రహణాలు, గురుశుక్రమౌఢ్యమిలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. బిందుప్రస్థార అష్టకవర్గులో గురువు నాలుగు బిందువులు, శని నాలుగు బిందువులు, శుక్రుడు ఐదు బిందువులను కలిగి ఈ రాశివారికి అదృష్టాన్ని అత్యంత చేరువలో ఉంచుతారు. అనుకున్న కార్యక్రమాలను, సాహసమైన నిర్ణయాలతో, శారీరక శ్రమతో చేపట్టిన కార్యాలలో విజయాన్ని సాధిస్తారు. ఏ పనికైనా కూడా అధికకష్టం చేయాల్సిన పరిస్థితులు గోచరిస్తున్నాయి. సన్నిహితులను, ఇతరుల సహాయాన్ని అందుకుని కొన్ని కార్యక్రమాలను నెరవేర్చుకోగలుగుతారు. పిల్లల చదువుల పట్ల ఒత్తిడికి గురవుతారు. వారి భవిష్యత్తు గురించి రుణాలు చేసే పరిస్థితులు గోచరిస్తున్నాయి. ఉన్నతవిద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. మంచి యూనివర్సిటిలో సీటు సంపాదించుకోగలుగుతారు. వ్యాపారాభివృద్ధి కోసం చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. స్త్రీలతో విభేదాలు ఏర్పడే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. ప్రతిరంగంలో గట్టిపోటీని ఎదుర్కోవలసిన పరిస్థితులు గోచరిస్తున్నాయి. ఉద్యోగంలో ప్రమేషన్ వచ్చే అవకాశం ఉంది. కార్యానుకూలత ఎక్కువగా ఉంటుంది. మీరు వెళ్ళిన చోట పనులు సక్రమంగా జరిగే అవకాశాలు ఎక్కువగా గోచరిస్తున్నాయి. గణపతి పూజ చేసుకున్న ఎడల మంచి ఫలితాలను అందుకోగలుగుతారు. ఆర్థికపరిస్థితులు మెరుగుపడతాయి. చాలా శ్రమించి ఎన్నోబాధ్యతలు నెరవేర్చి మంచి స్థితికి వస్తారు. బాల్యంలో కష్టాలు, యవ్వనంలో ఆత్మీయ స్నేహవర్గాన్ని విడిచిపెట్టి ఇతర ప్రాంతాలకు వెళ్ళడం, కుటుంబపరిస్థితులు ఇబ్బందికరంగా మారడం, బాధ్యతలు మోయాల్సిన స్థితికి రావడం, ఆర్థికపరిస్థితుల ప్రభావం ఎలా ఉంటుందో చాలా చిన్న వయస్సులో తెలుసుకున్న అనుభవం ఉంటుంది. స్నేహితులను ఆదుకోవడంలో వెనుకా ముందూ ఆలోచించరు. విద్యార్థినీవిద్యార్థులు హనుమాన్ చాలీసా పారాయణ చేయండి. క్రీడలపట్ల ఆసక్తి, సాహసక్రీడలపట్ల మరింత ఆసక్తి ఉంటుంది. భార్యవైపు బంధువులు కొంత కాలం పెత్తనం చలాయిస్తారు. ఆస్తి కోసం కనిపెట్టుకుని ఉంటారు. చాలా

సందర్భాలలో మంచివాళ్ళను చేరదీయలేకపోవడానికి ఎన్నో కారణాలు ఉంటాయి. జీవితంలో అది కొంత వెలితిగా అనిపిస్తుంది. ఎన్నో అవకాశాలు మీకు కలిసివస్తాయి. ఏది మంచిదో ఎంచుకుంటే ఎక్కువగా లాభపడతారు. జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయం తీసుకోండి. ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ కప్పుసాంబ్రాణితో ధూపం వేయండి. ఓర్పు, నేర్పు, సహనంతో అందరితో కలిసి పనిచేసే ధోరణి అవలంబిస్తారు. ఇతరులు చెప్పిన విషయాలు వినిపించుకోని వ్యక్తులు, తాము పట్టుకున్న కుందేటికి మూడు కాళ్ళు అని వాదించే వ్యక్తులు ఇబ్బందికరంగా మారి వాళ్ళ జీవితాలను పాడుచేసుకుంటారు. అయినవాళ్ళు, ఆత్మీయులు జీవితాలను పాడు చేసుకుంటుంటే ప్రేక్షకపాత్ర పోషించవలసి వస్తుంది. తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించి వారిపట్ల మీ బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తారు. కుటుంబంలో విషబీజం నాటే వ్యక్తులు మీకు అత్యంత ఆత్మీయులు అవుతారు. నిష్కారణమైన తగాదాలు, స్పర్థలు చోటుచేసుకోవడం ప్రారంభమవుతుంది. విదేశాలలో ఉన్నవారికి కాలం అనుకూలంగా ఉంది. గ్రీన్‌కార్డు లభిస్తుంది. విదేశాలలో సంపాదించిన ధనంతో ఉమ్మడిగా విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఈ విషయంలో కొంతమందికి అసూయ నెలకొంటుంది. ఎవరు చెప్పినా వినని మొండివాళ్ళు మీ మాట విని బాగుపడటం మీ బంధువులలో ఆశ్చర్యం కలుగుతుంది. కుటుంబ విషయాలు నిర్లక్ష్యం చేయరు. అన్నీ మీ పర్యవేక్షణలోనే జరుగుతాయి. స్విమ్మింగ్, పిక్నిక్‌లు, బైక్‌రైడింగ్‌లకు దూరంగా ఉండండి. ఉద్యోగానికి సంబంధించి దొర్లిన ఓ పెద్ద పొరపాటును రహస్యంగా చక్కబెడతారు. ప్రతివిషయంలోనూ మితిమీరిన ఆత్మవిశ్వాసం వల్ల ఇబ్బందులు, విమర్శలు ఎదుర్కొంటారు. సంవత్సర ద్వితీయార్థంలో భాగస్వామ్య వ్యాపారాలలో జరుగుతున్న మోసాలను గ్రహించి నమ్మకద్రోహులను సాగనంపుతారు. అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం అవుతుంది. విడిపోవాలని నిర్ణయించుకున్న భార్యాభర్తలు చట్టపరంగా విడిపోవడం జరుగుతుంది. కొంతమంది విషయంలో పెళ్ళి చేదు అనుభవంగా మిగులుతుంది. స్త్రీలతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. నాగసింధూరం ప్రతిరోజూ నుదుటన ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది, జనాకర్షణ ఏర్పడుతుంది. మీరు చెప్పే మంచి మాటలు, బోధనలు అందరికీ నచ్చుతాయి. అందరూ ఆచరిస్తారు. మీ ఇంట్లో వాళ్ళకి మాత్రం మీ మాటలు రుచించవు. పూర్వీకులు వ్రాసిన డాక్యుమెంట్లు, వీలునామాల లోపాలు కీలక సమయంలో ఇబ్బంది పెడతాయి. స్పష్టతలేని పెద్దల అభిప్రాయాలు సంకటానికి గురి చేస్తాయి. ఫ్యాన్సీ షాపుల వారికి, ఎలక్ట్రానిక్ వస్తువుల విక్రేతలకు, స్టేషనరీ వ్యాపారస్థులకు, బ్యూటీపార్లర్స్ వారికి, చేతివృత్తుల పని వారికి, సుగంధద్రవ్య వ్యాపారులకు, ఎగ్జిబిషన్ కౌంటర్స్ వారికి, హోల్‌సేల్ వ్యాపారులకు అనుకూలంగా ఉంది. వ్యాపారపరంగా నూతన నిర్ణయాలు తీసుకుంటారు. అవి సానుకూల ఫలితాలను ఇస్తాయి. ప్రజాదరణ పొందుతాయి. చెప్పుడు మాటలు విని అయినవాళ్ళని దూరం చేసుకొని నష్టపోతారు. దురుసుగా మాట్లాడి అయిన వాళ్ళను దూరం చేసుకోవడం మంచి లక్షణం కాదు. కోపంలో మీరు ఇలా చేసినప్పటికీ వాస్తవాలను బేరీజు వేసుకుంటారు. విషయాలను కంటితో చూసి నిజాలను నిర్ధారించుకుంటారు. తనఖాలు, మొండిబాకీలు వంటి ఆర్థికఅంశాలపై దృష్టి సారిస్తారు. కొంత పురోభివృద్ధి ఉంటుంది. ప్రజాజీవితంలో విశేష ప్రభావం చూపే అంశాలను, చలనచిత్ర అంశాలను, రాజకీయాలను మీకు

అనుకూలంగా మార్చుకోగలరు. కొన్ని వివాదస్పద అంశాలలో మధ్యవర్తి పరిష్కారాల వల్ల కొద్దిపాటి లాభాలతో బయటపడతారు. భగవంతుని దయవలన ఒకచోట నష్టపోయినా మరోచోట లాభపడతారు. అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామరవత్తులతో దీపారాధన చేయటం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. కులాంతర వివాహాల గురించి, ప్రేమవివాహాల గురించి మీ వాఖ్యానాలు, అభిప్రాయాలు విమర్శలకు దారి తీస్తాయి. ఈ విషయంలో మీరు సమాజాన్ని పట్టించుకోరు. ఆర్థిక ప్రయోజనాలను, బంధుత్వాలను వేరువేరుగా చూస్తారు. ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారు. ఆప్యాయతలు, పరిచయాలు, స్నేహాలు ఇవి ధనం ముందు పనిచేయవని తెలుసుకుంటారు. ప్రతి విషయం ధనంతో ముడిపడి ఉందని తెలుసుకొని జాగ్రత్తగా వ్యవహరిస్తారు. రాజకీయంగా కలిసి వస్తుంది. పరాయి స్త్రీల వల్ల ఇబ్బందులు ఏర్పడతాయి. వృత్తి-ఉద్యోగాలలో మంచి పురోగతి కలిగి ఉంటారు. సాంకేతిక, న్యాయసంబంధిత, యంత్ర సంబంధిత ఉద్యోగ, వ్యాపారాలలో బాగా రాణిస్తారు. లిఖితపూర్వక విషయాలలో ఇతరులకు చెప్పే జాగ్రత్తలు ఏవీ మీ విషయంలో ఆచరణలో పెట్టరు. అనుభవం లేని వ్యాపారాలకు నమ్మకమే పెట్టుబడిగా పెట్టి నష్టపోతారు. షేర్స్ బిజినెస్ ప్రమాదకరం, జాగ్రత్తగా ఉండండి. గనుల వ్యాపారం, నూనెల వ్యాపారం లాభిస్తాయి. ప్రింటింగ్, చిట్‌ఫండ్స్ వ్యాపారాలు మధ్యస్థంగా ఉంటాయి. పాడిపరిశ్రమలో నూతన ప్రయోగాలు లాభిస్తాయి. ఎందరికో ఉపాధి కల్పిస్తారు. సోమరితనం పట్ల చెప్పలేని కోపం, సాధారణంగా అబద్ధాలు ఆడని నైజం, వైద్య విషయాలలో అఖండ జ్ఞాపకశక్తి, పేరుప్రఖ్యాతులు లభిస్తాయి. కుటుంబంలో ఐక్యత, ప్రశాంతత ఉన్నంతవరకూ బైట అన్ని విషయాలను విజయపథంలో నడిపించగలరు. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. మంచి మిత్రులకు ఇచ్చిన వాగ్దానాలను మరవకండి. ఇతరులు చేసిన మేలు గ్రహిస్తే మరింత మేలు కలుగుతుంది. చాలా విషయాలకు దూరంగా ఉండే మీరు ఈ సంవత్సరం మీ ఇష్టాఇష్టాలతో పనిలేకుండా కొన్ని కార్యక్రమాలలో భాగస్వాములు అవుతారు. ఇష్టంలేని వ్యక్తులతో సహజీవనం చేస్తారు. రాజీలేని మీ భావాలకు, పనితనానికి కఠినమైన సవాళు ళ్ళ ఎదురవుతాయి. సుబ్రహ్మణ్య పాశుపత కంకణం ధరించండి. విలువైన భూములు, స్థలాలు కొనుగోలు చేస్తారు. వివాదాస్పద విషయాలు, కోర్టులకు సంబంధించిన వ్యవహారాలు మీకు అనుకూలంగా ఉంటాయి. ముందుగా ఏ విషయంలోనూ మీ అభిప్రాయాలు తెలియజేయరు. ఎదుటివాళ్ళ వ్యూహం గ్రహించి ఎత్తులకు పై ఎత్తులు వేస్తారు. మీ ప్రతిష్ఠ కాపాడుకుంటారు. సమాజంలో ఉన్నతస్థాయి కలిగి, మహోన్నతమైన భావాలు కలిగిన వ్యక్తులతో కొంతకాలం పనిచేస్తారు. వాళ్ళకు మీరు సన్నిహితులు అవుతారు. ఇది మీకు ఎంతో సంతృప్తిగా ఉంటుంది. మధురస్మృతిగా మారుతుంది. మీకు మేలు జరిగే పత్రాలు అధికారుల సుముఖానికి ఆలస్యంగా చేరుతాయి. మీ వ్యక్తిగత, వృత్తిఉద్యోగాలపరంగా రహస్య సమాచారం ఇతరులకు చేరుతుంది. ఇది మీ నిర్లక్ష్యం వల్లనే జరుగుతుంది. ధనసంపాదనే ధ్యేయంగా జీవించరు. ధనం ఏదో ఒకరూపంలో సర్దుబాటు అయి అవసరాలు గడుస్తాయి. వారసత్వపు విషయాలు, పూర్వీకుల ప్రతిష్ఠ, ఆస్తికి సంబంధించిన అంశాలను అనేక మలుపులు తిప్పుతారు. అనుకూల ఫలితాలు సాధిస్తారు. ముఖ్యమైన సభలకు ఆహ్వానాలు అందుతాయి. మీ ఉపన్యాసాలు, అనుభవం అందరితో

శ్లాఘించబడతాయి. మీకు అనుకూలంగా మౌఖిక ఆదేశాలు వస్తాయి. వాటిని అమలు చేయవలసిన వాళ్ళు నిర్లక్ష్యం చేస్తారు. వాగ్దానాలు మరిచిపోయిన వ్యక్తులు మీకు శాశ్వత శత్రువులుగా మారుతారు. సంవత్సర ద్వితీయార్థంలో ఉద్యోగంలో అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ముఖ్యమైన కార్యక్రమాల గురించి ప్రాథమిక చర్చలను, వ్రాతకోతలను పూర్తి చేయగలుగుతారు. పెండింగ్‌లో ఉన్న బిల్స్ చేతికి అందుతాయి. వాహనాన్ని మారుస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. రాజకీయంగా మీ వల్ల నష్టపోయిన వ్యక్తులు మీకు అనవసరమైన సమస్యలు సృష్టిస్తారు. మీ వల్ల లాభం పొందిన వాళ్ళు కొంతవరకు అండగా నిలబడతారు. మీకు మీరు నిగ్రహించుకొని చాలా విషయాలలో నిలబడతారు. వ్యాపారంలో లాభాలు సంతృప్తికరంగా వుంటాయి. భాగస్వాముల అసమర్థత వల్ల అధికారులతో ఇబ్బందులు వస్తాయి. ఉద్యోగంలో స్థానచలనం తప్పకపోవచ్చు. అయినప్పటికీ మీ ఉనికిని కాపాడుకోగలుగుతారు. సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలగిపోవడానికి సర్పదోషనివారణా చూర్ణముతో సర్వరక్షాచూర్ణము కలిపి స్నానం చేయండి (తలస్నానం చేయరాదు). కుటుంబంలో, బంధువులలో ఏకాభిప్రాయం సాధించి కొన్ని సమస్యలు పరిష్కరిస్తారు. శుభకార్యాలు చేస్తారు. మనోనిగ్రహంతో, కఠినమైన క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని గాడిలో పెట్టగలుగుతారు. పాదాలు, మోకాళ్ళనొప్పులు, వెన్నునొప్పి మొదలైన కీళ్ళ రోగాలు ఇబ్బంది పెట్టవచ్చు. వ్యాపారంలో అనారోగ్యకరమైన పోటీ ఏర్పడుతుంది. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలపరంగా మిమ్మల్ని దెబ్బతీయాలని మీ శత్రువర్గం చేసే ప్రయత్నాలు ప్రారంభంలోనే విఫలం అవుతాయి. కీలక సమయంలో బంధువర్గం సహాయసహకారాలు నామమాత్రంగా లభిస్తాయి. ఆదాయానికి మించిన ఖర్చుని అదుపులో పెట్టడానికి ప్రయత్నించి విజయం సాధిస్తారు. చాలా సందర్భాలలో పొదుపు క్రమశిక్షణ మీకు అండగా నిలుస్తాయి. సంతానం లేని వారికి సంతానప్రాప్తి, వివాహం కాని వారికి వివాహప్రాప్తి కలుగుతుంది. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి సానుకూలమైన ఫలితాలు. మీ వృత్తికి సంబంధించిన వివరాలు గోప్యంగా ఉంచండి. లేనిపక్షంలో నష్టపోయే ప్రమాదం ఉంది. ముఖ్య ప్రయాణాలు, రహస్య ప్రయాణాలు లాభిస్తాయి. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులు, లైసెన్సులు లీజులు లాభిస్తాయి. దైవానుగ్రహం వెన్నంటి రక్షిస్తున్నట్లుగా భావిస్తారు. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలకు, సేవాసంస్థలకు, సాంస్కృతిక సేవాసంస్థలకు మంచి పేరుప్రఖ్యాతులు లభిస్తాయి. కష్టపడటంలో ఉన్న ఆనందాన్ని గుర్తిస్తారు. సంతానాన్ని చదువుకోసం విదేశాలకు పంపించే ప్రయత్నాలు ఫలిస్తాయి. కార్యాలయంలో మీ పనితీరు చాలా మందికి నచ్చదు. ఉద్యోగం చేయడం కత్తిమీద సాముగా తయారవుతుంది. మీరు చేసే పని ఒకరికి మంచి అనిపిస్తే, పదిమందికి చెడు అనిపిస్తుంది. కష్టపడి సాధించుకున్న పదవి మానసిక అశాంతికి కారణం అవుతుంది. సర్వీస్‌లో వివాదస్పద వ్యక్తిగా మిగలకుండా ఉండడానికి కొన్ని ప్రయోజనాలు వదులుకుంటారు. ప్రత్యర్థులలో ఐకమత్యం లేకపోవడం మీకు లాభిస్తుంది. ఇతరులపై మీరు చేసే ఆరోపణలకు సంబంధించిన విషయాల తాలూకు సాక్ష్యాధారాలు లభిస్తాయి. అన్ని విషయాలు మీ అదుపులో ఉన్నట్లుగానే పరిస్థితులు ఉంటాయి. ఒప్పందాలు, ఒడంబడికలు తొందరగా పూర్తిచేయటమే మంచిది. ఆలస్యం

చేస్తే మీ ప్రయోజనాలకు ఇబ్బంది కలుగవచ్చు. మీ ఇంటి ఆడపడుచులకు అన్యాయం జరగకుండా గృహ, ఆస్తి విషయాలను సక్రమంగా పర్యవేక్షిస్తారు. వాయిదా పడుతున్న ఒక ముఖ్య విషయం పరిష్కారం అవుతుంది. రాజకీయ పలుకుబడి వల్ల మీకు టెండర్లు వస్తాయి. మీరు అందలం ఎక్కించిన రాజకీయ నాయకులు, మీ ద్వారా ఉద్యోగం పొందినవాళ్ళు ఎవరైతే ఉన్నారో వాళ్ళ వల్ల మీకు ఇబ్బందులు కలుగుతాయి. జాగ్రత్త వహించండి. మీకు మేలు జరిగే పత్రాలు, డాక్యుమెంట్స్ మొదలైనవి ఆలస్యంగా అధికారుల పరిశీలనకు వస్తాయి. దూరప్రాంత ప్రయాణాలు, దూరప్రాంత విద్యాసంబంధమైన విషయాలు కష్టంమీద ఫలిస్తాయి. పోటీపరీక్షలకు సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉంటాయి. మీ పేరును, మీ సంస్థ పేరును ఉపయోగించుకొని లాభపడే అవకాశవాదుల నిజస్వరూపం తెలుస్తుంది. ముఖ్యమైన విషయాలలో జీవితభాగస్వామితో విభేదాలు రావచ్చు. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. జ్యేష్ఠ సంతానవిషయంలో ప్రత్యేకశ్రద్ధ అవసరం అవుతుంది. సంతానాన్ని గారాబం చేయడం వలన ఏర్పడిన పరిస్థితులు మీకు మింగుడుపడవు. పునరాలోచన చేసి కఠినంగా వ్యవహరిస్తారు. బంధువులలో అంతర్గత రాజకీయాలు చికాకు కలిగిస్తాయి. స్నేహితుల వల్ల ఆర్థికంగా నష్టపోతారు. మార్పురాని వ్యక్తులలో మార్పు తేవడానికి ఇక ప్రయత్నం చేయవద్దు. అంతర్గత రాజకీయాల కారణంగా ఒకరికి తెలియకుండా మరొకరికి సహాయం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. పన్నులు చెల్లించవలసిన దానికన్నా అధికంగా చెల్లించవలసి వస్తుంది. చోరభయం పొంచి వుంది. అన్ని విషయాలలో భద్రతకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోండి. కొంత మందితో సిద్ధాంతపరమైన అంశాలు ప్రాతిపదికగా విభేదాలు వస్తాయి. సిద్ధాంతాలకు కట్టుబడే వ్యక్తిగా ప్రఖ్యాతి వస్తుంది, అవకాశవాదిగా ముద్రపడదు. చట్టపరమైన చిక్కుల్లో ఉన్న మీ వాళ్ళను రక్షించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇందువలన సంవత్సరాంతంలో మీ పరపతి దుర్వినియోగం అవుతుంది. ఇతరుల జీవితాలు సరిదిద్దవలసిన బాధ్యతలు మీమీద పడతాయి. గతంలో మీకు అనుకూలంగా వచ్చిన ఉత్తర్వులు ఈసారి అమలులోకి వస్తాయి. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. సౌకర్యాలు పెరుగుతాయి. ఆర్థికంగా ఇతరత్రా అభివృద్ధి సాధించడానికి అవకాశాలు ఎక్కడ లభిస్తాయో తెలివిగా గమనిస్తారు. తద్వారా లాభపడతారు. విద్యాసంబంధంగా నూతన కోర్సులను అభ్యసిస్తారు. సంవత్సర మధ్యంలో జీవితభాగస్వామి ఆరోగ్యం గురించి, పెద్దల ఆరోగ్యం గురించి శ్రద్ధవహించవలసి ఉంటుంది. వివాదాస్పద వ్యవహారాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటారు. అయినప్పటికీ వివాదస్పదమైన వ్యవహారాలు మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తాయి. అయితే మీకున్న మంచిపేరు వల్ల సమస్యలను అధిగమించగలుగుతారు. శత్రువర్గం బలపడి ఉండటం మీకు ఇబ్బంది కలిగించే అంశంగా మారుతుంది. బినామీ పేర్లతో చేసే వ్యాపారాలలో లాభపడతారు. టీ.వీ., సినీరంగంలోని వారికి, యాంకర్లకు, కళాకారులకు నూతన అవకాశాలు కలిసి వస్తాయి. వచ్చిన అవకాశాలను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటారు. ముఖ్యమైన విషయాలు గోప్యంగా ఉంచటం వల్ల ఎంతగానో లాభపడతారు. మీరు ఊహించని ఒక నూతన బాధ్యతను సంతోషంగా స్వీకరిస్తారు. బదిలీ కోరుకునే వారికి ఉద్యోగంలో బదిలీ లభిస్తుంది. విదేశీ

ఉద్యోగ, విద్యాయత్నాలు ఫలిస్తాయి. ప్రతిష్ఠాత్మకమైన యూనివర్సిటీలలో సీటు లభిస్తుంది. **ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం సుబ్రహ్మణ్య పాశుపత హోమం చేయాలి, సర్వదోష నివారణా కంకణం ధరించాలి.** మీరు చేసిన ఆధ్యాత్మిక కార్యక్రమాల తాలూకు విషయాలు పదిమంది మెచ్చుకునేలా ఉంటాయి. చాలామంది మీ మార్గాన్నే అనుసరిస్తారు. మానసిక సంతోషం కోసమే ధర్మకార్యాలు చేస్తారు. ప్రచారం కోసం కాదు. మనల్ని మనం సంస్కరించుకుంటే సమాజాన్ని ఉద్ధరించినట్లే అని భావిస్తారు. ఎవరు చెప్పకుండా మీకు మీరే కొన్ని మార్పులు తెచ్చుకుంటారు. మనం ఇతరులకు ఏమి చేశాం అన్నది ఆలోచించండి. ఇతరులు మీకు ఏమి చేశారని ఆలోచించవద్దు. నిరాశ చెందవద్దు. మీ కర్తవ్యాన్ని మీరు నిర్వహిస్తారు. ఫలితం కోసం ఎదురుచూడరు. ఈ సంవత్సరం ప్రథమార్థం, ద్వితీయార్థం రెండూ బాగున్నాయి.

**స్త్రీలకు ప్రత్యేకం :–** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం అనుకూలంగా ఉంది. మీరు కోరుకున్న ఉద్యోగం లభించడం మీ మానసిక ఆనందానికి కారణం అవుతుంది. వైద్య విద్యలో రాణిస్తారు. వ్యాపారపరమైన విషయాలు, వ్యాపారంలో రొటేషన్‌లు బాగుంటాయి. లీజులు, లైసెన్స్‌లు, రెన్యువల్స్ మీకు అనుకూలంగా మారుతాయి. జాలి, దయ లేని అధికారుల వల్ల కొంతకాలం ఇబ్బందిపడతారు. వంశపారంపర్యంగా రావలసిన ఆస్తిలో మీ వాటా మీకు దక్కుతుంది. జ్యేష్ఠ సంతాన విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచవలసి వస్తుంది. మొండివాళ్ళను సరైన దారిలో పెట్టవలసిన బాధ్యత మీపై పడుతుంది. ఆవేశంలో మీరు మాట్లాడిన మాటలకి బాధపడి చింతించవలసి ఉంటుంది. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజ చేసేటప్పుడు అభిషేకంలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి. జీవితభాగస్వామి, తత్సమానమైన వారితో విభేదాలు ఏర్పడి విడిపోవడం సంభవిస్తుంది (ఇది కొందరికి మాత్రమే). మీపై ఇతరుల పెత్తనం ఉండకూడదని తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. విద్యాపరంగా కొన్ని కొత్త నిర్ణయాలు తీసుకుని నూతన కోర్సులను పూర్తిచేసి అనుకూలమైన ఫలితాలను సాధిస్తారు. సరదాగా మీరు అభ్యసించినటువంటి కోర్సు ఇప్పుడు మీకు అక్కరకు వస్తుంది. దూరదృష్టితో మీరు చేసే ప్రతి పని మీకు కలిసి వస్తుంది. మీ చెడు కోరుకునే వారు మీకు అత్యంత సమీపంలో ఉన్నారన్న విషయాన్ని గుర్తించి, అత్యంత జాగ్రత్తలు తీసుకోండి. స్వగృహ యోగం కలుగుతుంది. ఉద్యోగపరంగా ప్రమోషన్ లభిస్తుంది. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. విద్యాసంబంధమైన విషయాలలో తిరుగులేని ఫలితాలను సాధిస్తారు. పోటీపరీక్షలలో మీరుపడ్డ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. మీవల్ల కాదని అందరూ అనుకున్న సీటు మీకు లభిస్తుంది. అదే కోణంలో మీవల్ల కాదని అందరూ భావించిన కొన్ని కార్యక్రమాలని మీరు నిర్విఘ్నంగా పూర్తిచేస్తారు. పూజలలో ప్రథమ తాంబూలాన్ని వాడండి. వైద్యవిద్యకు సంబంధించిన మీ కృషి ఫలిస్తుంది. ఎంతో కష్టతరమైన కార్యక్రమాలను ఎవరి ప్రోత్సాహం లేకుండా ఒంటరిగా పోరాడి సాధిస్తారు. కుటుంబ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారు. కుటుంబానికి అండగా నిలబడతారు. సంతాన సంబంధ విషయాలలో స్వల్ప ఒడిదుడుకులు ఏర్పడతాయి. మొండిగా ఉన్న సంతాన విషయంలో ఎంతో ఓర్పు వహిస్తారు. మెల్లగా మంచి మాటలతో వారిని దారిలో పెట్టగలుగుతారు. జీవితభాగస్వామితో విభేదాలు వస్తాయి. సర్దుకొనిపోవడానికి ప్రయత్నిస్తారు. కొందరి విషయంలో జీవితభాగస్వామితో విసిగిపోయి విడిపోవడం

సంభవిస్తుంది. నిజం నిప్పులాంటిది అది ఎప్పటికైనా బయటపడుతుంది. అదే విధంగా మీ నిజాయితీ వెలుగు చూస్తుంది. గోరంతలు కొండంతలుగా చేసి మీమీద అపవాదులు ప్రచారం చేసిన వాళ్ళు తలదించుకునే పరిస్థితి వస్తుంది. దీపారాధన చేసే కుందిలో రెండు చుక్కలు పరిమళగంధం వేసి దీపారాధన చేయండి. కార్యాలయంలో అనుకూలమైన వాతావరణం ఉంటుంది. సంవత్సర ద్వితీయార్థంలో నూతన అవకాశాలు కలిసి వస్తాయి. విదేశీయాన ప్రయత్నాలు ఫలిస్తాయి. వైవాహిక జీవితంలో చిన్నచిన్న ఒడిదుడుకులు ఏర్పడే పరిస్థితులు గోచరిస్తున్నాయి. మీ పిల్లలపై ఇతరులు చూపే మమకారం మీకు కృత్రిమంగా తోస్తుంది. మీ పిల్లలపై ఇతరుల పెత్తనం మీకు నచ్చని విషయం అవుతుంది. ఒకప్పుడు మీరు అత్యంత గౌరవించిన వ్యక్తులే మీకు బద్ధశత్రువులు అవుతారు. మీ దైనందిన జీవితానికి భిన్నంగా నూతన రంగాలలో ప్రవేశించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే అందులో రాణింపు, గుర్తింపు లభిస్తాయి. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. పిల్లలను మందలించేటప్పుడు పరుష పదజాలాలను ఉపయోగించవద్దు. దివాళా తీసిన ఫైనాన్స్ కంపెనీ నుండి కొద్దోగొప్పో డబ్బులు వస్తాయని ఆశ పెట్టుకుంటారు. ఆశ నిరాశ అవుతుంది. కీలకమైన విషయాలలో తల్లిదండ్రుల సలహాలు కోరుతారు. మీ బాధను, మీకు జరుగుతున్న అన్యాయాన్ని, మీ ఆక్రోశాన్ని వెల్లడి చేసుకుంటారు. బంధువుల, స్నేహితుల మధ్య మంచి వాతావరణం సమకూర్చడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యూటీపార్లర్లు, అలంకార సంబంధమైన వ్యాపారాలు, పరిశోధనలు లాభిస్తాయి. వ్యాపారసంబంధమైన విషయాలలో రొటేషన్ బాగుంటుంది. లాభాలు బాగుంటాయి. స్వల్పంగా వ్యాపార విస్తరణ చేస్తారు. ఉన్నతాధికారుల, రాజకీయ నాయకుల అండదండలు లభిస్తాయి. మీ పేరుమీద ఉన్న ఓ స్థిరాస్తి విలువ పెరుగుతుంది. ఆస్తులను కొనే విషయంలో ఇతరులకు సలహాలు ఇవ్వవద్దు. అనవసరమైనటువంటి ఆలోచనలతో, అపోహలతో మోసగాళ్ళకు జీవితంలో తావు ఇవ్వకండి. పెద్దల నిర్ణయమే మీకు మేలు చేస్తుంది. ప్రేమ వివాహాలు కలిసిరావు. ఇతరులకు చేబదులుగా ధనం ఇవ్వొద్దు, తీసుకోవద్దు. అంతగా డబ్బు ఇవ్వవలసి వస్తే అప్పుగా ఇవ్వొద్దు, దానంగా ఇవ్వండి. రాజకీయపరమైన వాతావరణంలో ప్రవేశించవలసి వస్తుంది. రాజకీయపదవి లభిస్తుంది. మీ పేరుమీద ఇతరులు చేసే వ్యాపారాలు అంతంతమాత్రంగా ఉంటాయి. సామాజిక సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. మానవ సేవే మాధవ సేవ అన్న సూక్తిని పాటిస్తారు. ఆత్మీయవర్గం సూటిపోటి మాటలు బాధిస్తాయి. వృద్ధులపట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కలిగి ఉంటారు. డాక్టర్లకు, చార్టెడ్ అకౌంటెంట్లకు, ఇంజనీర్లకు, విద్యాసంస్థలు నడిపేవారికి, హోటల్ వ్యాపారం చేసేవారికి కాలం అనుకూలంగా ఉంది. రాబడి, ఆదాయానికి సంబంధించి సమతుల్యత సక్రమంగా చూసుకోండి. గతంలో దొర్లిన పొరపాట్లు మరల జరగకుండా జాగ్రత్తవహించండి. విద్యార్థినీ విద్యార్థులకు ఈ సంవత్సరం అనుకూలంగా ఉంది. విద్యార్థినీవిద్యార్థులు జ్ఞానచూర్ణాన్ని సేవించడం, సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించడం, మేధాదక్షిణామూర్తి రూపును మెడలో ధరించడం వలన మంచి ఫలితాలు పొందగలుగుతారు. ప్రభుత్వపరమైన ఉత్తర్వులు మీకు లాభాన్ని చేకూరుస్తాయి. సంగీత, సాహిత్యరంగాలలో అవార్డులు, కీర్తిప్రతిష్టలు లభిస్తాయి. పలుకుబడి, డబ్బులతో ఎంతపనైనా సులభసాధ్యం చేస్తుందని గ్రహిస్తారు. విద్య, సాంకేతిక, క్రీడారంగాలలో విశేషంగా రాణిస్తారు. మీ శక్తిసామర్థ్యాలకు గాను, ప్రభుత్వపరంగా, ప్రైవేట్‌పరంగా గౌరవ

పురస్కారాలు లభిస్తాయి. పోటీపరీక్షలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటారు. ఎలాగైనా విజయం సాధించాలనే మీ మొండితత్వం మంచి ఫలితాలను ఇస్తుంది. ప్రేమవివాహాలకు సంబంధించిన కీలకమైన నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సాంకేతిక విద్యాపరంగా చక్కగా రాణిస్తారు. తల్లిదండ్రులతో పెనవేసుకున్నటువంటి అనుబంధాలు ఏమవుతాయోనని సందిగ్ధ వాతావరణం ఏర్పడుతుంది. ఉద్యోగంలో పదోన్నతులు పొందుతారు. కొన్ని సందర్భాలలో న్యాయస్థానాలను ఆశ్రయించవలసి వస్తుంది. యోగా, మెడిటేషన్ వంటివి మంచి ఫలితాలను ఇస్తాయి. కొద్దికాలం గైనకాలజీ సమస్యలతో బాధపడతారు. అవివాహితులైన వారికి వివాహకాలం. సంతానం లేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి విశేషంగా శ్రమిస్తారు. కుటుంబ బరువుబాధ్యతలలో భాగం పంచుకుంటారు. ఆర్థికపరమైన విషయాలు బాగున్నాయి. సహోదరసహోదరీ వర్గాన్ని తప్పులు చేసినా వెనకేసుకొస్తారు. తోటివాళ్ళ ముందు ప్రతిష్ఠను నిలబెట్టుకోవడానికి ఆరోగ్యం, నిద్ర, ఆహారాన్ని లెక్కచేయకుండా శ్రమిస్తారు. మంచి ఫలితాలను సాధిస్తారు. మీ తోటివాళ్ళు ఏమీ శ్రమించకపోయినా దాదాపుగా మీతో సరిసమానమైన ఫలితాలనే సాధిస్తారు. ఇది మీ ఆలోచనకు అంతుచిక్కని విషయంగా మారుతుంది. మొత్తంమీద ప్రథమార్థం, ద్వితీయార్థం రెండూ బాగున్నాయి.

**శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతకంలో ఉన్న విశేషాలను, దోషాలను తెలుసుకోండి.**
**నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 8466932224, 8466932225**

## యజ్ఞ-భస్మం

యజ్ఞయాగాది క్రతువులు చేయడం వల్ల విశేషమైన మేలు జరుగుతుందని పురాణాలు, వేదాలు చెబుతున్నాయి. సాక్షాత్తు శ్రీకృష్ణపరమాత్మ యాగాది క్రతువులు శుభఫలితాల గురించి భగవత్ గీతలో చెప్పియున్నాడు. ఖర్చుతో కూడుకున్న హోమ క్రతువులు అందరూ చేయలేరు. జాతకంలో గ్రహగతులు బాగా లేకపోతే హోమం చేసి ఆ దోషాలను నివారించవచ్చును. మహాపుణ్యక్షేత్రంలో 16 హోమ క్రతువులు చేసిన హోమ భస్మాన్ని మీకు అందిస్తున్నాము. దీనిని ధరించడం వల్ల యజ్ఞం చేసిన ఫలితం లభిస్తుంది. దీనిని ధరించి శుభ ఫలితాలు పొందండి. స్త్రీలు, పురుషులు, పిల్లలు అందరూ దీనిని ధరించవచ్చు.

## అష్టమూలికా గుగ్గిలం

పూజాకార్యక్రమంలోనూ, శుక్ర, శని, మంగళ వారాలలో ఇంట్లో గుగ్గిలం పొగవేయుట ఉత్తమము. ఇది దుష్ట శక్తులకు ఉద్వాసన. అపకారం చేసే క్రిమికీటకాదులు నశిస్తాయని సైంటిస్టులు కూడా అంటారు. సాధారణంగా ఉపయోగించే గుగ్గిలం కన్నా అష్టమూలికలతో మేళవించిన అష్టమూలికా గుగ్గిలం శ్రేష్ఠమైనది. వ్యాపార సంస్థలలోనూ, వాస్తు దోష పరిహారానికి ఈ గుగ్గిలం పొగ శ్రేష్ఠమైనది. తేడా స్పష్టంగా తెలుస్తుంది.



# 2023-2024 లో మిథునరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 02 | వ్యయం - 11 | రాజ - 02 | అవ - 04 |

**మృగశిర 3, 4 పాదములు, ఆరుద్ర 4 పాదములు, పునర్వసు 1, 2, 3 పాదముల యందు పుట్టినవారు "కా, కి, కూ, ఖం, జ్ఞ, ఛ్చా, కే, కో, హా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మిథునరాశికి చెందినవారు.**

## 2023-2024 సంవత్సర ఫలితములు

ఈ రాశివారికి ఈ సంవత్సరం అనుకూలంగా ఉంది. చతుర్ధ పంచమస్థానాలలో కేతుగ్రహ సంచారం, దశమ లాభస్థానాలలో గురురాహువుల సంచారం, భాగ్యస్థానంలో శని, రవిచంద్ర గ్రహణాలు, గురుశుక్ర మౌఢ్యమిలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. బిందుప్రస్థార అష్టకవర్గులో గురువు నాలుగు బిందువులతో, శని నాలుగు బిందువులతో, శుక్రుడు ఐదు బిందువులతో మంచి బలం కలిగి ఉన్నారు. కార్యక్రమాలను సానుకూలపర్చుకోవడానికి, విజయాన్ని సాధించడానికి అనేక మందితో పరిచయాలు పెంచుకోవడం, సంఘంలో పరువుప్రతిష్ఠలను పెంపొందించుకునే ప్రయత్నాలు ఫలిస్తాయి. కార్యానుకూలత ఎక్కువగా ఉంటుంది. పెద్దవాళ్ళతో, కీలకమైన స్థానాలలో ఉన్నవారితో లబ్ధి చేకూరుతుంది. విదేశీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఇబ్బందులను అధిగమించి, విద్యారంగంలో అనుకూలమైన ఫలితాలను సాధిస్తారు. విదేశీయాన సంబంధమైన విషయాలు, శుభకార్యాలు ముడిపడతాయి. నూతన విద్యను అభ్యసిస్తారు. ఆర్థికంగా బాగుంటుంది. ఆరోగ్యం బాగుపడుతుంది. ప్రజాసంబంధాలు, రాజకీయ విషయాలు బాగుండవు. డబ్బులతో అన్నీ సాధించలేమని గుర్తిస్తారు. మీ వ్యూహానికి ప్రత్యర్థులు అంతకంటే గొప్ప వ్యూహాన్నే రచించి అమలు చేస్తారు. రాజకీయ నిర్ణయాలు అగ్ని పరీక్షలా నిలుస్తాయి. వర్గాన్ని కూడగట్టలేరు. ప్రజాకర్షణ బాగా తగ్గుతుంది. గ్రూపువర్గాన్ని కూడగట్టలేరు. గ్రూపు రాజకీయాలు ఫలించవు. పోటీపరీక్షలన్నింటిలో అనుకూల ఫలితాలు వస్తాయి. మధ్యవర్తిత్వం అంగీకరించరు. ఇందువల్ల ఇరువర్గాలకు దూరమవుతారు. అదే సమయంలో ఇంట్లోవాళ్ళు సన్నిహితమవుతారు. ప్రతిరోజూ హనుమాన్ సింధూర్ నుదుటన ధరించండి. నూతన వ్యాపారం లాభిస్తుంది. ఆర్థిక విషయాల ఒత్తిడిని తగ్గించుకునే విషయంలో ఇంట్లో వారి సహకారం, సలహాలు, పెద్దల సహాయ సహకారాలు ఎంతగానో ఉపయోగపడతాయి. గృహం, స్థలం, వాహన మార్పులు సూచిస్తుంది. పండ్ల తోటలు, పూల మొక్కలు, అలంకార సామగ్రి, సుగంధద్రవ్యాలు, డెకరేషన్, గృహ నిర్మాణ మొదలగు రంగాల్లో ఉన్నవారికి విశేషమైన కలుసుబాటు వస్తుంది. బంగారం, వెండి, వంటి విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఇంట్లో వాళ్ళని సంతృప్తిపరుస్తారు. మీ

భావాలు బయటపడకుండానే ప్రవర్తిస్తారు. అగ్రిమెంట్స్, కాంట్రాక్టులు మరియు మార్కెటింగ్, వాణిజ్య ప్రదర్శనలు ప్రకటనలు ఉత్తరప్రత్యుత్తరాలు లాభిస్తాయి. కంటికి సంబంధించి సైట్ పెరిగే అవకాశం ఉంది. కొనుగోలు, అమ్మకాల విషయంలో మధ్యవర్తుల మాట వినకుండా స్వయంగా వాస్తవాలు పరిశీలించి నిర్ణయాలు తీసుకోండి. స్పెక్యులేషన్‌కు దూరంగా వుండండి. శత్రువర్గం ఇబ్బంది పెట్టలేని స్థాయిలో ఉంటారు. ఒకనాటి మిత్రులు అగర్భశత్రువులు అవుతారు. సన్నిహితుల ఆంతర్యం తెలుసుకుని జాగ్రత్తపడడానికి ప్రయత్నించండి. అందరూ బలహీనులు అని భావించవద్దు. సమయం కోసం వేచి ఉన్నారని గ్రహించండి. సబ్‌కాంట్రాక్టులలో మీ వాటా మీకు రావడానికి కొన్ని అవాంతరాలు ఏర్పడుతాయి. వాటిని దాటుకునే మీ వాటా సాధిస్తారు. జీవితంలో నెరవేరవు అనుకున్న ముఖ్య కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తిచేస్తారు. సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలగిపోవడానికి సర్పదోషనివారణా చూర్ణముతో సర్వరక్షాచూర్ణము కలిపి స్నానం చేయండి (తలస్నానం చేయరాదు). జీవిత భాగస్వామి పేరుమీద చేసే వ్యాపారం బాగుంటుంది. ధనం ఒక్కటే ప్రధానమైన ఆకర్షణగా నిలుస్తుంది. ఎంతమందికి ఎన్నివిధాలుగా సహాయపడినా కృతజ్ఞత, అభిమానం అనేది మచ్చుకైనా కానరాదు. ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడానికి కుటుంబాన్ని పోషించడానికి మరీ ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు గట్టి పునాది వేయడానికి అందుకు అవసరమైన ధనం కోసం సిద్ధాంతాన్ని తాకట్టు పెట్టవలసి వస్తుంది. పెద్దల సంక్షేమానికి ఎక్కువ ఖర్చు చేస్తారు. మోకాళ్ళకు సంబంధించిన నొప్పులు మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. స్త్రీ సంతానానికి సంబంధించిన విషయంలో మీకు సంతోషం కలుగుతుంది. వాళ్ళ పురోగతి బాగుంటుంది. నక్క మనస్తత్వం కలిగిన వ్యక్తులను మళ్ళీ ప్రోత్సహించకూడదు అని కఠిన నిర్ణయం తీసుకుంటారు. మీ సహాయసహకారాలు అందించరు. మీ విలువ గుడ్‌విల్ అందరికీ తెలిసివస్తుంది. స్త్రీలతో ఏర్పడిన సమస్యలు సమసిపోతాయి. విద్యార్థినీవిద్యార్థులు జ్ఞానచూర్ణాన్ని సేవించడం, సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించడం, మేధాదక్షిణామూర్తి రూపును మెడలో ధరించడం వలన మంచి ఫలితాలు పొందగలుగుతారు. అసత్య ప్రచారం చేస్తున్న మీ ప్రత్యర్థులు మీకన్నా బలవంతులైనా లెక్కచేయరు. వాళ్ళ ద్వారా వచ్చిన రాయబారాలు, రాజీయత్నాలు మీరు నమ్మరు, నమ్మినట్లు నటిస్తారు. పరిస్థితులను జాగ్రత్తగా అంచనావేసి స్వంత వ్యూహాలను అమలుచేస్తారు. మీరు ధనం పెట్టుబడిగా పెట్టిన దివాళా తీసిన కంపెనీ నుంచి కొద్దో గొప్పో ధనం వస్తుందని ఆశిస్తారు. మీ ఆశ నెరవేరుతుంది. సాంకేతిక పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. ఐ.ఐ.టి వంటి వాటికి ఎంపిక అవుతారు. కొంతమందికి మొండికిపడిన బకాయిలు చేతికి అందివస్తాయి. ఓం నమశ్శివాయ వత్తులతో, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. వివాహాది శుభకార్యాల విషయంలో కుటుంబపరంగా సమిష్టి నిర్ణయం తీసుకుంటారు. ఎక్కువ ఆలస్యం చేయకుండా శుభకార్యాలను ఘనంగా నిర్వహిస్తారు. పార్టీ మారడం వల్ల మంచి రాజకీయ ఫలితాలు పొందగలుగుతారు. చిన్నాచితకా వ్యాపారాలు, చేతివృత్తులు, ఆధ్యాత్మిక సంబంధమైన వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. గతించిపోయిన ఆత్మీయుల జ్ఞాపకాలు మనసుని బాధిస్తాయి. సువర్ణాభరణాల భద్రతా విషయంలో జాగ్రత్తలు

అవసరం. జీవితంలో సాధించే విజయాలకు ప్రధానంగా దైవానుగ్రహమే కారణమని నమ్ముతారు. వృత్తి ఉద్యోగాలలో బదిలీ సమస్యగా మారవచ్చు. ఆత్మీయవర్గానికి దూరంగా కొంతకాలం ఉండవలసిన పరిస్థితి ఉంటుంది. సొంతవారితో మాట్లాడడానికి తీరికలేని పని, ఒత్తిడి, చికాకు కలిగిస్తుంది. మీ జుట్టు సంరక్షణకు రుద్రజడ ఉపయోగించండి. సంవత్సర ద్వితీయార్థంలో వ్యక్తిగత శ్రమ, జీవితభాగస్వామి అదృష్టం తోడై మంచితనంతో ఆస్తి, ధనం సంపాదిస్తారు. సంతానం వల్ల కుటుంబానికి కీర్తిప్రతిష్ఠలు వస్తాయి. అన్నింటికన్నా ప్రతిష్ఠను నిలబెట్టుకోవడానికి ప్రాధాన్యతను ఇస్తారు. మీ వ్యక్తిగత పరపతి పెరగడంతో పాటు శత్రువులు కూడా పెరుగుతారు. సమాజంలో ఓ స్థాయి కలిగిన వారు మీపై నిష్కారణంగా అసూయద్వేషాలు పెంచుకుంటారు. కొందరి వల్ల కొన్ని ఉ పయోగాలు ఏర్పడతాయి. చాలామంది మీపట్ల నమ్మకం కలిగి వాళ్ళ సమస్యలు చెప్పుకుంటారు. వాళ్ళ సమస్యలను పరిష్కరించి అందరి దగ్గర ఒక నమ్మకాన్ని ఏర్పర్చుకోగలుగుతారు. విదేశీయాన విషయాలు, విదేశాలలో చదువుకోవడానికి చేసే ప్రయత్నాలు, విదేశీ వ్యాపారాలు, గ్రీన్‌కార్డు మొదలైనవి సానుకూలపడతాయి. ఎగుమతి, దిగుమతికి సంబంధించిన వ్యవహారాలలో కొంత మెలకువ అవసరం. క్రెడిట్ కార్డులు, బ్యాంకు వ్యవహారాలూ, పొదుపు డిపాజిట్‌లు తదితర వ్యవహారాలలో జాగ్రత్తగా ఉండటం మంచిది. ఎటువంటి బెట్టింగ్‌లలో పాల్గొనవద్దు, నష్టపోతారు. ఇతరులకు సంబంధించిన బరువుబాధ్యతలు మీపై వేసుకోవడానికి ప్రయత్నించవద్దు. బంధువులకు సహాయం చేయడం వల్ల గృహంలో కొన్ని చికాకులు ఎదురవుతాయి. ఈ సంవత్సరం వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు అవసరం. వ్యాపారంలో అధునాతనమైన పద్ధతులను అవలంబించి మంచి అభివృద్ధి సాధిస్తారు. ప్రభుత్వపరమైన ఉత్తర్వులు, కాంట్రాక్టులు మీ అంచనాల మేరకు ఫలిస్తాయి. మీరు కొన్ని స్థిరాస్తుల విలువ అనూహ్యంగా పెరుగుతుంది. మీ సంస్థలోని భాగస్వాములు, కార్యాలయంలోని సహోద్యోగులు, ఓర్పులేని వారై ఉంటారు. ఇది మీకు ఇబ్బంది కలిగించే అంశంగా మారుతుంది. ఆరోగ్యపరంగా స్వల్పజాగ్రత్తలు అవసరము. పార్శ్వపు నొప్పి బాధించే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. ఇ.ఎన్.టి సమస్యలు రావచ్చు. సంవత్సర ద్వితీయార్థంలో ఆర్థికప్రణాళికలు, నూతనమైన రూపురేఖలు దిద్దుకుంటాయి. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. స్త్రీల వలన కొన్ని ప్రయోజనాలు లభిస్తాయి. ఇంటి ఖర్చు తగ్గించడానికి మీరు చేసే ప్రయత్నాలు బెడిసికొడతాయి. భూమికట్టడాలు, జల సంబంధిత వ్యాపారాలు కలిసి వస్తాయి. స్వయంపర్యవేక్షణ లేక ఇతరుల మీద పూర్తిగా బాధ్యతలు వదిలివేయడం వల్ల కొన్ని అనుభవాలు నేర్చుకుంటారు. మంచితనం, కుటుంబ, వంశ గౌరవం చాలా సందర్భాలలో ఆదుకుంటుంది. కొన్ని సందర్భాలలో చదివిన చదువుకు, చేసే ఉద్యోగానికి సంబంధం ఉండదు. బిజినెస్ మేనేజ్‌మెంట్, ఐ.టి. రంగాలలో, సాఫ్ట్‌వేర్ రంగాలలో రాణిస్తారు. అన్నింటికీ మీ శక్తిసామర్థ్యాలే జవాబు అవుతాయి. నమ్మకద్రోహులు అడుగడుగునా ఎదురవుతారు. వీళ్ళు స్నేహితులలోనూ, బంధువులలోనూ, ఆత్మీయవర్గంలోనూ ఉంటారు అనే ఆలోచన వద్దు. మీ సేవలు ఉపయోగించుకుంటారు. సేవచేయడం తప్పుకాదు. కానీ ప్రయోజనాలు ఎదుటివాళ్ళకు చేరకుండా జాగ్రత్తపడండి. ఈ రాశివారు జలక్రీడలు,

ఈతలకు దూరంగా ఉండటం చెప్పదగిన సూచన. పార్ట్‌టైం, టెంపరరీ ఉద్యోగాలు చేస్తున్న వారికి పర్మినెంట్ ఉద్యోగం లభిస్తుంది. ప్రాంతీయ సంబంధమైన విభేదాలు మీపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా ఏదైనా పని చేసేటప్పుడు సన్నిహితులను, నిపుణులను సంప్రదించండి. ఆర్థికాభివృద్ధి కొరకు, ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. ప్రతి విషయంలోనూ జీవితభాగస్వామికి వివరణ, సంజాయిషీ ఇవ్వవలసి రావటం మీ మనోవేదనకు కారణం అవుతుంది. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా మీ బాధ్యతలను మీరు సక్రమంగా నిర్వర్తించగలుగుతారు. సమాజంలో మీకున్న పేరుప్రఖ్యాతలను, గుడ్‌విల్‌ను నిలబెట్టుకోగలుగుతారు. కష్టపడి పనిచేసి ఫలితాలను ఆశిస్తారు. కష్టపడకుండా ఎలాంటి ఫలితాలను ఆశించరు. కొన్ని సందర్భాలలో చేతినిండా పనిఉంటే బాగుంటుంది, క్షణం తీరికలేకుండా పని ఉంటే బాగుండును అని అనిపిస్తుంది. ఎవరో అద్భుతాలను సాధించి ఉద్ధరిస్తారని ప్రోత్సహిస్తారు, అవి ఫలించవు. మీరే కష్టపడి సాధిస్తారు. అంటే సామర్థ్యం లేని వ్యక్తులను ప్రోత్సహించడం ద్వారా కార్యనష్టం, సమయం వృథా కావడం జరుగుతుంది. ఎవరిని ఏ పనికి ఉపయోగించుకోవాలో బేరీజు వేయడంలో చాలాసార్లు పొరబడతారు. మనుషుల మనోభావాల్ని స్పష్టంగా చదవగలరు. సంతానం విషయంలో కొన్ని కఠినమైన నిర్ణయాలు అనివార్యం అవుతాయి. ప్రేమ వివాహాలు విఫలం అవుతాయి. తాత్కాలిక వ్యామోహంలో జీవితాన్ని కష్టాలపాలు చేసుకోవద్దు. విద్యారంగంలో కృషి చేసేవారికి ఆరంభంలోనే ఉద్యోగం వస్తుంది. చాలా సందర్భాలలో మీ మేదస్సు ప్రశంసించబడుతుంది. వాస్తవిక దృష్టితో ఆలోచించి తెలివితేటలు, శక్తిసామర్థ్యాలు కలిగిన వారిని దరిచేర్చుకుంటారు. కుల, మత, వర్గాలకు అతీతంగా శక్తిసామర్థ్యాలకు పెద్దపీట వేస్తారు. మధ్యవర్తిత్వం చేయడం వల్ల కొన్ని చట్టపరమైన ఇబ్బందులు రావచ్చు. ఆర్థికపరమైన విషయాలలో మధ్యవర్తిత్వం చేయవద్దు. వ్యక్తిగత, కుటుంబ అవసరాలకు ఖర్చులు ఎక్కువ సూచిస్తున్నాయి. ఇతరుల సలహాలు నచ్చేవి అమలు చేయండి. అంతేగానీ ఇతరులు సలహాలు చెప్పడానికి భయపడే వాతావరణం, వీలులేని వాతావరణం మాత్రం కలిగించవద్దు. పట్టుదలతో పాటు, పట్టువిడుపులు కూడా మంచికి దారితీస్తాయని గ్రహించండి. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. ప్రభుత్వపరంగా, ప్రైవేట్‌పరంగా రావలసిన బిల్లులు ఆలస్యం అవుతాయి. ఆర్థికసంస్థల నుండి, బ్యాంకుల నుండి లోనులు తీసుకుంటారు. అతికష్టం మీద ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. ప్రాధాన్యతలేని సీటుకు తాత్కాలికంగా బదిలీ అవుతారు. ఒకపదవికి సంబంధించి మీ పేరు పరిశీలనలో ఉంటుంది. వైరివర్గం గురించిన రహస్య సమాచారం మీ చేతికి అందుతుంది. వాళ్ళు తప్పుచేశారన్న కొన్ని సాక్ష్యాధారాలు మీ చేతికి లభిస్తాయి. తొందరపడకుండా సమయం, సందర్భాల కోసం ఎదురుచూస్తారు. అవివాహితులైన వారికి వివాహకాలం. ఎన్ని రకాలుగా సహాయం చేసినా, ఎంత చెప్పినా కొంతమంది వ్యక్తులలో మార్పురాదని ఆలస్యంగా గ్రహిస్తారు. ఎన్నో ఆర్థికపరమైన అంచనాలు కొన్ని సందర్భాలలో మీరు ఊహించిన దానికన్నా రెట్టింపు అవుతాయి. మీ సంతానం విషయంలో ముఖ్యంగా వారి చదువుల నిమిత్తం కొన్ని స్పష్టమైన నిర్ణయాలు అమలు చేయవలసి


వస్తుంది. అధిక ధనం వెచ్చించవలసిన పరిస్థితి వస్తుంది. వృత్తిపరమైన విషయాలలో మీకంటే పెద్దస్థాయి కలిగిన వారితో అంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఉభయులకు ఆసక్తికరమైన అంశాలపై ఒప్పందం కుదురుతుంది. భూమి సంబంధిత వ్యవహారాలు మరికొన్ని ముఖ్య విషయాలు మీకు అనుకూలంగా మారడం వల్ల సాటివారికి అసూయ పెరుగుతుంది. ముఖ్యంగా స్వజనుల వలన ఊహించని అధర్మ నిర్ణయాలు వినవలసి వస్తుంది. కొన్ని వ్యాపారసంబంధమైన వ్యవహారాలకు మీరు నాయకత్వం వహిస్తారు. మంచి లాభాలు సాధిస్తారు. లాభాలు పంచుకునే విషయంలో పనిచేయని వ్యక్తులకు, సోమరిపోతులకు భాగాలు ఇవ్వవలసిన పరిస్థితి వస్తుంది. ఇలాంటి అనివార్యమైన పరిస్థితి మీ మనోవేదనకు కారణం అవుతుంది. దొంగకు, దొరకు ఒకే న్యాయం అనే తీరు మీరు జీర్ణించుకోలేకపోతారు. ఉద్యోగంలో కీలకమైన బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రత్యామ్నాయం లేని పరిస్థితులలో చాలా మందికి మీరే దిక్కవుతారు. పనిచేసే సామర్థ్యం, నేర్పరితనం మిమ్మల్ని నిలబెడతాయి. అంతేగాని ఎవరో చూపించిన అభిమానం మాత్రం కాదు. కాంట్రాక్టులు శ్రమానంతరం దక్కుతాయి. ఇంటా, బయటా అనుకూలంగా వుంటుంది. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. ప్రేమపెళ్ళిళ్ళకు సంబంధించిన వ్యవహారాలు చికాకు కలిగిస్తాయి. ఇలాంటి వాటిని ప్రోత్సహించరు. పునర్వివాహం చేసుకోవాలనుకునే వారి ప్రయత్నాలు ఫలిస్తాయి. కొన్ని అమ్మకాలకు సంబంధించిన విషయాలలో లాభపడతారు. ఋణాలు తీరుస్తారు. తనఖాలు విడిపిస్తారు. విలువైన వస్తువులను, ఆభరణాలను కొనుగోలు చేస్తారు. అనుకూలమైన ఫలితాలు మొత్తం మీకే దక్కవు. వ్యవహారాలకు ఏమాత్రం సంబంధించని వ్యక్తులకు వాటాలు పంచవలసి వస్తుంది. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల ఇబ్బందులు ఎదురుకావచ్చు, జాగ్రత్త వహించండి. చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేవారికి కాలం చాలా అనుకూలంగా ఉంది. **ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం నవగ్రహ పాశుపత హోమం చేయాలి, శక్తికంకణం లేదా శక్తిరూపు ధరించాలి.** ఉపయోగంలేని వ్యక్తుల సాంగత్యం ఇబ్బందికరంగా మారుతుంది. వాళ్ళను వదిలించుకోవడం మీకు చాలా కష్టంగా మారుతుంది. మేలు చేస్తారని మీరు భావించిన వ్యక్తులు ముఖం చాటువేస్తారు. కీడు చేస్తారనుకున్న వ్యక్తులు మీకు మేలు చేస్తారు. కొన్ని సందర్భాలలో సంతానం మీద ప్రేమతో ఇలా చేస్తున్నానా ? లేక వారి బెదిరింపులకు భయపడి ఇలా ప్రవర్తిస్తున్నానా ? అనే మీమాంస ఏర్పడుతుంది. మొత్తం మీద ఈ సంవత్సరం బాగుంటుంది.

**స్త్రీలకు ప్రత్యేకం :-** ఈ రాశిలో జన్మించిన వారికి ఈ సంవత్సరం బాగుంది. సన్నిహితులతో, ముఖ్యమైన వ్యక్తులతో సంప్రదించి ఏ కార్యక్రమాలలోనైనా నిర్ణయం తీసుకోండి. ఎవరికీ లొంగి ఉండాల్సిన అవసరం లేదని భావిస్తారు. మిమ్మల్ని నియంత్రించాలని, గుప్పెట్లో పెట్టుకోవాలనే వారికి భంగపాటు తప్పదు. గతించిపోయిన ఆత్మీయుల జ్ఞాపకాలు మనసుని బాధిస్తాయి. అవివాహితులకు ఘనంగా వివాహం జరుగుతుంది. సౌందర్య చిట్కాలు, యోగాభ్యాసాలు, మెడిటేషన్ మొదలైన వాటి వల్ల ప్రయోజనం పొందుతారు. ఆరావళి కుంకుమ, శ్రీ లక్ష్మీచందనంతో అమ్మవారిని పూజచేయండి, మంచిఫలితాలు ఉంటాయి. మీ సిద్ధాంతాలను పక్కనపెట్టవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కొన్ని పరిస్థితుల ప్రభావం వల్ల కొంతకాలం అంతరాత్మకు విరుద్ధంగా ఇష్టంలేని వ్యక్తులతో కలిసి పనిచేయవలసిన

పరిస్థితి ఏర్పడుతుంది. అక్కడ కూడా మీ శక్తిసామర్థ్యాలు గుర్తింపబడతాయి. మీ పట్ల హేళన భావన కలిగిన వారికి మీ ఉన్నతస్థితితో తగిన సమాధానం చెప్పగలరు. ఇతరుల పేరుమీద మీరు చేసే వ్యాపారాలు బాగుంటాయి. కాంట్రాక్టులు, వర్క్ఆర్డర్లు, సబ్‌కాంట్రాక్టులు లాభదాయకంగా ఉంటాయి. రాజకీయరంగంలో రాణిస్తారు. పదవి లభిస్తుంది. స్వంతవాళ్ళుగా భావించిన వ్యక్తులు మీ దగ్గరే రహస్యాలు దాచిపెట్టడం మీ కోపానికి, అసంతృప్తికి కారణం అవుతుంది. కొత్త, కొత్త ఆహారనియమాలు పాటించడం వలన ప్రయోజనం కలగకపోగా ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంది. జాగ్రత్త వహించండి. ముఖ్యమైన డాక్యుమెంట్స్ భద్రతా విషయంలో జాగ్రత్త వహించండి. లీజులు, అగ్రిమెంట్లు, లైసెన్సులు లాభిస్తాయి. సంవత్సర ద్వితీయార్థంలో జీవితం మరో కొత్త పంథాలో నడుస్తుంది. విడిపోవాలన్న వారితో శాశ్వతంగా విడిపోతారు. సంతాన పురోగతి అన్నివిధాలుగా బాగుంటుంది. నిజంగా మిమ్మల్ని అభిమానించే వ్యక్తులను మీరు గుర్తించకపోవడం జరుగుతుంది. చెప్పుడు మాటలు విని పొరపాటు నిర్ణయాలు తీసుకుని కొన్ని విషయాలలో నష్టపోతారు. శుభకార్యాలకు సంబంధించిన బరువు బాధ్యతలు దించుకుంటారు. మీరు ఎంతగానో అభిమానించిన ఆత్మీయుడు మీ జీవితం నుంచి తప్పుకుని వేరే దారిని చూసుకోవడం జరుగుతుంది. పిల్లల విషయంలో భార్యాభర్తల మధ్య వాగ్వివాదాలు సంభవిస్తాయి. వీలైనంత వరకు వివాదాస్పద విషయాలకు దూరంగా ఉండండి. మీ వివాదాల ప్రభావం పిల్లల మీద పడకుండా జాగ్రత్త వహించండి. కీళ్ళనొప్పులు, గైనకాలజీ ప్రాబ్లమ్స్ ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది, షేర్ మార్కెట్ లాభించదు. చిట్టీలు కట్టి మోసపోతారు. కలిసివచ్చిన కాలాన్ని సద్వినియోగం చేసుకోండి. అభివృద్ధికి వినియోగించుకోండి. హనుమాన్ వత్తులతో, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. అలంకార సామగ్రి అమ్మేవారికి, చిన్నచిన్న వ్యాపారాలు చేసేవారికి లాభాలు వస్తాయి. కుటుంబ విషయాలు, వ్యక్తిగత విషయాలు పిల్లల ముందు చర్చించకపోవడం మంచిది. సంతాన పురోగతి బాగుంటుంది. సంతానం కోసం ధనాన్ని విశేషంగా ఖర్చు చేస్తారు. విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ మార్కులు, స్కాలర్‌షిప్స్ వస్తాయి. రీవాల్యుయేషన్, రికౌంటింగ్ లాభిస్తాయి. ఉద్యోగం చేసేవారికి ప్రమోషన్ లభిస్తుంది. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. (సివిల్స్) కోసం పట్టుదలతో శ్రమిస్తారు. వాటిలో విజయం సాధిస్తారు. మెడిసిన్ సీటు లభిస్తుంది. పునర్వివాహ ప్రయత్నాలు చేసేవారికి మధ్యవర్తుల వల్ల మేలు జరుగుతుంది. అవివాహితులైన వారికి వివాహం జరుగుతుంది. సంతానం లేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. జీవితభాగస్వామి లేదా తత్సమానమైన వ్యక్తితో విభేదాలు తీవ్రతరం అవుతాయి (కొద్దిమంది విషయంలో) వ్యాపారంలో మీరు ప్రవేశపెట్టిన కొత్త ప్రొడక్ట్స్ అత్యంత ప్రజాదరణకు నోచుకుంటాయి. ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. ఆత్మీయులతో, జీవిత భాగస్వాములతో అభిప్రాయభేదాలు వచ్చే అవకాశం ఉంది. ధనాన్ని పొదుపు చేస్తారు. మాతృవర్గం వైపు బంధువులకు సహాయం చేయవలసి వస్తుంది. సొంత వ్యాపారాలు కలిసివస్తాయి. బ్యూటీపార్లర్ల నిర్వహణ బాగుంటుంది. మీ పేరుమీద ఇతరులు చేసే వ్యాపారాలు కూడా కలిసివస్తాయి. అవకాశవాదులు మళ్ళీ దరిచేరుతారు. అతికష్టం మీద వాళ్ళను మీ దరిచేరకుండా నిరోదించగలుగుతారు. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు దాచిన ధనం కొంత వరకునైన

వస్తుందని భావిస్తారు.ప్రభుత్వ అధికారి అయ్యే అవకాశం లభిస్తుంది. కరస్పాండెన్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, వైద్యవిద్య, మందుల వ్యాపారం, వస్త్ర వ్యాపారం, విదేశీయత్నాలు అనుకూల ఫలితాలను ఇస్తాయి. మీరు కోరుకున్న చోట చదువుకోవడానికి చక్కని అవకాశం లభిస్తుంది. చదువు కోసం దివారాత్రులు శ్రమిస్తారు. స్వయం ఆర్థిక పరిపుష్టి సాధిస్తారు. మీరు సంపాదించిన ధనాన్ని సద్వినియోగం చేస్తారు. కళా, సాహిత్య రంగాలలో ప్రతిభను పెంచుకోగలుగుతారు. సన్నిహితులు, స్నేహితులు, బంధువుల దగ్గర మంచి పేరు తెచ్చుకుంటారు. ఆకస్మిక ధనలాభం సూచిస్తుంది. పొదుపు పథకాలు అమలు చేసి లబ్ధి పొందుతారు. విలువైన వస్తువుల భద్రత గురించి ఎక్కువ శ్రద్ధ చూపండి. బ్యూటీ పార్లర్స్ నడిపేవారికి, అలంకార సామగ్రి విక్రయాలు మొదలైన వ్యాపారాలు లాభిస్తాయి. కళా, సాంస్కృతికరంగాలలో, నాట్య, సంగీత రంగాలలో రాణిస్తారు. చలనచిత్ర, టీ.వీ రంగాలలో అవకాశాలు లభిస్తాయి. పిల్లలను అతి గారాబం చేయడం వల్ల కొన్ని చేదు అనుభవాలు ఎదురవుతాయి. సంతాన సాఫల్యకేంద్రాల వల్ల, దొంగ స్వామీజీల వల్ల మోసపోతారు. సంతాన విద్యా విషయమైన ఆలోచించి మంచి నిర్ణయాలు తీసుకుంటారు. వాళ్ళ మీద ఇతరుల ప్రభావం పడకుండా జాగ్రత్తపడండి. బిజినెస్ మేనేజ్‌మెంట్, ఐ.టి రంగాలలోని వారు రాణిస్తారు. ఆధ్యాత్మికత పట్ల శ్రద్ధ కనబరుస్తారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఉన్నత విద్యకు ఎంపికవుతారు. స్వయంకృషితో శ్రమించి మంచి ఉద్యోగాన్ని సాధిస్తారు. అనువంశికంగా మీకు రావలసిన ఆస్తిలో పెద్దలు వ్రాసిన డాక్యుమెంట్స్‌లో కొన్ని లోపాలు బయటపడతాయి. ఈ లోపాల కారణంగా మీరు కానీ, మీ జీవిత భాగస్వామి కానీ నష్టపోయే అవకాశం ఉంది. నాగసింధూరం ప్రతిరోజూ నుదుటన ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది, జనాకర్షణ ఏర్పడుతుంది. సాధారణ విద్యలోనూ, వైద్య విద్యలోనూ బాగా రాణిస్తారు. మొత్తం మీద ఈ రాశివారికి ఈ సంవత్సరం అంతా బాగుంటుంది.

**శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతకంలో ఉన్న విశేషాలను, దోషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 8466932224, 8466932225**



**వివాహపరమైన విషయాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండటానికి పెళ్ళైన పదహారు రోజుల పండగలోపు శ్రీశైలం వెళ్ళి భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారికి కళ్యాణం చేయించండి. పార్వతీపరమేశ్వరుల అనుగ్రహం జీవితాంతం ఉంటుంది. తిరుమలలో శ్రీనివాసా కళ్యాణం చేయించండి.**

**www.mulugu.comలో మరియు www.youtube.com/muluguastro చూడండి.**



# 2023-2024 లో కర్కాటకరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 11 | వ్యయం - 08 | రాజ - 05 | అవ - 04 |

**పునర్వసు 4వ పాదము, పుష్యమి 1, 2, 3, 4 పాదములు, ఆశ్లేష 1, 2, 3, 4 పాదముల యందు పుట్టిన వారు "హీ, హూ, హే, హో, డా, డీ, డూ, డే, డో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కర్కాటకరాశికి చెందినవారు.**

## 2023-2024 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరం యోగవంతంగా ఉంది. తృతీయ చతుర్థ స్థానాలలో కేతువు, అష్టమస్థానంలో శని, భాగ్య దశమస్థానాలలో గురురాహువులు, రవిచంద్ర గ్రహణాలు, గురుశుక్రమౌఢ్యమిలు కీలకమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. బిందుప్రస్థార అష్టకవర్గులో గురువు నాలుగు, శుక్రుడు ఐదు, శని నాలుగు బిందువులతో మంచి బలం కలిగి ఉన్నారు. నూతన గృహం, వస్తువాహనాలను ఏర్పర్చుకోగలుగుతారు. వృత్తిఉద్యోగాలలో మంచి అభివృద్ధి సాధించడానికి, అదృష్టం కలిసివస్తుంది. ఎన్నోరోజులుగా మీరు చేయాలనుకున్న కార్యక్రమాలను చేస్తారు. నూతన కార్యక్రమాలను మొదలుపెట్టే ప్రయత్నాలు కలిసివస్తాయి. ఆర్థికపరిస్థితులు మెరుగుపడతాయి. తీసుకున్న అప్పులు తీర్చివేయ గలుగుతారు. మీ పేరుమీద నడిచే సంస్థలకు మంచి ఆదరణ లభిస్తుంది. జీవితాన్ని పోటీగా తీసుకుంటారు. జీవితప్రారంభంలో ఎదురైన ఘట్టాలకు కృంగిపోకుండా ఉపాయంతో మంచి లక్ష్యాలను సాధించాలన్న పట్టుదలతో ముందుకు సాగుతారు. తమ ఆలోచనా విధానాన్ని చెప్పరు. ఇతరుల కుయుక్తులు మీపై ప్రభావం చూపవు. ఎత్తులకు పై ఎత్తులు వేయడంలో అందెవేసిన చేయి. మేధావులుగా గుర్తింపు పొందుతారు. అత్యున్నత స్థానాలను అధిరోహిస్తారు. ప్రజల అభిమానంతో ముడిపడిన వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో బాగా రాణిస్తారు. ఆర్థికక్రమశిక్షణ బాగా పాటిస్తారు. అలంకార ప్రియులు ఎక్కువమంది అభిరుచి ఎలా ఉంటుందో తెలుసుకోగలుగుతారు. కళా, సాహిత్య, రాజకీయరంగాలలో రాణిస్తారు. తరతరాలకు ఆదర్శంగా నిలుస్తారు. బంధువర్గంతో విభేదాలు ఉంటాయి. ఈ విభేదాలు దీర్ఘకాలం కొనసాగుతాయి. ఏ విషయంలోనూ రాజీలేకుండా శ్రమించే మనస్తత్వం ఉంటుంది. విదేశీయాన ప్రయత్నాలు లాభిస్తాయి. విదేశాలలో చేసే వ్యాపారాలు బాగుంటాయి. పూజలలో ప్రథమతాంబూలాన్ని వాడండి. మీ బంధువర్గంలోని ఒకరితో బంధుత్వం కలుపుకోవడానికి మీరుచేసే ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయి. అయితే ఈ విషయంలో మీ కుటుంబసభ్యుల సహకారం మీకు లభించదు. ఎందరు ఎన్ని విషయాలు మీ చెవిలో చెప్పినా మీ విచక్షణ మేరకే నిర్ణయాలు తీసుకుంటారు. ముఖ్యమైన విషయాలపై దీర్ఘాలోచనలు కొనసాగిస్తారు. లోపాలు ఎక్కడున్నాయో తెలుసుకుని సరిదిద్దుకుంటారు.

ఓర్పు, సహనం లేని వ్యక్తుల వల్ల, దురుసుగా ప్రవర్తించే మీ అంతరంగిక వర్గం వల్ల కొన్ని చట్టపరమైన ఇబ్బందులు వస్తాయి. చాలా తక్కువ స్థాయిలో పంచాయితీలు చేసి విషయాలను సర్దుబాటు చేస్తారు. పరోపకారమే జీవితధ్యేయమని డాంబికలు మాట్లాడుతూ గొప్పలు చెప్పుకునే వ్యక్తుల వల్ల చికాకు కలుగుతుంది. మీపట్ల జరుగుతున్న అన్యాయాన్ని సహించరు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎదుర్కొంటారు. గతంలో వలె మెతకవైఖరి అవలంభించరు. మౌనంగా ఉండి మీరు అనుకున్న కార్యక్రమాలను అమలు పరుస్తారు. విభేదాలను మనసులో దాచుకుని మీ ఇబ్బందులకు కారణమైన వ్యక్తులకు సరైన గుణపాఠం నేర్పుతారు. చట్టబద్ధంగా అందరికంటే లబ్ది పొందుతారు. ఎలాంటి వర్గ విచక్షణ లేకుండా అందరినీ కలుపుకొని ఐకమత్యంతో కొన్ని విజయాలు సాధిస్తారు. అందులో వ్యాపార, ధన సంబంధమైన విషయాలే కాకుండా, రాజకీయ విజయాలు కూడా ఉంటాయి. ఎరుపు, పసుపు వత్తులతో అష్టమూలికాతైలం కలిపి దీపారాధన చేయండి. స్త్రీల సహాయసహకారాలు ఎంతగానో లాభిస్తాయి. జనరల్ నాలెడ్జ్‌ని అభివృద్ధి చేసుకోవడానికి విశేషంగా శ్రమిస్తారు. ఉద్యోగం కోసం రాసే పరీక్షలలో విజయం సాధిస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో విదేశీయాన సంబంధమైన విషయాలు కూడా లాభిస్తాయి. విదేశాలలో ఉద్యోగం చేసే ప్రయత్నాలు, గ్రీన్‌కార్డ్ కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. స్వగృహయోగ్యత ఏర్పడుతుంది. నూతన వాహనాన్ని కొనుగోలు చేస్తారు. కులమత వర్గ విభేదాలు ఇబ్బందికరంగా మారుతాయి. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి ఒడిదుడుకులు సూచిస్తున్నాయి. కార్యాలయంలో మీపై నిష్కారణంగా దుష్ప్రచారం చేసేవారికి బదిలీ ఏర్పడుతుంది. ఇది మీకు ఊరట కలిగించే అంశంగా మారుతుంది. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతారు, మంచి ఫలితాలు సాధిస్తారు. సాంకేతికవిద్యారంగంలో రాణిస్తారు. మంచి మార్గదర్శక, దర్శకత్వ ప్రతిభ కలిగి ఉంటారు. నూనె, అపరాలు, విత్తనాలు, యంత్ర, వాహన సంబంధమైన వ్యాపారాలలో రాణిస్తారు. జీవితంలో ప్రధానంగా నిందారోపణలు బాధకలిగిస్తాయి. వైరివర్గం సిద్ధాంతాలను, భేదాభిప్రాయాలను ప్రక్కనపెట్టి మీ విషయం వచ్చేటప్పటికి అందరూ ఏకం అవుతారు. స్వంతవర్గం బెదిరిపోకుండా జాగ్రత్త వహిస్తారు. ఆంతర్యాన్ని గ్రహించే ప్రయత్నాలు చేయరు. స్వజనుల అసమ్మతికి తగిన కారణం కనుగొనడంలో విఫలం చెందుతారు. అత్యున్నతస్థానంలోని వారితో పోరాటం చాలా సందర్భాలలో తప్పకపోవచ్చు. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. మేదస్సు, స్వీయవిద్య, సాంకేతికపరిజ్ఞానం అక్కరకు వస్తాయి. వృత్తి ఉద్యోగ, వ్యాపారాలలో మంచి పట్టుసాధిస్తారు. ఆర్థికంగా స్థిరాస్తులు సంపాదించుకుంటారు. ప్రజాసంబంధమైన విషయాలు పలుకుబడి అభివృద్ధి చెందుతాయి. సంతానం కోసం అధికంగా ధనం ఖర్చు చేయాల్సి వస్తుంది. సంతాన పురోగతి మీరు ఆశించినంత సంతృప్తి కలిగించదు. అనేక రకాల ఆలోచనలను, మీ అంతర్గత భావాలను, కోపాన్ని అదుపు చేసుకుని మనసులో ఒకవిధంగా, పైకి ఒకవిధంగా ఉంటారు. మనసు విప్పి మాట్లాడటం వల్ల ఇబ్బందులు ఎలా ఎదురవుతాయో మీకు అనుభవం అవుతుంది. ఐకమత్యం కోసం మీరు చేసే ప్రయత్నాలు లాభిస్తాయి. ఇందుకుగాను మీరు చాలా ఓర్పు వహించాల్సి ఉంటుంది. మీ ఎదుగుదలను మీ ఆత్మీయవర్గం కూడా సహించలేరు. ఇది మీకు అత్యంత ఆశ్చర్యం

కలిగిస్తుంది. ఎన్నివిధాలుగా ఆలోచన చేసినా వాళ్ళ అసూయకు కారణం ఏమిటో బోధపడదు. మీరు దూరంగా ఉండాలనుకున్న వ్యక్తులతో, మీ కుటుంబ సభ్యులు సన్నిహితంగా మెలగడం మీ మనోవేదనకు కారణం అవుతుంది. వాస్తవాలు వాళ్ళకు తెలియవు, చెప్పినా అర్థంకావు. కమర్షియల్ ఏరియాలో ఒక స్థావరాన్ని ఏర్పరచుకోగలుగుతారు. ముద్రణ, ప్రచురణ వ్యాపారాలు లాభిస్తాయి. విడిపోయిన రెండు కుటుంబాలను కలుపుతారు. బంధువులతో, దాయాదులతో నిత్యం వివాదాలు సంభవిస్తాయి. మీరు చెప్పిన వాస్తవాలను ఎవరూ నమ్మరు. ఇతరులు మీపై మోపిన ఆరోపణలు, నిందలను మాత్రం నమ్ముతారు. అవి బహుళ ప్రచారంలో ఉంటాయి. తక్కువ వ్యవధిలో సాగే తాత్కాలిక వ్యాపారాల మీద దృష్టిని సారించి లాభాలు గడిస్తారు. మొండి బాకీలు రాబట్టుకోవడానికి న్యాయస్థానాలను ఆశ్రయిస్తారు. వ్యాపార సంబంధమైన ఋణాలు తీసుకుంటారు. భూమి కొనుగోలు, అమ్మకాల వల్ల లబ్ధి పొందుతారు. అందుకు సంబంధించిన అంశాల పట్ల గోప్యంగా వ్యవహరిస్తారు. ఆదాయపన్నుల అధికారుల వల్ల ఇబ్బందులు ఏర్పడే సూచనలు ఉన్నాయి. జాగ్రత్త వహించండి. ప్రతినిత్యం నాగసింధూరం నుదుటన ధరించడం వలన నరదిష్టి తొలగిపోయి, జనాకర్షణ ఏర్పడుతుంది. వైద్య, న్యాయవాద వృత్తులలోని వారికి కాలం అనుకూలంగా ఉంది. నిర్మాణ సంబంధమైన పనులలో లోపాలు ఏర్పడతాయి. శారీరకంగా, మానసికంగా ఒత్తిడికి లోనవుతారు. ఒక ముఖ్యమైన రాజకీయ సంబంధమైన కార్యక్రమానికి సంబంధించి చర్చలకుగాను వ్యూహాత్మకంగా మీరు హాజరుకాకుండా వేరే వాళ్ళను పంపిస్తారు. అందువల్ల కార్యం సఫలీకృతం అవుతుంది. విదేశాలలో ఉన్నవారు గృహాన్ని కొనుగోలు చేస్తారు. దీర్ఘకాలిక కాంట్రాక్టుల పట్ల విముఖత ఏర్పడుతుంది. వివాదస్పదమైన వ్యవహారాలు మీకు విసుగు పుట్టిస్తాయి. ఇలాంటి ప్రయోజనాలు, పనులు వదులుకుంటారు. రాజకీయపరమైన మంచి అవకాశాల కోసం మీ వ్యూహం సిద్ధం చేసుకుంటారు. ఆర్థికంగా కొంతబలం పుంజుకుంటారు. స్త్రీల సహాయ నిరాకరణ, వాళ్ళతో అభిప్రాయ భేదాలు వచ్చి కొన్ని మంచి కార్యక్రమాలు అనుకున్న సమయానికి పూర్తిచేయలేరు. హోమక్రతువులు చేయడం వలన విశేషమైన మేలు జరుగుతుంది. పనికిమాలిన పనివల్ల మీరు ఒంటరి అవుతారు. చాలా సందర్భాలలో అంతరంగికమైన భేదాభిప్రాయాలు వస్తాయి. కొన్ని ప్రయోజనాలు వదులుకొని మీ పెద్దరికం, మర్యాద నిలుపుకుంటారు. నాగసింధూరం ప్రతిరోజూ నుదుటన ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది, జనాకర్షణ ఏర్పడుతుంది. కీళ్ళు, పాదాలకు సంబంధించిన ఇబ్బందులు సంభవం. కళా, సాహిత్య, సాంస్కృతికరంగాలలోని వారికి సాధారణ ఫలితాలు వస్తాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు. ఇష్టంలేకపోయినా కొందరు భాగస్వాములతో కలిసి వ్యాపారం చేయవలసి వస్తుంది. ఆర్థికపరమైన ఒత్తిడుల నుండి బయటపడతారు. మీకు రావలసిన ధనం నూటికి చేతికి అందుతుంది. అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించిన వ్యవహారాలలో మోసపోయే అవకాశం ఉంది. జాగ్రత్త వహించాలి. ప్రతి విషయాన్ని చూసి నిర్ధారించుకోవడం మంచిది. రెండు వైపులా వాస్తవం విని తెలుసుకోండి. ఏకపక్ష నిర్ణయాలు వద్దు, నష్టపోతారు. మీ సహాయసహకారాలతో ఉన్నతపదవిని అలంకరించిన వారు కీలక సమయంలో కొద్దిపాటి సహాయం మాత్రమే చేస్తారు. మీకు కోపం, ఆశ్చర్యం రెండూ కలుగుతాయి. ఏరు దాటి తెప్పను తగలేసే వ్యక్తులు ఈ సంవత్సరం ఇబ్బంది పెడతారు. మీ మనోవేదనకు కారణం

అవుతారు. ఎవరిని నమ్మాలన్న భయం కలుగుతుంది. మెడిసిన్ సీటు వస్తుంది. భగవంతునిపై భారం వేసి చాలా కార్యక్రమాలు చేస్తారు. తనఖాలో ఉంచిన డాక్యుమెంట్స్‌ను, విలువైన వస్తువులను విడిపించుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, చందాలకు ధనం బాగా వెచ్చిస్తారు. పెద్దల ఆరోగ్యం గురించి వైద్యుల సలహాను అమలుపరచడం మంచిది. ప్రభుత్వపరంగా, ప్రైవేట్‌పరంగా మీకు రావలసిన బిల్స్, జీతాలు, ఏరియర్స్ సమయానికి చేతికి అందుతాయి. మీరు చేస్తున్న వ్యక్తిగత కార్యక్రమాలకు ఉన్నతాధికారుల అండదండలు లభిస్తాయి. కార్యాలయంలో అదనపు సౌకర్యాలని ఏర్పరచుకుంటారు. క్రీడారంగంలోని వారికి ప్రఖ్యాతి లభిస్తుంది. వృత్తివ్యాపార విషయ రహస్యాలను బయటకి వెల్లడి చేసే వ్యక్తులతో తగుజాగ్రత్త వహించండి. ఋణాలు ఇవ్వడం, తీసుకోవడం తగ్గించండి. ఇలాంటి లావాదేవీలు కలిసిరావు. నామినేటెడ్ పదవులు లభిస్తాయి. రెండువర్గాల మధ్య ఏర్పడిన విభేదాలు మీకు లాభిస్తాయి. మీకు సంబంధంలేని విషయాలలో ఇతరులకు సహాయం చేయడం కోసం కోర్టులను, పోలీస్ స్టేషన్లను ఆశ్రయించవలసి వస్తుంది. ఇరుగుపొరుగు వారితో స్వల్పమైన విభేదాలు ఏర్పడే సూచనలు గోచరిస్తున్నాయి. వృత్తి ఉద్యోగాలపరంగా వచ్చిన నూతన అవకాశాన్ని ఉపయోగించుకోవాలా లేదా అన్న సందేహంలో పడతారు. చేస్తున్న ఉద్యోగాన్నే బలపరుచుకోవడం మంచిదని, నూతన అవకాశాలు వద్దు అని తీర్మానించుకుంటారు. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. జీవితభాగస్వామికి విలువైన బహుమతులు కానుకగా ఇస్తారు. శక్తిసామర్థ్యాలు ఉండి కూడా సరైన గుర్తింపు రాలేదన్న భావన మనోవేదనకి గురిచేస్తుంది. లంచాలు పోసి గుర్తింపు తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. లంచాలు పెట్టనిదే ఏ ఉద్యోగం రాదని నిర్ణయించుకుంటారు, గత అనుభవాల నుండి నేర్చుకున్న పాఠాలు, విషయాలు మీకు ఎంతగానో ఉపయోగపడతాయి. విశ్రాంతిని, సౌకర్యాలను పక్కనపెట్టి విశేషంగా కృషి చేస్తారు. పరిస్థితుల ప్రభావం కూడా అలాగే ఉంటుంది. సంవత్సర ప్రథమార్థంలో ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు, సమాజంలో ఉన్నతస్థానంలో ఉన్నవారు అభిమానిస్తారు, సహాయం చేస్తారు. మీరు ఇంకొకరికి సహాయపడే విధంగా మీ స్థాయి పెరుగుతుంది. పొదుపు పైన దృష్టిసారించి మంచి ఫలితాలను సాధిస్తారు. సంతాన ఆరోగ్య విషయమై కొంత ఆందోళన నెలకొంటుంది. మూడునెలలు మినహా మిగిలిన కాలం అంతా సజావుగా సాగిపోతుంది. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. విద్యావంతులు, మేధావులు, అరుదైన వ్యక్తిత్వం కలిగిన వారు కాకతాళీయంగా మీకు సన్నిహితులవుతారు. వారిద్వారా విజ్ఞానసంబంధమైన విషయాలు తెలుసుకుంటారు. శ్వేతార్క గణపతికి సుమంగళి పసుపు, సిద్ధగంధం, ఆరావళి కుంకుమతో పూజ చేయండి, వాస్తుదోషాలు నశిస్తాయి. జీవితాన్ని ఇప్పుడు చూస్తున్న కోణంలో కాకుండా మరోకోణంలో చూస్తారు. జనులను ఒప్పించి, మెప్పించి మీరు అనుకున్న స్కీములలో చేర్చగలుగుతారు. లైసెన్సులు, లీజులు పునరుద్ధరింపబడతాయి. మీ శ్రేయస్సు కోరే వారు ఎందరో ఉన్నారని గ్రహించి సంతృప్తి చెందుతారు. రాజకీయ పదవి లభిస్తుంది. వ్యతిరేకమైనటువంటి ఆలోచనా ధోరణి, ఇతరులపై అనుమానం మానసిక సంఘర్షణలకు దారితీస్తాయి. చాలా విషయాలలో మీ అనుమానాలు కేవలం అనుమానాలు మాత్రమే

వాస్తవంలో మీకు జరిగే కీడు ఏమీ ఉండదు. విదేశాలలో విద్యను అభ్యసించడానికి, ఉద్యోగం చేయడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఎడ్యుకేషనల్ లోన్స్ కూడా వస్తాయి. ప్రభుత్వపరంగా రావలసిన రాయితీలు, సబ్సిడీలు, అధికార ధృవీకరణ పత్రాలు, ఋణాలు మీకు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులు, లైసెన్సులు లీజులు లాభిస్తాయి. దైవానుగ్రహం వెన్నంటి రక్షిస్తున్నట్లుగా భావిస్తారు. సంతానం లేనివారికి సంతానప్రాప్తి. వివాహం కాని వారికి వివాహప్రాప్తి. పునర్వివాహ ప్రయత్నాలు చేసేవారికి అనుకూలమైన కాలం. నూనె, లోహ వ్యాపారులకు, వస్త్ర వ్యాపారులకు, రత్నవ్యాపారులకు, రవాణా వ్యాపారులకు అనుకూలమైన కాలం, మంచి లాభాలు వస్తాయి. ఏదో ఒకవర్గం వ్యక్తి అని ముద్ర వేసే ప్రయత్నాలు చేస్తారు. కానీ మీరు అందరి మనిషిలా ఆమోదింపబడతారు. ముఖ్యమైన ఘట్టంలో, కష్ట సమయంలో ఒక స్త్రీ సహకారం లభిస్తుంది. ఆపద నుండి బయటపడతారు. అలంకార సంబంధమైన వ్యాపారాలు లాభిస్తాయి. మంచి పేరుప్రఖ్యాతలు లభిస్తాయి. మీ వ్యక్తిగత పరపతి, మీ సంస్థకు గుడ్‌విల్ పెరుగుతుంది. దీర్ఘకాలిక వివాదాలు పరిష్కారం అవుతాయి. కోర్టుతీర్పులు మీకు అనుకూలిస్తాయి. ఎంతోకాలంగా మీరు వదిలించుకుందామనుకున్న వ్యక్తులను మీరు వదిలించుకోగలుగుతారు. సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలగిపోవడానికి సర్పదోషనివారణా చూర్ణముతో సర్వరక్షాచూర్ణము కలిపి స్నానం చేయండి (తలస్నానం చేయరాదు). ఆస్తి సంబంధమైన విషయాలపై మీకు తెలియకుండా రహస్య చర్చలు జరుగుతాయి. నమ్మకద్రోహం గురించి సమాచారం తెలిసిన వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. ముఖ్యమైన కార్యక్రమాల బాధ్యతలు మీ సన్నిహితులకు అప్పగించినా మీ పర్యవేక్షణ లోపం ఉండదు. ప్రతి విషయంలోనూ ఎంతోకొంత స్వంతలాభం లేకుండా తలదూర్చరు. **ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం అఘోరపాశుపత హోమం చేయాలి, రాహుకేతు గ్రహ దోషపరిహార కంకణం లేదా రూపు ధరించాలి.** గతంలో ఉచితంగా చేసిన కార్యక్రమాలకు, ప్రజాసేవకు కొన్ని వ్యాఖ్యానాలు రావడం మీలోని ఈ మార్పుకు కారణం అవుతుంది. మధ్యవర్తిత్వం, రాయభారం చేసి కొందరి మధ్య సయోధ్య కుదురుస్తారు. మీ వర్గాన్ని బలోపేతం చేసుకుంటారు. అధికారం, అజమాయిషీ మాత్రం మీ దగ్గరే ఉంచుకుంటారు. నిదానమే ప్రధానం అన్న సూక్తిని పాటించాలి. మొత్తం మీద ఈ సంవత్సరం ప్రథమార్థం కన్నా ద్వితీయార్థం బాగుంది.

**స్త్రీలకు ప్రత్యేకం :-** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. అన్నింటిలోనూ మెరిట్ మార్కులు సంపాదిస్తారు. ప్రతిష్ఠాత్మకమైన ఉద్యోగానికి ఎంపికవుతారు. కుటుంబానికి అండగా ఉండటానికి భగవంతుడు ఈ అవకాశం కల్పించాడని మీరు భావిస్తారు. ఎక్కడ ఎవరి విషయంలోనూ జోక్యం చేసుకోరు. స్వంత వాళ్ళను ఇతరులు అవమానిస్తే వాళ్ళకు తగినవిధంగా బుద్ధి చెబుతారు. సంతాన పురోగతి బాగుంటుంది. విద్యారంగంలో చక్కగా రాణిస్తారు. వాళ్ళను చదివించడానికి అవసరమైన ధనం మీ వద్ద లేకపోవడం వల్ల ఇతరుల సహాయం మీద ఆధారపడటం, అప్పులు చేయాల్సిన పరిస్థితి రావడం సంభవిస్తుంది. పేదరికం వల్ల మనం చదువుకోలేని చదువులు కనీసం మన పిల్లలైనా చదువుకోవాలని ఆశిస్తారు. ఆ దిశగా ఎంతగానో

కష్టపడతారు. భగవంతుడి మీద భారం వేస్తారు. దొంగస్వామీజీలను, దొంగ బాబాలను, దొంగ గురువులను నమ్మి మోసపోతారు. పిల్లల ప్రవర్తన, క్రమశిక్షణ, అలవాట్లు, స్నేహితులు మొదలైన విషయాలలో చాలా జాగ్రత్తగా ఉండాలి. దేశకాలమాన పరిస్థితులను బట్టి మీ ప్రత్యేక పర్యవేక్షణ చాలా అవసరం. మెరిట్ మార్కులు సాధించినా, ఇతరాత్ర రంగాలలో మీకు మెరిట్ సర్టిఫికెట్లు ఉన్నా ఏ విద్యాసంస్థలోనూ ఫీజులో కన్సెషన్ లభించదు. డబ్బులు లేనివారికి చదువులెందుకు ? మీరు బయటకుపొండి, పనిపాట చేసుకుని బ్రతకండి, ఇలాంటి మాటలే వినబడతాయి. విద్యా దానం గొప్పదని విన్నాం, దాన్నెప్పుడూ చూడలేదు. ఈ రోజు విద్యా వ్యాపారాన్ని చూస్తున్నాము, ధర్మదేవత ఒంటికాలు మీద నడవటం స్పష్టంగా కనబడుతుంది. ఆర్థికాభివృద్ధి కొరకు "స్వర్ణాకర్షణ భైరవ యంత్రాన్ని" ఉపయోగించండి. క్రీడారంగంలో, కీలకమైన పోటీలలో మెడల్స్ సాధించినా ఆదరణ ఉండదు. కష్టపడి జీవితాన్ని నిర్మించుకుంటారు. ధనాన్ని సంపాదిస్తారు. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. అధికారం కలిగిన స్థానంలో ఉంటారు. అఖండమైన పేరుప్రఖ్యాతులు కలిగి ఉంటారు. మీ మాటకు ఎదురులేని పరిస్థితి, మీ నిర్ణయానికి తిరుగులేని పరిస్థితి ఏర్పడుతుంది. మీ పేరుమీద జరిగే వ్యాపారవ్యవహారాలు సక్రమంగా నడుస్తాయి. వ్యాపారంలో లాభాల కన్నా గుడ్‌విల్‌కు, నాణ్యతకు, క్వాలిటీక ప్రాధాన్యతనిస్తారు. ఉద్యోగులను క్రమశిక్షణాయుతమైన పద్ధతులలో నడిపిస్తారు. అందరిని కన్నబిడ్డల్లాగా చూసుకుంటారు. ఎవరైనా తప్పుచేస్తే మీరు క్షమించడం అనే ప్రశ్నే ఉండదు. చాలా కఠినంగా ప్రవర్తిస్తారు. మిమ్ములను అభిమానించే వాళ్ళని, ప్రేమించే వాళ్ళని, సన్నిహితులను నిరాధారమైన కొన్ని మాటలు విని వాటి ఆధారంగా ఎటువంటి పరిస్థితులలోనూ సన్నిహితులను దూరంచేసుకోకండి. విద్య, సాంస్కృతిక సంబంధమైన విషయాలు బాగుంటాయి. కళారంగంలో గుర్తింపు లభిస్తుంది. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. ఉద్యోగం చేసే చోట వాతావరణం కలుషితం అవుతుంది. జీవితంలోకి ఆహ్వానిద్దాం అన్న వ్యక్తి కొన్ని కారణాల వల్ల ఆహ్వానించలేదు. ప్రేమవివాహాలు విఫలం అవుతాయి. ప్రేమవివాహం పట్ల ఊహించుకున్న ఆశల సౌధాలు కూలిపోతాయి. కొత్తకొత్త రంగాలలో ఉన్న నైపుణ్యాన్ని తెలుసుకుంటారు. విదేశీయాన సంబంధిత విషయాలు లాభిస్తాయి. విదేశాలలో ఉద్యోగం చేయాలన్న కోరిక నెరవేరుతుంది. అవివాహితులైన వారికి వివాహప్రాప్తి. సంతానం లేనివారికి సంతానం కలుగుతుంది. గైనిక్ ప్రాబ్లమ్స్‌ను అధిగమిస్తారు. సంతానం క్రమశిక్షణ తప్పడం కొద్దికాలం ఆందోళనకు కారణం అవుతుంది. విద్యార్థినీవిద్యార్థులు జ్ఞానచూర్ణాన్ని సేవించడం, సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించడం, మేధాదక్షిణామూర్తి రూపును మెడలో ధరించడం వలన మంచి ఫలితాలు పొందగలుగుతారు. మీ మీద చాడీలు చెప్పేవాళ్ళు అధికం అవుతారు. ప్రారంభంలోనే వాటిని తుడిచివేయండి. కీళ్ళకు సంబంధించిన బాధలు ఇబ్బంది పెడతాయి. జీవితభాగస్వామితో విభేదాలు రావచ్చు. సహోదరసహోదరీ వర్గానికి సహాయం చేయవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. సహాయం చేసి కూడా సహాయం చేయనట్లు మిన్నకుండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రతి పనిలోనూ ఆటంకాలు ఎదురైనా మనోబలం, ఆత్మవిశ్వాసంతో పనులను సానుకూలం చేసుకోగలుగుతారు. సివిల్ సర్వీస్‌లకు, గ్రూప్-1 సర్వీస్‌లకు కానీ, మెడికల్, ఐ.ఐ.టి

వంటి వాటికి ఎంపిక అవుతారు. ఏది ఏమైనప్పటికీ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఏదో ఒక ఉద్యోగం మీరు సంపాదించగలుగుతారు. కాకతాళీయంగా మీ జీవితంలోకి ఒకవ్యక్తి ప్రవేశించడం జరుగుతుంది. అతనితో జీవితాన్ని పంచుకోవాలని భావిస్తారు. ఆ వ్యక్తితో కొంతకాలం కలిసి నడుస్తారు. అతని కోసం ఈ ప్రపంచాన్నైనా ఎదురించాలని భావిస్తారు. అతనికి డబ్బు లేకపోయినా, నా డబ్బు ఉంది కదా, అతనికి చదువులేకపోయినా కొండంత సంస్కారం ఉంది కదా, అన్నింటికి మించి నన్ను ప్రేమించే విశాల హృదయం ఉంది కదా, ఇంత కంటే అర్హత ఏమి కావాలి ? చదువు, ఉద్యోగం లేని వాళ్ళు మంచివాళు ్ళ కాదా ? వాళ్లకు పెళ్ళిళ్ళు అక్కర్లేదా ? వాళ్ళు ప్రేమించడానికి అనర్హులా ? ఈ రకమైన విప్లవాత్మకమైన పద్ధతిలో మీరు కొంత కాలం నడుస్తారు. మీ పూర్వజన్మ వల్ల భగవంతుడు కరుణించి మీకు మేలు చేస్తాడు. మీరు జీవితంలోకి ఆహ్వానించాలనుకున్న వ్యక్తికి ఇది వరకే రెండు పెళ్ళిళ్ళు అయ్యాయన్న విషయం మీరు తెలుసుకోగలుగుతారు. మనసు దృఢపరుచుకుంటారు. పాతాళంలోకి పడిపోయినట్లుగా అనిపిస్తుంది. మనస్సు నివ్వెరపోతుంది. నవనాడులూ కృంగిపోతాయి. మీ మనస్సు, మీ కళ్ళు రెండూ మోసం చేశాయని గ్రహిస్తారు. నేను చాలా తెలివిగల దానిని అనే అహంభావం ఉన్న మీకు, మీరెంత తెలివి తక్కువాళ్ళు అనేది సాక్షిభూతంగా రుజువవుతుంది. (ఇది కొంతమంది విషయంలో మాత్రమే, అందరికీ కాదు). పెళ్ళికి సంబంధించి తల్లిదండ్రుల మాటలు వినాలని నిర్ణయించుకుంటారు. వివాహాది శుభకార్యాలు ప్రారంభంలో విసుగు కలిగించినా మధ్యవర్తుల ప్రమేయంతో నిశ్చయం అవుతాయి. వివాహసంబంధమైన విషయాలలో మొండి పట్టుదల కాకుండా కొన్ని విషయాలలోనైనా సర్దుకుపోయే ధోరణి అవలంభిస్తారు. మీ మనోధైర్యం, నిబ్బరం చాలామందికి ఆశ్చర్యం కలుగజేస్తుంది. సౌకర్యవంతమైన ఉద్యోగం, వ్యాపారంలో పురోగతి, సాహిత్య, కళారంగాలలో, విద్యారంగంలో ప్రఖ్యాతి సంభవం. బ్యూటీపార్లర్స్ నడిపేవారికి కాలం అనుకూలంగా ఉంది. చీటీల వల్ల, ఫైనాన్స్ బిజినెస్ వల్ల నష్టపోతారు. మీకు ఇబ్బంది కలిగించే వారి కార్యకలాపాలు ఎక్కువకాలం కొనసాగవు. చాలా విషయాలలో మీ ఆధిపత్యం కొనసాగుతుంది. మీరు నమ్మి విశ్వాసం ఉంచిన వాళ్ళు మాత్రం మీ మాట వినరు. మీ పట్టుదల వల్ల అయినవాళ్ళతో బంధుత్వం ఏర్పడుతుంది. హనుమాన్ వత్తులతో, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. గతించిన జీవుల జ్ఞాపకాలు పదేపదే గుర్తుకు రావడం మీ మనోవేదనకు కారణం అవుతుంది (కొంతమందికి మాత్రమే). ఆదాయం బాగున్నా ఖర్చులు అధికం కావడం చికాకు తెప్పిస్తుంది. బంధువులలో డాంబికంగా కనిపించడానికి ప్రయత్నిస్తారు. మీ లోటుపాటులను మీ అంతరంగిక విషయాలను బంధువులతో పంచుకోరు. చిన్నదానికీ, పెద్దదానికీ అబద్ధాలు చెప్పడం అనివార్యం అవుతుంది. మీ ఆలోచనలకు అనుగుణంగా వాళ్ళని అభివృద్ధి చేస్తారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఇతరులు మీ పేరు మీద చేసే వ్యాపారాలు బాగుంటాయి. మీకుమాత్రం లాభాలు అంతంతమాత్రంగా ఉంటాయి. రాజకీయంలో తలదూర్చవలసిన పరిస్థితులు వస్తాయి. రాజకీయ పదవి లభిస్తుంది. సమాజంలో మీ స్థాయిని, స్థానాన్ని పెంచుకోవడానికి దివారాత్రులు విశేషంగా కృషి చేస్తారు. చాలా మంది అసూయపరులు మీరు అభివృద్ధి చెందకూడదని వాళ్ళ చేతుల్లో ఉన్న ప్రయత్నాలు వాళ్ళు చేస్తారు. స్త్రీకి స్త్రీయే శత్రువు అనే నానుడి మీ విషయంలో నిజమవుతుంది. విదేశాలు వెళ్ళాలన్న కోరిక నెరవేరుతుంది.

గ్రీన్‌కార్డు లభిస్తుంది. కీళ్ళకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది, జాగ్రత్తలు వహించండి. యోగా, మెడిటేషన్ వంటివి మంచి ఫలితాలను ఇస్తాయి. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు చాలా అవసరం. విహారయాత్రలు, పుణ్యక్షేత్రాల సందర్శన మానసిక సంతోషానికి కారణమవుతుంది. సహోదరసహోదరీ వర్గాన్ని తప్పులు చేసినా వాళ్ళనే వెనకేసుకువస్తారు. సంతాన విషయంలో ఏమి దిగులు లేదు. అనుకోని అవకాశాలు లభిస్తాయి, వాటిని సద్వినియోగం చేసుకోండి. ఇంట్లో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. ఋణ బాధల నుండి విముక్తి పొందుతారు. ఎంతచెప్పినా మార్పు రాని వ్యక్తులను మార్చడానికి పట్టువీడని విక్రమార్కుడి వలె శ్రమిస్తారు. కన్నీళ్ళకు కూడా కరగని వ్యక్తులను, చిన్నపిల్లలను చూసి కూడా మనస్సు మారని మనుషులను మార్చడానికి ప్రయత్నించకండి. చిన్నచిన్న వ్యాపారాలు, చేతివృత్తి పనులు లాభిస్తాయి. ఉద్యోగపరంగా స్థాయి పెరుగుతుంది. సౌకర్యాలు మెరుగుపడతాయి. ఆరోగ్య విషయమై స్వల్పమైన ఇబ్బందులు సూచిస్తున్నాయి. వెన్ను నొప్పి, మెడనొప్పి సంబంధమైన ఇబ్బందులు బాధించే అవకాశం ఉంది. ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. భాగస్వామ్యవర్గం, మిత్రవర్గం మీ అభిప్రాయాలతో ఏకీభవిస్తారు. ఇందువల్ల మంచి ఫలితాలను సాధిస్తారు. మంచి సంబంధం కుదురుతుంది. మీ మనసుకు నచ్చిన వివాహం చేసుకోగలుగుతారు. సంవత్సర ద్వితీయార్ధంలో సానుకూలమైన ఫలితాలు సంప్రాప్తిస్తాయి.

**శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతకంలో ఉన్న విశేషాలను, దోషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 8466932224, 8466932225**

## సర్వరక్షాచూర్ణము

నవగ్రహముల మూలికలు, సమిధలను చూర్ణం చేసి తయారుచేసినది సర్వరక్షా చూర్ణము. అన్ని గ్రహముల బాధలు తొలగిపోయి మంచి జరుగుతుంది. మూలికలు, సమిధలు ఒక్కొక్క గ్రహానికి సంబంధించి అనుకూల నక్షత్రాలేవైతే ఉన్నవో ఆయా రోజులలో వీటిని సేకరించి ఆదివారం నాడు చూర్ణం చేయడం జరుగుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి మూలికలు, సమిధలు సేకరించడం జరుగుతుంది. ఇది సులభమైన తంత్రము (ఉపాయము). అందరూ నవగ్రహముల యాగాలు, యజ్ఞాలు ఇతరత్రా ఖరీదైన మార్గదర్శకాలు అవలంబించలేరు. శాస్త్ర సమ్మతమైన ఈ చూర్ణముతో ప్రతి రోజూ స్నానం చేస్తే సరిపోతుంది (తలస్నానం కాదు). స్నానం చేయడానికి ముందు బొక్కెనలో కొద్దిగా సర్వరక్షా చూర్ణం కలిపి స్నానం చేయండి. నవగ్రహ దోషాలు పోయి మంచి జరుగుతుంది. ఎంతోమంది ఇబ్బందులను, వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సూచించిన సులభ తంత్రము. ఈ సర్వరక్షా చూర్ణము చిన్న పిల్లలు, వృద్ధులు, స్త్రీలు, యువకులు, అందరూ ఉపయోగించదగినది.



# 2023-2024 లో సింహరాశి ఫలితములు

| ఆదాయం - 14 | వ్యయం - 02 | రాజ - 01 | అవ - 07 |
|---|---|---|---|

**మఘ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు, ఉత్తర 1వ పాదముల యందు పుట్టిన వారు "మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు సింహరాశికి చెందినవారు.**

## 2023-2024 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరం చాలాబాగుంది. ద్వితీయ తృతీయాలలో కేతువు, సప్తమస్థానంలో శని, అష్టమ భాగ్యస్థానాలలో గురురాహువుల సంచారం, రవిచంద్ర గ్రహణాలు, గురుశుక్రమౌఢ్యమిలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. బిందుప్రస్థార అష్టకవర్గులో గురువు నాలుగు బిందువులు, శని నాలుగు బిందువులను కలిగి, శుక్రుడు ఐదు బిందువులతో మంచి బలం కలిగి ఉన్నారు. సహోదరసహోదరీ వర్గం నుండి ఆప్యాయతలు లభిస్తాయి. రాజకీయాలలో ఉన్నత పదవులను అందుకోగలుగుతారు. ఉన్నత విద్యకోసం చేసే దూరప్రయాణాలు లాభిస్తాయి. ప్రజల అభిమానాన్ని చూరగొంటారు. మీమీద ఉన్న బాధ్యతల్ని విస్మరించరు. వృత్తిఉద్యోగాలలో నిదానం, సంయమనం, ఓర్పు చాలా అవసరం. ఆర్థికంగా స్థాయి పెరుగుతుంది, సంపాదన పెరుగుతుంది. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. వివిధ రకాల కొత్త మార్గాలలో ఆర్థిక పురోగతికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. నానారకాల అరిష్టాలు, ఇబ్బందులు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు బాధలు నశించడానికి "త్రిశూల్" ఉపయోగించండి. రాజకీయ జీవితం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉంటుంది. అధికారం వస్తుంది. ప్రత్యర్థుల బలహీనతలను మీకు అనుకూలంగా మార్చుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది. నూతన విద్యను అభ్యసించాలని ఉత్సాహపడే వారికి ఇది అనుకూల కాలం. విద్యార్థినీవిద్యార్థులు విశేషంగా శ్రమించి అనుకూల ఫలితాలను సాధిస్తారు. కొన్ని సందర్భాలలో అనుకూలమైన ఫలితాలు ఆలస్యం అయినా ఉత్తమ ఫలితాలకు ఢోకా లేదు. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజ చేసేటప్పుడు మహాతీర్థం పొడిని కొద్దిగా ఉపయోగించాలి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో నీళ్ళుకలిపి అభిషేకం చేయండి. మహాతీర్థం పొడితో చేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలను ఇస్తాయి, ఇష్టదేవతానుగ్రహం కలుగుతుంది. జ్యేష్ఠ సంతానం విషయంలో కొంత కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రతినిత్యం నాగసింధూరం నుదుటున ధరించడం వలన నరదిష్టి తొలగిపోయి, జనాకర్షణ ఏర్పడుతుంది. బాధను దిగమింగుకునే వ్యక్తులుగానే ఉంటారు. తమ బాధలు, బాధ్యతలు ఎక్కువగా ఇతరులకు చెప్పి విసిగించరు. ఉన్న విషయం స్పష్టంగా చెప్పడం వల్ల విరోధాలు

www.mulugu.com

వస్తాయి. ఆ విధానాన్ని మార్చుకోవాలని ప్రయత్నిస్తారు గాని మార్చుకోలేరు. కుటుంబ విషయాలు ఒడిదుడుకులకు లోనైనా అన్నీ సర్దుకుంటాయి. సాధారణ ప్రయత్నాలలో ధనం వస్తుంది. అవసరం లేనప్పుడు మరీ అధికంగా ధనం చేకూరుతుంది. సొంతవాళ్ళకు, ఆత్మీయవర్గం అవసరాలకు మాత్రం ఇబ్బంది లేకుండా ఏదోవిధంగా ధనం సర్దుబాటు చేస్తారు. వాళ్ళ అభివృద్ధికి పునాదులు వేస్తారు. లక్ష్మీతామర వత్తులు అష్టమూలికా తైలంతో దీపారాధన చేయటం వలన ఆర్థికాభివృద్ధి కలుగుతుంది, లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుంది. అన్ని విషయాల్లో అదృష్టానికి, శుభానికి దగ్గరగా జీవితం నడుస్తుంది. పొరపాటు నిర్ణయాలు, ఏకపక్ష నిర్ణయాలు ఇబ్బందులకు దారితీస్తాయి. చర్చించి ముఖ్య నిర్ణయాలు చేయడం వల్ల మేలు జరుగుతుంది. చిన్నపాటి వ్యక్తుల కూటమిని బలోపేతం చేస్తారు. జీవితంలో ఘనవిజయాలు సాధిస్తారు. అసమర్థుల మీద జాలిపడి అందలం ఎక్కిస్తారు. ఆ అసమర్థులే అఖండులై మీకు అండగా ఉంటారు. పోటీదారులు ప్రతిచోట మీకు ఎదురుపడ్డా మీకు వచ్చిన నష్టం ఏమీలేదు. వృత్తిఉద్యోగాలపరంగా లోప్రొఫైల్ పాటించడం వల్ల ఈ సమాజంలో ఆశించిన ఫలితాలు రావు. వృత్తికి సంబంధించిన అన్నీ ఆడంబరంగా ఉండాలని భావిస్తారు. అదే చేస్తారు. సహోదరసహోదరీ వర్గానికి అన్నివిధాలుగా అండగా ఉన్నా వాళ్ళకి సంతృప్తి ఉండదు. సొంతవాళ్ళు ఎన్ని తప్పులు చేసినా మీకు అవి తప్పులుగా అనిపించవు. రాజకీయ అదృష్టం వరిస్తుంది. ఈ రాశివారు జీవితంలో ఎదురయ్యే సంఘటనల ఆధారంగా అపార అనుభవాన్ని, మేధస్సును సొంతం చేసుకుంటారు. ఎక్కువగా వింటారు, అదేవిధంగా మాట్లాడతారు. మంచి మాటకారితనం ఉంటుంది. ఎదుటివాళ్ళు మోసం చేయనంత వరకూ ఇతరులను మోసం చేద్దామనే ఆలోచనే రాదు. సాత్విక స్వభావం, మాట మీద నిలబడే మనస్తత్త్వం ఉంటుంది. జీవిత భాగస్వామితో విభేదాలు ఏర్పడే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజ చేసేటప్పుడు మహాతీర్థం పొడిని కొద్దిగా ఉపయోగించాలి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. మహాతీర్థం పొడితో చేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలను ఇస్తాయి, ఇష్టదేవతానుగ్రహం కలుగుతుంది. స్త్రీ సంతానం పట్ల ప్రత్యేకమైన అభిమానం కలిగి ఉంటారు. సంతానం వాళ్ళ అభీష్టం మేరకు నడుచుకొనక కొన్నిసందర్భాలలో ఇబ్బందులకు గురిచేస్తారు. నైతికబాధ్యతలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. అనుకున్న వాటిని ఏదోరకంగా సాధిస్తారు. పట్టుదల, అంతర్గత ప్రతీకార వాంఛ, పోటీతత్వం ఎక్కువగా ఉంటుంది. అమితమైన జ్ఞాపకశక్తి ఉంటుంది. జీవితభాగస్వామి ఆత్మీయులతో కొద్దికాలం చికాకులు ఉంటాయి. పెద్దల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం. మోకాళ్ళ నొప్పులు, పాదాలకు సంబంధించిన నొప్పులు, ఇ.ఎన్.టి., వెన్నునొప్పి సమస్యల వల్ల ఇబ్బందిపడే అవకాశం ఉంది. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. అధికారంలో ఉన్న స్త్రీల వల్ల మేలు కలుగుతుంది. దొంగస్వామీజీల వల్ల, కుతంత్ర భావాలు కలిగిన స్వాముల వల్ల మోసపోతారు. ఎవరిని నమ్మాలో, ఎవరితో నూతన కార్యక్రమాలు ప్రారంభించాలో నిర్ణయించుకోవటం కష్టతరం అవుతుంది. నమ్మకం నల్లపూస అవుతుంది. కొంత అయోమయం అస్పష్టత అనుమానాలకు దారితీస్తుంది. స్వల్పకాల పరిచితులే అపరిమిత సహాయం చేస్తారు. మీ అవసరాలకు

సంబంధించిన ఋణ సహాయం లభిస్తుంది. బాల్యమిత్రులు, చిరకాలపరిచితుల నిర్ణయాలు, సలహాలు అమలు చేసేముందు నిపుణుల సలహాలను తప్పకుండా తీసుకోండి. డాక్యుమెంట్స్, లిఖితపూర్వక వ్యవహారాల యందు జాగ్రత్త వహించండి. కొనుగోలులో మోసపోయే అవకాశాలున్నాయి, జాగ్రత్త వహించండి. సెల్ఫ్‌డ్రైవింగ్, స్విమ్మింగ్‌లో తగిన జాగ్రత్తలు తీసుకోండి. "లక్ష్మీచందనం" తో ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవి పూజ చేయండి, ఇందువల్ల ఐశ్వర్యప్రాప్తి, వివాహప్రాప్తి, వృత్తిఉద్యోగాలలో కలుసుబాటు, సంతానప్రాప్తి మొదలైన శుభాలు జరుగుతాయి. మధ్యవర్తిత్వం చేయకండి, మధ్యవర్తి సంతకాలు చేయకండి. గతంలో మీరు డాక్యుమెంట్స్‌పై చేసిన సంతకాలు వివాదస్పదం అవుతాయి. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు ధనాన్ని ఖర్చు చేస్తారు. మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది. వృత్తిఉద్యోగాలలో సామర్థ్యం, నైపుణ్యం మరింత మెరుగవుతుంది. మీ స్థానాన్ని పదిలం చేసుకోగలుగుతారు. రచనా, వ్యాసాలు, పుస్తక రచన, పరిశోధన, నటన, కళా సంబంధమైన, వృత్తిఉద్యోగాలలో విశేషమైన నిపుణత ఉంటుంది. అంటే మీరు చేసే ఏ పనికీ ఇతరులు ప్రత్యామ్నాయం చెప్పలేని విధంగా ఉంటుంది. అయితే మీ మేధస్సు, ఆలోచనలు, శ్రమ ఎక్కువకాలం దోచుకోబడతాయి లేక వెలుగులోకి రాకపోవడం జరుగుతుంది. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. ఐశ్వర్యప్రాప్తికి, వృత్తి ఉద్యోగాలలో కలుసుబాటుకు, వివాహప్రాప్తికి, సంతానప్రాప్తికి ఈ లక్ష్మీచందనం ధరించడం వలన మేలు జరుగుతుంది. స్త్రీల వలన అదృష్టం కలిసి వస్తుంది. దాంపత్య జీవితంలో టీకప్పులో తుఫాను వంటి సంఘటనలు ఏర్పడుతాయి. అంతకు మించి వీరికి ఇబ్బంది కలుగదు. చాలామందికి తండ్రివల్ల మేలు జరుగదు. మనస్సులో స్థానం కలిగిన రక్తసంబంధ జీవి శాశ్వతంగా దూరం కావడం తీవ్ర మనోవేదనకి కారణం అవుతుంది. వృత్తి, ఉద్యోగాలపరంగా పిటీషన్లు, ఆకాశరామన్న ఫోన్లు చికాకు కలిగిస్తాయి. ప్రతిసారి మీ నిజాయితీ, సామర్థ్యాన్ని సాక్ష్యాలతో నిరూపించుకోవాల్సి వస్తుంది. చివరికి మొండి ధైర్యంతో, కోపంతో ఎదురు తిరుగుతారు. ఒకే విషయాన్ని పదిసార్లు నిరూపించుకోవాల్సిన అవసరం లేదని భావించుకుంటారు. దాంతో సతాయింపు ఆగిపోతుంది. స్త్రీల సహాయసహకారాలు అవసరమైన సమయంలో అందుకుంటారు. సహోదరసహోదరీ వర్గంతో సత్సంబంధాలు బలపడతాయి. అంతరంగిక కుటుంబపరమైన రాజకీయాలు, ఒకళ్ళంటే మరొకరికి గిట్టని స్థితి చాలా ఇబ్బంది కలిగిస్తుంది. స్వంతవాళ్ళ వలన మీ ఓర్పుకు, సహనానికి ఎన్నడూ లేని పరీక్షలు ఎదురవుతాయి. సంబంధాలు తెంచుకోలేని స్థితి, అలాగని వాళ్ళను సమర్థించలేని పరిస్థితి ఏర్పడుతుంది. పునర్వివాహ సంబంధమైన విషయాలు సఫలీకృతమవుతాయి. ఉద్యోగం నుండి రిటైర్ అయిన వారికి వేరే చోట మంచి ఉద్యోగం లభిస్తుంది. మార్కెటింగ్ రంగంలో ఉన్నవారికి అనుకూల ఫలితాలు వస్తాయి. మీలో ఉన్న క్రియేటివిటీ వల్ల ఎక్కువ లబ్ధి పొందుతారు. విదేశాలలో ఉన్న మీ ఆత్మీయులు, బంధువులు, రక్తసంబంధీకులు స్వదేశానికి రావాలన్న నిర్ణయం తీసుకుంటారు. మీ సంతానానికి విద్యాసంబంధమైన అవకాశాలు, ఉద్యోగసంబంధమైన అవకాశాలు లభిస్తాయి. అరటినారవత్తులు అష్టమూలికా తైలంతో దీపారాధన చేయటం అన్నివిధాలా మంచిది. సంవత్సర ప్రారంభంలో ప్రారంభించిన వ్యాపారం బాగా విస్తరిస్తుంది.

మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. రొటేషన్లు, లాభాలు బాగుంటాయి. అధికారులకు శక్తికి మించిన లంచాలు ఇవ్వవలసిన పరిస్థితి మీకు ఇబ్బంది కలిగిస్తుంది. తోలు ఉత్పత్తులతో చేసే వ్యాపారాలు, ఫ్యాన్సీ షాపులు సాధారణంగా ఉంటాయి. మిల్లు, పిండిమరలు, ధాన్యం వ్యాపారం, ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యాపారం, బ్యూటీపార్లర్స్, స్టేషనరీ వ్యాపారం బాగుంటాయి. సినీ, బుల్లితెర, కళా, పరిశ్రమలో ఉన్నవారికి పరిస్థితులు అంత మధ్యస్తంగా ఉన్నాయి. జల సంబంధిత, నూనె సంబంధిత, గ్రానైట్స్‌కు సంబంధించిన విషయాలు, లీజులు పొడగింపు వంటి విషయాలు అనుకూలంగా ఉంటాయి. ప్రభుత్వపరంగా స్థాయిని ధృవీకరించే విషయాలు మీకు అనుకూలంగా ఉంటాయి. చెల్లించిన పన్నులే తిరిగి చెల్లించాల్సిన పరిస్థితి వస్తుంది. పన్నుల వసూలు చేసే అధికారులతో వాగ్వివాదాలు, న్యాయస్థానాలను ఆశ్రయించే స్థితి సంభవం. ప్రతినిత్యం ఇంట్లోకానీ వ్యాపార ప్రదేశాలలో కానీ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. ప్రేమవివాహాలు మీకు అనుకూలంగా ఉండవు. శుభకార్యాలలో, ఉద్యోగంలో మీ స్థాయి పెరుగుట, స్థిరాస్తుల కొనుగోలు, విదేశీ వ్యవహారాలు, సబ్‌కాంట్రాక్టులు, రాజకీయ వ్యూహాలు లాభిస్తాయి. మీరు ఊహించిన చోట ఆస్తుల విలువ పెరుగవు, ఊహించని చోట ఆస్తుల విలువ పెరుగుతుంది. అమ్మకాల ఒప్పందాలు ఖరారు కానందుకు సంతోషిస్తారు. ఆర్థికపరమైన వ్యవహారాలపై పట్టుసాధిస్తారు. ఋణాలు తీరుస్తారు. రావాల్సిన ధనం చేతికి అందుతుంది. చాలాకాలంగా నిర్లక్ష్యానికి గురైన అంశాలు మీ జోక్యం వల్ల పరుగులు పెడతాయి. సామాన్య జనానికి ఉపకరించే ఎన్నో కార్యక్రమాలు మీరు విజయవంతంగా పూర్తిచేస్తారు. కొన్నింటిలో ధనం పెట్టుబడి పెడతారు. ధనం నీళ్ళ మాదిరి ఖర్చు అవుతుంది. ఖర్చులు తగ్గించే అవకాశం ఉండదు. పొదుపు చేసుకునే అవకాశాలు కూడా కనబడవు. అవకాశాలు మిమ్మల్ని వెదుక్కుంటూ వచ్చినప్పటికీ వ్యక్తిగత కారణాల వల్ల అవకాశాన్ని చేజార్చుకుంటారు. వ్యాపారపరంగా భాగస్వాములతో కలిసి ఐకమత్యంగా వ్యాపారం చేస్తారు. మంచి లాభాలు పొందుతారు. ఆర్థికాభివృద్ధి కొరకు "కుబేర యంత్రాన్ని" ఉపయోగించండి, ఇది చాలామంచిది. వృత్తిఉద్యోగాలపరంగా కృత్రిమమైన పోటీని ఎదుర్కొనవలసి వస్తుంది. మీ వల్ల ప్రయోజనం పొందినవారు మీపై కృతజ్ఞతా భావం కలిగి ఉండరు. సొంత మనుషుల ద్వారా ఆశించిన పనులు నెరవేర్చుకోవడానికి తప్పనిసరిగా మరొకరిని ఎదుర్కొనవలసి వస్తుంది. సర్పదోషనివారణ చూర్ణముతో సర్వరక్షా చూర్ణము కలిపి స్నానం చేయడం వలన సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలగిపోతాయి (తలస్నానం చేయరాదు). నూతన విద్యాకోర్సులను అభ్యసించాలనే మీ కోరిక బలపడుతుంది. విద్యార్థినీవిద్యార్థులకు అన్నివిధాలుగా అనుకూలంగా ఉంది. ప్రతిరోజూ సరస్వతీ తిలకం నుదుటన ధరించటం, జ్ఞానచూర్ణాన్ని సేవించటం, మేధాదక్షిణామూర్తి రూపును మెడలో ధరించడం వలన అనుకూలమైన ఫలితాలను సాధించగలుగుతారు. ఊరేగింపులు, ఉద్యమాలు, బహిరంగసభలు మొదలైనవి జీవితంలో చోటు చేసుకుంటాయి. మీ శక్తిసామర్థ్యాలకు, నిపుణతకు అవార్డులు లభిస్తాయి. నీతినిజాయితీలతో విధినిర్వహణ చేస్తున్న మీకు కొంతమంది అధికారుల వల్ల ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులు వస్తాయి. మీ

ఉద్దేశ్యంలో అవినీతితో సమాజం మైల పడ్డప్పటికీ నిజాయితీగా పనిచేస్తున్నటువంటి నాలాంటి వాళ్ళకు ప్రశంసలు వస్తాయని భావిస్తారు. ప్రశంసలు రాకపోగా అవినీతిపరుల నుండి అడ్డంకులు వస్తాయి. యథార్థమైన ఈ సత్యాన్ని గ్రహించనందుకు ఎంతగానో బాధపడతారు. వాస్తవాలు మింగుడుపడవు. కొన్ని సమస్యలు దైవానికే వదిలివేయడం ఉత్తమం అని భావిస్తారు. ఏది జరిగినా ఫరవాలేదు అని మొండి ధైర్యంతో ప్రవర్తిస్తారు. సమాజంలో మచ్చలేని మనిషిగా నిలబడతారు. ఎంత ధనం వచ్చినా అందుకు తగ్గ ఖర్చులు ఉంటాయి. విశ్రాంతి లేకుండా శ్రమిస్తారు. ఓ సామాజికవర్గం యొక్క అండదండలు లభించడం వల్ల కొన్ని కార్యక్రమాలు విజయవంతంగా చేయగలుగుతారు. అష్టగణపతి పీఠానికి పరిమళగంధం రాసి, ఆరావళి కుంకుమ పెట్టి, సుగంధ సిద్ధగంధాక్షితలతో నిత్యం పూజ చేయటం వలన వాస్తు దోషాలు పోతాయి. కళా, సాహిత్య, సాంస్కృతికరంగాలలో మీ ఆత్మీయవర్గం, మీ రక్తసంబంధీకులు ఘనవిజయాలు సాధిస్తారు. మీరు ఎవరినీ నిరుత్సాహపరచరు, ప్రోత్సహిస్తారు. ఏ రంగపట్ల వ్యతిరేకత ఉండదు. అందరూ వాళ్ళవాళ్ళ రంగాలలో పురోగతి సాధించాలని మీరు కోరుకుంటారు. దూరప్రాంతాలలో ఉన్న ప్రియతములు, చిన్నారుల లేఖలు, సంభాషణలు, రాకపోకలు మొదలైన వాటి వల్ల మీ అనురాగ వాత్సల్యాలు వికసితం అవుతాయి. కొన్ని సమస్యలు మానసిక ఆందోళనకు గురిచేస్తాయి. మీ సమస్యలను ఇంట్లోవాళ్ళతో చెప్పరు. బయట స్నేహితులకు చెప్పుకొని ఊరట చెందుతారు. సమాజంలో అంతగా పేరులేని చిన్నచిన్న వ్యక్తులను చేరదీసి వాళ్ళతో కూటమిని ఏర్పాటు చేసి గొప్ప విజయాలు సాధిస్తారు. రాజకీయ పదవి లభిస్తుంది. సంతానం వల్ల సమస్యలు అధికం అవుతాయి. చదువు, ఆరోగ్యం సమస్యలుగా మారుతాయి. సంతానం మొండిగా వ్యవహరిస్తారు. మీరు చెప్పిన ఏ సూచనా పాటించరు. ఆర్థికపరమైన లోటుపాట్లను, ఉద్యోగంలో ఒడిదుడుకులను అధిగమిస్తారు. కష్టపడి నష్టపోవాల్సిన పరిస్థితి నుండి బయటపడగలుగుతారు. పూజలలో మరియు ఇంట్లో నాగబంధం అనే కుంకుమను ఉపయోగించండి, ఇది ఎంతో విశిష్ఠమైనది. ప్రేమ, పెళ్ళి వంటి వ్యవహారాలు చికాకుపరుస్తాయి. ఈ విషయంలో మీ అభిప్రాయాలు తేల్చి చెప్పరు. అవివాహితులైన వారికి వివాహకాలం. సంతానం లేనివారికి సంతానప్రాప్తి. ప్రభుత్వపరంగా, ప్రైవేట్‌పరంగా రావలసిన పెండింగ్ బిల్స్ ఓ దారికి వస్తాయి. రాజకీయంగా వచ్చే మార్పులను అనుకూలంగా మలుచుకోగలుగుతారు. మీ ఆత్మసంతృప్తి సామూహిక నష్టానికి దారి తీయకూడదని గ్రహించి నిర్ణయాలు తీసుకోండి. చేసిన పొరపాట్లే మళ్ళీ చేయవద్దు. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో వాస్తవాలను మరుగుపరచవద్దు. దైవానుగ్రహం పుష్కలంగా ఉంది. మీ ప్రతిష్ఠ స్థానం కుదుపులకు లోనైనా నిలబడుతుంది. నిత్యం ఓంనమశ్శివాయ వత్తులతో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయటం అన్నివిధాలా మంచిది.మీ ప్రత్యర్థి ఎంత బలవంతుడైనా కొన్ని బలహీనతలు మీకు దొరుకుతాయి. వాటిని ఉపయోగించు కోగలుగుతారు. తెల్లజిల్లేడు వత్తులతో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయటం వలన విఘ్నేశ్వరుని అనుగ్రహం లభిస్తుంది. కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులు, లైసెన్సులు లీజులు లాభిస్తాయి, దైవానుగ్రహం వెన్నంటి రక్షిస్తున్నట్లుగా భావిస్తారు. స్నేహాలు ఆత్మీయులతో ముడిపడి ఉన్నాయని మీరు బావిస్తారు. కానీ మీకు తెలియని విషయం ఏమిటంటే స్నేహాలు

డబ్బుతో ముడిపడి ఉన్నాయన్న విషయం మీరు గ్రహించలేరు. స్నేహం అనే మత్తులో చాలా నష్టపోతారు. ప్రింటింగ్, స్టేషనరీకి సంబంధించిన విషయాలు అనుకూలిస్తాయి. అలంకార వస్తుసామాగ్రికి సంబంధించిన వ్యాపారాలు లాభిస్తాయి. **ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం కుబేర పాశుపత హోమం చేయాలి, కౌముదిని మెడలో ధరించాలి.** ఆర్థిక పురోగతి సాధించడానికి నూతన వ్యూహాలను వెతుకుతారు. మీడియా వల్ల మేలు జరుగుతుంది. గోప్యంగా విలువైన వస్తువులను కొనుగోలు చేయాల్సి వస్తుంది. భాగస్వాములతో విభేదాలు ఏర్పడతాయి. వ్యాపారంలో అనారోగ్యకరమైన పోటీ ఏర్పడుతుంది. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలపరంగా మిమ్మల్ని దెబ్బతీయాలని మీ శత్రువర్గం చేసే ప్రయత్నాలు ప్రారంభంలోనే విఫలం అవుతాయి. కీలకమైన సమయంలో ఉన్నతాధికారుల అండదండలు లభిస్తాయి. మొత్తం మీద ఈ సంవత్సరం ప్రథమార్థం, ద్వితీయార్థం రెండూ బాగున్నాయి.

**స్త్రీలకు ప్రత్యేకం :-** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంటుంది. సంతాన పురోగతి బాగుంటుంది. పిల్లలు జీవితంలో స్థిరత్వం సాధించలేదన్న దిగులు తీరుతుంది. మరీ ముఖ్యంగా దూరప్రాంతంలో ఉన్న సంతానం గురించి దిగులుపడతారు. అయితే వారి అభివృద్ధి ఊరట కలిగిస్తుంది. ఓం నమశ్శివాయ వత్తులతో, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. మీరు అనుకున్న విధంగా పనులు పూర్తి చేస్తారు. కంప్యూటర్, విద్య, ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి ఎప్పటినుండో ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న వారికి ఉద్యోగం వస్తుంది. క్యాంపస్ ఇంటర్వ్యూలలో సెలక్ట్ అవుతారు. మీరు చేసే ఇతరత్రా వ్యాపారాలు, వ్యవసాయరంగ ఉత్పత్తులు, బ్యూటీషియన్ పార్లర్స్, హోటళ్ళు నడపడం మొదలైన వ్యాపారాలు కలిసివస్తాయి. తొందరపడకుండా నిర్ణయాలు తీసుకుంటారు, లాభపడతారు. రాజకీయ పదవి లభిస్తుంది. ప్రేమ వివాహాలు ఫలించవు. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. ప్రతిష్ఠాత్మకమైన యూనివర్సిటీలలో చదువుకోవడానికి సీటు లభిస్తుంది. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఐ.టి వంటి వాటికి ఎంపిక అవుతారు. డాక్టర్ కావాలన్న మీ కోరిక నెరవేరుతుంది. వస్త్ర వ్యాపారం, స్టేషనరీ వ్యాపారం, ఆహార పదార్థాలకు సంబంధించిన వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి. కుటుంబంలో ఐకమత్యం కోసం విశేషంగా శ్రమిస్తారు, ఫలితాలు నామమాత్రంగా ఉంటాయి. ఆర్థిక విషయాలు బాగున్నాయి. పోటీపరీక్షలలో నెగ్గి వైద్యకళాశాలలో సీటు సంపాదిస్తారు. కీర్తిశేషులైన వారి జ్ఞాపకాలు బాధిస్తాయి. విద్యాసంబంధమైన విషయాలు, సాంకేతిక విద్యకు సంబంధించిన విషయాలు కూడా అనుకూలంగా ఉన్నాయి. మంచి ఉద్యోగం లభిస్తుంది. ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారు. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. చిట్టీలు, ఫైనాన్స్ వ్యాపారానికి దూరంగా ఉండండి. ప్రభుత్వ సంబంధమైన లీజులు, కాంట్రాక్టులు పొడిగించబడతాయ. ముఖ్యమైన అధికారులు మీకు అనుకూలంగా వ్యవహరిస్తారు. ప్రభుత్వపరమైన సబ్సిడీలు లభిస్తాయి. విద్యార్థినీవిద్యార్థులు జ్ఞానచూర్ణాన్ని సేవించడం, సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించడం, మేధాదక్షిణామూర్తి రూపును

మెడలో ధరించడం వలన మంచి ఫలితాలు పొందగలుగుతారు. అనువంశికంగా రావలసిన ఆస్తుల విషయంలో మీకు సమన్యాయం జరుగుతుంది. పునర్వివాహ ప్రయత్నాలు చేసేవారికి అనుకూలమైన ఫలితాలు సంప్రాప్తిస్తాయి. సంతానం లేనివారికి సంతానం కలుగుతుంది. ఆరోగ్యపరమైన విషయాలలో ప్రత్యేకశ్రద్ధ అవసరం. కీళ్ళనొప్పులు బాధిస్తాయి. దీర్ఘకాలిక వ్యాధులు కలిగినవారు జాగ్రత్తగా ఉండాల్సిన కాలం. గ్రీన్‌కార్డ్ కోసం ప్రయత్నం చేసే వారికి గ్రీన్‌కార్డు లభిస్తుంది. రాజకీయ పదవిప్రాప్తి, ప్రజాకర్షణ సంప్రాప్తం. పూజలలో మరియు ఇంట్లో నాగబంధం అనే కుంకుమను ఉపయోగించండి, ఇది ఎంతో విశిష్ఠమైనది మీ కీర్తిప్రతిష్ఠల వలన కొంతమంది ఉన్నతాధికారులకు అసూయ కలుగుతుంది. బిందుప్రస్థార అష్టమవర్గననుసరించి పేరు మార్చుకోవాలి. దొంగ స్వామీజీల వల్ల, దొంగ గురువుల వల్ల నష్టపోతారు, జాగ్రత్త వహించండి. జ్యేష్ఠ సంతానం విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ అవసరం. వివాహాది శుభకార్యాలను సంతృప్తికరంగా నిర్వహించగలుగుతారు. విదేశీ సంబంధమైన విషయాలు కలిసివస్తాయి. వృత్తిఉద్యోగాలపరంగా మీ విధులను సక్రమంగా, నీతిగా, నిజాయితీగా నిర్వహిస్తారు. ఇది చాలామందికి నచ్చని అంశంగా మారుతుంది. ఉన్నతాధికారుల ప్రశంసలు లభిస్తాయి. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. బదిలీ కోరుకునే వారికి బదిలీ అవుతుంది. క్రీడారంగంలో మీకున్న నైపుణ్యానికి తగిన గుర్తింపు, అవార్డులు లభిస్తాయి. మొత్తం మీద ఈ సంవత్సరం బాగుంది.

**శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతకంలో ఉన్న విశేషాలను, దోషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 8466932224, 8466932225**

www.mulugu.com

## స్వాతిహెర్బల్ అగర వత్తులు

ఈ అగరవత్తులు అన్ని రకాల వనమూలికలతో తయారు చేయబడినవి. ఏ కార్యక్రమము అయినా మొదలు పెట్టేముందు వినాయకుడి దగ్గర ఈ అగరవత్తులు వెలిగించి తాము తలపెట్టిన కార్యక్రమములు ఏ ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరగాలని తలుచుకొని మొదలు పెట్టండి. ఈ అగరవత్తులు గృహంలోను మరియు వ్యాపార సంస్థలలో ఉదయం మరియు సాయంసంధ్యవేళ వెలిగించడం ఎంతో శ్రేయోదాయకం.

## సుగంధ గంధాక్షితలు

సుగంధ సిద్ధగంధాక్షితలు సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజల్లో, శుభకార్యాలలో ఉపయోగించదగిన విశిష్ఠమైన అక్షింతలు. ఇవి మామూలు అక్షింతలకన్నా శుభప్రదమైనవి. మహాభారతంలో అర్జునుడు పాశుపతాస్త్రాన్ని, కర్ణుడు నాగాస్త్రాన్ని ఈ అక్షింతలతో పూజించారు. పవిత్రమైన దేవతా వృక్షాల బెరడుతో సుగంధ ద్రవ్యాలతో ఈ అక్షింతలు యజ్ఞశాలలో తయారుచేస్తారు. ఏ దేవతకైనా, ఏ దేవునికైనా ఈ అక్షింతలతో పూజించిన మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయని శాస్త్రకారుల ప్రబోధం.



# 2023-2024 లో కన్యారాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 02 | వ్యయం - 11 | రాజ - 04 | అవ - 07 |

**ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు, చిత్త 1,2 పాదముల యందు పుట్టినవారు "టో, పా, పి, పూ, షం, ణా, ఠా, పే, పో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కన్యారాశికి చెందినవారు.**

## 2023-2024 సంవత్సర ఫలితములు

ఈ రాశివారికి ఈ సంవత్సరం సప్తమ అష్టమస్థానాలలో గురురాహువుల సంచారం, షష్ఠమ స్థానంలో శని, లగ్న ద్వితీయంలో కేతుగ్రహ సంచారం, రవిచంద్ర గ్రహణాలు, గురుశుక్రమౌఢ్యమిలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. బిందుప్రస్థార అష్టకవర్గులో శని నాలుగు బిందువులను, గురువు నాలుగు బిందువులు, శుక్రుడు ఐదు బిందువులతో మంచి బలం కలిగి ఉన్నారు. మంచి ఉన్నతస్థితిని, ఉన్నతస్థానాన్ని అధిరోహించేటువంటి అవకాశాలు లభిస్తాయి. మీ పరివారాన్ని పెంచుకోవడానికి మీరు చేసే ప్రయత్నాలు సానుకూలపడతాయి. మీరు అనుకున్న ఫలితాలను సాధించగలుగుతారు. మీ జీవితాశయాన్ని నెరవేర్చుకోగలుగుతారు. మీ ఆధ్వర్యంలో నడిచే విద్యాసంస్థలకు, సేవాసంస్థలకు మంచి ఆదరణ లభిస్తుంది. ఆర్థికంగా, ఆరోగ్యపరంగా, వ్యాపార,వ్యవహారాలపరంగా బాగుంది. రాజకీయంగా అగ్నిపరీక్షాకాలం. విద్యాసంబంధమైన విషయాలు, సాంకేతిక విద్యకు సంబంధించిన అంశాలు, గణిత విద్యకు సంబంధించిన అంశాలు బాగున్నాయి. మెడిసిన్ సీటు లభిస్తుంది. సినిమా వ్యాపారం కలిసి వస్తుంది. ఫ్యాక్టరీ, దాల్‌మిల్స్, రైస్‌మిల్స్, షుగర్ ఫ్యాక్టరీల వ్యాపార విషయాలు బాగున్నాయి. అక్వారంగంలో, పౌల్ట్రీరంగంలో కలిసిరాదు. ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. ఈ సంవత్సరం అన్నివిధాలుగా కాకపోయినా ప్రధానమైన విషయాలు బాగున్నాయి. విదేశీ వ్యవహారాలు అనుకూలిస్తాయి. విద్య, ఉద్యోగ అవకాశాలు దూరప్రాంతంలో మీరు కోరుకున్న విధంగా లభిస్తాయి. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలగిపోవడానికి సర్పదోష నివారణా చూర్ణముతో సర్వరక్షాచూర్ణము కలిపి స్నానం చేయండి (తలస్నానం చేయరాదు). రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నిదానం అవసరం. సొమ్ము, పదవి ప్రయోజనాలు కొన్ని సందర్భాలలో మీరు కోల్పోయినా ఇతరులు మీ వల్లనే వాటిని పొందారన్న పేరు సమాజంలో వినిపిస్తుంది. హస్తవాసి మంచిదని అందరూ మెచ్చుకుంటారు. పెద్దలు స్థిరాస్తులు కొన్ని పోగొట్టినా మీరు స్వయంశక్తితో తిరిగి సాధించగలుగుతారు. కులమతవర్గ విభేదాలు ఇబ్బందికరంగా మారుతాయి. ఉద్యోగంలో బదిలీ మీరు ఆశించినట్లుగానే ఆగుతాయి. ప్రతిపని రెండవ యత్నంలోగానీ సంపూర్ణ

www.mulugu.com

ఫలితం లభించదు. రాని బాకీలు రాకపోగా వివాదస్పదాలు అవుతాయి. మధ్యవర్తి పరిష్కారం వల్ల నష్టపోకుండా నిలబడతారు. ప్రభుత్వ సంబంధమైన లీజులు, కాంట్రాక్టులు పొడిగించబడతాయి. పరభాషా ప్రావీణ్యం, సాంకేతికవిద్య, కళానైపుణ్యం, వైద్యవిద్య, క్రీడా నైపుణ్యం మొదలైనవి గుర్తింపుకు నోచుకొని ఉన్నతస్థితికి బాటలు వేస్తాయి. మీకంటే ఎక్కువ స్థాయిలో ఉన్నవారు మీ మాటను ధిక్కరిస్తారు. మీ ముందు పొగడడము, మీ చాటున తిట్టడం కొంతమందికి నిత్యకృత్యం అవుతుంది. గట్టిగా మాట్లాడి సాక్షాధారాలు చూపించి కొన్ని వివాదస్పదమైన అంశాలను పరిష్కరించగలుగుతారు. క్రీడారంగంలోని వారికి కుళ్ళురాజకీయాలు ఇబ్బంది పెడతాయి. టి.వీ సినిమారంగంలోని వారికి ఆశాజనకం గోచరిస్తుంది. చిత్రకళాకారులకు, ఆర్ట్‌డిజైన్ చేసేవారికి మంచి ఫలితాలు గోచరిస్తున్నాయి. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజ చేసేటప్పుడు అభిషేకంలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి. డాక్యుమెంట్స్ మీద సంతకాలు చేసేటప్పుడు ఒకటికి నాలుగుసార్లు పరిశీలించుకుని ఆ కాగితంపై సంతకం చేయండి. మీరు ఎలాంటి ఫైనాన్స్ స్కీములలో చేరవద్దు. గణితవిద్యకు సంబంధించి విశేషంగా కృషి చేసి అనుకూల ఫలితాలు సాధిస్తారు. రాజకీయ నిర్ణయాలు లాభిస్తాయి. నూతన వ్యాపారం బాగుంటుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మళ్ళీ నిలదొక్కుకుంటారు. ఇతరులు రెచ్చగొట్టే యత్నాలు చేసినా మీరు ఓర్పు వహించి వ్యాపార, ఉద్యోగాలను పదిలపరుచుకోండి. కోర్టుతీర్పులు అనుకూలంగా వస్తాయి. జీవితంలో మంచి మలుపుకు ఇది కారణమవుతుంది. దాన్ని సద్వినియోగం చేసుకునే ఆలోచనలు చేస్తారు. ఆర్థికలావాదేవీలు బాగుంటాయి. నూతనంగా పరిచయమైన మిత్రుల వల్ల లాభపడతారు. సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుతుంది. అది ఎంతగానో ఉపయోగపడుతుంది. వాహనాలు నడిపే విషయంలో, ప్రయాణాలలో జాగ్రత్త వహించండి. సహోదరసహోదరీ వర్గానికి రహస్యంగా సహాయపడతారు. ఈ విషయమై ఇంట్లో ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. ప్రేమవివాహాలు ఫలించవు, వివాదస్పదం అవుతాయి, జాగ్రత్త వహించండి. స్త్రీలతో వచ్చిన విభేదాలు కొంతకాలం ఇబ్బందిపెడతాయి. మారుతున్న సామాజిక సమీకరణలు, ప్రాంతీయ విభేదాలు మీపై ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ ప్రభావం చూపుతాయి. మీ మనస్సులోని ఆంతర్యం, వైరాగ్యం, నిర్వేదం ఇతరులతో పంచుకోవడానికి ఇష్టపడరు. పైకి నిండు కుండలా కనిపిస్తారు, గంభీరంగా ప్రవర్తిస్తారు. పదిమందికి సహాయం చేయగలిగిన శక్తిసామర్థ్యాలు, ధన బలం భగవంతుడు మీకు ఇస్తాడు. జ్యేష్ఠ సంతాన పురోగతి మానసిక సంతోషానికి కారణం అవుతుంది. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పూజించండి. శాశ్వతంగా దూరమైన ఆత్మీయుల జ్ఞాపకాలు వేధిస్తాయి. మంచి ఉద్యోగం లభిస్తుంది. ఆర్థికంగా అండగా ఉంటారు. నిర్మాణ సంబంధమైన పనులలో రాజీపడరు. క్వాలిటీ కోసం ప్రయత్నిస్తారు. చాలామంది చాదస్తం అని అవహేళన చేసినా మీ పద్ధతి మార్చుకోరు. అదే మీకు మంచి కీర్తిప్రతిష్ఠలను తెచ్చిపెడుతుంది. సమాజంలో నిజాయితీపరుడిగా నిలబెడుతుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతంగా పూర్తిచేస్తారు. ఆధ్యాత్మిక గ్రంథాల కోసం, సీరియల్స్ కోసం ధనాన్ని విశేషంగా ఖర్చు చేస్తారు. మీకు నచ్చిన ఆధ్యాత్మిక గ్రంథాలను ప్రింటింగ్ చేయిస్తారు. దీపారాధన చేసే కుందిలో రెండు చుక్కలు పరిమళగంధం వేసి దీపారాధన చేయండి. దొంగస్వామీజీల వల్ల నష్టపోతారు. నష్టపోయిన

విషయాన్ని చెప్పుకుంటే సిగ్గు పోతుందని మిన్నకుంటారు. కొంతమంది వ్యక్తులతో కలిసి నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. మీ వ్యాపారంలో ఓ స్త్రీ భాగస్వామ్యం కలిసివస్తుంది. వ్యాపారంలో అభివృద్ధి ఉంటుంది. మీరు చేస్తున్న వ్యాపారానికి ఉన్నతస్థాయి వ్యక్తుల పరపతి తోడ్పడుతుంది. ఎందుకంటే వాళ్ళు కూడా ఈ వ్యాపారంలో రహస్య భాగస్వాములే కనుక. వ్యాపార, ఆర్థిక విషయాలకు సంబంధించి స్నేహితులను, ఆత్మీయులను దూరంగా పెడతారు. అంత్యనిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరమే మేలు అని భావిస్తారు. స్వయం కృతాపరాధాలు చోటు చేసుకోనంత వరకు మీకు తిరుగులేదు. తెల్లజిల్లేడు వత్తులతో అష్టమూలికాతైలం కలిపి దీపారాధన చేయండి. జీవిత భాగస్వామితో విభేదాలు చికాకు కలిగిస్తాయి. మొండికి పడ్డ పిల్లల ప్రవర్తనలో మార్పు తీసుకువస్తారు. వ్యసనపరులైన చిన్ననాటి స్నేహితులను ఆదుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. “స్వార్థం” అనే రెండక్షరాల విషపు మాట పవిత్రమైన స్నేహాన్ని విధ్వంసం చేస్తుంది. స్నేహానికి కొత్త భాష్యాలు, వక్రభాష్యాలు చెబుతుంది. స్నేహమంటే వ్యాపారం, స్వార్థం అని తేల్చి చెబుతుంది. ఈ రకమైన అనుభవాలు మీ మనస్సును బాధిస్తాయి. స్నేహం అంటేనే భయం కలుగుతుంది. చాలామంది స్నేహితులకు దూరంగా ఉంటారు. కళాసాంస్కృతిక రంగాలలో ఉన్నవారికి కీర్తిప్రతిష్ఠలు, అవార్డులు వస్తాయి. పలుకుబడి ఉపయోగించి ఈ అవార్డులు సంపాదించారని మీపై దుష్ప్రచారం జరుగుతుంది. శుభకార్యాల విషయంలో మీ పంతం నెగ్గించుకుంటారు. ఉద్యోగంలో ప్రత్యర్థుల కుతంత్రాలు ఫలించవు. మీ స్వయంకృతాపరాధాలే ఇబ్బందికి గురిచేస్తాయి. వృత్తివ్యాపార వ్యవహారాలలో విమర్శలు, ఇబ్బందులు ఏర్పడతాయి. కొందరికి ఇతరుల మీద ద్వేషం మీ మీద అభిమానంగా మారి సహాయపడతారు. ప్రత్యర్థి వర్గాన్ని కారణం చూపి ఇబ్బందులపాలు చేయగలుగుతారు. మీరు కలలు కన్న గమ్యాన్ని చేరుకుంటారు. మీపై వచ్చిన ఆరోపణలకు వివరణ ఇవ్వరు. దృష్టి మరల్చే ప్రయత్నం చేసి విజయం సాధిస్తారు. మీపై వచ్చిన ఆరోపణలు, నిందలు మరుగున పడతాయి. విదేశాలలో స్థిరపడిన మీ ఆత్మీయవర్గంతో కలిసి తాత్కాలిక వ్యాపారాలు చేస్తారు. జల, వాయు, ఆహార కాలుష్యం వల్ల స్వల్పమైన అనారోగ్య పరిస్థితులు నెలకొంటాయి. చాలా సందర్భాలలో కృషి ఫలిస్తుంది. దైవం అనుగ్రహిస్తాడు, మానవత్వం అక్కడక్కడ మిగిలి ఉంది అని రుజువు చేసే విధంగా కొన్ని సంఘటనలు జరుగుతాయి. నాగసింధూరం ప్రతిరోజూ నుదుటన ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది, జనాకర్షణ ఏర్పడుతుంది. వైవాహిక సంబంధమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు చట్టపరంగా విడిపోవడం అనివార్యం అవుతుంది. ప్రేమవివాహాలు కలిసిరావు. పునర్వివాహం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార సంబంధమైన విషయాలలో కొన్ని మార్పులకు మీరు అంగీకరించని కారణంగా అగ్రిమెంట్స్ వాయిదాపడతాయి. ప్రత్యర్థి వర్గంలోని గ్రూపు రాజకీయాలను మీకు అనుకూలంగా మార్చుకోగలుగుతారు. ఈ విషయంలో కుటుంబ సభ్యుల సహకారం సంపూర్ణంగా ఉంటుంది. సాహిత్య, కళా, విద్య, పరిశోధన రంగాల్లో చేసిన కృషికి, చేస్తున్న కృషికి తగిన గుర్తింపు, గౌరవం, కీర్తి లభిస్తాయి. అవార్డులు కూడా లభిస్తాయి. క్రమశిక్షణ, అలవాట్లలో మార్పు తెచ్చుకొని నూతన విజయాల కోసం ప్రయత్నిస్తారు. మార్పు తెచ్చుకున్నా అలవాట్లు, క్రమశిక్షణ ఎక్కువకాలం నిలబడని విధంగా పరిస్థితులు మారుతాయి. ఇతరులు రెచ్చగొడితే రెచ్చిపోయే బలహీనంగా, ఆవేశం కొన్ని

ఇబ్బందులకు దారితీస్తుంది. ఉన్న విషయం స్పష్టంగా చెప్పడం వల్ల విరోధాలు వస్తాయి. ఆ విధానాన్ని మార్చుకోవాలని ప్రయత్నిస్తారు కానీ మార్చుకోలేరు. పూజలలో, శుభకార్యాలలో సుగంధసిద్ధగంధాక్షింతలను ఉపయోగించండి. ఇంటి విషయాల గురించి ఆత్మీయులతో కూడా చర్చించరు. కడుపు చించుకుంటే కాళ్ళమీద పడుతుంది అని మిన్నకుంటారు. యూనియన్స్, క్లబ్బులు ప్రతిష్ఠాత్మకమైన సేవా సంస్థలలో మీకు మంచి గౌరవం, స్థానం లభిస్తుంది. ప్రజాసంబంధాలు మెరుగుపరుచుకోవడానికి మంచి అవకాశం లభిస్తుంది. పన్నులు వసూలు చేసే అధికారులు మీ స్నేహితులు కావడం వల్ల మీ పొరపాట్లకు జరిమాన పడదు. మీరంటే ఎంతమాత్రం ఇష్టంలేని ఉన్నతస్థాయిలో ఉన్న అధికారి ఆకస్మికంగా మిమ్మల్ని పిలిపించి అనుకూలమైన ఉత్తర్వులు ఇవ్వటం జరుగుతుంది, మీకు ఆశ్చర్యం కలుగుతుంది. కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులు, లీజులు పొడగించబడతాయి. మీకు తెలియకుండా మీ భాగస్వాములు దిక్కుమాలిన నిర్ణయం తీసుకుని సంస్థకు చెడ్డపేరు తీసుకువస్తారు. స్థిరాస్తుల పంపకం వ్యవహారంలో పెద్దలు, బంధువులు మీకు అనుకూలంగా వ్యవహరిస్తారు. కొన్ని సందర్భాలలో వైవాహిక జీవితం బంగారు సంకెళ్ళు వేస్తుందని గ్రహిస్తారు. గృహశాంతి పాడు చేసుకోవడం ఇష్టంలేక జీవితంలో నటించాల్సి వస్తుంది. ఇతరుల హక్కుల కోసం పోరాటం చేస్తారు. మీ సిద్ధాంతాలకు, అంతరాత్మ సాక్షికి విరుద్ధంగా ప్రయోజనాల పరిరక్షణ కోసం కొన్ని అమలు చేయమని మీ ఆత్మీయవర్గం ఒత్తిడి చేస్తారు. ప్రయోజనాలను వదులుకుంటారు కానీ మనస్సాక్షికి విరుద్ధంగా ఏ పనీ చేయరు. తప్పని పరిస్థితులలో మీ సామాజికవర్గం పేరును ఉపయోగించుకుంటారు. బ్రతిమిలాడినా కాని పనులకు, భయపెట్టి సాధిస్తారు. పనిలో పనిగా మీ వైరివర్గానికి బెదిరింపు సంకేతాలు పంపిస్తారు. మీరంటే భయం, గౌరవం ఏర్పడే విధంగా పరిస్థితులను మార్చుకుంటారు. కుటుంబంలో ఒకరి ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాల్సి వస్తుంది. విద్యార్థినీవిద్యార్థులు జ్ఞానచూర్ణాన్ని సేవించడం, సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించడం, మేధాదక్షిణామూర్తి రూపును మెడలో ధరించడం వలన మంచి ఫలితాలు పొందగలుగుతారు. రాజకీయ పదవి సంప్రాప్తిస్తుంది. వ్యవసాయ దారులకు శ్రమకు తగిన ఫలితం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో లభిస్తుంది. పాత శత్రువులు మళ్ళీ తెరమీదకు వస్తారు. నిష్కారణమైన నిందలు, అపోహలు, ఆరోపణలు మానసిక ఒత్తిడికి కారణం అవుతుంది. గతంలో మీరు అమలు చేసిన మార్గదర్శక సూత్రాలు అందరికీ ఆచరణ సూత్రాలు అవుతాయి. స్త్రీ సంతానం పట్ల విశేషమైన ప్రేమతో విలువైన బహుమతులను కొనిస్తారు. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. స్థిరాస్తులలో వాటా ఇవ్వాలని నిర్ణయించుకుంటారు. మిమ్మల్ని పొగిడే వాళ్ళపట్ల జాగ్రత్తగా ఉండండి. వాళ్ళ పొగడ్త వెనుక ఉన్న ఆంతర్యం గ్రహించండి. మంచిగా ఉ ంటూ కీలక సమయంలో నమ్మకద్రోహం చేస్తారు. మంచిగా ఉన్నట్లు నటించినా మీ అభివృద్ధి పట్ల వాళ్ళకు అసూయ ఉంటుంది. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. ఫర్నీచర్, గృహ సంబంధమైన పరికరాలు, హోమియోపతి, ఆయుర్వేదవైద్యం, హోటళ్ళు, బేకరీలు నడిపే వారికి అనుకూలంగా ఉంది. కలలో కూడా మీ మాట జవదాటని మీ రక్తసంబంధీకులు, కుటుంబసభ్యులు మీ మాట వినని పరిస్థితి ఏర్పడుతుంది. చాలా సందర్భాలలో మిమ్మల్ని మీరు రుజువు చేసుకోవాల్సి వస్తుంది. సంతానం కొన్ని

విషయాలలో స్వతంత్ర నిర్ణయం చేస్తారు. వక్రమార్గంలోకి వెళ్తారు. మంచిమాటలు చెప్పి వేరే చోట ఉంచి వాళ్ళని ఓ దారికి తీసుకువస్తారు. విందులు, వినోదాలు ఎక్కువవుతాయి. వాటికి దూరంగా ఉండాలని మీరు చేసే ప్రయత్నాలు అంతగా ఫలించవు. ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ కప్పుసాంబ్రాణితో ధూపం వేయండి. ఫైనాన్స్ వ్యాపారానికి, షేర్స్‌కి దూరంగా ఉండండి. **ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం సుబ్రహ్మణ్య పాశుపత హోమం చేయాలి, సుబ్రహ్మణ్య పాశుపత కంకణం ధరించాలి.** మధ్యవర్తిత్వం వల్ల నష్టపోయే అవకాశ ఉంది జాగ్రత్త వహించండి. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా వల్ల ఇబ్బందులు రావచ్చు. కుటుంబంలో ఐకమత్యం లేని కారణం చేత సంతానాన్ని సక్రమమైన మార్గంలో నడిపించలేరు. అయితే ఈ సమస్య ఒక్క నెల మాత్రమే బాధిస్తుంది. తదుపరి సంతాన పురోగతి బాగుంటుంది. మొత్తంమీద ఈ సంవత్సరం ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ బాగున్నాయి.

**స్త్రీలకు ప్రత్యేకం :-** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం అనుకూలంగా ఉంది. క్రీడారంగంలో కొన్ని విజయాలు నమోదు చేసుకుంటారు. దూరప్రాంతంలో ఉన్న మీ ఆత్మీయులు, పిల్లలు పంపిన ధనాన్ని అనుకూలమైన రంగాలలో పెట్టుబడిగా పెడతారు. ఈ విషయంలో చాలామంది నష్టపోయినా మీరు నష్టపోరు. జీవితంలో ఏదో కోల్పోయామన్న భావన, వైరాగ్యం, గతస్మృతులు మీ మనోవేదనకు కారణం అవుతాయి. అన్నీ ఉండి అనుభవించలేక పోతున్నామనే భావన మీ మనస్సుని కలవరపరుస్తుంది. పుష్కలంగా డబ్బు లేకపోయినా గతంలోనే బాగుందనే భావన పదేపదే అనిపిస్తుంది. కీర్తిశేషులైన రక్తసంబంధీకుల జ్ఞాపకాలు బాధిస్తాయి. విద్యా, కళా, సాహిత్యరంగాలలో రాణిస్తారు. ఏ రంగంలోనైనా మీ టాలెంట్‌కు తగినటువంటి అవకాశాలు కలిసివస్తాయి. సమాజంలో మీరొక సెలబ్రిటి అవుతారు. మీ తెలివితేటలు, జ్ఞాపకశక్తి చాలా విషయాలలో మీ స్థాయిని, స్థానాన్ని పెంచుతాయి. కష్టపడి ఫలితాన్ని ఆశిస్తారు. కానీ కష్టపడకుండా ఎలాంటి ఫలితాన్ని మీరు ఆశించరు. ప్రతిరోజు నుదుటన యజ్ఞభస్మం ధరించండి. సమాజంలో నెలకొన్న కుల, మత, వర్గ ప్రాంతీయ వైషమ్యాలు మీకు ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ నష్టం కలిగిస్తాయి. వివాహాది శుభకార్యాలు ముడిపడతాయి. పునర్వివాహ ప్రయత్నాలు చేసుకునే వారికి కాలం అనుకూలంగా వుంది. మీ పేరుమీద ఉన్న స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. దానితో పాటు మీ విలువ పెరుగుతుంది. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. ఉన్నత విద్యాయోగం ఉంది. విశేషించి సాంకేతిక విద్యలో రాణిస్తారు. మెడిసిన్ సీటు లభిస్తుంది. సంతాన పురోగతి మానసిక ఆనందానికి కారణమవుతుంది. పిల్లల్ని ఓ దారిలోకి తెచ్చుకోవడానికి శ్రమించవలసి వస్తుంది. పిల్లల విషయై జీవితభాగస్వామితో కొన్ని సందర్భాలలో విభేదాలు వస్తాయి. మీరు మనోధైర్యంతో కుటుంబ అభివృద్ధే ధ్యేయంగా పరిశ్రమిస్తారు. అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామరవత్తులతో దీపారాధన చేయటం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. వ్యాపారపరమైన విషయాలు అనుకూలంగా ఉన్నాయి. చిన్నచిన్న వ్యాపారాలు చేసేవారికి, డిజైనింగ్ చేసేవారికి, ఎంబ్రాయిడరీ వర్క్ చేసేవారికి అనుకూలంగా ఉంది. మీకు రావలసిన స్థిరచరాస్తులు కోర్టుద్వారా వస్తాయి. ఇతరులు డాక్యుమెంట్స్‌లో చేసినటువంటి మార్పుల వల్ల కొంతవరకు నష్టపోతారు. అయినవాళ్ళు, సన్నిహితులు మీ ప్రయోజనాలకు గండి కొడతారు. బంధువులతో వైరం ఏర్పడుతుంది.

నిష్కారణమైన ఈర్ష్యాద్వేషాలకు మందు లేదని గ్రహిస్తారు. మీ వ్యక్తిగతమైనటువంటి సర్టిఫికెట్స్, డాక్యుమెంట్స్, సెల్‌ఫోన్, కంప్యూటర్, బ్యాంక్ అకౌంట్ నెంబర్ మొదలగు వాటి విషయంలో జాగ్రత్తలు చాలా అవసరం. నూతనమైన వస్త్రాలు ఎక్కువగా ధరిస్తారు. సనాతన సాంప్రదాయల పట్ల మొగ్గు చూపిస్తారు. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. పొదుపు చేసిన ధనంతో ఏదైన స్థలం కానీ, ఫ్లాట్ కానీ తీసుకోవాలని అనుకుంటారు. మీ మీద ఆధారపడిన వాళ్ళకి తగిన విధంగా సహాయసహకారాలు అన్ని విధాలుగా అందజేస్తారు. మనసులోకి ఎవరినీ రానీయకూడదు, ఎవరికీ చోటు ఇవ్వకూడదు అని గట్టిగా నిర్ణయించుకుంటారు. కానీ మన ఇష్టప్రకారం కాలచక్రం తిరగదు కదా. మీరు మనసులో స్థానమిచ్చి, జీవితాన్ని పంచుకుందామని భావించిన ఓ వ్యక్తి మాట తప్పడం, మిమ్మల్ని మోసం చేయడం, మీ మానసిక వేదనకు కారణం అవుతుంది. ఇది కొంతమంది విషయంలోనే అందరికీ కాదు. మీ వల్ల కాదని అందరు హేళన చేసిన ఓ గొప్ప కార్యక్రమాన్ని మీరు విజయవంతంగా పూర్తిచేస్తారు. అందరి ప్రశంసలు అందుకుంటారు. తెలివిగా ఆలోచించండి. చిరునవ్వుల వెనుక ఉన్న విష వైషమ్యాన్ని జాగ్రత్తగా గమనించండి. పొగిడిన వాళ్ళంతా మీ అభిమానులు కారు. వెన్నుదట్టిన వాళ్ళందరూ మీ హితులు కారు. కాలం మీకు అనుకూలంగా ఉన్నంత వరకే. మీకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు రానంతరవరకే వాళ్ళ ప్రేమాభిమానాలు పరిమితమవుతాయి. బానిసత్వపు సంప్రదాయాలను ప్రక్కనపెట్టి స్వేచ్ఛా జీవితాన్ని కోరుకుంటారు. వివాహం కానివారికి వివాహప్రాప్తి, సంతానం లేనివారికి సంతాన ప్రాప్తి కలుగుతుంది. పూజలలో, అభిషేకాలలో జువ్వాదిని ఉపయోగించండి. సాంకేతిక, కళారంగాలలో రాణిస్తారు. విదేశాలలో ఉన్నతవిద్యను అభ్యసించడానికి అవకాశాలు కలిసివస్తాయి. ఆధ్యాత్మిక, మనోహరమైన ప్రదేశాలను సందర్శిస్తారు. ఆపద సమయంలో మిమ్మల్ని ఆదుకున్న వారి ఋణం తగినవిధంగా తీర్చుకుంటారు. విడిపోవాలనుకునే వ్యక్తులతో శాశ్వతంగా విడిపోతారు. చేయవలసిన మేలు, మంచి చేసి మీ నోటి దురుసుతనం వల్ల స్నేహితుల అభిమానాన్ని, రావలసిన ప్రయోజనాలని పోగొట్టుకుంటారు. ఓర్పు, సంయమనంతో వ్యవహరించండి, మేలు జరుగుతుంది. అపార్ట్‌మెంట్ కొనుగోలు చేయాలన్న మీ కోరిక నెరవేరుతుంది. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. మీ పేరుమీద ఇతరులు చేసే వ్యాపారాలు కలిసివస్తాయి. బ్యూటీపార్లర్స్‌ల నిర్వహణలో లాభాలు బాగుంటాయి. మీరు ఎదురుచూస్తున్న ఓ ప్రతిష్ఠాత్మకమైన ఉద్యోగం లభిస్తుంది. యాంకరింగ్ రంగంలో ఉన్నవారికి కీర్తిప్రతిష్ఠలు లభిస్తాయి. లీజులు, లైసెన్స్‌లు, అగ్రిమెంట్స్ లాభిస్తాయి. సమాజంలో పరపతి కలిగినవారితో స్నేహం బలపడుతుంది. కీలక స్థానాలలో ఉన్న వ్యక్తులు మీ శ్రమను, సామర్థ్యాన్ని గుర్తిస్తారు. ఇందువలన దీర్ఘకాలిక ప్రయోజనాలు ఏర్పడతాయి. ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు అవసరం. ఎలర్జీ ప్రాబ్లమ్స్, చెవి, ముక్కు, గొంతు సంబంధమైన సమస్యలు, మోకాళ్ళనొప్పులు బాధించవచ్చు. మీరు కోరుకున్న రాజకీయ పదవి లభిస్తుంది. మితిమీరిన ఆత్మవిశ్వాసం వల్ల, స్వయంకృతాపరాధాల వలన నష్టపోయే అవకాశం ఉంది. తెలివిగా వ్యవహరించండి. ఆర్థికాభివృద్ధి కొరకు "స్వర్ణాకర్షణ భైరవయంత్రాన్ని" ఉపయోగించండి. ముఖ్యమైన విషయాలలో పెద్దలతో విభేదాలు


ఏర్పడతాయి. పెద్దల మాట ధిక్కరించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. న్యాయపరమైన చిక్కుల నుండి బయటపడడానికి నిపుణులను సంప్రదిస్తారు. ప్రేమవివాహాలు ప్రధాన ప్రస్తావనాంశాలు అవుతాయి. రెండు నెలలు మానసిక అశాంతి ఏర్పడుతుంది. మీమీద నిందారోపణలు నిజం కాదని నిరూపించుకోవడానికి శ్రమ, సమయాన్ని వెచ్చిస్తారు. మీరు సరైన దారిలో వెళుతూ ఉంటే మీ సన్నిహితవర్గం వక్రమార్గంలో వెళ్ళమని సలహా చెబుతారు. దైవానుగ్రహం వలన నష్టపోకుండా సరైన దారిలోనే వెళ్తారు. సాంస్కృతిక కార్యక్రమాలలో మీకున్న ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. దీనివల్ల ఆర్థికంగా ఉపయోగం లేకపోయినా మానసిక ప్రశాంతత కలుగుతుంది. ఆధ్యాత్మిక చింతనలో కొన్ని సందర్భాలలో మిమ్మల్ని మీరే మరిచిపోతారు. భగవంతుడిని నమ్మండి, ఆరాధించండి. చార్టెడ్ అకౌంటెంట్స్‌కు, సివిల్ ఇంజనీర్లకు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు, విద్యాసంస్థలు నడిపే వారికి కాలం చాలా అనుకూలంగా వుంది. గతంలో చేసిన పొరపాట్లను తిరిగి జరగకుండా జాగ్రత్తపడతారు. ఒకానొక సందర్భంలో మిమ్మల్ని అర్థం చేసుకునే మనుషులే కరువవుతారు. చివరికి పెద్దలు, తల్లిదండ్రులు కూడా మిమ్మల్ని అర్థం చేసుకోలేరు. మొత్తం మీద ఈ సంవత్సరం ఈ రాశివారికి అనుకూలంగా వుంది.

**శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతకంలో ఉన్న విశేషాలను, దోషాలను తెలుసుకోండి.**
**నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 8466932224, 8466932225**


ఓం శ్రీ వేంకటేశాయనమః శ్రీశ్రీమతే రామానుజాయనమః

**శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము (స్వయంభువు)**

**తమ్మరబండపాలెం, కోదాడ (మం॥), సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రం.**



ఈ దేవాలయం అత్యంత శక్తివంతమైనది. ఇక్కడకు వచ్చి స్వామివారిని అర్చించిన వారికి ఏదో ఒకరకమైన వరం స్వామి ఇస్తున్నాడు. ఒట్టి చేతులతో వెళ్ళేవారే లేరు. ఈ దేవాలయాన్ని సందర్శించడం పూర్వజన్మ సుకృతం. ఇంతకుమించి ఈ దేవాలయం మహాత్యం గురించి చెప్పటం అసాధ్యం.

**- ములుగు సిద్ధాంతి**

ఫోన్ ద్వారా జాతకం

**మీ జాతకంలోని వివిధ దోషాలకు, సమస్యలకు గల పరిహారాలు, వివాహ పొంతనలు ములుగు సిద్ధాంతి గారు ఫోన్ ద్వారా తెలియజేస్తారు. ఇందుకు గాను మీరు మీ పుట్టిన తేది, పుట్టిన సమయం, పుట్టిన ప్రదేశం 7731881113 నెంబర్ కి వాట్సప్ చేయండి. ఫీజు గూగుల్ పే / పే టీయం ద్వారా చెల్లించవచ్చు.**

ఫోన్ ద్వారా జాతకం



# 2023-2024 లో తులారాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 14 | వ్యయం - 11 | రాజ - 07 | అవ - 07 |

**చిత్త 3,4 పాదములు, స్వాతి 1,2,3,4 పాదములు, విశాఖ 1,2,3 పాదముల యందు పుట్టినవారు "రా, రి, రూ, రే, రో, త, తీ, తూ, తే" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు తులారాశికి చెందినవారు.**

## 2023-2024 సంవత్సర ఫలితములు

ఈ రాశివారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. లగ్న వ్యయాలలో కేతుగ్రహ సంచారం, షష్ఠసప్తమ స్థానాలలో గురురాహువుల సంచారం, పంచమ స్థానంలో శనిగ్రహ సంచారం, గురుశుక్రమౌఢ్యమిలు రవిచంద్ర గ్రహణాలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. బిందుప్రస్థార అష్టకవర్గులో శని నాలుగు బిందువులతో, గురువు నాలుగు, తులా రాస్యాధిపతియైనటువంటి శుక్రుడు ఐదు బిందువులతో మంచి బలం కలిగి ఉన్నారు. వ్యాపారాభివృద్ధి బాగుంటుంది. తీసుకునేటువంటి కొన్ని కీలకమైన నిర్ణయాల వలన మంచి మార్పులు సంభవిస్తాయి. ఎక్కడకు వెళ్ళినా మంచి ఆప్యాయతతో, గౌరవంతో ఆహ్వానించే వారు అధికంగా ఉంటారు. ఆర్థికపరిస్థితులు మెరుగుపడతాయి. కీలకమైన నిర్ణయాలు గోప్యంగా తీసుకుంటారు, దీనిద్వారా మంచి ఫలితాలను అందుకోగలుగుతారు. కార్యానుకూలత సాధిస్తారు. ఉన్నత విద్యకోసం చేసే దూరప్రయాణాలు లాభిస్తాయి. ధైర్యం, సాహసంతో కూడిన నిర్ణయాలు లాభిస్తాయి. కష్టపడి అనుకున్నది సాధిస్తారు. మీరు అనుకున్న పనులు కాస్త అటు-ఇటుగా పూర్తవుతాయి. సాంకేతికవిద్యలో రాణిస్తారు. ప్రతిష్ఠాత్మకమైన విద్యాసంస్థలో సీటు డొనేషన్ ప్రాతిపదికన లభిస్తుంది. ఆర్థికసంస్థలలో పనిచేస్తున్న వారు ప్రతివిషయంలోనూ జాగ్రత్త వహించాలి. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. బదిలీ వేటు తప్పకపోవచ్చు. మీ ప్రాధాన్యతను తగ్గించడానికి ప్రయత్నాలు జరిగినా అవి తాత్కాలికమే. మళ్ళీ అనుకున్న స్థానంలోకి రాగలుగుతారు. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజ చేసేటప్పుడు అభిషేకంలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి. కొన్ని అవమానాలు ఎదురయ్యే పరిస్థితులు సూచిస్తున్నాయి. సహనాన్ని కోల్పోక మనస్సును దృఢం చేసుకోవాలి. ఈ అవమానానికి సన్నిహితులు, బంధువులే కారణం అవుతారు. మనస్సు కష్టపెట్టుకోక మనోధైర్యంతో మెలగండి. పండ్లతోటలు, పూలతోటలు, ద్రాక్షతోటలు మధ్యస్థంగా లాభిస్తాయి. వ్యవసాయదారులకు శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వాస్తవాలకు అతీతంగా, ఊహాలోకంలో మీరు తీసుకున్న నిర్ణయాలు సక్రమమైన ఫలితాలను ఇవ్వవు. ఏకపక్ష నిర్ణయాలు కూడా కలిసిరావు. నలుగురితో కలిసి చర్చించి నిపుణుల సలహాలు తీసుకుని మీ ఆలోచనలు అమలు చేయండి. ఉత్సాహంగా కొన్ని సామాజిక కార్యక్రమాలు ప్రారంభిస్తారు లేక వాటి బాధ్యత తీసుకుంటారు. నిజాయితీతో కూడిన మీ సేవలు అందరిలో

www.mulugu.com

ప్రశంసించబడతాయి. ఒరిగిపోయిన ఒక జీవి గతించిన జ్ఞాపకాలు పదేపదే వేధిస్తాయి. భగవంతుని నిర్ణయాన్ని మీరు జీర్ణం చేసుకోలేరు. ఆధ్యాత్మిక భావాలు మీ ఆవేదనకు అడ్డుకట్టవేయలేవు. మీరు అభిమానించే వ్యక్తులు అభివృద్ధి చెందుతారు. అదే విధంగా కొంతకాలం మీకు దూరంగా ఉంటారు. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంబంధమైన సంస్థలు మంచి ప్రఖ్యాతి వహిస్తాయి. సామాజిక కారణాల వల్ల విద్యాసంస్థలకు కొన్ని సందర్భాలలో మంచి, కొన్ని సందర్భాలలో చెడు జరుగుతుంది. అయితే విద్యా సంస్థల గుడ్‌విల్ దెబ్బతినే అవకాశం లేదు. వాటి గుడ్‌విల్స్ యథాతథంగా ఉంటాయి. సాంస్కృతిక, క్రీడారంగాలలో మీ ప్రతిభాపాటవాలు గుర్తింపుకు నోచుకుంటాయి. అదే సమయంలో నీచరాజకీయాలు చోటు చేసుకోవడం మీ మనోవేదనకు, వైరాగ్యానికి కారణం అవుతుంది. చాలా సందర్భాలలో తప్పించుకోవడానికి అవకాశం ఉన్నా ఆ విధంగా చేయక సమస్యలను, బాధ్యతలను సమర్థవంతంగా ఎదుర్కొంటారు. నైతికధర్మానికి ప్రాతిపదికగా నిలుస్తారు. పాల ఉత్పత్తులు, తత్సంబంధమైన వ్యాపారాలు చేసేవారికి కాలం అనుకూలంగా ఉంది. స్త్రీలతో భేదాభిప్రాయాలు సూచిస్తున్నాయి. సామరస్యంగా పరిష్కరించుకోవడానికి ప్రయత్నించండి. మీ మంచితనాన్ని అసమర్థతగా భావించిన వాళ్ళు కీలక సమయంలో మీ చేతిలో భంగపడతారు. గతంలో చేసినటువంటి పొదుపు పథకాలు ఎంతగానో అక్కరకు వస్తాయి. ప్రభుత్వపరంగా, ఆర్థికంగా మంచి మేలును పొందగలుగుతారు. కొన్ని ప్రతిష్ఠాత్మకమైన కాంట్రాక్టులు మీకు లభిస్తాయి. నిర్మాణ సంబంధమైన పనులు చురుకుగా సాగటం వల్ల ఆర్థికపరిస్థితి ఓ దారిన పడుతుంది. లైసెన్సులు, లీజులు పొడిగింపబడతాయి. ఉన్నతాధికారులు, ఉన్నతస్థాయిలో ఉన్న స్నేహితుల వల్ల మేలును పొందగలుగుతారు. అయితే ఎంత సంపాదించినా చేతిలో ధనం మిగలదు. సహోదరసహోదరీ వర్గంలోని వారికి మీ పరపతి ఉపయోగించి ఉద్యోగం ఇప్పించగలుగుతారు. మీ కుటుంబ బాధ్యతలను విస్మరించరు. అదే మీకు శ్రీరామరక్ష. మీ బంధువర్గంలో పదేపదే మీ నుండి ఆర్థికసాయం ఆశిస్తున్న వాళ్ళు విసిగించడం మొదలుపెడతారు. వాళ్ళను వదిలించుకోవడం కష్టతరమవుతుంది. ఆధ్యాత్మికవేత్తలతో, సాహితీవేత్తలతో, కళా రంగాలతో సాన్నిహిత్యం పెరుగుతుంది. ఆధ్యాత్మిక ప్రపంచంలో మానసిక ఆనందం పొందగలుగుతారు. కొన్ని కార్యక్రమాలు చేపట్టి పలువురి ప్రశంసలు అందుకుంటారు. ఒక గౌరవనీయమైన పదవికి మీ పేరు సిఫారసు చేయబడుతుంది. పరిశోధనరంగంలోని వారికి అనుకూలంగా ఉంది. మేధావులతో, సామర్థ్యం కలిగినవారితో విభేదాలు ఏర్పరచు కోకండి. సమాజంలో పలుకుబడి కలిగిన కీలకమైన వ్యక్తులను మీవైపు మలుచుకోవడంలో విజయం సాధిస్తారు. మీ కీర్తిప్రతిష్ఠలకు ఎటువంటి మచ్చ రాకుండా జాగ్రత్తవహించండి. అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామరవత్తులతో దీపారాధన చేయటం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. రాజకీయరంగంలో ఉన్నవారికి రాజకీయపరమైన నిర్ణయాలు లాభిస్తాయి. కొంతమంది ముఖ్యమైన రాజకీయనాయకులతో విభేదాలు ఏర్పడినా మీదే పైచేయి అవుతుంది. మీరు సంపాదించిన ఒక పెద్దమొత్తాన్ని అంతరంగిక మిత్రుల వద్ద దాచిపెడతారు. మిత్రత్వాన్ని వదులుకొమ్మని, కొంతమందితో తిరగవద్దని కుటుంబసభ్యుల నుండి ఎంత ఒత్తిడి వచ్చినా కుటుంబసభ్యులను వదులుకోవడానికి సిద్ధపడతారే కానీ స్నేహాన్ని వదులుకోవడానికి సిద్ధపడరు. రాత్రిపూట చేసే దీర్ఘాలోచనలు కలిసివస్తాయి. సహోదరసహోదరీ వర్గానికి సహాయ, సహకారాలు అందిస్తారు. అండగా నిలుస్తారు. స్త్రీలకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకోగలుగుతారు. సమాజంలో గౌరవస్థానాలలో ఉన్నవారికి మీ

గురించి చెడుగా చెప్పటం జరుగుతుంది. పెద్దవాళ్ళు మనస్థాపానికి గురైనారని మీరు ఎంతగానో విచారిస్తారు. అసూయకు అవధులు, భవబంధాలు లేవని గ్రహిస్తారు. మచ్చలేని మనిషిగా వ్యక్తిత్వం నిలుపుకోవడానికి మీ ప్రయత్నం మీరు చేస్తారు. అతికష్టం మీద పోటీపరీక్షలలో అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. ఇది జీవితంలో మైలురాయిగా నిలుస్తుంది. నమ్మకద్రోహాన్ని, కృతజ్ఞతను మీరు భరించలేరు ఈ సంఘటనలు పదేపదే గుర్తుకువచ్చి మనస్సును బాధిస్తాయి. కొన్ని సమస్యలను ఒంటరిగానే ఎదుర్కొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. రాజకీయ వ్యూహం ఫలిస్తుంది. మొండిధైర్యంతో సమస్యలను దాటుకొని అనుకూల ఫలితాలను సాధిస్తారు. సంతకాలు చేసిన ఖాళీ చెక్కులను ఇంట్లో ఉంచే సంప్రదాయానికి స్వస్తి చెప్పండి. దీపారాధన చేసే కుందిలో రెండు చుక్కలు పరిమళగంధం వేసి దీపారాధన చేయండి. వైరివర్గంతో హోరాహోరీ పోరాటం జరుపుతారు. తుదికంటా పోరాటంలో మీ శక్తియుక్తుల వల్ల మీరు బలపరిచిన వర్గం విజయం సాధిస్తుంది. మీ వల్ల ఉపయోగం పొందిన వారికంటే నష్టపోయిన వారే ఎక్కువగా గుర్తుపెట్టుకుంటారు. పొదుపు పథకాలలో ధనాన్ని పెట్టుబడిగా పెట్టి కొంతమేరకు లాభ పడతారు. ఆహారసంబంధమైన నియమాలు పాటిస్తారు. చిన్నచిన్న అరోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. వ్యూహ, ప్రతివ్యూహాలను రచించడంలో ఎంతో జాగ్రత్త తీసుకుంటారు. మీ వైరివర్గాన్ని బోల్తా కొట్టించడానికి మీరు పన్నిన వ్యూహం ఫలిస్తుంది. శుభకార్యాల విషయమై కార్యానుకూలత కోసం గట్టిగా ప్రయత్నిస్తారు, మంచి ఫలితాలు వస్తాయి. శుభకార్యాలు నిశ్చయం అవుతాయి. వృద్ధులైన తల్లిదండ్రులను మీపై ఆధారపడిన వృద్ధులను ప్రేమగా చూడడం ధర్మమే అవుతుంది. కుటుంబ విషయాలలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. సంతాన పురోగతి బాగున్నప్పటికీ వాళ్ళలో ఒకరి ప్రవర్తన ఇబ్బందిగా మారుతుంది. క్రమశిక్షణ లోపిస్తుంది. సక్రమమైన మార్గంలో నడిపించడానికి మీరు చేసే ప్రయత్నాలు అంతగా ఫలించవు. అతిగారాబం చెడు తెచ్చిందని భావిస్తారు. ఈ విషయంలో జీవిత భాగస్వామితో వాగ్వివాదాలు ఏర్పడతాయి. కుటుంబ ప్రతిష్ఠ దెబ్బతినకుండా లౌక్యంగా వ్యవహరిస్తారు. నూతన భాగస్వాములతో నూతన వ్యాపారాలు బాగుంటాయి. ప్రభుత్వపరంగా కొన్ని మంచి ఆర్డర్స్ పొందగలుగుతారు. కాంట్రాక్టులు, లీజులు, సబ్‌కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. వ్యాపారంలో నూతన బ్రాంచీలు నెలకొల్పుతారు. శ్వేతార్క గణపతికి సుమంగళి పసుపు, సిద్ధగంధం, ఆరావళి కుంకుమతో పూజ చేయండి, వాస్తుదోషాలు నశిస్తాయి. ఫైనాన్స్ స్కీములు, లక్కీడ్రాలు, షేర్లు, కోడిపందాలు, గుర్రపు పందాలు, పేకాట, క్రికెట్ బెట్టింగ్స్, రాజకీయ ఫలితాల బెట్టింగులకు దూరంగా ఉండడం ఎంతైనా శ్రేయస్కరం. ఋణాలు ఇచ్చేటప్పుడు, తీసుకునేటప్పుడు జాగ్రత్తలు అవసరం. పెద్దమొత్తంలో ఋణాలు తీసుకుంటారు, తీరుస్తారు. కానీ మీకు రావలసిన ధనం మాత్రం నిలిచిపోతుంది. వెన్నుపోటుదారులు ఎక్కడో లేరు స్నేహితులలోనే ఉన్నారన్న విషయం ఆలస్యంగా తెలుసుకుంటారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న వైనంగా పరిస్థితి తయారవుతుంది. మీరు ఉన్నత విద్యను అభ్యసిస్తారు, పూర్తిచేస్తారు. పోటీపరీక్షలలో విజయం సాధించి మంచి ఉద్యోగం పొందుతారు. నామినేటెడ్ పదవులు లభిస్తాయి. దీనికి సంబంధించి అనుకున్నవాళ్ళు సహాయం చేయరు. మీరు స్వయంకృషితోనే సాధించుకుంటారు. ప్రభుత్వ అధికారులు మీ వైరివర్గం చేతిలో కీలుబొమ్మలుగా మారి మీకు ఇబ్బందులు సృష్టిస్తారు. కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులు, లైసెన్సులు లీజులు లాభిస్తాయి. దైవానుగ్రహం వెన్నంటి రక్షిస్తున్నట్లుగా భావిస్తారు. సహోదరసహోదరీవర్గానికి చెందిన కొన్ని బాధ్యతలు మీ నెత్తినపడతాయి. ధర్మాన్ని


అతిక్రమించలేక, కుటుంబ సభ్యులను ఒప్పించలేక మానసిక ఒత్తిడికి లోనవుతారు. విద్యార్థినీ విద్యార్థులు కొంత మానసిక ఒత్తిడికి లోనైనప్పటికీ విజయాన్ని, మంచి ఫలితాలను పొందుతారు. విద్యార్థినీవిద్యార్థులు జ్ఞానచూర్ణాన్ని సేవించడం, సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించడం, మేధాదక్షిణామూర్తి రూపును మెడలో ధరించడం వలన మంచి ఫలితాలు పొందగలుగుతారు. మీ ద్వారా ఆర్థికంగా లాభపడి ఉన్నతస్థితిలో ఉండి మీకు ఏమాత్రం సహాయం చేయకుండా మొహం చాటేసిన వ్యక్తులపట్ల ఆగ్రహం పెంచుకుంటారు. మీ గుడ్‌విల్ మిమ్మల్ని కాపాడుతుంది. విదేశాలలో ఉన్న మిత్రులతో, మీ సన్నిహితవర్గానికి, రక్తసంబంధీకులకు మేలు చేస్తారు. వారి డబ్బులతో వారి పేరుమీద ఇక్కడ ఆస్తులు కొనుగోలు చేస్తారు. వాటి విలువ ఇక్కడ నాలుగింతలు అవుతుంది. ఒక్క రూపాయి కూడా ఆశించకుండా వాళ్ళ ఆస్తులను వారికి భద్రంగా అప్పగిస్తారు. మీ బంధువులలో మీ నిజాయితీ ప్రశంశించబడుతుంది. కొన్ని సందర్భాలలో పరిస్థితులు కలిసి రాకపోతే మీ రూపాయి పోగొట్టుకుంటారు కానీ పక్కవాళ్ళ నెత్తిమీద చేయి పెట్టరు. ఈ రకమైన వ్యక్తిత్వం భవిష్యత్తులో మీకు లాభిస్తుంది. నిరుద్యోగులైన విద్యావంతులకు తాత్కాలికంగా కొన్ని ఇబ్బందులు ఎదురైనా, చిన్న చిన్న ఉద్యోగాలు చేసినా పోటీపరీక్షలలో విజయం సాధించి, మంచి ఉద్యోగాన్ని సాధిస్తారు. ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్., ఐ.ఆర్.ఎస్. మరియు గ్రూపు సర్వీసులకు ఎంపిక అవుతారు. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. కుటుంబంలోని వారి ఆరోగ్యవిషయమై ప్రత్యేక శ్రద్ధ, ఖర్చులు సూచిస్తున్నాయి. మీ కష్టానికి తగిన ఫలితం కొన్ని సందర్భాలలో లభిస్తుంది. కీర్తిప్రతిష్ఠలు కూడా దక్కుతాయి. అయితే ఏమాత్రం శ్రమించని సోమరిపోతులకు కూడా మీతో సరిసమానమైన ప్రతిఫలాలు లభిస్తాయి. ఇది మీకు నిరాశ కలిగించే అంశం. మీకు లభించిన స్థానానికి సంతోషించలేని పరిస్థితిగా పరిణమిస్తుంది. కుటుంబంలో ప్రశాంతత లోపించకుండా జాగ్రత్త వహించడం, దిగమింగటం జరుగుతుంది. దొంగలని తెలిసి కూడా చర్య తీసుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. వృత్తి ఉద్యోగాలపరంగా సంవత్సర ప్రథమార్థంలో కొన్ని ఇబ్బందులను, సాంకేతికపరమైన సమస్యలను విజయవంతంగా ఎదుర్కొంటారు. మీరు ఇచ్చే వివరణ సక్రమంగా గోడకట్టినట్లుగా ఉంటుంది. మీ మీద ఆరోపణలు చేసినవారి నిజస్వరూపం బయటపడుతుంది. భవిష్యత్తు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే శ్రమిస్తారు. మీరు చాలామందికి అర్థంకాని మనిషి అవుతారు. చాలా విషయాలలో ఇతరులకు వివరణ లభించదు. అబద్ధాలు, నమ్మకద్రోహం విసుగు కలిగిస్తాయి. మనుషుల మీద నమ్మకం పోతుంది. మౌనంగా మీ పని మీరు చేసుకుపోతారు. బాధలు, భావాలు, నైతిక బాధ్యతలు, వృత్తిఉద్యోగాలలో ఒడిదుడుకులు, సమన్వయము అమలు కాకపోవడం ఇలా ఎన్నో విషయాలు అంతరంగంలో దాచుకుని పైకి నిండుగా, నిదానంగా ప్రవహిస్తున్న గంగాప్రవాహం వలె కనిపిస్తారు. మిమ్మల్ని మీరు అదుపు చేసుకోవటంలో, మనస్సు నిగ్రహం చేసుకోవడంలో, దృఢమైన మనస్సు కలిగి ఉంటారు. వేళకు తిండి, నిద్ర కరువవుతాయి. ఇది ఆరోగ్యం మీద ప్రభావం చూపే అవకాశం ఉంది. తలనొప్పి, పార్శ్వపు నొప్పి కొంత ఇబ్బందికి గురిచేస్తాయి. హోమియోపతి వైద్యం వల్ల ఉపశమనం లభిస్తుంది. ఫాస్ట్‌ఫుడ్స్, బేకరీల వ్యాపారాలు, హాస్టళ్ళ నిర్వహణ మొదలైనవి మధ్యస్థంగా ఉంటాయి. హోల్‌సేల్ వ్యాపారాలు, సుగంధద్రవ్య వ్యాపారాలు బాగుంటాయి. ఉద్యోగపరంగా సంస్థ నుండి ఒకరిని తొలగించవలసిన పరిస్థితి వస్తుంది. దానికి మీరే బాధ్యులని మీపై దుష్ప్రచారం జరుగుతుంది.

ఈ విషయంలో మీకు ఏమాత్రం సంబంధం లేదని చెప్పినా ఇతరులు మీ మాట నమ్మరు. వృత్తి ఉద్యోగాలపరంగా అనవసరమైన పనికిమాలిన బాధ్యతలు నెత్తినపడతాయి. వీటిని తప్పించుకోవడానికి వీలులేని పరిస్థితి, వీటి వల్ల ఏమి ఉపయోగంలేని పరిస్థితి ఏర్పడుతుంది. వ్యాపారంలో రొటేషన్ బాగున్నా భాగస్వాముల ప్రవర్తన వల్ల సంస్థకు ఆశించిన లాభాలురావు. నాగసింధూరం ప్రతిరోజూ నుదుటన ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది, జనాకర్షణ ఏర్పడుతుంది. **ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం రుద్రపాశుపత హోమం చేయాలి, పాశుపత కంకణం లేదా రూపు ధరించాలి.** ప్రేమపెళ్ళిళ్ళు ప్రధాన ప్రస్తావనాంశంగా మారుతాయి, తలనొప్పిగా పరిణమిస్తాయి. మీకు సంబంధించనివే అయినా విడాకులు, భార్యాభర్తలు విడిపోవటం వంటి సమస్యలు మీ మనోవేదనకు కారణం అవుతాయి. అంతరంగిక చర్చలు, రహస్య విషయాలు బయటకి పొక్కడం వల్ల ప్రయోజనాలు దెబ్బతినే పరిస్థితి వస్తుంది. సహచరవర్గం వల్ల, ముఖ్యమైన అధికారుల వల్ల ఈ రకమైన ఇబ్బందులను అతికష్టం మీద అధిగమించగలుగుతారు. పోలీసు కేసులు, చిల్లర అభియోగాలతో చట్టపరమైన సమస్యలలో చిక్కుకున్న మీ వారిని రక్షించవలసిన బాధ్యత మీపైన పడుతుంది. మొత్తం మీద ఈ సంవత్సరం ప్రథమార్థం, ద్వితీయార్థం రెండూ బాగున్నాయి.

**స్త్రీలకు ప్రత్యేకం :** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చాలా బాగుంది. మీరు చేసే వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. క్రమశిక్షణాయుతమైన పద్ధతులలో కష్టపడి వ్యాపారాన్ని ఒకదారిలోకి తీసుకువస్తారు. టీం స్పిరిట్‌తో మంచి ఫలితాలు సాధిస్తారు. టీం వర్క్ చాలా బాగుంటుంది. మీ వ్యక్తిగత భావాలను విమర్శించే వారిపట్ల శతృత్వం పెంచుకుంటారు. కోపాన్ని అదుపులో పెట్టుకోలేరు. సౌందర్య సాధక చిట్కాలు, యోగాభ్యాసాలు, మెడిటేషన్ మొదలైన అలవాట్ల వల్ల ఆరోగ్యం కాపాడుకుంటారు. ఉన్నంతలో అందంగా కనిపించాలని మీరు శ్రమించాలని, మీరు భావిస్తారు. మిమ్మల్ని ఎదురుగుండా పొగిడి చాలా మంది మంచి పనులు సాధించుకోగలుగుతారు. ఆ పొగడ్తల వెనుక ఉన్న వాస్తవాలను మీరు గ్రహించలేరు. డబ్బులు ఖర్చు పెట్టే విషయంలో ఆచితూచి వ్యవహరిస్తారు. సహేతుకమైన దానధర్మాలు చేస్తారు. పెళ్ళి ముందా ? చదువు ముందా అనే సమస్య ఏర్పడుతుంది. ఈ విషయంలో పెద్దల మాట వినరు. చదువు పూర్తయ్యాకే పెళ్ళి చేసుకుందామని నిశ్చయించు కుంటారు. వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్న వాళ్ళకి పెళ్ళి చూపులలో అందరికీ మీరు నచ్చుతారు. మీకు మాత్రం ఎవరూ నచ్చరు. ఇదొక అంతర్జాతీయ సమస్యగా మారుతుంది. అరటినార వత్తులతో అష్టమూలికాతైలం కలిపి దీపారాధన చేయండి. ఇ.ఎన్.టి సమస్యలు బాధించే అవకాశం ఉంది. ఒళ్ళు బరువు తగ్గించుకుని నాజూకుగా కనిపిస్తారు. తల్లిదండ్రుల సలహాలు లేనిదే ఏ పనీ చేయరు. మీ శత్రువర్గం ఏ విషయంలోనూ మిమ్మల్ని అధిగమించలేక గర్విష్టి, అహంకారిగా నిందలు వేస్తారు. మానసిక ఉల్లాసం కలిగించే ప్రదేశాలను సందర్శిస్తారు. డ్రైవింగ్ – స్విమ్మింగ్ నేర్చుకుంటారు. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలనే అభిలాష కలుగుతుంది. ఐపిఎస్ పాసై పోలీస్ ఆఫీసర్ కావాలని కృషి చేస్తారు. ఉద్యోగంలో ప్రమోషన్లు, బదిలీలు సంభవిస్తాయి. మీకంటూ ఒక నివాసం ఏర్పర్చుకుంటారు. వాహన సౌఖ్యం ఏర్పడుతుంది. విద్యాసంబంధమైన విషయాలు, ఆర్థిక, ఆరోగ్యపరిస్థితి, వృత్తిఉద్యోగాలలో పురోగతి బాగుంటుంది. కళాసాహిత్య రంగంలోని వారికి మంచి గుర్తింపు, ప్రఖ్యాతి లభిస్తుంది. మీ వ్యక్తిత్వాన్ని నిరూపించుకోవాలని గట్టి పట్టుదలతో ఉంటారు, మంచి ఫలితాలు సాధిస్తారు. ఎవరికీ లొంగి ఉండవలసిన

అవసరం లేదని, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడమే ముఖ్యమని భావిస్తారు. మిమ్మల్ని ఆకర్షించి గుప్పిట్లో పెట్టుకోవాలనుకునే వారికి నిరాశ తప్పదు. విలువైన స్థిరాస్థులు కొనుగోలు చేసే అవకాశం ఉంది. సంతానపరమైన విషయంలో కొంత ఇబ్బంది వున్నా, ద్వితీయార్ధంలో సంతానం పరిస్థితి బాగుంటుంది. విద్యారంగంలో పిల్లలు మంచి విజయాలు సాధిస్తారు. తల్లివైపు బంధువులకు కొంతకాలం అండగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలగిపోవడానికి సర్పదోషనివారణా చూర్ణముతో సర్వరక్షాచూర్ణము కలిపి స్నానం చేయండి (తలస్నానం చేయరాదు). మీ ఆత్మీయవర్గం విదేశాలలో స్థిరపడతారు. మీకు అన్నివిధాలా అందుబాటులో ఉంటారు. చేతివృత్తులు, అలంకార కేంద్రాలు, బ్యూటీపార్లర్లు, డిజైనింగ్, వస్త్ర వ్యాపారం మొదలైనవి సానుకూలమైనటువంటి ఫలితాలను ఇస్తాయి. అవివాహితులైన స్త్రీలకి మంచి సంబంధం కుదురుతుంది. సంతానం లేనివారికి సంతానప్రాప్తి కలుగుతుంది. ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ కప్పుసాంబ్రాణితో ధూపం వేయండి. వృత్తిఉద్యోగ బాధ్యతల వల్ల న్యాయాన్ని, ధర్మాన్ని అనుసరించి ఇతరులకు మీరు ఇచ్చినటువంటి వాగ్దానాన్ని నిలుపుకోలేరు. మీరు మాట కన్నా వృత్తిఉద్యోగాల పట్ల నిబద్ధతకే కట్టుబడి ఉంటారు. ఎంత అధికారం చేతుల్లో ఉన్నా సహాయం చేయటానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. కర్కశ, ధర్మ, శృంఖలా బద్ధములైన మీ చేతులకు స్వేచ్ఛ లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే సహాయం చేసే మీ చేతులు బంగారపు సంకెళ్ళతో బంధించబడిన విధంగా ఉంటాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. మానసికంగా సంతోషంగా ఉంటారు. పెద్దవాళ్ళని ప్రేమగా చూస్తారు. సహోదర సహోదరీ వర్గాన్ని కూడా ఆదరిస్తారు. మీ మీద ఉన్న బాధ్యతల్ని సక్రమంగా నిర్వహిస్తారు. మనకెందుకులే మనం తప్పించుకుపోదాం, డబ్బులెందుకు ఖర్చు పెట్టాలి ? సేవలు ఎందుకు చేయాలి ? నా తోడబుట్టిన వాళ్ళందరికి లేని బాధ్యత నాకు మాత్రం ఎందుకు ? ఈ విధంగా మీరు ఆలోచించరు. ఇటువంటి ఆలోచన మీ కలలోకి కూడా రాదు. ధర్మాన్ని వదిలేస్తే భగవంతుడు మనల్ని వదిలేస్తాడని మీ ప్రగాఢ నమ్మకం. ఇదే రకమైన బుద్ధి అందరికీ ఉంటే ఈ దేశం ఎంత బాగుండేదో కదా అనే ఆలోచన కలుగుతుంది. ఫైనాన్స్ మరియు చిట్టీల వ్యాపారం పెడితే దివాళా తీస్తారు, జాగ్రత్త ! క్రీడారంగంలో మంచి ప్రతిభాపాటవాలు చూపించినా కుల, మత, వర్గ, ప్రాంతీయ విభేదాల వల్ల మీకు లభించవలసిన ఖ్యాతి, అవార్డులు, రివార్డులు లభించవు. చలనచిత్ర రంగంలో, టి.వీ రంగంలో అవకాశాలు కలిసి వస్తాయి. పెళ్ళి చేసుకోమని వేధిస్తున్న ఒక వ్యక్తి విషయంలో కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కీలక సమయంలో మీ శక్తిసామర్థ్యాలు నిరూపించుకుంటారు. మీ శత్రువర్గానికి తగిన విధంగా గట్టి గుణపాఠం చెబుతారు. అవార్డులు, రివార్డులు, ప్రైజ్‌మనీ, మీ దగ్గరికి వెతుక్కుంటూ వస్తాయి. మొత్తం మీద గడిచిన సంవత్సరం కంటే ఈ సంవత్సరం బాగుంటుంది.

**శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతకంలో ఉన్న విశేషాలను, దోషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 8466932224, 8466932225**



# 2023-2024 లో వృశ్చికరాశి ఫలితములు

| ఆదాయం - 05 | వ్యయం - 05 | రాజ - 03 | అవ - 03 |
|---|---|---|---|

**విశాఖ 4వ పాదము, అనూరాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదముల యందు పుట్టినవారు "తో, నా, నీ, నూ, నే, నో, య, యా, యూ" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు వృశ్చికరాశికి చెందినవారు**

## 2023-2024 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరం చాలాబాగుంది. చతుర్థస్థానంలో శని, పంచమ,షష్ఠమ స్థానాలలో గురురాహువుల సంచారం, వ్యయలాభ స్థానాలలో కేతుగ్రహ సంచారం, రవిచంద్ర గ్రహణాలు, గురుశుక్ర మౌఢ్యమిలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. బిందుప్రస్థార అష్టకవర్గులో శని నాలుగు బిందువులతో, గురువు ఐదు బిందువులతో, శుక్రుడు ఐదు బిందువులతో మంచి బలం కలిగి ఉన్నారు. మంచి అవకాశాలను అందుకోగలుగుతారు. ఆర్థికపరిస్థితులు మధ్యస్థంగా ఉంటాయి. ఆధునిక విద్య, వినూత్న వ్యాపారాలలో శ్రద్ధ, రాణింపు ఉంటాయి. సంఘంలో మంచి పేరుప్రతిష్ఠలు కలిగి ఉంటారు. ఉన్నతస్థానాలను మేధస్సుతో సాధిస్తారు. దైవభక్తి, శ్రద్ధ కలిగి ఉంటారు. పెద్దలపట్ల వినయవిధేయతలు కలిగి ఉండడం బాధ్యతగా భావిస్తారు. అంతరాత్మ సాక్షికి విరుద్ధంగా ఏ పనీ చేయలేరు. న్యాయం, ధర్మం, సహధర్మం ఇవన్నీ పరిగణలోకి తీసుకుంటారు. విద్యార్థినీవిద్యార్థులు జ్ఞానచూర్ణాన్ని సేవించడం, సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించడం, మేధాదక్షిణామూర్తి రూపును మెడలో ధరించడం వలన మంచి ఫలితాలు పొందగలుగుతారు. రాజకీయ సంబంధమైనటువంటి స్నేహాలు, పరిచయాలు వృద్ధి చెందుతాయి. మీ వాళ్ళను ఒకదారిలో పెట్టడానికి మీరు చేసే ప్రయత్నాలు విజయవంతం అవుతాయి. అభినందించిన వాళ్ళు అందరూ మీ వాళ్ళే అని మురిసిపోవద్దు. ఆ అభినందనల వెనుక ఉన్న ఆంతర్యం గ్రహించండి. ఐశ్వర్యప్రాప్తికి, వృత్తిఉద్యోగాలలో కలుసుబాటుకు, వివాహప్రాప్తికి, సంతానప్రాప్తికి "లక్ష్మీచందనం", "ఆరావళి కుంకుమ"తో మహాలక్ష్మీదేవికి పూజచేయండి. ఆర్థికవనరులు చేకూర్చే ఒప్పందాలు, వాగ్దానాలు కుదురుతాయి. శనిగ్రహ అనుకూలత కొరకు ప్రతినిత్యం కాలభైరవాష్టకం, హనుమాన్ చాలీసా పారాయణ చేయండి. నెలకు ఒకసారైనా శనికి తైలాభిషేకం చేయించండి, దీనివలన మంచి ఫలితాలను అందుకోగలుగుతారు. భూములకు సంబంధించిన విషయాలు వివాదస్పదం కాకుండా చర్యలు తీసుకోండి. తొందరపడి అగ్రిమెంట్స్ చేయవద్దు. శుభకార్యాల విషయంలో కఠినంగా, దృఢంగా వ్యవహరిస్తారు. బంధువులలో వచ్చిన ఓ సంబంధాన్ని తిరస్కరిస్తారు. మీ అంచనాలకు తగిన సంబంధాన్ని చేయాలని నిశ్చయించుకుంటారు. మీ హితవుకోరే బంధువులు ఎవరో తెలుస్తుంది. స్నేహితులకు

www.mulugu.com

డబ్బులు ఇచ్చి వాళ్ళకు సహాయం చేసి వాళ్ళకోసం కొంతమందికి దూరం అవుతారు. మీ ద్వారా ప్రయోజనం పొందిన స్నేహితులు కూడా మిమ్మలను శత్రువులుగానే చూస్తారు. వాస్తవాలను గ్రహించి స్నేహితులకు స్వస్తి చెబుతారు. అవకాశం ఉండి కూడా స్వంతవాళ్ళకు సహాయం చేయలేదనే నిందలు మోయాల్సి వస్తుంది. ఆత్మీయులు ప్రతిభాపాటవాలు సాధించాలని కోరుకుంటారు. వాళ్ళు ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించరు. వాళ్ళను ఏ విధంగా అందలం ఎక్కించాలో తెలియక ఇబ్బందిపడతారు. ఉన్నతస్థానంలో ఉండి కూడా అయినవాళ్ళకు ఏమీ చేయలేకపోయామన్న భావన కలుగుతుంది. సమాజానికి, ధర్మానికి భయపడి అడ్డగోలుగా సహాయం చేయలేరు. స్వంతవర్గానికి చెందిన వ్యక్తులతోనే బద్ధవైరం ఏర్పడుతుంది. ధనం ఒక్కటే కాదు జీవితం అంటే సాధించాల్సినవి చాలా ఉంటాయి అనే భావనతో మీరు ఉంటారు. డబ్బు సంపాదించడం చేతగాక ఇలా మాట్లాడుతున్నారని వైరివర్గం నిందలు వేస్తారు. ఎవరికైనా ఏ రంగాలలోని వారికైనా మీరే ఆదర్శంగా ఉండాలని వాళ్ళే మిమ్మల్ని అనుసరించాలని మీరు కోరుకుంటారు. మీతో మంచిగా ఉండి కావాల్సినవి సాధించుకున్నవారు మీ వ్యక్తిత్వం గురించి వ్యతిరేకంగా మాట్లాడడం జరుగుతుంది. ఇది మీరు సహించలేని విషయం. ఆర్థికాభివృద్ధి కొరకు "స్వర్ణాకర్షణ భైరవ యంత్రాన్ని" ఉపయోగించండి, ఇది చాలా మంచిది. దిక్కుమాలిన స్నేహాలు కొంపదీస్తాయి. దానధర్మాలు అధికంగా చేస్తారు. మీకు అందే సహాయసహకారాలు కూడా గొప్పగానే ఉంటాయి. పేరుప్రతిష్ఠలకు వృత్తిలో అధికప్రాధాన్యం ఇస్తారు. డబ్బుకోసం తాపత్రయపడరు. జీవితభాగస్వామితో అన్నివిషయాలు అరమరికలు లేకుండా పంచుకుంటారు. జీవితభాగస్వామి చెప్పిన పనులను కాదనకుండా చేస్తారు. జీవితభాగస్వామికి ఇవ్వవలసిన గౌరవాన్ని, సముచిత స్థానాన్ని ఇస్తారు. సంతానం యొక్క మనోభావాలను గౌరవిస్తారు. ఏకపక్ష నిర్ణయాలు చేయరు. ప్రేమపెళ్ళిళ్ళు వంటి విషయవ్యవహారాలలో చాలా కఠినంగా వ్యవహరిస్తారు. మీరు మధ్యవర్తిగా ఉండి కొన్ని ప్రేమవివాహాలకు అడ్డుకట్ట వేస్తారు. కీళ్ళనొప్పులు, ఎలర్జీ సమస్యలు, జీర్ణకోశ సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది. చెప్పుకోదగిన స్థాయిలో ఆరోగ్యం ఇబ్బంది పెట్టకపోయినా కొన్ని పనులకు ఆటంకం అవుతుంది. లైసెన్సులు, లీజు వ్యవహారాలు, అలాట్‌మెంట్స్ అనుకూలంగా ఉంటాయి. వ్యవసాయ సంబంధమైన విషయాలు ప్రోత్సాహంగా ఉంటాయి. గృహనిర్మాణ సామాగ్రి, ఆయుర్వేద, హోమియోపతి, అల్లోపతి మందులు, నూనె సంబంధమైన వ్యాపారాలు, ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. నిరుద్యోగులైన విద్యావంతులు చదివిన చదువుకు సంబంధంలేని ఉద్యోగం కొంతకాలం చేయాల్సి వస్తుంది. బ్యాంకు లాకర్లు, ఎ.టి.ఎం కార్డులు, క్రెడిట్ కార్డులు, వీసా, పాస్‌పోర్ట్ వంటి వాటి విషయంలో జాగ్రత్త వహించండి. తరుచుగా ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. అందులో కొన్ని రహస్య ప్రయాణాలు కూడా ఉంటాయి. మొత్తం మీద ప్రయాణాల వల్ల వ్యవహార విజయం, లాభం పొందుతారు. విద్యాసంబంధమైన విషయాలలో చక్కగా రాణిస్తారు. క్రీడా, సాంస్కృతిక, కళారంగాల పట్ల అభివృద్ధి పెంచుకుంటారు. అర్హులైన వారికి, వివిధ రంగాలకు చెందిన వారికి సన్మాన, సత్కారాలు చేస్తారు. ఉద్యోగంలో ప్రమోషన్ లభిస్తుంది. కోరుకున్న చోటుకి బదిలీ అవుతారు. ప్రాంతీయ అసమానతల ప్రభావం మీపైన కూడా ఉంటుంది. ప్రభుత్వపరంగా, ప్రైవేట్‌పరంగా రావలసిన బిల్లులు చేతికి అందుతాయి. గతంలో మీరు చేసిన ఋణాలను తీర్చివేస్తారు. నూతన వర్క్ ఆర్డర్స్

చేతికి అందుతాయి. ముఖ్యమైన అధికారుల వల్ల లబ్ధిపొందుతారు. ఇతరులకి సంబంధించిన ధనం, డాక్యుమెంట్స్, రహస్య పత్రాలు కొద్దిరోజులు మీ దగ్గర దాచి ఉంచాల్సిన పరిస్థితి వస్తుంది. అరటినారవత్తులు అష్టమూలికా తైలంతో దీపారాధన చేయటం అన్నివిధాలా మంచిది. పిల్లలకు మితిమీరిన స్వేచ్ఛను ఇచ్చారని మీపై ఆరోపణలు వచ్చే అవకాశం ఉంది. చిన్నవాళ్ళైనా, పెద్దవాళ్ళైనా అందరికీ స్వేచ్ఛనివ్వడం పొరపాటుగా మారుతుందని మీరు ఊహించలేరు. పనిచేయడంలోగానీ, చేయించడంలోగానీ ఎక్కడా రాజీపడరు. ఈ లక్షణమే మీ విజయానికి కారణం అవుతుంది. ఏ పనినైనా మీకు అప్పగిస్తే నిశ్చింతగా ఉండవచ్చు అనే భావన అందరికీ కలుగుతుంది. ఆదాయం వచ్చే వాటిల్లోనే ధనాన్ని పెట్టుబడిగా పెడతారు. తెల్లజిల్లేడువత్తులతో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయటం వలన విఘ్నేశ్వరుని అనుగ్రహం లభిస్తుంది. కాంట్రాక్టులు, సబ్‌కాంట్రాక్టులు, లైసెన్సులు లీజులు లాభి స్తాయి. దైవానుగ్రహం వెన్నంటి రక్షిస్తున్నట్లుగా భావిస్తారు. స్త్రీ పురుష విచక్షణ లేకుండా సంతానం ఆనందించబడేలా చూస్తారు. జ్యేష్ఠ సంతానం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు అవసరం. నవగ్రహదోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణచూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి. వారానికి ఒకసారి కుక్కలకు చపాతి తినిపించడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. ఉద్యోగంలో బదిలీ మీ అభిష్టానికి వ్యతిరేకంగా జరుగదు. ముఖ్యమైన బాధ్యతలను స్వీకరిస్తారు. మీ ప్రాధాన్యత తగ్గదు. ప్రత్యామ్నాయం లేదు కనుక చాలామందికి మీరే దిక్కవుతారు. పనిచేసే సామర్థ్యం నేర్పరితనం మిమ్ములను నిలబెడతాయి. అంతేగాని మీమీద అభిమానంతో ఎవ్వరూ మిమ్మల్ని ఆదరించరు. మీ సామర్థ్యం, పనితనమే అన్నింటికీ కొలమానం. మీ ప్రతిభ విదేశాలలో రాణిస్తుంది. మీ వాళ్ళకు ప్రభుత్వపరమైన స్కాలర్‌షిప్స్, ప్రభుత్వపరమైన స్కీమ్స్ ద్వారా లబ్ధి చేకూరుతుంది. హనుమాన్ సింధూర్ ఉపయోగించడం వలన మనోధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అనుకున్న కార్యక్రమాలు, అభివృద్ధి ఈ సంవత్సరం సంతృప్తికరంగానే ఉంటాయి. కొనుగోలు చేసిన ఆస్తుల విలువ కృత్రిమంగా తగ్గించే యత్నాలు జరుగుతాయి. స్థిరంగా ఉండండి, నష్టపోకుండా లాభాలతో బయటపడతారు. చిన్నచిన్న విషయాలకు కలహాలు పెట్టుకొని సమాజంలో పరువు పోగొట్టుకునే మీ వర్గం వల్ల ఇబ్బందులు, నష్టం ఎదురవుతాయి. వీళ్ళను అదుపు చేయడంలో మీరు వైఫల్యం చెందుతారు. స్థాయికి తగని వ్యక్తులను ప్రోత్సహించారన్న అపవాదు వస్తుంది. ఆర్థికపరిస్థితి అనుకూలంగా ఉంటుంది. వృత్తివ్యాపారాలలో, ఉద్యోగంలో మీ ప్రత్యేకశైలి నిలబెట్టుకుంటారు. కొన్ని విషయాలలో పట్టుదలగా వ్యవహరిస్తారు. ప్రభుత్వ సంబంధమైన, ప్రైవేట్ సంబంధమైన కాంట్రాక్టులు, లీజులు, లైసెన్సులు, రెన్యువల్స్ అనుకూలిస్తాయి. ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషిస్తారు, విజయం సాధిస్తారు. ఇతరులు చేయవలసిన శ్రమ మీరు చేయవలసి వస్తుంది. సామాజికంగా జరిగే మార్పులు మీపై ప్రత్యక్ష, పరోక్ష ప్రభావాన్ని చూపిస్తాయి. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజ చేసేటప్పుడు మహాతీర్థం పొడిని ఉపయోగించాలి. సమాజంలో ఉన్నతస్థాయి వ్యక్తులతో పరిచయం పెరుగుతుంది. వాళు ్ళ కూడా మీ వ్యాపారంలో భాగస్వాములు అవుతారు. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలు, సేవాసంస్థల పురోగతి బాగుంటుంది. విద్యాసంబంధమైన విషయాలు, ఉద్యోగ సంబంధమైన విషయాలు, విదేశీయాన సంబంధమైన విషయాలు బాగుంటాయి. సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలగిపోవడానికి సర్పదోషనివారణా

చూర్ణముతో సర్వరక్షాచూర్ణము కలిపి స్నానం చేయండి (తలస్నానం చేయరాదు). సాంకేతికవిద్యలోనూ, వైద్యవిద్యలోనూ రాణిస్తారు. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. ఐ.ఎ.ఎస్., ఐఐటి వంటి వాటికి ఎంపిక అవుతారు. స్థిరాస్తుల అభివృద్ధి బాగుంటుంది. వ్యాపారంలో రొటేషన్లు, లాభాలు బాగుంటాయి. శక్తిహీనులైన వారికి బాధ్యతలు అప్పగించి నష్టపోతారు. వ్యక్తుల సామర్థ్యాన్ని అంచనా వేయడంలో పొరపాటు పడతారు. సంవత్సర ద్వితీయార్థంలో విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. నమ్మకస్తులైన పరివారాన్ని నియమించుకుంటారు. కుటుంబపరమైన వ్యవహారాల మీద దృష్టిపెట్టడం లేదని వృత్తి, ఉద్యోగాలకు తాళికట్టాడని మీపై విమర్శలు వస్తాయి. కుటుంబం కోసమే కష్టపడుతున్నారన్న విషయం మీ మనస్సాక్షికి తప్ప మరొకరికి తెలియదు. కుటుంబ సంబంధ వ్యవహారాలు మీరు గమనిస్తున్నారన్న సంగతి కూడా చాలామందికి తెలియదు. ప్రతినిత్యం ఇంట్లోకానీ వ్యాపార ప్రదేశాలలో కానీ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. దూరప్రాంతంలో ఉన్న మిత్రుల సహాయసహకారాలతో కొన్ని వ్యాపారాలు ప్రారంభిస్తారు. వ్యాపారంలో అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. మీ తెలివితేటలతో వంద రూపాయలను వెయ్యి రూపాయలు చేసి బాగుపడి, ఇతరులను బాగుపడేలా చేస్తారు. నిద్రాహారాలను లెక్కచేయకుండా శ్రమిస్తారు. శ్రమకి తగిన ఫలితాలను పొందగలుగుతారు. స్థిరాస్తి వ్యవహారాలకు సంబంధించిన సమస్యలు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. మీ వృత్తిలో ఒడిదుడుకులు ఏర్పడినా మీ స్థానం పదిలంగానే ఉంటుంది. సహోదరసహోదరీ వర్గానికి రహస్యంగా సహాయం చేస్తారు. ఉన్నతవిద్యను అభ్యసించే అవకాశం, ఇతర భాషలను నేర్చుకునే ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యాసంబంధమైన విషయాలలో మీరు కోరుకున్న పురోగతి లభిస్తుంది. విద్యాసంస్థలు, సామాజిక సేవాసంస్థలు, లోహపు వ్యాపారులు అనుకూల ఫలితాలు సాధిస్తారు. చేతివృత్తి పనులవారికి మంచి ఫలితాలు సూచిస్తున్నాయి. భూముల కొనుగోలు, అమ్మకాల విషయాలలో మీ ఓర్పు, సహనం, మాటల చాతుర్యం వల్ల లాభపడతారు. రాజకీయంగా ఉన్నతస్థానంలో ఉన్నవారు, ముఖ్యమైన అధికారులు మిమ్మలను ఆదరిస్తారు, అభిమానిస్తారు. స్థానిక నాయకులతో మాత్రం విభేదాలు పరాకాష్టకు చేరుతాయి. జీవితంలో అశాంతిని సృష్టిస్తున్న ఓ స్త్రీని వదిలించుకోవడానికి న్యాయపోరాటం చేసి విజయం సాధిస్తారు. మనశ్శాంతి కోసం పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. రాజకీయపదవి ప్రాప్తి. ఉద్యోగానికి సరైన కారణం లేకుండా సెలవుపెడతారు. స్త్రీ, పురుషుల అనుబంధానికి, స్నేహానికి ఎవరైతే వక్రభాష్యాలు చెబుతున్నారో వారు మీ వల్ల ఇబ్బందులు పడతారు. జ్ఞానోదయం అవుతుంది. స్నేహధర్మంలో మధ్యవర్తి సంతాకలు పెట్టి దెబ్బతింటారు, జాగ్రత్తగా ఉండండి. కష్టాలలో ఉన్న సొంతవాళ్ళను రక్షించే ప్రయత్నం చేయరు. ఇతరులకు మంచి సలహాలు నిజాయితీగా చెబుతారు. ఆ సలహాలు పాటించమని ఒత్తిడి చేయరు. వాళ్ళ విచక్షణకే వదిలేస్తారు. ఏ విషయంలోనూ అతిజోక్యం ఉండదు. మీ మాటను ధిక్కరించిన వారిని జీవితాంతం శత్రువులుగానే చూస్తారు. అష్టగణపతి పీఠానికి సిద్ధగంధం, ఆరావళి కుంకుమతో, పరిమళగంధంతో పూజ చేయటం వలన వాస్తుదోషాలు తొలగిపోతాయి. పాస్‌పోర్ట్, వీసాల కోసం ప్రయత్నించేవారికి అవి లభిస్తాయి. గ్రీన్‌కార్డ్ కోసం ఎదురుచూసే వాళ్ళకి గ్రీన్‌కార్డు లభిస్తుంది. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. వ్యాపారంలో

అనారోగ్య పోటీని ఎదుర్కొంటారు. వ్యవసాయ ఉత్పత్తులను నిల్వచేసే వ్యాపారులకు, కమీషన్ ఏజంట్లకు మంచికాలం. చట్టవ్యతిరేకంగా నిల్వలు చేస్తే చాలా ఇబ్బందులు పడతారు జాగ్రత్త ! వచ్చిన డబ్బులను వచ్చినట్లుగానే ఖర్చుపెట్టే పద్ధతిని మార్చుకోవాలని అనుకుంటారు. పొదుపు పథకాలలో ధనాన్ని పెట్టుబడిగా పెడతారు. నిర్ణయాలు చేయడంలో ఆలస్యం చేయవద్దు. ఆర్థిక పత్రాలు, పొదుపు పత్రాలు సముపార్జిస్తారు. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. పుత్రసంతానం కన్నా ఆడపిల్లల మీద ఎక్కువ ప్రేమ పెంచుకుంటారు. వాళ్ళకు జీవితంలో ఏ కష్టం రాకుండా ధనబలం అనే గోడను వాళ్ళ చుట్టూ కట్టాలని అనుకుంటారు. ఇందుకోసం నిర్విరామంగా కృషిచేస్తారు. మీరు ఆశించిన విధంగా, ఊహించని విధంగా మీ జ్యేష్ఠసంతానానికి ఉద్యోగం లభిస్తుంది. ఆడపిల్లల గురించి, వాళ్ళ పెళ్ళిళ్ళ గురించి గట్టిగా ఆలోచన చేస్తారు. వివాహ ప్రయత్నాలు ప్రారంభిస్తారు, అవి సఫలం అవుతాయి. మంచి సంబంధం కుదురుతుంది. పునర్వివాహ ప్రయత్నాలు చేసేవారికి మంచి సంబంధం కుదురుతుంది. మీ ఊహలకు, అపోహలకు, భయాలకు ఇతరులను నిష్కారణంగా అనుమానిస్తారు, బలిచేస్తారు. ఇతరుల విధానాలకు మీరు అతిగా ప్రభావితులు అవుతారు. మెడిసిన్ సీటు లభిస్తుంది. కొంతలో కొంత ఇది మేలు చేస్తుంది. వాస్తవాలను స్పష్టంగా గ్రహిస్తారు. ఊహాలోకాలలో విహరించే పరిస్థితికి స్వస్తి చెబుతారు. దొంగస్వామీజీల వల్ల నష్టపోతారు. ఇతరుల నుండి సలహాలు తీసుకునే పద్ధతికి స్వస్తి చెబుతారు. మంచీచెడూ మీరే ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటారు. పూజలలో, శుభకార్యాలలో సుగంధ సిద్ధగంధాక్షింతలను ఉపయోగించండి. మీరు ఎంతో శ్రమించి మంచి ఫలితాలు సాధించినప్పటికీ మీ వైరివర్గంవారు మీ శ్రమని గుర్తించక విమర్శిస్తారు. రాజకీయ పదవి లభిస్తుంది. **ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం అఘోర పాశుపత హోమం చేయాలి, సౌరపాశుపత కంకణం లేదా రూపు ధరించాలి.** శత్రువులతో వాదించే కన్నా కాలమే సమస్యలను పరిష్కరిస్తుందని మౌనంగా ఉండిపోతారు. మీరు నిజాయితీగా, స్పష్టంగా మాట్లాడడం వలన వైరివర్గం దానిని మీ అహంభావంగా భావించి మీ మీద అకారణంగా ద్వేషాన్ని పెంచుకుంటారు. మీ సన్నిహిత, సహచరవర్గంలో ఉండేవారి వల్లనే మానసిక వేదన కలుగుతుంది. మొత్తం మీద ఈ సంవత్సరం ప్రథమార్థం కన్నా ద్వితీయార్థం బాగుంది.

**స్త్రీలకు ప్రత్యేకం :-** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంది. విద్యాసంబంధమైన విషయాలు బాగున్నాయి. ప్రతిష్ఠాత్మకమైన చదువులు చదువుకోవడానికి ఎంపిక అవుతారు. సాంకేతికవిద్యలో అద్భుతంగా రాణిస్తారు. రాజకీయ పదవి ప్రాప్తి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు వహించండి. ఆరోగ్యపరంగా మోకాళ్ళనొప్పులు బాధించే అవకాశం ఉంది. శారీరకంగా, మానసికంగా శ్రమించి డబ్బులు ఖర్చుపెట్టి సంతానాన్ని ఒకదారికి తీసుకువస్తారు. వాళ్ళమీదే ఎన్నో ఆశలు పెంచుకుంటారు. మీరు ఊహించిన విధంగా వారు జీవితంలో స్థిరపడతారు. ఆర్థికాభివృద్ధి కొరకు "కుబేర యంత్రాన్ని" ఉపయోగించండి, ఇది చాలా మంచిది. కుటుంబానికి సహోదరసహోదరీ వర్గానికి అండగా నిలుస్తారు. కుటుంబ బాధ్యతలలో మీ వంతు కర్తవ్యాన్ని సక్రమంగా నెరవేరుస్తారు. చిన్నచిన్న

వ్యాపారాలు, పెట్టుబడులు లాభిస్తాయి. సంపాదించిన ధనాన్ని మంచికి ఉపయోగిస్తారు. కళా, సాహిత్య, సాంకేతిక రంగాలలో మీ ప్రతిభకి గుర్తింపు లభిస్తుంది. ప్రేమవివాహాలు సఫలం కావు. ఇష్టంలేని వ్యక్తులతో చట్టబద్ధంగా విడిపోతారు. వృత్తిఉద్యోగాలపరంగా నూతన అవకాశాలు కలిసివస్తాయి. జీతం ఆధారంగా ఉద్యోగ నిర్ణయాలు చేయరు. ప్రదేశం ఆధారంగా ఉద్యోగ నిర్ణయం చేస్తారు. సర్పదోషనివారణా కంకణం ధరించండి. వీసా లభిస్తుంది. గ్రీన్ కార్డు లభిస్తుంది. వీలైనంత వరకు విభేదాలకు దూరంగా ఉండండి. మీకు మీరుగా సమస్యలను పెద్దవిగా చేయవద్దు. సంతానం లేనివారికి సంతానప్రాప్తి. అవివాహితులకు వివాహకాలం. నిత్యం హనుమాన్ సింధూర్ ధరించడం వలన మనోధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. చేపట్టిన ప్రతి పనిలోనూ విజయవంతమైన ఫలితాలు సాధిస్తారు. రాజకీయ పదవి లభించే అవకాశం ఉంది. సంఘాల ద్వారా మంచి ఖ్యాతి, సంఘాలకు మంచి నాయకత్వం వహించడం తద్వారా లాభాలు గడించడం జరుగుతుంది. ప్రభుత్వసంబంధమైన పథకాలను సద్వినియోగం చేసుకోగలుగుతారు. బ్యాంకు ఋణ సౌకర్యాన్ని ఉపయోగించుకుంటారు. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. ప్రతిష్ఠాత్మకమైన పదవులకు ఎంపిక అవుతారు. మంచి ఉద్యోగం లభిస్తుంది. చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే వారికి అనుకూలంగా ఉంది. గతించిన రక్తసంబంధీకుల జ్ఞాపకాలు పదే పదే గుర్తుకురావడం మీ మనోవేదనకు కారణం అవుతాయి. వివాహ విషయమై సొంత నిర్ణయాలు తీసుకుని అయినవాళ్ళు దూరం అవుతారు. ఏది ఏమైనా వివాహపరంగా మీ సొంత నిర్ణయాలు మీ జీవితానికి మేలు చేయవు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఇంద్రాణి రూపును మెడలో ధరించండి. పునర్వివాహ ప్రయత్నాలు చేసేవారికి అనుకూల ఫలితాలు వస్తాయి. వ్యాపారపరంగా వచ్చినటువంటి ఓ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారు. వృత్తిఉ ద్యోగాలపరంగా కొంత ఓర్పు పాటించడం అవసరము. ప్రభుత్వసంబంధమైన పోటీపరీక్షలలో విజయం సాధించి మంచి ఉద్యోగాన్ని పొందుతారు. అయితే ఇది అతికష్టం మీద రెండవ ప్రయత్నంలో సాధ్యపడుతుంది. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపారం బాగుంటుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలపట్ల శ్రద్ధ చూపుతారు. సంతానం మీ మాటను ధిక్కరించడం ఓ సమస్యగా మారుతుంది. సనాతన సంప్రదాయాలకు విలువనిచ్చే మీ మనస్తత్వానికి విరుద్ధంగా సంతానం ప్రవర్తిస్తారు. ఇంట్లో మీ మాటే నెగ్గాలి అన్న మొండితనంతో ఉండవద్దు. ప్రతి విషయంలో తొందరపడకుండా ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం ప్రతివిషయానికీ భేదాభిప్రాయాలలో పంతాలకు పోకండి. సర్దుకుపోవడం వల్ల లాభం చేకూరుతుంది. అనుకూలమైన కాలాన్ని సద్వినియోగం చేసుకోండి. ఇంట్లోనూ, వ్యాపారప్రదేశాలలోనూ "కప్పుసాంబ్రాణి"తో ధూపం వేయండి. ఆత్మీయులతో, సన్నిహితులతో వాగ్వివాదాలు సంభవిస్తాయి. బ్యూటీపార్లర్లు నడిపేవారికి శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. మొత్తంమీద ఈ సంవత్సరం ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండు బాగున్నాయి.

**శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతకంలో ఉన్న విశేషాలను, దోషాలను తెలుసుకోండి.**
**నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 8466932224, 8466932225**



# 2023-2024 లో ధనుస్సురాశి ఫలితములు

| ఆదాయం - 08 | వ్యయం - 11 | రాజ - 06 | అవ - 03 |
|---|---|---|---|

**మూల 1,2,3,4 పాదములు, పూర్వాషాఢ 1,2,3,4 పాదములు, ఉత్తరాషాఢ 1వ పాదముల యందు పుట్టినవారు "యే, యో, బా, బి, భూ, భా, ద, భే" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు ధనుస్సురాశికి చెందినవారు.**

## 2023- 2024 సంవత్సర ఫలితములు

ఈ రాశివారికి ఈ సంవత్సరము చాలా బాగుంటుంది. తృతీయ స్థానంలో శని, చతుర్థ పంచమస్థానాలలో గురుగ్రహ సంచారం, దశమ లాభస్థానాలలో కేతుగ్రహ సంచారం, చతుర్థపంచమ స్థానాలలో రాహుగ్రహ సంచారం, రవిచంద్ర గ్రహణాలు, గురుశుక్ర మౌఢ్యమిలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ధనుస్సు రాస్యాధిపతియైన గురువు చతుర్థపంచమ స్థానాలలో ఐదు బిందువులు కలిగి మంచి బలం కలిగి ఉన్నాడు, శుక్రుడు ఐదు బిందువులతో బలం కలిగి ఉన్నాడు. ఈ రాశివారు ఏదైతే సంకల్పం చేసుకుంటారో అది నెరవేరడానికి నూటికి నూరుపాళ్ళు శ్రమించాల్సి ఉంటుంది. కష్టంతోపాటు అదృష్టాన్ని నమ్ముకోవచ్చు. గడిచిన కొన్ని సంవత్సరాల కంటే ఈ సంవత్సరం అన్నివిధాలుగా సానుకూల ఫలితాలను అందుకోగలుగుతారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది. అనుకోని సంఘటనలు ఎదురవుతాయి. కోరుకున్న మేరకు మంచి స్వగృహాన్ని ఏర్పర్చుకోగలుగుతారు. చేసిన అప్పులను తీరుస్తారు. రావల్సిన ధనం కొంతవరకు చేతికి అందుతుంది. నూతన వస్తువులు, ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. ఆర్థికపరిస్థితి బాగుంటుంది. ఆర్థికంగా ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ బాగుంటాయి. ఎన్నోరోజులుగా మీరు ఎదురు చూస్తున్నటువంటి శుభవార్తను అందుకుంటారు. జీవితాశయం నెరవేర్చుకోవడానికి మీరు చేసే ప్రతిప్రయత్నం సఫలీకృతమవుతుంది. బ్యాంక్ లావాదేవీలు చికాకుపరుస్తాయి. నూతన వ్యాపారులకు, నూతన భాగస్వాములను కలుపుకునే ప్రయత్నాలకు కాలం కలిసివస్తుంది. మీ అంతరంగిక సిబ్బందిని మీరు నమ్మరు. ప్రతి విషయాన్ని గోప్యంగా ఉంచుతారు. క్రమశిక్షణకు, ఆరోగ్యరక్షణకు సంబంధించి కఠినమైన క్రమశిక్షణతో కూడిన నిర్ణయాలు అమలు చేస్తారు. మీ శక్తికి మించిన పనిని చేస్తారు. మరొకరి సలహా తీసుకోవడం కానీ, కలుపుకోవడం కానీ చేయరు. దురలవాట్లకు దూరంగా ఉంటే మానసిక ప్రశాంతత లభిస్తుంది. మీ వ్యాపార వ్యవహారాలను, వ్యక్తిగత విషయాలను, ఉత్తరోత్తర మీ కార్యక్రమాలను నడిపే (ప్రత్యామ్నాయ) వ్యక్తులను చూసుకుంటారు. ఆదాయపు పన్ను విషయంలో ముందు జాగ్రత్తలు వహించండి. జలసంబంధమైన విషయాలు, అందుకు సంబంధించిన వ్యాపారవ్యవహారాలు బాగుంటాయి. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు మధ్యస్థంగా ఉంటాయి. డాక్టర్ వృత్తిలో

ఉన్నవారికి, న్యాయవాద వృత్తిలో ఉన్నవారికి ధనం, కీర్తి సూచిస్తున్నాయి. ఓం నమోనారాయణ వత్తులతో అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఒకచోట లాభాలు రాకపోయినా మరొకచోట లాభాలు వస్తాయి. ఫుడ్ & ఫాస్ట్‌ఫుడ్‌కి సంబంధించిన వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. బంగారం, వెండి వంటి లోహాల వ్యాపారం చేసే వారికి సాధారణ ఫలితాలు సూచిస్తున్నాయి. కుటుంబ పురోగతిలో కొన్ని ఒడిదుడుకులు ఏర్పడుతాయి. వాటిని పరిష్కరించడానికి ఎక్కువగా శ్రమిస్తారు. వైరివర్గం నైతిక ధర్మాలకు తిలోదకాలు ఇచ్చి మిమ్ములను అప్రతిష్ఠపాలు చేయడం ఒక్కటే మార్గంగా ప్రయత్నాలు చేస్తారు. అయితే ముందస్తుగా మీరు తీసుకున్న జాగ్రత్త వల్ల వాటి ప్రభావం ఉండదు. స్వగృహ యోగం ఏర్పర్చుకోగలుగుతారు. నూతన వ్యాపారం మొదలుపెట్టడం కోసం మీరు చేసే ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇస్తాయి. దూరప్రయాణాలు, పుణ్యక్షేత్రాలను సందర్శించాలనే మీ కోరికలు నెరవేరుతాయి. వ్యాపారాభివృద్ధి కోసం మీరు ప్రయత్నాలు, ప్రయాణాలు సఫలీకృతమవుతాయి. ఇంట్లో కొద్దిపాటి అప్రశాంతమైన వాతావరణం ఏర్పడినప్పటికీ సంవత్సర ద్వితీయార్ధంలో అది సద్దుమణుగుతుంది. నూతన ఉద్యోగ ప్రయత్నాలు కలిసివస్తాయి. పెద్దసంస్థల నుండి మంచి అవకాశాలు వస్తాయి. మానసిక ఆనందం కలుగుతుంది. వృత్తి,ఉద్యోగాల కన్నా ఎక్కువగా ప్రైవేట్ విషయాలకు ప్రాధాన్యతనిస్తారు. కఠినమైన బాధ్యతలను, సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తారు. ఆస్తితగాదాలకు సంబంధించిన వ్యవహారాలలో మధ్యవర్తిత్వం చేయవలసిన బాధ్యత మీ నెత్తిన పడుతుంది. మీ మన:సాక్షికి విరుద్ధంగా కొన్ని కార్యక్రమాలు చేయవలసి వస్తుంది. ఇతరులకు సంబంధించిన ముఖ్యమైన డాక్యుమెంట్స్ మీ దగ్గర భద్రపరచవలసి వస్తుంది. కొన్ని కారణాల వల్ల సమయం కోసం ఎదురు చూస్తారు. చాలాచోట్ల తగ్గి, ఒదిగి ఉంటారు. నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడానికి పాత సమస్యలు ఆటంకపరుస్తాయి. కొంతమందితో వాగ్వివాదాలు ఏర్పడుతాయి. నష్టపోయే అవకాశం ఉంది, అప్రమత్తంగా ఉండండి. అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామరవత్తులతో దీపారాధన చేయటం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. ఇతరులు చేయవలసిన శ్రమ మీరు చేయవలసి వస్తుంది. సామాజికంగా జరిగే మార్పులు మీపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావాన్ని చూపిస్తాయి. మీ ఆత్మీయులు చేసే పొరపాటు పనులకు మీరు సంజాయిషీ ఇచ్చుకోవలసి వస్తుంది. వృత్తి,ఉద్యోగాలపరంగా మీరు చేసిన కార్యక్రమాలు వివాదస్పదం అవుతాయి. కొందరికి మీరు వ్యక్తిగతంగా హామీ ఉండవలసి వస్తుంది. ప్రేమ, వివాహం వంటివి నిదానంగా అనుకూలిస్తాయి. సంవత్సర చివరలో ఆర్థికపరిస్థితి గాడిలో పడుతుంది. సమిష్టిగా నూతన వ్యవహారాలను నిర్వహిస్తారు. నిర్వహించే కార్యక్రమాలపైన స్పష్టమైన అవగాహన ఉంటుంది. ఎవరికి ఏ రకమైన ప్రాధాన్యత ఇవ్వాలి. ఎంత భాగం ఇవ్వవలెనో చక్కగా నిర్ణయిస్తారు. మీకు న్యాయబద్ధంగా రావలసిన ధనానికి లిఖితపూర్వకంగా హామీ లేకుండా పోతుంది. తిరిగి రాత కోతలు ప్రారంభించినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోండి. మీ వ్యక్తిగతమైన సెంటిమెంట్స్ అడ్డుపెట్టి వివాదస్పద విషయాలలోనికి మిమ్ములను లాగబడే ప్రయత్నాలు జరుగుతాయి. లిఖితపూర్వకమైన తప్పులు దొర్లుతాయేమోనని మీ వైరివర్గం ఆశగా ఎదురుచూస్తారు. విద్యార్థినీవిద్యార్థులు జ్ఞానచూర్ణాన్ని సేవించడం, సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించడం, మేధాదక్షిణామూర్తి రూపును మెడలో ధరించడం వలన మంచి

ఫలితాలు పొందగలుగుతారు. ముఖ్య కార్యనిర్వహణ ఋణాల బరువు ఆర్థిక బాధ్యతలు తప్పవు. దైవానుగ్రహంతో విజయప్రాప్తి, పదవీప్రాప్తి సంభవం. సంతానం మీ కీర్తిప్రతిష్ఠలు కాపాడుతారు. మీ నుండి సరైన స్పందన, ప్రోత్సాహం, సంకేతములు ఉంటే మీ వాళ్ళు బాగా రాణిస్తారు. వ్యక్తుల మీద అసమ్మతిని స్వజనుల అందరిమీద, సంస్థలమీద చూపుట సరికాదు అని గ్రహిస్తారు. వచ్చిన అవకాశాలను చేజార్చుకోవద్దు. నిర్ణయాలు చేయడంలో ఆలస్యం చేయవద్దు. ఆర్థికపత్రాలు, పొదుపు పత్రాలు సముపార్జిస్తారు. పెద్దగా కృషి చేయకపోయినా ఓ వ్యక్తికి మీ లాభాలలో భాగం ఇస్తారు. దీనికి కారణం గతంలో చేసిన తొందరపాటు నిర్ణయాలే. మీ వృత్తిలో ఒడిదుడుకులు ఏర్పడిన మీ స్థానం పదిలంగానే ఉంటుంది. ఒకే సమయంలో అనేక ముఖ్యకార్యక్రమాలను నిర్వహించవలసి రావడంతో శ్రమకు లోనవుతారు. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. మీ ప్రతిష్ఠకు భంగం వాటిల్లకుండా జాగ్రత్తపడతారు. ఆర్థికపరిస్థితి అనుకూలంగానే ఉంది. చిట్‌ఫండ్స్, ఉమ్మడిఖాతాలు లాభించవు. ఫైనాన్స్ వ్యాపారంలో ఇబ్బందిపడతారు. ఓ మంచి కార్యక్రమం కోసం వసూలు చేసిన చందాల విషయంలో వివాదం, నిందలు ఏర్పడుతాయి. వృత్తివ్యాపారాలలో, ఉద్యోగంలో మీ ప్రత్యేకశైలి నిలబెట్టుకుంటారు. కొన్ని విషయాలలో పట్టుదలగా వ్యవహరిస్తారు. ఉపయోగకరం కాదు అని మీరు భావించిన కార్యక్రమాలు మీకు ఉపయుక్తంగా మారుతాయి. మీరు ఆశ్చర్యానికి లోనవుతారు. కోర్టుతీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. కొత్త పరిచయాలు, స్నేహితుల వల్ల ఉపయోగం కలుగుతుంది. సంతానం అభివృద్ధి, పురోగమనం బాగుంటుంది. సంవత్సర ద్వితీయార్థంలో సంతాన విషయమై ప్రత్యేకశ్రద్ధ వహించవలసి వస్తుంది. కీళ్ళనొప్పులు రావచ్చు. లైసెన్సు, ఆయుధాల భద్రత విషయంలో జాగ్రత్త వహించండి. ప్రభుత్వ సంబంధమైన, ప్రైవేట్ సంబంధమైన కాంట్రాక్టులు, లీజులు, లైసెన్సులు, రెన్యూవల్స్ అనుకూలిస్తాయి. ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషిస్తారు. విజయం సాధిస్తారు. సంవత్సర ప్రథమార్థంలో ఆర్థికపరమైన విషయాలు అంత అనుకూలంగా ఉండకపోవచ్చు. చెల్లించవలసి ఋణాలు చెల్లిస్తారు. తనఖాలు విడిపిస్తారు. సహోదరసహోదరీ వర్గానికి రహస్యంగా సహాయం చేస్తారు. నాగసింధూరం ప్రతిరోజూ నుదుటన ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది, జనాకర్షణ ఏర్పడుతుంది. భూసంబంధమైన వ్యవహారాలు వివాదస్పదం అవుతాయి. కొన్ని విషయాలు సానుకూలపడతాయి. తల్లిదండ్రులతో, పెద్దలతో విభేదాలు రాకుండా జాగ్రత్త వహించండి. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. ప్రజాసంబంధాలు పెంచుకోవడానికి చేయవలసిన ప్రయత్నాలు చేసినా అవి ఫలించవు. విద్యా సంబంధమైన విషయాలు, పోటీపరీక్షలకు సంబంధించిన విషయాలు సానుకూలంగా ఉన్నాయి. స్నేహితులు, సహోదరులు, ఆత్మీయుల తోడ్పాటు లభిస్తుంది. వదిలిపెట్టిన అవకాశాల గురించి ఎక్కువగా ఆలోచిస్తారు. నిష్కారణమైన ఈర్ష్యాద్వేషాలు, విమర్శలు ఎదురవుతాయి. అనవసరమైన విషయాలను పట్టించుకోవడం మానేస్తారు. అవసరమైన విషయాల మీద దృష్టి సారిస్తారు. ఎక్కడైతే రూపాయి ప్రయోజనం ఉంటుందో దానిచుట్టే పరిభ్రమిస్తారు. డబ్బు చుట్టు ప్రపంచం తిరుగుతుందని గ్రహిస్తారు. ఇందులో నేను కూడా భాగం కావాలని కోరుకుంటారు. అదేవిధంగా చేస్తారు. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం, ఇతర భాషలను నేర్చుకునే

ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యా సంబంధమైన విషయాలలో మీరు కోరుకున్న పురోగతి లభిస్తుంది. విద్యాసంస్థలు, సామాజిక సేవాసంస్థలు, లోహపు వ్యాపారాలు అనుకూల ఫలితాలను సాధిస్తారు. చేతివృత్తి పనివారికి కూడా మంచి ఫలితాలే సూచిస్తున్నాయి. భూములు కొనుగోలు, అమ్మకాల విషయాలలో ఎక్కువగా లాభపడతారు. మీ ఓర్పు, సహనం మాటల చాతుర్యం వల్ల లాభపడతారు. రహస్య ప్రయాణాలు చేస్తారు. రహస్య చర్చలు ఫలిస్తాయి. మాట నిలకడలేని మనుషులతో కలిసి పనిచేసి నష్టపోతారు. కొన్ని బాధ్యతల నుండి తప్పుకోవాలని భావిస్తారు. పరిస్థితులు మాత్రం అందుకు అనుకూలించవు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండడం మంచిది. నూతన గృహనిర్మాణం, వాహన సౌఖ్యం కలుగుతుంది. ఎన్ని సాధించినా ప్రశాంతత మాత్రం లభించదు. కుటుంబంలో ఐకమత్యం, ఆప్యాయత, అనురాగాలు లోపిస్తాయి. స్త్రీలతో విభేదాల వల్ల మనశ్శాంతి కరువవుతుంది. దూరప్రాంత యత్నాలు, విదేశాలలో ఉద్యోగ, విద్య యత్నాల కొరకు మీరు చేసే ప్రయత్నాలు రెండవ ప్రయత్నంలో ఫలిస్తాయి. విలువైన వస్తువుల భద్రత గురించి జాగ్రత్త వహించండి. ఇన్సూరెన్స్ సేవలను ఉపయోగించుకుంటారు. అందరి అభిప్రాయాలకు భిన్నంగా ఓ శుభకార్యాన్ని పూర్తిచేస్తారు. రాజకీయంగా, ఉన్నతస్థానాలలో ఉన్నవారు, ముఖ్యమైన అధికారులు మిమ్ములను ఆదరిస్తారు, అభిమానిస్తారు. స్థానిక నాయకులతో మాత్రం విభేదాలు పరాకాష్టకు చేరుతాయి. వైరివర్గానికి చెందిన రహస్య సమాచారం మీకు తెలుస్తుంది. తద్వారా లాభపడతారు. ప్రింట్ మీడియా వల్ల ఎలక్ట్రానిక్ మీడియా వల్ల చేదు అనుభవాలు ఎదురవుతాయి. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. సంవత్సర ద్వితీయార్ధంలో కఠినమైన కాలానికి ఎదురీది అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. పోటీపరీక్షలలో విజయం సాధించి కుటుంబ ప్రతిష్ఠ నిలబెడతారు. మీరు ఎంతో శ్రమించి మంచి ఫలితాలు సాధించినప్పటికీ మీ వైరివర్గం వారు మీ శ్రమని గుర్తించక విమర్శిస్తారు. శత్రువులతో వాదించే కన్నా కాలమే సమస్యలను పరిష్కరిస్తుందని మౌనంగా ఉండిపోతారు. మీరు నిజాయితీగా, స్పష్టంగా మాట్లాడడం వల్ల వైరివర్గం దానిని మీ అహంభావంగా భావించి మీపై అకారణంగా ద్వేషాన్ని పెంచుకుంటారు. మీ సన్నిహిత సహచరవర్గంలో ఉండే వారివల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఎవరి పట్ల మీకు ఆసక్తి, అనురాగం ఉన్నాయో వారి వల్లనే మానసిక వేదన కలుగుతుంది. ఉన్నతాధికారం, రాజకీయ పరపతి కలిగిన ఓ వ్యక్తి చెప్పుడు మాటలు, విని మీపై ద్వేషం పెంచుకుంటారు. శుభకార్యాల నిమిత్తం, అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం రుణాలు చేయవలసిన పరిస్థితి గోచరిస్తుంది. కష్టం మీద శుభకార్యాలు చేయగలుగుతారు. ఆరోగ్యపరమైన విషయాలలో స్వల్ప జాగ్రత్తలు అవసరము. సంతానం లేనివారికి సంతానప్రాప్తి సంభవం. అవివాహితులైన వారికి వివాహప్రాప్తి. **ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం అంగారక పాశుపత హోమం చేయాలి, సుబ్రహ్మణ్య పాశుపత కంకణం లేదా రూపు ధరించాలి.** నిర్మాణాలను దగ్గరుండి పర్యవేక్షించడం చెప్పదగిన సూచన. నాణ్యతలో లోపాలు ఉన్నాయని మీపై ఆరోపణలు రావచ్చు. అధికారుల వల్ల కొంత ఇబ్బందికరమైన పరిస్థితి కొంతకాలం ఏర్పడుతుంది. కీలక సమయంలో బంధువుల సహాయం లభిస్తుంది. బ్యాంక్ ఋణాలు కలిసివస్తాయి. సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. కుటుంబంలో ఐక్యత కోసం శ్రమిస్తారు. మొత్తం మీద ఈ సంవత్సరం

బాగుంటుంది.

**స్త్రీలకు ప్రత్యేకం :–** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. విదేశాలకు వెళ్ళడానికి మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగానికి సంబంధించి అపాయింట్‌మెంట్ ఆర్డర్, అధికార పత్రాలు చేతికి వస్తాయి. జీవిత భాగస్వామితో చాలా వరకు సర్దుకుపోతారు. ఇబ్బందులు అవమానాలు ఎదురైనా మౌనంగా భరిస్తారు. మీ ఆత్మగౌరవాన్ని మీ వ్యక్తిత్వాన్ని విమర్శిస్తూ మాట్లాడడం వల్ల మీకు చాలా బాధ కలుగుతుంది. చట్టపరంగా విడిపోవాలని నిశ్చయించుకుంటారు. ఇది కొంతమంది విషయంలోనే జరుగుతుంది. అందరికీ వర్తించదు. మీ సంతానానికి కలలో కూడా ఊహించని విశ్వవిద్యాలయంలో సీటు లభిస్తుంది. సాంకేతిక విద్యలో రాణిస్తారు. ఐ.ఐ.టి, ఎం.బి.బి.ఎస్.లలో సీటు లభిస్తుంది. కార్యాలయంలో ఉన్నతాధికారుల వేధింపులు ఎక్కువవుతాయి. ఇబ్బందులు నాగాస్త్రం వలే మీదకు వస్తాయి. శ్రీకృష్ణుని దయతో అర్జునుడు బయటపడినట్లు దైవానుగ్రహంతో మీరు బయటపడగలుగుతారు. పూర్వీకుల స్థిరాస్తుల విషయంలో కొత్త సంగతులు వెలుగు చూస్తాయి. అవి మీకు లాభిస్తాయి. క్రీడా, సాంస్కృతిక రంగాలలో మంచి ఫలితాలు సాధిస్తారు. తల్లిదండ్రులు పెద్దలు సంతోషించే విధంగా వాళ్ళ మాటను గౌరవిస్తారు. జరిగిన పొరపాట్లు మళ్ళీ జరగకూడదని గట్టి నిర్ణయం తీసుకుంటారు. సాంస్కృతిక, క్రీడా రంగాల్లో రాణిస్తారు. పోటీపరీక్షలలో విజయం సాధించి, ఉద్యోగం సంపాదిస్తారు. విదేశాలకు వెళ్ళే ప్రయత్నాలు ఫలిస్తాయి. అవివాహితులకు వివాహకాలంగా చెప్పవచ్చు. విదేశీ సంబంధం కుదురుతుంది. ఆకస్మికంగా వివాహం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మీ శక్తిసామర్థ్యాలకు తగిన గుర్తింపు వస్తుంది. మీరు కోరుకున్న ఆత్మీయులు దగ్గరకారు. స్వతంత్ర నిర్ణయాలు పాటించి కుటుంబంలోను, బంధువులలోనూ కొంత అలజడి సృష్టిస్తారు. జ్యేష్ఠ సంతాన విషయంలో ప్రత్యేకమైన జాగ్రత్తలు అవసరమవుతాయి. కుటుంబంలో వాగ్వివాదాలు, అశాంతి చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. బహుమతులు లభిస్తాయి. ఉద్యోగంలో ప్రమోషన్లు బదిలీలు సంభవిస్తాయి. స్వగృహం ఏర్పర్చుకుంటారు. వాహన సౌఖ్యం కలుగుతుంది. మొండి ఋణాలను తీరుస్తారు. విలువైన వస్తువుల తనఖాలను విడిపిస్తారు. సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలగిపోవడానికి సర్పదోషనివారణా చూర్ణముతో సర్వరక్షాచూర్ణము కలిపి స్నానం చేయండి (తలస్నానం చేయరాదు). మీ జీవిత భాగస్వామి (లేక) అత్యంత ఆత్మీయులు వేరొకళ్ళ చేతిలో కీలు బొమ్మగా మారుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రసంగాలు, ఆరోగ్య సూత్రాలు మీపై చెప్పుకోదగిన స్థాయిలో ప్రభావం చూపిస్తాయి. చెప్పుకోదగిన అనారోగ్యం ఏమీ ఉండదు. ఎలర్జీ కీళ్ళనొప్పులు, కొంతమేర ఇబ్బంది పెడతాయి. తల్లివైపు బంధువుల వల్ల లాభం పెరుగుతుంది. వృత్తిఉద్యోగ బాధ్యతల వల్ల ఇతరులకు మీరు ఇచ్చిన వాగ్దానం నిలుపుకోలేరు. మీ పేరుపై ఇతరులు చేసే వ్యాపారాలు లాభిస్తాయి. స్వగృహ నిర్మాణం అనే కల నెరవేరుతుంది. వ్యాపార వ్యవహారాలలో ఉన్నవారికి బాగా కలిసివస్తుంది. ఒకప్పుడు ఎంతో కష్టపడ్డ జీవితం ఈ రోజు చిగురించిన చెట్టులాగా కళకళ లాడుతుంది. మీ వైభోగాన్ని చూసి మనస్ఫూర్తిగా సంతోషించే ఒకజీవి శాశ్వతంగా దూరం కావడం మీ మానసిక వేదనకు కారణమవుతుంది. నిర్వేదం, నిరుత్సాహం ఆవహిస్తుంది. పరమేశ్వరుని సంకల్పానికి ఎదురీదలేమని మరోసారి గ్రహిస్తారు. ఈ జన్మలో చేసిన పూజలు, పురస్కారాలు, వ్రతాలు, నోములు, దానాలు,

ధర్మాలు ఏమై పోయాయి ? అనే సందేహం మిమ్మల్ని వెంటాడుతుంది. దీనికి ఎవరి దగ్గర సరైన సమాధానం లభించదు. ధనాకర్షణకు అష్టలక్ష్మీ పీఠాన్ని ఉపయోగించండి. వ్యాపారపరంగా అనేకరకాల అవకాశాలు కలిసివస్తాయి. నూతన బ్రాంచీలు ఏర్పాటు చేస్తారు. అందరినీ మీ కనుసన్నలలో ఉంచకోగలుగుతారు. పైకి ఎంతో గంభీరంగా కనబడుతున్నా, మీ మనసులో ఉన్న బాధ బలహీనత ఎవరికీ కనబడదు. కాంట్రాక్టులు, టెండర్లు, వర్క్ ఆర్డర్‌లు, వస్త్ర వ్యాపారాలు, సబ్‌కాంట్రాక్టులు లాభదాయకంగానే ఉంటాయి. వ్యక్తిగత అవసరాలకు, ఆరోగ్యం కొరకు సదుపాయాల నిమిత్తం ధనం అధికంగా ఖర్చు చేస్తారు. సంతానం కోసం మీరు కల్పించిన సదుపాయాలు, వసతులు, దుర్వినియోగం అవుతాయి. స్థిరాస్తి విషయాలలో ఒప్పందాలు ఎట్టకేలకు కుదురుతాయి. చదువుకున్న విద్యకు, మీకున్న సామర్థ్యానికి విరుద్ధంగా ఇతర రంగాలలో ప్రవేశించాలని మీపై కొందరు ఒత్తిడి చేస్తారు. మీకు ప్రవేశం లేని రంగాలలో కాలు పెట్టకూడదని మీరు గట్టిగా నిర్ణయించుకుంటారు. మీరు అనుకున్న విధంగానే మీకు ఇష్టమైన రంగంలో ప్రవేశిస్తారు. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. పోటీపరీక్షలలో విజయం సాధించి, మీ జీవితాశయం నెరవేర్చుకుంటారు. మీ పేరుమీద ఉన్న స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. వ్యాపారవ్యవహారాలు, విద్యాసంస్థలు, ఫిజియోథెరపి సెంటర్లు, గృహనిర్మాణ సంబంధమైన వస్తువులు, వంట సామగ్రికి సంబంధించిన వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. శ్రమకు తగిన ఫలితాన్ని పొందగలుగుతారు. అయినవాళ్ళతో, ఆత్మీయులతో విరోధాలు వస్తాయి. అవసరం తీరగానే అందరినీ వదిలేసి, మీ దారి మీరు చూసుకున్నారన్న అపఖ్యాతి, అపనిందలు వస్తాయి. ఎరుపు, పసుపు వత్తులతో అష్టమూలికాతైలం కలిపి దీపారాధన చేయండి. పురుషులతో సమానమైన హక్కుల కోసం పోరాడుతారు. పురుషాధిక్యతను అంగీకరించరు. దేవాలయాలకు, సామాజిక సేవాకేంద్రాలకు విరాళాలు ఇస్తారు. అమ్మాయి పెళ్ళికి సంబంధించి ఓ మంచి సంబంధం దగ్గర వరకు వచ్చి చేజారిపోతుంది. పోయిన వాటి గురించి కాకుండా రావలసిన వాటి గురించి ఆలోచిస్తారు. ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించడానికి కాలం అనుకూలంగా వుంది. అవివాహితులైన స్త్రీలకు మంచి సంబంధం కుదురుతుంది. సంతాన సంబంధమైన విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. వాళ్ళ చదువు కన్నా, వాళ్ళు నడుస్తున్న దారి మంచిదా ? కాదా ? అని ఎక్కువగా దృష్టి పెడతారు. కుటుంబంలో అనైక్యత. అనారోగ్యాలు ఇబ్బంది పెడతాయి. ఆదాయం బాగా ఉన్నప్పటికీ పొదుపు చేయటం కష్టమవుతుంది. వివాహాది శుభకార్యాలు కుదురుతాయి. మీ సహకారం వల్ల ఒక పునర్వివాహం జరుగుతుంది. ఎక్కడా తలవంచకుండా రాజీలేని జీవితాన్ని గడుపుతారు. అడ్మినిస్ట్రేషన్ పదవుల్లో ఉన్నవారికి, అధికారంలో ఉన్నవారికి ఇతరులకు సహాయం చేసే అవకాశం లభిస్తుంది. విలువైన ఆభరణాలు, విలువైన వస్త్రాలను కొనుగోలు చేస్తారు. మొత్తం మీద సంవత్సర ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ బాగున్నాయి.

**శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతకంలో ఉన్న విశేషాలను, దోషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 8466932224, 8466932225**



# 2023-2024 లో మకరరాశి ఫలితములు

| ఆదాయం - 11 | వ్యయం - 05 | రాజ - 02 | అవ - 06 |
|---|---|---|---|

**ఉత్తరాషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు, ధనిష్ఠ 1,2 పాదముల యందు పుట్టినవారు "భో, జా, జీ, జూ, జే, ఖా, గా, గీ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మకరరాశికి చెందినవారు.**

## 2023- 2024 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. ద్వితీయంలో శని, తృతీయ చతుర్థంలో గురుగ్రహ సంచారం, తృతీయ చతుర్థంలో రాహుగ్రహ సంచారం, భాగ్యదశమ స్థానాలలో కేతుగ్రహ సంచారం, రవిచంద్ర గ్రహణాలు, గురుశుక్ర మౌఢ్యమిలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. మకర రాస్యాధిపతియైనటువంటి శని ద్వితీయంలో నాలుగు బిందువులు కలిగి, చతుర్థంలో గురువు నాలుగు బిందువులతో, శుక్రుడు ఐదు బిందువులతో మంచి బలం కలిగి ఉన్నారు. వివాహాది వ్యవహారాలు నూతన స్వగృహం ఏర్పాట్లు ఈ సంవత్సరం సానుకూలపడతాయి. ఈ సంవత్సరం ప్రథమార్ధం కన్నా ద్వితీయార్ధం చాలా బాగుంటుంది. అన్ని విషయాలలో పైచేయి సాధించగలుగుతారు. కొన్ని బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగలుగుతారు. సంతానంపట్ల శుభవార్తలను అందుకుంటారు. జీవితాశయాన్ని నెరవేర్చుకోవడానికి చేసే ప్రయత్నాలు సఫలీకృతమవుతాయి. విదేశీ ప్రయత్నాలు కలిసివస్తాయి. ఆర్థికపరమైన వ్యవహారాలపై పట్టు సాధిస్తారు. ఋణాలు కొంతవరకు తీరుస్తారు. రావాల్సిన ధనం చేతికి అందుతుంది. కుటుంబంలో మనస్పర్థలు అధికం అవుతాయి. సంతాన పురోగతిపై దృష్టి కేంద్రీకరించవలసిన అవసరం ఏర్పడుతుంది. స్త్రీలతో విభేదాలు సంవత్సర ద్వితీయార్ధంలో సమసిపోతాయి. బంధువర్గంలో, సమాజంలో ప్రతిష్ఠ కాపాడుకోవడానికి చాలా శ్రమిస్తారు. వాహన మార్పు చేయాలి అనే ఆలోచన బలపడుతుంది. స్వయంగా వాహనాలు నడుపుట వీలైనంతగా తగ్గించండి. సంవత్సర ద్వితీయార్ధంలో ఆర్థికపరమైన లోటుపాట్లను ఉద్యోగంలో ఒడిదుడుకులను అధిగమిస్తారు. కష్టపడి నష్టపోవాల్సిన పరిస్థితి నుండి బయటపడ గలుగుతారు. ప్రేమ, పెళ్ళి వంటి వ్యవహారాలు చికాకుపరుస్తాయి. ఈ విషయమైన మీ అభిప్రాయాలు తేల్చిచెప్పరు. అవివాహితులైన వారికి వివాహకాలంగా చెప్పవచ్చు. సంతానం లేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. స్త్రీ సంతానం పట్ల విశేషమైన ప్రేమ చూపుతారు, ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతారు. దీనికి మీ బంధువుల నుంచి నిరసన వ్యక్తం అవుతుంది. వాళ్ళ ఈర్ష్యాద్వేషాలు స్పష్టంగా బయటపడతాయి. అయిన వాళ్ళతో సంబంధాలు చేసుకోవాలన్న మీ నిర్ణయాన్ని మార్చుకుంటారు. విందులు, వినోదాలకు కొంతకాలం

దూరంగా ఉండాలని నిర్ణయించుకుంటారు. క్రమశిక్షణాయుతమైన పద్ధతులలో నడుచుకుంటారు. మీలో వచ్చిన మార్పుకు కుటుంబసభ్యులలో ఆనందం వెల్లివిరుస్తుంది. ఎంతోకాలంగా అనుకుంటున్న గృహనిర్మాణం ఈ సంవత్సరం కొంతవరకు ముడిపడుతుంది. ముఖ్యమైన సభలలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ప్రజా సంబంధాలు పెంచుకుంటారు. బరువైన బాధ్యతలను దించుకోగలుగుతారు. వివాహాది శుభకార్యాల విషయంలో మీ మనోవాంఛ నెరవేరుతుంది. అవివాహితులైన వారికి వివాహకాలం. కొన్ని సంబంధాలు దగ్గరి వరకు వచ్చి ఆగిపోయినా చివరకు మంచి సంబంధమే కుదురుతుంది. శుభకార్యాలకు మీరు ఊహించిన దానికంటే రెట్టింపు ఖర్చు అవుతుంది. చేబదుళ్ళు, ఋణాలు తప్పనిసరి అవుతాయి. నూతన వ్యాపారం నెలకొల్పడానికి భాగస్వామ్య వ్యాపారంలో జరుగుతున్న మోసాలను గ్రహించి, నమ్మకద్రోహులను సాగనంపుతారు. అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం అవుతుంది. గడపగౌరమ్మ వాడేటప్పుడు ఇందులో సుమంగళీ పసుపు కలిపి ఉపయోగించండి. ఇతరుల పేరుమీద మీరు చేసే వ్యాపారాలు, బినామి వ్యాపారాలు లాభిస్తాయి. వ్యాపార సంస్థలను విస్తరింపజేయటమే ధ్యేయంగా దివారాత్రులు కష్టపడతారు, అనుకూల ఫలితాలు సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలలో మీ షేర్లు తగ్గించుకుంటారు. కోళ్ళఫారాలు, పశువుల పెంపకం, ఫారిన్ కొలాబరేషన్ కంపెనీలలో లావాదేవీలు మొదలగునవి లాభిస్తాయి. భూములు కొనుగోళ్ళ విషయాలలో అగ్రిమెంట్స్‌కు ప్రాముఖ్యతనిస్తారు. ప్రింటింగ్, స్టేషనరీ, కాంట్రాక్టులు, సబ్ కాంట్రాక్టులకు సంబంధించిన విషయాలు అనుకూలిస్తాయి. అలంకార వస్తు సామాగ్రికి సంబంధించిన వ్యాపారాలు లాభిస్తాయి. భాగస్వాములు, సన్నిహిత సహచరులు మీ విజయంలో, అభివృద్ధిలో భాగస్వాములు అవుతారు. తెలివిగా ఆలోచించి నిర్ణయాలు తీసుకునే వ్యక్తులు దగ్గరవుతారు. వైరివర్గం వల్ల వృత్తి,ఉద్యోగాల పరంగా చికాకులు సంభవిస్తాయి. శుభకార్యాల నిర్వహణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తారు. ఇందుకు సంబంధించి, అంతిమ నిర్ణయాలు చేసే అవకాశం లభించదు. మీ వాదనలను, అభిప్రాయాలను ఆత్మీయులు తిరస్కరిస్తారు. రాజకీయ పదవులకు నామినేట్ అవడం రాజకీయ అధికారగణానికి దగ్గరవ్వడం సంభవం. సంవత్సర ప్రథమార్ధంలో వృత్తి,ఉద్యోగాలపరంగా మంచి స్థానం లభిస్తుంది. తరతమ భేదం లేకుండా అందరికీ సహాయం చేస్తారు. సన్నిహిత వర్గాన్ని బలోపేతం చేసుకుంటారు. చాలా కాలంగా నిర్లక్ష్యానికి గురైన అంశాలు మీ జోక్యం వల్ల పరుగులు పెడతాయి. సామాన్య జనానికి ఉపకరించే ఎన్నో కార్యక్రమాల్ని మీరు విజయవంతంగా పూర్తిచేస్తారు. పూజలలో, శుభకార్యాలలో సుగంధసిద్ధగంధాక్షింతలను ఉపయోగించండి. ఆర్థికపరిస్థితి సర్దుబాటుతోనే నడుస్తోంది. మీరు అనుకున్న కార్యక్రమాలకు మీరు అనుకున్న బడ్జెట్ దాటిపోతుంది. కుటుంబపరంగా ఆర్థికభారం అధికమవుతుంది. వృద్ధులు, పెద్దలు సంక్షేమానికి ఎక్కువగా ఖర్చు చేయవలసి వస్తుంది. విద్య, పోటీపరీక్షలు, విదేశీయానం, విదేశాలలో చదువుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. గ్రీన్‌కార్డు కోసం ప్రయత్నం చేసే వారికి సానుకూల ఫలితాలు వస్తాయి. సంతాన పురోగతి కోసం గట్టిగా ప్రయత్నిస్తారు. వాళ్ళను మంచి మార్గంలో పెట్టడానికి సన్నిహితుల సహాయసహకారాలు తీసుకుంటారు. పిల్లలు అనుకున్న పురోగతి సాధిస్తారు. మీ సంతానంలో ఒకరు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. మంచి ఉద్యోగం సాధిస్తారు. ఆర్థికంగా స్థిరపడతారు. వృత్తివ్యాపార వ్యవహారాలపై దృష్టి సారిస్తారు.

కొన్నింటిలో ధనం పెట్టుబడి పెడతారు. వీసా ప్రయత్నాలు ఫలిస్తాయి. కృతజ్ఞత లేని స్వార్థపరులకు ఇంకా అవకాశాలు కల్పించడం మీకు గౌరవప్రదమైన అంశం కాదు. మీ ఆత్మ సంతృప్తి సామూహిక నష్టానికి దారి తీయకూడదని గ్రహించి నిర్ణయాలు తీసుకోండి. చేసిన పొరపాటే మళ్ళీ చేయవద్దు. మితిమీరిన ఆత్మవిశ్వాసంతో వాస్తవాలను మరుగుపరచవద్దు. దైవానుగ్రహం పుష్కలంగా ఉంది. మీ ప్రతిష్ఠ, స్థానం, కుదుపులకు లోనైనా నిలబడుతుంది. మీ ప్రత్యర్థి ఎంత బలవంతుడైన కొన్ని బలహీనతలు మీకు దొరుకుతాయి. వాటిని ఉపయోగించుకోగలుగుతారు. వెన్నునొప్పి, కీళ్ళనొప్పులు ఇబ్బంది కలిగించవచ్చు. చిన్న చిన్న కలహాలు ఆత్మీయుల మధ్య విభేదాలు చికాకు కలిగిస్తాయి. మహత్తరమైన కార్యాలు సాధించవచ్చని నిరూపిస్తారు. గతంలో ఫైనాన్స్ కంపెనీల్లో మీరు పొదుపు చేసిన ధనం కొంత వరకైనా వస్తుందని భావిస్తారు. కానీ ఒక్క రూపాయి కూడా మీ చేతికి రాదు. పూజలలో, అభిషేకాలలో జువ్వాదిని ఉపయోగించండి. అభిమానించి నెత్తిన పెట్టుకున్న పెద్దలు నిష్కారణంగా దూరంగా ఉంచుతారు. ఎందుకు దూరంగా ఉంచారో ? కారణాలు తెలియక మనోవేదనకు గురి అవుతారు. మీలో పట్టుదల ప్రతీకార వాంచ పెరుగుతుంది. ఎవరి సహకారం లేకుండానే పురోగతి సాధించాలని నిర్ణయించుకుంటారు. మీ సన్నిహిత వర్గం చేసిన పొరపాట్లకు న్యాయస్థానాల చుట్టూ తిరగవలసి వస్తుంది. తీర్పులు మీకు అనుకూలంగా వస్తాయి. ధనం నీళ్ళమాదిరి ఖర్చు అవుతుంది. ఖర్చు తగ్గించే అవకాశం ఉండదు. పొదుపు చేసుకునే అవకాశాలు కూడా కనబడవు. అవకాశాలు మిమ్ములను వెతుక్కుంటూ వచ్చినప్పటికీ వ్యక్తిగత కారణాల వల్ల అవకాశాన్ని చేజార్చుకుంటారు. సమాజంలోని ముఖ్యులతో నూతన సంబంధ బాంధవ్యాలు ఏర్పడుతాయి. పర్యటనలు, విందులు, వినోదాలు సంతోషం కలిగిస్తాయి. కొన్ని విషయాల్లో మొండిగా ప్రవర్తిస్తారు. కొన్ని విషయాలలో సమయోజితమైన నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారపరంగా భాగస్వాములతో కలిసి ఐకమత్యంగా వ్యాపారాలు చేస్తారు. మంచి లాభాలు పొందుతారు. వృత్తి,ఉద్యోగాలపరంగా వ్యాపారపరంగా కృత్రిమమైన పోటీని ఎదుర్కొనవలసి వస్తుంది. మీ వల్ల ప్రయోజనం పొందిన వారు మీపై కృతజ్ఞత భావన కలిగి ఉండరు. సొంత మనుషుల ద్వారా ఆశించిన పనులు నేర్చుకోవడానికి మీరు తప్పనిసరిగా మరొకరిని ఎదుర్కొనవలసి వస్తుంది. మీ జుట్టు సంరక్షణకు రుద్రజడ ఉపయోగించండి. కొనుగోలు చేసిన స్థిరాస్థులు విలువ పెరిగినా వాటిని అమ్మడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రతి విషయంలోనూ ఇంట్లో వాళ్ళ జోక్యం అధికం అవుతుంది. జోక్యానికి అడ్డుకట్ట వేస్తే విభేదాలు, తగాదాలు, ప్రశాంత వాతావరణం లోపిస్తుంది. అందుకే నూటికి 90% మీరే సర్దుకుపోతారు. బలవంతులు, సమర్థులు అని నమ్మి కొంతమందితో కలిసి మీరు చేసే వ్యాపార వ్యవహారాలలో చేదు అనుభవాలు ఎదురవుతాయి. సంస్థ పూర్తిగా దివాళా తీయకముందే తెలివిగా తప్పుకుంటారు. వ్యాపారంలో మీరు ఊహించనటువంటి లాభాలు వస్తాయి. ప్రభుత్వ పరంగా ప్రైవేట్ పరంగా రావాల్సిన పెండింగ్ బిల్స్ ఓ దారికి వస్తాయి. రాజకీయంగా వచ్చే మార్పులను అనుకూలంగా మార్చుకోగలుగుతారు. సఖ్యతలేని వ్యక్తుల మధ్య సయోధ్య కుదిర్చే యత్నాలలో విసిగిపోతారు. స్వల్ప కారణాలు, సంఘటనల వల్ల ముఖ్యమైన విషయాలలో విధానపరమైన మార్పులు సంభవిస్తాయి. స్నేహితులు, ఆత్మీయవర్గంతో అవసరాలు అధికం అవుతాయి. వాళ్ళని పూర్తిగా నమ్మవలసిన పరిస్థితి

తప్పదు. కుటుంబములో భేదాభిప్రాయాలు రావడానికి, కుటుంబ అశాంతికి కారణం గల వ్యక్తిని గుర్తించి కూడా ఎలాంటి చర్య తీసుకోలేని పరిస్థితిలో ఉంటారు. ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ కప్పుసాంబ్రాణితో ధూపం వేయండి. ప్రైవేట్ కంపెనీలో పనిచేసే వారు తరుచూ ఉద్యోగం మారవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వృత్తిపరంగా స్థిరత్వం ఉండదు. అయితే ఈ నేపథ్యంలో కొన్ని మంచి అవకాశాలు కలిసి వస్తాయి. తల్లిదండ్రులు, పెద్దలపట్ల ఎంత విధేయతగా ఉన్నా వాళ్ళు చెప్పిన పనులన్నీ చేసినా వాళ్ళ అభిమానాన్ని సంపూర్ణంగా పొందలేకపోతారు. ఇది మీ మానసిక అసంతృప్తికి కారణం అవుతుంది. సంతాన పురోగతి బాగుంటుంది. కుటుంబంలో బంధువుల అతి జోక్యానికి అడ్డుకట్ట వేస్తారు. కుటుంబ వాతావరణం ప్రశాంతంగా ఉండటానికి అధికంగా శ్రమిస్తారు. నాగసింధూరం ప్రతిరోజూ నుదుటన ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది, జనాకర్షణ ఏర్పడుతుంది. స్థిరాస్తులకు సంబంధించిన విషయాలు మీకు అనుకూలంగా ఉన్నప్పటికీ లిఖితపూర్వక ఒప్పందాలు నోచుకోవు. పూర్తి అయ్యాయి అనుకున్న పనుల విషయంలో మళ్ళీ చర్చలు, వివాదాలు, వాగ్వివాదాలు చోటు చేసుకుంటాయి. ఆత్మీయవర్గంతో ఘర్షణలు పడకూడదని ఎంతగానో ఓర్పు వహిస్తారు. అయినా మీ సహనానికి పరీక్షలు ఏర్పడుతాయి. ఘర్షణలు అనివార్యం అవుతాయి. సహోదర వర్గంలో ఒకరు మీకు అండగా నిలుస్తారు. పరిచయాల కన్నా స్నేహం కన్నా ధనమే ముఖ్యమని గ్రహించి బాధపడతారు. దూరప్రాంతాలలో వున్న ప్రియతములు, చిన్నారులు లేఖలు, సంభాషణలు, రాకపోకలు మొదలగు వాటివల్ల మీ అనురాగ వాత్సల్యములు వికాసితం అవుతాయి. చెప్పుకోదగిన సమస్యలు మనస్సుని ఆందోళనకు గురిచేస్తాయి. మీ సమస్యలను ఇంట్లో వాళ్ళతో చెప్పరు, బయట స్నేహితులకు చెప్పుకుని ఊరట చెందుతారు. విద్యార్థినీవిద్యార్థులు జ్ఞానచూర్ణాన్ని సేవించడం, సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించడం, మేధాదక్షిణామూర్తి రూపును మెడలో ధరించడం వలన మంచి ఫలితాలు పొందగలుగుతారు. సమాజంలో అంతగా పేరులేని చిన్నచిన్న వ్యక్తులను చేరదీసి వాళ్ళతో కూటమిని ఏర్పాటు చేసి గొప్ప విజయాలు సాధిస్తారు. రాజకీయ పదవి లభిస్తుంది. సంతానం వల్ల సమస్యలు అధికం అవుతాయి. చదువు, ఆరోగ్యం సమస్యలుగా మారుతాయి. సంతానం మొండిగా వ్యవహరిస్తారు. మీరు చెప్పిన ఏ సూచన పాటించరు. మధ్యవర్తి పరిష్కారానికి సంబంధించిన విషయాలు మీకు అనుకూలిస్తాయి. ప్రభుత్వ ఉత్తర్వులకు వక్రభాష్యం అన్వయించి మీ సహచరులు లబ్ధి పొందడం వివాదస్పదం అవుతుంది. చాలా విషయాల్లో అవసరమైనమేరకు మాట్లాడడం అతిగా స్పందించకపోవడం మంచిది. స్నేహితులపై కొన్ని రోజులు పూర్తిగా ఆధారపడాల్సిన పరిస్థితి వస్తుంది. ఇతరుల సహకారం లోపిస్తే కార్యక్రమాలు దెబ్బతినకుండా ముందుజాగ్రత్త వహిస్తారు. **ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం అఘోరపాశుపత హోమం చేయాలి, వీరఖడ్గం మెడలో ధరించాలి.** ఎంత పెట్టుబడి పెట్టినా ముఖ్యమైన అవసరాలకు ధనం దొరకకపోవడం జరుగుతుంది. ఆర్థికంగా ఎంతటి సంకట పరిస్థితి ఏర్పడినా కొంత మందిని ధనం సహాయం అడగరు. వాళ్ళు దుష్ప్రచారం చేస్తారన్న ఉద్దేశ్యంతో పై నిర్ణయం తీసుకుంటారు. సౌకర్యవంతమైన వస్తువులను, అధునాతన సామాగ్రిని కొనుగోలు చేస్తారు. మొత్తం మీద మీకు ఈ సంవత్సరం బాగుంటుంది.

**స్త్రీలకు ప్రత్యేకం :** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు

సూచిస్తున్నాయి. మీ మనోధైర్యం, నిబ్బరం చాలామందికి ఆశ్చర్యం కలిగిస్తుంది. అందరికీ మంచి చేసి చిన్న కారణం వల్ల విరోధం అవుతారు. కొన్ని సందర్భాలలో ఆధ్యాత్మిక విషయాల పట్ల కూడా నైరాశ్యం, నిరాశ, కోపం కలుగుతాయి. వీటిని అదుపులో ఉంచండి. తప్పక దైవానుగ్రహం లభిస్తుంది. విదేశాలలో ఉన్నవారికి గ్రీన్‌కార్డు లభిస్తుంది. ప్రత్యక్షంగా లేక పరోక్షంగా కుటుంబానికి సహాయపడతారు. మీ సంపాదనలో కొంత భాగం దుబారాగా ఖర్చు అవుతుంది. మోకాళ్ళ నొప్పులు, కీళ్ళనొప్పులు బాధిస్తాయి. ఒకప్పుడు మిమ్మల్ని కించపరిచిన వాళ్ళు మీ సహాయం అర్థించే పరిస్థితి వస్తుంది. మీ పేరుపైన ఇతరులు చేసే వ్యాపారాలు మధ్యస్థ ఫలితాన్ని ఇస్తాయి. విధిలేని స్థితిలో మీ మాటను అందరూ గౌరవిస్తారు. చిన్నచిన్న కారణాల వల్ల పెద్ద సమస్యలు ప్రక్కతోవపడతాయి. దూరప్రాంతాలలో వున్న రక్తసంబంధీకుల మాట సహాయం అందుతుంది. అష్టమూలికా తైలంతో నవగ్రహ వత్తులతో నవగ్రహాల దగ్గర దీపారాధన చేయండి. సామాజిక విషయాలలో మీ పరిజ్ఞానానికి ప్రశంసలు లభిస్తాయి. కోర్టువ్యవహారాలు మీకు అనుకూలంగా ఉంటాయి. సాంస్కృతిక, కళారంగాలలో మంచి గుర్తింపు లభిస్తుంది. విలువైన నగలు కొనుగోలు చేస్తారు. కక్ష్య సాధింపు చర్యలు చేపట్టక అందరితో మంచి అనిపించుకుంటారు. వాస్తవాలను నమ్మించడానికి అధికంగా శ్రమించాల్సి వస్తుంది. కార్యాలయంలో క్రమశిక్షణ లోపించడం మీకు ఇబ్బందికరంగా మారుతుంది. ఉద్యోగాల మారుతారు. పోటీపరీక్షలలో విజయం సాధించి, మంచి ఉద్యోగం సంపాదిస్తారు. కొన్ని కఠినమైన నిర్ణయాలను తీసుకునే పరిస్థితి గోచరిస్తుంది. సంతాన విద్యావిషయమైన ఖర్చు అధికంగా ఉంటుంది. యోగా, మెడిటేషన్, ప్రకృతి వైద్యాలపట్ల ఆసక్తి చూపుతారు. స్వగృహ యోగం అనే కల నెరవేరుతుంది. కొద్దిపాటి విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. పాత ఋణాలు తీరుస్తారు. కొత్త ఋణాలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి కొరకు “స్వర్ణాకర్షణ భైరవయంత్రాన్ని” ఉపయోగించండి. విద్యారంగంలో మంచి ప్రగతి సాధిస్తారు. సహోదరసహోదరీవర్గం వల్ల మేలు జరుగుతుంది. పెద్ద వాళ్ళను ధిక్కరించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అనుకున్న సంబంధం కుదురుతుంది. ప్రేమ వివాహాలు ఫలించవు. విలువైన వస్తువులను, గృహాన్ని ఏర్పర్చుకోగలుగుతారు. ఉద్యోగంలో పురోగతి బాగుంటుంది. ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. కొన్ని నైతిక బాధ్యతలను నెరవేరుస్తారు. గోప్యంగా కొంతమందికి ఆర్థిక సహాయం చేస్తారు. ప్రశాంతంగా సాగుతున్న మీ జీవిత చక్రంలో ఓ వ్యక్తి ప్రవేశం కొన్ని మార్పులకు దారితీస్తుంది. కుటుంబ వ్యవహారాల పట్ల దృష్టి పెడతారు. దీపారాధన చేసే కుందిలో రెండు చుక్కలు పరిమళగంధం వేసి దీపారాధన చేయండి. సంతానం క్రమశిక్షణపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటారు. సమాజసేవ చేసే అవకాశం కోసం ఎదురుచూస్తారు. జీవితంలోకి ఆహ్వానించి, జీవితాంతం కలిసి ఉండాలని మీరు వలచిన ఓ వ్యక్తి నిజస్వరూపం తెలుసుకుని మానసిక వేదనకు గురవుతారు. ఎవరిని నమ్మాలో? ఎవరిని నమ్మకూడదో ? ఒక్క ప్రశ్నకు సమాధానం తెలిస్తే జీవితాంతం సుఖంగా ఉండవచ్చని భావిస్తారు. అందరినీ నమ్మాల్సిన పరిస్థితి, ఎవరినీ నమ్మలేని పరిస్థితి మిమ్ములను ఇబ్బంది పెడతాయి. ఈ భారం, ఈ బాధ్యత, ఈ ఐశ్వర్యం, ఈ సమస్యలు అవలీలగా ఎదుర్కొని మీకు అండగా ఉండాల్సిన ఒక జీవి శాశ్వతంగా దూరమై తీవ్రమైన మనోవేదనకు కారణమవుతుంది. జ్ఞాపకశక్తి కూడా మనిషికి ఒక శాపమే అని భావిస్తారు. మీ జుట్టు సంరక్షణకు రుద్రజడ ఉపయోగించండి. విదేశాలలో ఉన్న మీ వాళ్ళు చిక్కుల్లో పడతారు.

వాళ్ళ సమస్యల పరిష్కారానికి మీరు ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. దైవానుగ్రహం వల్ల ఈ సమస్య తీరిపోతుంది. ఏది ఏమైనా జానెడు పొట్ట నింపుకోవడానికి ఇన్ని దేశాలు తిరగడం అవసరమా ? ఎందుకు వీళ్ళు ఇలా చేస్తున్నారు ? వాస్తవాలను ఎందుకని గ్రహించడం లేదు ? అని పదే పదే బాధపడతారు. మీ బాధను వాళ్ళకు వ్యక్తం చేస్తారు. డాలర్స్ మోజులో ఉన్నవాళ్ళు మీ మాటలు పట్టించుకోరు. దాచుకున్న ధనం, వ్యక్తిగత విషయాలు ఇతరులకు తెలియడం వల్ల చిక్కులు ఏర్పడుతాయి. అంతరంగిక రాజకీయాలు ఇబ్బందికి గురిచేస్తాయి. ఇతర భాషల వల్ల ప్రయోజనం, పోటీపరీక్షలకు సంబంధించి విజయం సాధిస్తారు. డాక్టర్‌లకు, చార్టెడ్ అకౌంటెంట్‌లకు, మ్యారేజ్ బ్యూరోలు నడిపే వారికి కాలం అనుకూలంగా ఉంది. గైనకాలజీకి సంబంధించి ఆరోగ్య సమస్యలు కొద్దికాలం ఇబ్బంది పెడతాయి. చీటీల వల్ల, ఫైనాన్స్ వ్యాపారం వల్ల నష్టపోతారు. స్త్రీల వల్ల కొన్ని సందర్భాలలో నిందలు, ఆరోపణలు రావచ్చు. వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటారు. ఆత్మవిశ్వాసంతో, మనోధైర్యంతో చాలా విషయాలు పరిష్కరించు కోగలుగుతారు. దైవానుగ్రహం వల్ల కొన్ని కార్యక్రమాలు వాటికి అవే పూర్తి అవుతాయి. ఐ.ఐ.టి, మెడిసిన్ సీటు లభిస్తుంది. పోటీపరీక్షలలో కష్టపడి చదవకపోయినా అనుకూలమైన ఫలితాలు వస్తాయి. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండండి. మీ మీద ప్రేమ లేకపోయినా మీ పేరు కలిసివస్తుందని అన్ని విషయాల్లో మీ పేరుకు ప్రాధాన్యత ఇస్తారు. మొత్తం మీద ఈ సంవత్సరం చాలా వరకు అనుకూలంగానే ఉంటుంది.

**శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతకంలో ఉన్న విశేషాలను, దోషాలను తెలుసుకోండి. నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి -8466932224, 8466932225**

## నాగసింధూరము

పవిత్రత, ఆకర్షణ ఉట్టిపడే కుంకుమ ! స్త్రీలు, పురుషులు, బాలబాలికలు ధరించదగినది. శుభప్రదమైనది. విజయప్రాప్తి కలుగుతుంది. నొసటన ఈ సింధూరం ధరించుట వల్ల శరీరములోని అయస్కాంత శక్తి బయటకు పోదు. జ్ఞాపకశక్తి వర్చస్సు కలుగుతుంది. భృకుటి మధ్య కంఠభాగమున ధరించవలెను. ఎదుటి వ్యక్తి దృష్టి మన మీద పడినప్పుడు దృష్టిదోషము తగిలిందంటారు. శాస్త్రీయంగా మన పెద్దలు చెప్పిన నరదృష్టికి స్పష్టమైన సమాధానములు లభిస్తాయి. కంటికి శక్తి ఉంది. అలాంటి కళ్ళు కలిగిన మానవుడు కోపం వచ్చినప్పుడు కళ్ళు ఎరుపెక్కుతాయి. సంతోషం కూడా కళ్ళలోనే కనిపిస్తుంది. దుఃఖం కూడా కళ్ళలోనే కనిపిస్తుంది. మానవుని మానసిక భావాలకు కళ్ళు ప్రత్యేక రూపాలు, నిదర్శనాలు. కొందరి కళ్ళు లేక కొందరి దృష్టి ఒకవ్యక్తి మీద పడినపుడు వాళ్ళ భావాలు అసూయపరమైనవా, అభిమానపూర్వకమైనవా అనే విషయం అలా ఉంచండి, కంటి దృష్టికి గల శక్తి చూపబడిన వ్యక్తి ముఖముపై ప్రభావము చూపుతుంది. కంటికి ఈ శక్తి ఉంది. కనుక ఇలాంటి దృష్టి నుండి నాగసింధూరం ధరించిన వారికి రక్షణ కలుగుతుంది, ముఖములో ఆకర్షణ కలుగుతుంది. ఈ నాగసింధూరంలో మారేడు సమిధలు, గంధపు చెక్కలు, సంజీవి చెక్క, భజపత్రి రతపురుషాకు, రుద్రజడ, దేవదారు సమిధలు, మారేడు కాయలు, ఎండు కొబ్బరి, చంద్ర సమిధలు మొదలగునవి ఆవు నెయ్యితో హోమం చేసి నాగసింధూరంలో మిశ్రమం చేస్తారు.



# 2023-2024 లో కుంభరాశి ఫలితములు

| ఆదాయం - 11 | వ్యయం - 05 | రాజ - 02 | అవ - 04 |
|---|---|---|---|

**ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదముల యందు పుట్టినవారు "గు, గే, గో, సా, సీ, సు, సే, సో, దా" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు కుంభరాశికి చెందినవారు.**

## 2023 - 2024 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు సూచిస్తున్నాయి. ద్వితీయ తృతీయ స్థానాలలో గురురాహువుల సంచారం, అష్టమనవమస్థానాలలో కేతుగ్రహ సంచారం, లగ్నంలో శనిగ్రహ సంచారం, రవిచంద్ర గ్రహణాలు, గురుశుక్ర మౌఢ్యమిలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. కుంభ రాస్యాధిపతియైనటువంటి శని బిందుప్రస్థార అష్టకవర్గులో నాలుగు బిందువులను కలిగి ఉన్నాడు. గురువు నాలుగు బిందువులు, శుక్రుడు ఐదు బిందువలతో మంచి బలం కలిగి ఉన్నారు. ఈ రాశిలో జన్మించిన వారికి మంచి అవకాశాలు చేతికి అందివస్తాయి. శారీరక శ్రమతో ఎలాంటి కార్యాన్నైనా సాధించగలుగుతారు. వృత్తి ఉద్యోగాలపరంగా ఒడిదుడుకులు ఏర్పడుతాయి. ప్రతివిషయంలో ఎంతోజాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండవలసిన పరిస్థితులు గోచరిస్తున్నాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. విదేశీవ్యవహారాలకు సంబంధించిన విషయాలు అనుకూలంగా ఉన్నాయి. సంవత్సర ప్రథమార్ధంలో మీరు తీసుకునే కీలక నిర్ణయాలు మీ జీవితానికి పునాదులుగా మారుతాయి. వ్యాపారవ్యవహారాలలో మంచి ఫలితాలను అందుకుంటారు. కళాసాహిత్య రంగాలలో ఉన్నవారికి మంచి గుర్తింపు, ఖ్యాతి లభిస్తుంది. అయినవాళ్ళతో, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, స్థలాలు కొనుగోలు, అమ్మకాలు చేసేవారు జాగ్రత్త వహించండి. వైరివర్గం చర్యల వల్ల ఉద్యోగంలో బదిలీ సూచిస్తుంది. సంతాన విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన పరిస్థితులు ఏర్పడుతాయి. పొదుపు చేసిన ధనాన్ని ఖర్చు పెడతారు. ప్రత్యర్థివర్గంలోని గ్రూపు రాజకీయాలను మీకు అనుకూలంగా మార్చుకోగలుగుతారు. ఈ విషయంలో కుటుంబసభ్యుల సహకారం సంపూర్ణంగా ఉంటుంది. చెప్పుకోదగిన కారణం లేకుండా ముఖ్యమైన వ్యక్తులు దూరం అవుతారు (కొంతకాలం). ఎదుటివారిని గౌరవించకపోవుట, మీ శైలి కావచ్చు. కనీసం వారు చెప్పే విషయాలను సంగ్రహంగా వినండి. ఈ నేపథ్యంలో ఒక శుభకార్యానికి మీరు పెద్ద మనిషిగా వ్యవహించాల్సి వస్తుంది. ఇందువల్ల ప్రయోజనం లేకపోగా, మీపైన అనవసరపు నిందలు పడతాయి. సువర్ణాభరణాలు, విలువైన ఆస్తులు కొనుగోలు చేసే సమయంలో మోసానికి గురికాకుండా జాగ్రత్త వహించండి. అడుగడుగునా నమ్మకద్రోహులు ఎదురవుతారు. వీళ్ళు ఎక్కడ తారసపడతారో అని ఆలోచిస్తారు. వీళ్ళు స్నేహితులలోనూ, ఆత్మీయులలోనూ, బంధువులలోనూ ఉంటారు. దీని గురించి రెండవ

www.mulugu.com

ఆలోచన వద్దు జాగ్రత్త వహించండి. సంవత్సర ప్రారంభంలో ప్రారంభించిన వ్యాపారం బాగా విస్తరిస్తుంది. రొటేషన్‌లలో లాభాలు బాగుంటాయి. అధికారులకు శక్తికి మించిన లంచాలు ఇవ్వవలసిన పరిస్థితి మీకు ఇబ్బంది కలిగిస్తుంది. వ్యాపారంలో స్త్రీల భాగస్వామ్యం లాభిస్తుంది. అవివాహితులైన వారికి ఈ సంవత్సరం వివాహకాలం. ఉద్యోగం నుండి రిటైర్డ్ అయినవారికి వేరేచోట మంచి ఉద్యోగం లభిస్తుంది. మార్కెటింగ్ రంగంలో ఉన్నవారికి అనుకూల ఫలితాలు వస్తాయి. మీలో ఉన్న క్రియేటివిటీ వల్ల ఎక్కువగా లబ్ధి పొందుతారు. మీకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం లభిస్తుంది. కాంట్రాక్ట్‌లు, సబ్–కాంట్రాక్టులు ప్రభుత్వ లీజులు అనుకూలిస్తాయి. మీ భాగస్వాముల మధ్య విభేదాలు ఇతరులకు ఉపయోగపడే విధంగా మారడం బాధ కలిగిస్తుంది. నిష్కారణమైన తగాదాలు పెట్టుకుని నోరుజారి పరువు తీసుకుని బజారుకెక్కే ఆత్మీయుల ప్రవర్తన మనోవేదనకు కారణం అవుతుంది. మీ ఓర్పు, సహనం కృత్రిమంగా తెచ్చి పెట్టుకున్నవని అందరికీ అర్థం అవుతుంది. నాగసింధూరం ప్రతిరోజూ నుదుటన ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది, జనాకర్షణ ఏర్పడుతుంది. గొప్ప కార్యక్రమాలను శ్రమించి ఒంటరిగా అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఉన్నతస్థానాలలోని వారి సహకారం లేకుండా మీరు సాధించిన విజయాలు, మీవైరివర్గానికి దిగ్ర్భాంతిని కలిగిస్తాయి. శత్రువర్గం బలహీనపడుతుంది. ప్రజాకర్షణ పెరుగుతుంది. సంతానం పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన పరిస్థితి వస్తుంది. డాక్యుమెంట్లు, లిఖితపూర్వక వ్యవహారాల యందు జాగ్రత్త వహించండి. కొనుగోలులో మోసపోయే అవకాశాలు ఉన్నాయి. జాగ్రత్త వహించండి. మీకు ఏమాత్రం సంబంధం లేని వివాదాలకు మీరే కారణం అని ప్రచారం జరుగుతుంది. జీవితభాగస్వామి, ఆత్మీయులతో విభేదాలు కొద్దికాలం చికాకు కలిగిస్తాయి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం. మోకాళ్ళు, పాదాలకు సంబంధించిన నొప్పులు, ఇ.ఎన్.టి సమస్యల వల్ల ఇబ్బందిపడే అవకాశం ఉంది. మాటలను ఖటువుగా ఉపయోగించే పద్ధతికి స్వస్తి చెప్పండి. ఆలోచించకుండా వెంటనే సమాధానం చెప్పుట మీ శక్తి మరిచిపోయి పరిశీలించకుండా చేసే వాగ్దానాల వలన కొన్ని చేదు అనుభవాలు తప్పవు. రహస్యంగా ఋణాలు చేస్తారు. రహస్యంగా దానాలు, సహాయం చేస్తారు. ఆదాయ మార్గాలు అప్పటికప్పుడు ఏర్పడుతాయి. పూజలలో మరియు ఇంట్లో నాగబంధం అనే కుంకుమను ఉపయోగించండి, ఇది ఎంతో విశిష్ఠమైనది. సమాజంలో మీ ప్రతిష్ఠ పెంచే విధంగా ఓ మంచి అవకాశం వస్తుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అవుతాయి. ఆర్థికంగా కూడా బాగుంటుంది. తలపెట్టిన శుభకార్యాలు విజయవంతంగా పూర్తవుతాయి. ఉన్నత ఉద్యోగం లభిస్తుంది. స్థిరచరాస్తులు వృద్ధి చెందుతాయి. సంతానపరంగా చిక్కులు ఏర్పడినా వాటిని అధిరోహించగలుగుతారు. సంతానానికి సంబంధించిన విద్యా విషయాలలో ఖర్చు చాలా ఎక్కువ అవుతుంది. ఇందుకు సంబంధించి రుణాలు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతంది. అడిగి అడగకుండానే ఋణాలు లభిస్తాయి. భూములు, ఇళ్ళు క్రయవిక్రయాలలో లాభపడతారు. వైరివర్గంతో సయోధ్య తాత్కలికంగా కుదురుతుంది. మధ్యవర్తిత్వం పరిష్కారాలు లాభిస్తాయి. మీ వ్యక్తిగత జీవితంలో అధికంగా జోక్యం చేసుకునే వాళ్ళకు ప్రాధాన్యత తగ్గించే వాళ్ళను ఎక్కడ వుంచాలో అక్కడే వుంచుతారు. పోటీపరీక్షలలో విజయాలు, ప్రభుత్వ ఉద్యోగం మొదలైనవి లాభిస్తాయి. రాజకీయ పదవీ ప్రాప్తి లభిస్తుంది. నూతన పెట్టుబడులు అనుకూలిస్తాయి. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజ చేసేటప్పుడు అభిషేకంలో మహాతీర్థం

పొడిని ఉపయోగించండి. వ్యవసాయదారులకు శ్రమకు తగిన ఫలితం ప్రత్యక్షంగానో, పరోక్షంగానో లభిస్తుంది. పాత శత్రువులు మళ్ళీ తెరమీదకు వస్తారు. నిష్కారణమైన నిందలు, అపోహలు, ఆరోపణలు మానసిక ఒత్తిడికి కారణం అవుతాయి. చెప్పుడు మాటలు నమ్మవద్దు. ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా నిజాలు నిర్ధారించుకోండి. మీకు మేలు జరుగుతుంది. అపార్థాలు, అపోహలకు దూరంగా వాస్తవాలు గ్రహించడానికి ప్రయత్నించండి. మీకు మేలు జరుగుతుంది. ఇసుక నుండి తైలం తీయవచ్చు, ఇష్టంలేని వ్యక్తుల నుండి ప్రేమాభిమానాలు సాధించడం వల్ల కానిపని అని గ్రహిస్తారు. కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కొంతకాలం రక్తసంబంధీకులతో విభేదాలు చోటు చేసుకుంటాయి. ఆరోగ్యపరమైన సమస్యలు రావచ్చు. మనోనిగ్రహంతో కఠినమైన క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని ఓ గాడిలో పెడతారు. సంవత్సర ద్వితీయార్ధంలో వెన్ను నొప్పి బాధిస్తుంది. ఆరావళి కుంకుమ, శ్రీ లక్ష్మీచందనంతో అమ్మవారిని పూజచేయండి, మంచిఫలితాలు ఉంటాయి. స్త్రీలతో విభేదాలు, స్త్రీ అనారోగ్యం ఇబ్బంది కలుగజేస్తాయి. మంచి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి. ధనం లేని కారణంగా వాటిని పూర్తిగా వినియోగించుకోలేరు. అందరినీ ధిక్కరించి, స్వతంత్రించి ఒక శుభకార్యాన్ని పూర్తిచేయ గలుగుతారు. విందులు, వినోదాలు, పిక్నిక్‌లు చెప్పదగినవి కావు. దూరప్రాంతం నుండి చెప్పుకోదగిన లేఖలు వస్తాయి. మందుల వ్యాపారాలు, వైద్యులు, లోహపు వ్యాపారులకు, చేతివృత్తుల పనివారికి, విద్యారంగంలో ఉన్నవారికి, పరిశోధనారంగంలో ఉన్న వారికి, ఆహారధాన్యాల వ్యాపారులకు, కూరగాయ వ్యాపారులకు ఈ సంవత్సరం అనుకూలంగా ఉంటుంది. సొంత మనుషుల ద్వారా ఆశించిన పనులు నెరవేరవు. దీనికి గాను మీరు మరొకరిని వెతుక్కోవలసి వస్తుంది. కోర్టు తీర్పులు అనుకూలంగా వచ్చినా ప్రయోజనాలు మాత్రం ఆలస్యంగా ఆచరణలోకి వస్తాయి. స్వీయ రక్షణకు సంబంధించిన ఆయుధాలకు లైసెన్సులు మంజూరు అవుతాయి. విలాసవంతమైన వస్తువులు కొనుగోలు చేస్తారు. విదేశాల నుండి వచ్చిన ధనంతో ఉమ్మడిగా విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఈ విషయం పట్ల సన్నిహితులతో భేదాభిప్రాయాలు వస్తాయి. అసూయ నెలకొంటుంది. ఎవరు చెప్పినా వినని మొండివాళ్ళు మీ మాట వినడం బంధువులలో ఆశ్చర్యం నెలకొంటుంది. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన దొర్లిన ఒక పొరపాటును రహస్యంగా చక్కబెడతారు. మిత్రుల సహకారం, ప్రోత్సాహం వల్ల మీలో నిద్రాణమైన ప్రతిభా పాటవాలు వెలికి వస్తాయి. అది మీకు మానసికంగా ఎంతో ఉత్సాహం కలిగించే అంశము. ఎ.టి.ఎం. కార్డులు, క్రెడిట్ కార్డులు మొదలైన ముఖ్యమైన వస్తువుల పట్ల జాగ్రత్త అవసరము. టి.వి. రంగంలో ఉన్నవారికి మంచి అవకాశాలు కలిసి వస్తాయి. ఆహార నియమాలు పాటించాలని నిర్ణయించుకుంటారు. వివాదాలకు, తగాదాలకు దూరంగా వుండాలని భావించినా కాలం అందుకు సహకరించదు. మీ మీద వచ్చిన ఆరోపణలకు సమర్థవంతంగా త్రిప్పికొడతారు. విదేశీయాన సంబంధమైన విషయాలు, విదేశాలలో చదువుకోవడానికి చేసే ప్రయత్నాలు, వ్యాపారాలు, గ్రీన్‌కార్డు మొదలైనవి లభిస్తాయి. శుభకార్యాలో విషయంలో మీ పంతం నెగ్గించుకుంటారు. కుటుంబంలో ఐకమత్యం లోపిస్తుంది. ఉద్యోగంలో ప్రభుత్వం కుతంత్రాలు ఫలించవు. మీ స్వయం కృతాపరాధాలే ఇబ్బందికి గురిచేస్తాయి. వృత్తి, వ్యాపార వ్యవహారాలలో విమర్శలు, ఇబ్బందులు ఏర్పడుతాయి. దురభ్యాసాలకు బానిసలైన సిబ్బంది వల్ల నష్టం కలుగుతుంది. శ్వేతార్క గణపతికి సుమంగళి పసుపు, సిద్ధగంధం, ఆరావళి

కుంకుమతో పూజ చేయండి, వాస్తుదోషాలు నశిస్తాయి, సానుకూల ఫలితాలు వస్తాయి. రాజకీయంగా అనుకూలంగా ఉంటుంది. సామాజిక సేవా కార్యక్రమాలలో మంచి పేరు వస్తుంది. మీ మీద ఆధారపడిన అనేకమందికి న్యాయం చేస్తాను అనుకుంటారు. మీ పరపతి వల్ల మీ వాళ్ళకు ప్రభుత్వపరమైన స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వపరమైన స్కీమ్‌ల ద్వారా లబ్ధి చేకూరుతుంది. అయినవాళ్ళ విషయంలో అతిజోక్యం చేసుకుంటారు. అందుకు తగిన మంచి ఫలితాలు వస్తాయి. సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి, కోట్లకొద్దీ ధనం సంపాదించి అష్టైశ్వర్యాలు అనుభవిస్తున్న ఈ పరిస్థితిలో, ఈ శుభసమయంలో మీ ఉన్నతిని చూసి పొంగిపోయే ఓ ఆత్మీయుడు శాశ్వతంగా ఆకస్మికంగా ఈ లోకం విడిచి వెళ్ళిపోవడం మీ మానసిక వేదనకు కాణం అవుతుంది. వైరాగ్యం, నైరాశ్యం, నిరుత్సాహం ఆవరిస్తాయి. ఆర్ట్ గ్యాలరీలు, బ్యూటీ పార్లర్‌లు, అలంకార సంబంధిత వ్యాపారాలు లాభిస్తాయి. కొందరికి ఇతరుల మీద ద్వేషం మీ మీద అభిమానంగా మారి సహాయపడతారు. ప్రత్యర్థివర్గాన్ని కారణం చూపి ఇతరుల నుండి లాభం పొందుతారు. సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలగిపోవడానికి సర్పదోషనివారణా చూర్ణముతో సర్వరక్షాచూర్ణము కలిపి స్నానం చేయండి (తలస్నానం చేయరాదు). సంవత్సర ద్వితీయార్థంలో సాంకేతికపరమైన విద్యారంగంలో రాణిస్తారు. అత్యున్నత సాంకేతిక విద్యను అభ్యసించడానికి అవకాశాలు కలిసివస్తాయి. సంతానపరమైన విషయాలు సజావుగా ఉన్నప్పటికీ కుమార్తె లేక కుమారుడి విషయంలో సమస్యలు ఏర్పడుతాయి. వ్యాపారంలో లాభాలు సంతృప్తికంగానే ఉంటాయి. రాజకీయ నాయకులు జోక్యం కూడా అనివార్యం అవుతుంది. సొంత విషయాలలో, వ్యాపార విషయాలలో మీతో చర్చించకుండ మీ భాగస్వాములు స్వతంత్రపు నిర్ణయాలు తీసుకుంటారు. సాహిత్య, కళా, విద్య, పరిశోధన రంగాల్లో చేసిన కృషికి, చేస్తున్న కృషికి తగిన గుర్తింపు, గౌరవం, కీర్తి లభిస్తాయి. అవార్డులు కూడా లభిస్తాయి. ఆపదలు తప్పుకుంటే మిగిలేది అదృష్టమేనని గ్రహించండి. స్థిరాస్తుల వ్యవహారాలలో పెద్దలు మీకు అనుకూలంగా వ్యవహరిస్తారు. స్పెక్యులేషన్స్, సేల్స్ ఈ సంవత్సర ప్రారంభంలో ఎక్కువ ఆసక్తి కలుగజేస్తాయి. మనస్సు ఎంత వద్దనుకున్నా ఆ మార్గాలవైపే లాగుతుంది. ప్రభుత్వరంగంలో పనిచేసిన వారికి డిప్యుటేషన్ మీద మంచి స్థానం లభిస్తుంది. ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ, సాంకేతిక విద్యల్లో రాణిస్తారు. చాలా సందర్భాలలో కృషి ఫలిస్తుంది. దైవం అనుగ్రహించాడు, మానవత్వం అక్కడక్కడ మిగిలి వుంది అని ఋజువు చేసే విధంగా కొన్ని సంఘటనలు జరుగుతాయి. విద్యార్థినీవిద్యార్థులు జ్ఞానచూర్ణాన్ని సేవించడం, సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించడం, మేధాదక్షిణామూర్తి రూపును మెడలో ధరించడం వలన మంచి ఫలితాలు పొందగలుగుతారు. సినీ,కళా, పరిశ్రమలో ఉన్నవారికి పరిస్థితులు అంత అనుకూలంగా లేవు. ఒకచోట భూమి అమ్మి వేరేచోట భూమిని కొంటారు. ఇది మీకు లాభించే అంశంగా మారుతుంది. న్యాయబద్ధంగా మీకు రావలసిన ఆర్థిక ప్రయోజనాలను కోర్టు ద్వారానే సంపాదించుకో గలుగుతారు. కుటుంబసభ్యులకు బంగారు ఆభరణాలు కొని ఇవ్వాలనే మీ కోరిక నెరవేరుతుంది. తనఖాలో ఉన్న డాక్యుమెంట్స్ విడిపిస్తారు. సమాజంలో అఖండఖ్యాతి లభిస్తుంది. ఈ సంతోష సంబరాలను మీరు ఆస్వాదించలేరు. ముఖ్యులతో పరిచయాలు పెరుగుతాయి. సమాజంలో ఉన్నతవర్గాన్ని శాసించే స్థాయికి ఎదుగుతారు. గతంలో కొనుగోలు చేసిన స్థిరాస్తుల విలువ పెరుగుతుంది. ఎక్కడైతే ఆస్తుల విలువ తగ్గుతుందో, దానిని పట్టుకుని వేలాడకుండా

వదిలివేస్తారు. నష్టాల ఖాతాలోకి నెట్టివేస్తారు. మీరు కలలు కన్న గమ్యాన్ని చేరుకుంటారు. మీపై వచ్చిన ఆరోపణలకు వివరణ ఇవ్వరు. దృష్టి మరల్చే ప్రయత్నం చేసి విజయం సాధిస్తారు. మీపై వచ్చిన ఆరోపణలు నిందలు మరుగునపడతాయి. భాగస్వాముల విషయములో తెగతెంపులు చేసుకుంటారు. కానీ ఇది ఒక్కటే అంతిమ పరిష్కారం కాదు. కోర్టుతీర్పుల వల్ల నామమాత్రపు ప్రయోజనాలు దక్కవచ్చు. కీలకమైన కోర్టుతీర్పులు మీకు అనుకూలిస్తాయి. తెల్లజిల్లేడు వత్తులతో అష్టమూలికాతైలం కలిపి దీపారాధన చేయండి. బాధ్యతలు నెరవేర్చడానికి భూములు అమ్మి, నూతన స్థిరాస్తులు కొనుగోలు చేసుకుంటారు. మన ప్రయత్నంతోపాటు అదృష్టం దైవానుగ్రహం ఉండాలన్న సంగతి స్పష్టంగా రుజువు అవుతుంది. అతిజోక్యం విషయ వ్యవహారాలలో తగ్గించుకుంటారు. గతంలో విభేదించిన విషయాలను ప్రస్తుతం సమర్ధించవలసి వస్తుంది. సొంతవాళ్ళ మీద ఎక్కువగా ఆధారపడవద్దు. వాస్తవాలు గ్రహించి నిర్ణయాలు చేయండి. అపోహలతో చేసే నిర్ణయాలు నష్టం కలిగిస్తాయి. వస్తు, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వండి. వ్యాపారంలో రొటేషన్‌లో, లాభాలు బాగుంటాయి. ఖర్చులు అధికం అవడం వల్ల లాభాలు పెద్దగా కనపడవు. కాంట్రాక్టులు, సబ్‌కాంట్రాక్టులు, లైసెన్స్‌లు, లీజు పొడిగించే వంటి అంశాలు కొంత వివాదస్పదం అవుతాయి. ప్రతి చిన్న విషయానికి పలుకుబడి ఉపయోగించవలసి వస్తుంది. సానుకూల ఫలితాలు వస్తాయి. పంతాలకు పట్టింపులకు పోకుండా చర్చలలో చాలా సమస్యలు పరిష్కరించుకుంటారు. సంవత్సర ద్వితీయార్ధంలో ప్రభుత్వపరంగా చిక్కులు రావచ్చు. పన్నులు వసూలు చేసే అధికారులు వ్యక్తిగత ద్వేషం పెంచుకుంటారు. అయితే మీ పోరాటపటిమ మంచి ఫలితాన్ని ఇస్తుంది. ప్రభుత్వపరంగా రావలసిన రాయితీలు బిల్స్ సానుకూల ఫలితాలను ఇస్తాయి. విలువైన పత్రాలు, డాక్యుమెంట్స్ చోరికి గురి అయ్యే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. సమాజంలో ఉన్నతస్థానాలలో ఉన్న వ్యక్తులతో కలిసి పనిచేస్తారు. సమాజంలో స్త్రీల వల్ల కొన్ని ఉపయోగాలు ఏర్పడుతాయి. చాలా మంది మీ పట్ల నమ్మిక కలిగి వాళ్ళ సమస్యలు చెప్పుకుంటారు. వాళ్ళ సమస్యలు పరిష్కరించి స్త్రీల దగ్గర ఒక నమ్మికను ఏర్పర్చుకోగలుగుతారు. దూరప్రాంతీయానం లాభిస్తుంది. దూరప్రాంతంలో విద్య అభ్యసించ గలుగుతారు. వైవాహిక సంబంధమైన ఇబ్బందులు ఏదుర్కొంటున్న వారు చట్టపరంగా విడిపోవడం అనివార్యం అవుతుంది. ప్రేమ వివాహాలు కలిసిరావు. పున:వివాహం కొరకు ప్రయత్నించే వారికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. **ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం అఘోరపాశుపత హోమం చేయాలి, రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణం లేదా రూపు ధరించాలి.** సహోదరసహోదరీ వర్గానికి రహస్యంగా మీరు చేసిన ఆర్థిక సహాయం కొందరి తప్పుల వల్ల బయటపడుతుంది. ఈ కారణం వల్ల గృహంలో అశాంతి ఏర్పడుతుంది. చేతగాని వాళ్ళకు, ఎందుకూ పనికిరాని వాళ్ళకి, సోమరిపోతులకు మీరు వివరణ ఇచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. స్నేహితులతో కలిసి చేసే చిన్నచిన్న వ్యాపారాలు చక్కగా కలిసి వస్తాయి. స్నేహబంధాల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుంది. విందు. వినోదాలు అధికం అవుతాయి. వృత్తి,ఉద్యోగాలపరంగా మంచి పరిణామాలు ఎదురవుతాయి. మానసిక సంతోషం కలుగుతుంది. ఈ సంవత్సరం ప్రథమార్ధం, ద్వితీయార్ధం రెండూ అనుకూలంగా ఉన్నాయి.

**స్త్రీలకు ప్రత్యేకం :-** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం అనుకూలంగా ఉంది.



www.mulugu.com

మీ పలుకుబడి, గుడ్‌విల్ సమాజంలో మంచి వ్యక్తిగా నమ్మకాన్ని ఏర్పరుస్తుంది. ఆ నమ్మకమే అనేక విషయాల్లో మీ విజయానికి, లాభాలకు కారణమవుతుంది. ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ కప్పుసాంబ్రాణితో ధూపం వేయండి. ప్రేమ వివాహాలపట్ల మీకున్న సదాభిప్రాయం పూర్తిగా పోతుంది. జీవితభాగస్వామి నిరంకుశ ధోరణి, ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం, శాడిస్టులాగా ప్రవర్తించడం, బానిసాలాగ చూడడం మీకు ఏమాత్రం విలువ ఇవ్వకపోవడం, మీ కాపురంలో ఇతరుల జోక్యం ఇవన్నీ మీ మానసిక వేదనకు కారణమవుతాయి. మానసిక వేదనకే కాదు కఠినమైన నిర్ణయాలకు కూడా కారణమవుతుంది. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు. మీరంటే ఏమిటో తెలుసుకునేలా చేస్తారు. శాశ్వతంగా విడిపోవడానికి నిర్ణయించుకుంటారు. ఇది కొంతమందికి మాత్రమే వర్తిస్తుంది. అందరికీ కాదు. అన్ని విషయాల్లో విజయం సాధించి, శక్తి సామర్థ్యాలతో, ఐశ్వర్యంతో, అధికారంతో, పొలిటికల్ పవర్‌తో ఈ సమాజానికి సమాధానం చెప్పాలని నిశ్చయించుకుంటారు. అదే కోణంలో మీరు విజయం సాధిస్తారు. పొగిడిన వాళ్ళని దూరంగా పెడతారు, విమర్శించిన వాళ్ళని దగ్గరగా తీసుకుంటారు. అనంతకాలచక్రం ఎవ్వరి కోసం ఆగదని గ్రహిస్తారు. ఆరావళి కుంకుమ, శ్రీ లక్ష్మీచందనంతో అమ్మవారిని పూజచేయండి, మంచిఫలితాలు ఉంటాయి. కొంతమంది వివాహ సంబంధమైన విషయాల్లో పెద్దవాళ్ళను ఎదురించి, స్వంత నిర్ణయాలు తీసుకుంటారు. మీ ఉద్యోగం, మీ సంపాదన చాలా మందికి మీకంటే ఎక్కువ ఇష్టాన్ని కలిగిస్తాయి. వాళ్ళ చూపులు మీ హ్యాండ్‌బ్యాగ్ మీదనే ఉన్నాయని గ్రహించండి. మీ తెలివితేటల్ని, ధైర్యాన్ని, శక్తి సామర్థ్యాలను చాలా గౌరవంగా, హుందాగా ప్రదర్శించండి. అప్పుడే సమాజం మీకు లొంగుతుంది. వంగి మీకు నమస్కారాలు చేస్తుంది. సంతానం లేని వారికి సంతానప్రాప్తి కలుగుతుంది. మీ చేతుల మీదుగా శుభకార్యాలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం కోసం శ్రమించి అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులు, ఓ చిన్నవర్గం తప్ప అందరినీ ఒకేతాటి పైకి తీసుకుని రాగలుగుతారు. విద్య సంబంధమైన విషయాలు చక్కగా అనుకూలిస్తాయి. ప్రభుత్వపరంగా నిర్వహించే పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. ప్రైవేట్ కంపెనీల్లో కూడా మంచి అవకాశాలు వస్తాయి. ఇతరుల ప్రోత్సాహంతో ఉన్నత విద్య అభ్యసిస్తారు. మీరు అనుకున్న వ్యక్తి దగ్గరవుతారు. వివాహాది శుభకార్యాల విషయం వివాదస్పదం అవుతుంది. ఇందులో ఎవరిని బాధ్యులు చేసే అవకాశం ఉండదు. మీ స్వయంకృషి వల్ల, శక్తి సామర్థ్యాల వల్ల ఓ ప్రతిష్ఠాత్మకమైన ఉద్యోగాన్ని సంపాదిస్తారు. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. స్థిరచరాస్తులు కొనుగోలు చేస్తారు. వ్యాపారంలో మంచి లాభాలు ఉంటాయి. సంతాన సంబంధమైన విషయాలలో పురోగతి బాగుంటుంది. విదేశాలలో చదువుకునే అవకాశం, ఉద్యోగం చేసే అవకాశం లభిస్తాయి. ఐ.ఐ.టి, మెడిసిన్ సీటు లభిస్తాయి. పీజి సీటు కూడా లభిస్తుంది. పై అధికారుల అభిమానాన్ని పొందగలుగుతారు. కార్యాలయంలో, వ్యాపార ప్రదేశంలో, గృహంలో మీదే అంతిమ నిర్ణయం అవుతుంది. అవివాహితులైన స్త్రీలకి వివాహం కుదురుతుంది. మంచి సంబంధం వస్తుంది. మీరు ఆస్తులు అమ్మిన తరువాత వాటి విలువ పడిపోతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఒడిదుడుకులు ఉన్నా నష్టాలు రాకుండా అధిగమించగలుగుతారు. నిర్మాణ సంబంధమైన విషయాల్లో నాణ్యతకు ప్రాధాన్యతను ఇస్తారు. లాభాలు తగ్గినా ఫర్వాలేదని భావిస్తారు. ఇందుకు విరుద్ధంగా మీ

భాగస్వాముల నిర్ణయాలు మీకంతగా రుచించవు. సంస్థ గుడ్‌విల్‌ను పెంచుకుంటే శాశ్వతమైనటువంటి దీర్ఘకాలికమైనటువంటి ఫలితాలను పొందగలుగుతామని మీ అంచనా, క్వాలిటీతో పనిలేకుండా అయినంతవరకు డబ్బులు దండుకుందాము అని భావించే మీ భాగస్వాములను దూరంగా ఉంచాలని నిర్ణయం తీసుకుంటారు. ఎవరూ మీ మాటకు ఎదురు చెప్పలేని పరిస్థితి ఏర్పడుతుంది. రాజకీయంగా చాలా బాగుంది. ప్రజలలో మంచి ప్రఖ్యాతి ఏర్పర్చుకోగలుగుతారు. మీ శత్రువర్గం మీద ఆధిక్యత లభిస్తుంది. నూతన వ్యాపారాలు, టెండర్లు, లీజులు, లైసెన్సులు, కోర్టుతీర్పులు మొదలైనవి కలిసి వస్తాయి. సంతానాన్ని క్రమశిక్షణలో పెట్టడానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తారు. వాళ్ళు ఎలాంటి దురలవాట్లకు లోనవకుండా మీ శక్తివంచన లేకుండా శ్రమిస్తారు. పాత రుణాలు తీర్చివేస్తారు. ప్రభుత్వపరంగా రావాల్సిన ఆర్డర్లు చేతికి అందుతాయి. లీజులు, సబ్‌కాంట్రాక్టులు లాభిస్తాయి. చేతివృత్తులు, అలంకార సంబంధమైన వ్యాపారాలు, వస్త్ర వ్యాపారాలు మధ్యమంగా వుంటాయి. నూనె, ఆహారధాన్యాలకు సంబంధించిన వ్యాపారాలు చాలా బాగుంటాయి. ఫైనాన్స్ వ్యాపారం చేయదగినది కాదు. మధ్యవర్తుల వల్ల కొంత నష్టపోతారు. సహోదర, సహోదరీ వర్గంతో సంబంధాలు మెరుగుపడతాయి. మీ మనసులో ఉన్న అభిప్రాయాన్ని తెగించి చెప్పేస్తారు. హనుమాన్ వత్తులతో, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. కోర్టుతీర్పులు అనుకూలంగా వుంటాయి. అవి అమలు కావడానికి సమయం పడుతుంది. మానసికంగా మీరు అశాంతి కలిగించే విధంగా కొందరు వ్యక్తులు ప్రవర్తిస్తారు. అతికష్టం మీద ఈ మానసిక ఒత్తిడి నుండి బయటపడతారు. నూతన కంపెనీ ఏర్పాటు కోసం మీ దగ్గర డబ్బులు ఉన్నప్పటికీ బ్యాంకు రుణాలు చేస్తారు. వ్యాపార విస్తరణ బాగుంటుంది. ఉద్యోగ సంబంధమైన విషయాలు ప్రమోషన్లు కూడా అనుకూలంగా ఉన్నాయి. మొత్తం మీద ఈ సంవత్సరం బాగుంటుంది.

**శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతకంలో ఉన్న విశేషాలను, దోషాలను తెలుసుకోండి.**
**నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 8466932224, 8466932225**


## సరస్వతీ తిలకం



జ్ఞాన వృద్ధికి, విద్యారంగములో విజయప్రాప్తికి, జ్ఞాపకశక్తి వృద్ధికి, సరస్వతీ కటాక్షమునకు ధరించే కుంకుమ! ఈ సరస్వతీ తిలకము విద్యార్థినీ, విద్యార్థులే కాక పెద్దవారుకూడా ధరించదగినది. అష్టద్రవ్యములు, సరస్వతీ తైలము, ఆవు నెయ్యి మొదలైన వాటితో మూలా నక్షత్రము శుక్రవారము నాడు సరస్వతీ హోమము 7 రోజులు చేసి ఆ హోమ భస్మమును కుంకుమ రాళ్ళతో, సరస్వతీ ఆకుపొడి, పసరు, విష్టిచెట్టు చూర్ణముతో మిశ్రమము చేయుట జరుగుతుంది. ఈ విధంగా తయారుచేసిన సరస్వతి కుంకుమను 27 రోజులు విధి విధానాన్ని అనుసరించి నిలువచేయడం జరుగుతుంది. తదుపరి దీనిని ధరించిన మంచి ఫలితాలు, మానసిక ప్రశాంతత ఏర్పడుతుంది.



www.mulugu.com



# 2023-2024 లో మీనరాశి ఫలితములు

| ఆదాయం - 08 | వ్యయం - 11 | రాజ - 01 | అవ - 02 |
|---|---|---|---|

**పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు, రేవతి, 1,2,3,4 పాదముల యందు పుట్టిన వారు "ది,దు,శ్యం,ఝా,దా,దే,దో,చా,చి" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మీనరాశికి చెందినవారు.**

## 2023- 2024 సంవత్సర ఫలితములు

ఈ రాశి వారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. లగ్న ద్వితీయ స్థానాలలో గురురాహువుల సంచారం, సప్తమ అష్టమస్థానాలలో కేతుగ్రహ సంచారం, వ్యయస్థానంలో శనిగ్రహ సంచారం, రవిచంద్ర గ్రహణాలు, గురుశుక్రమౌఢ్యమిలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. మీన రాస్యాధిపతియైనటువంటి గురువు బిందుప్రస్థార అష్టకవర్గులో నాలుగు బిందువులతో, శుక్రుడు ఐదు బిందువులతో, శని నాలుగు బిందువులతో మంచి బలం కలిగి ఉన్నారు. అనేకమందితో నూతనమైన వ్యవహారాలు వ్యాపారాలు లాభిస్తాయి. ఆశపెట్టుకున్న వ్యక్తులు మిమ్మల్ని ఆదుకుంటారు. ఎంతోమందికి మీరు అభయహస్తం ఇస్తారు. కొంతమంది విద్యాభ్యాసం కోసం మీ స్వార్జితాన్ని విరాళంగా అందజేస్తారు. వ్యాపారవ్యవహారాలు ఊహించిన దానికంటే ఎక్కువగా పెరుగుతాయి. అయితే ప్రతిదానికి అధిక కష్టం చేయాల్సిన పరిస్థితులు గోచరిస్తున్నాయి. ఉన్నత చదువుల కోసం చేసే ప్రయత్నాలు సఫలీకృతమవుతాయి. విదేశాలలో స్థిరపడాలనుకునే వారికి గ్రీన్‌కార్డు, వీసా లభిస్తాయి. మానసిక ఒత్తిడిని కలిగి ఉంటారు. జీవితభాగస్వామితో విభేదాలు ఏర్పడే అవకాశాలు ఉంటాయి, జాగ్రత్త వహించండి. ఆధ్యాత్మికపరమైన, పురాణాలు, ఇతిహాసాలు చదువుకోవాలనే ఆసక్తి కలుగుతుంది. ఎటువంటి పరిస్థితులలోనైనా పోటీ లేకుండా అందరిని పక్కకు జరుపుకుంటూ వెళ్ళిపోవాలన్న మీ ఆలోచనా విధానం మూడొంతులు ఫలిస్తుంది. కృషికి తగిన విధంగా ఫలితాలు వస్తాయి. వృత్తి,ఉద్యోగాలపరంగా అభివృద్ధి కనిపిస్తుంది. రావాల్సిన ధనం వసూలు అవుతుంది. అన్యభాషలను నేర్చుకునే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉన్నతవిద్యను అభ్యసిస్తారు. కొన్ని సందర్భాలలో చదివిన చదువుకు, చేసే ఉద్యోగానికి సంబంధం ఉండదు. విద్యా సంబంధమైన విషయాలు, విదేశీయాన సంబంధమైన విషయాలు, వివాహాది శుభకార్యాలకు సంబంధించిన విషయాలు సానుకూలపడతాయి. ఈ రాశికి చెందిన భార్యాభర్తల మధ్య ఓర్పు, సహనం చాలా అవసరం. వివాదాలకు ఎంత దూరంగా ఉంటే మరింత మంచిది. పరస్పరం అర్థం చేసుకునే పరిస్థితి నెలకొల్పుకోవాలి. నాగసింధూరం ప్రతిరోజూ నుదుటన ధరించడం వలన నరదిష్టి, నరఘోష తొలగిపోతుంది, జనాకర్షణ ఏర్పడుతుంది. భార్యాభర్తల మధ్య సంబంధాలను తెగతెంపులు చేసేవారు

ఉంటారు. అలాంటి వాళ్ళపట్ల జాగ్రత్త వహించండి. ఉన్నతస్థానాలలో ఉన్నవాళ్ళు, స్నేహితులు, మీరు నమ్మినవాళ్ళు మీకు నమ్మక ద్రోహం చేస్తారు. ఎవరిని నమ్మాలో ? ఎవరిని నమ్మకూడదో ? బేరీజు వేసుకోవడం కష్టతరం అవుతుంది. పూర్వీకుల ఆస్తిపాస్తులు న్యాయపరంగా మీకు చెందవలసిన ఆస్తి మూడు వంతులు మీ చేతికి అందుతుంది. మిగిలిన ఒకవంతు మొత్తం కాజేయాలని సంకల్పించిన వారు దక్కించుకుంటారు. ఆస్తి కోసం, ధనం కోసం తల్లిదండ్రులతో కూడా విరోధం కల్పించే ప్రయత్నం చేస్తారు. లాటరీలు, క్రికెట్ బెట్టింగ్‌లు పనికిరావు. మోసపూరిత డాక్యుమెంట్ల వల్ల, దొంగ స్వామీజీల వల్ల, నకిలీ వస్తువుల వల్ల నష్టపోయే అవకాశం ఉంది. మీరు నిర్ణయం తీసుకుని సంతకం చేసేటప్పుడు ఒకటికి నాలుగుసార్లు ఆలోచించి సంతకం చేయండి. ఫర్నిచర్ వ్యాపారం, ఫాస్ట్‌ఫుడ్ వ్యాపారం, బేకరీలు, హాస్టల్ మొదలైనవి అనుకూలంగా ఉంటాయి. వృత్తి, ఉద్యోగాలపరంగా అభివృద్ధి బాగుంటుంది. సంతాన పురోగతి బాగుంటుంది. వారు మెరిట్ మార్కులు సాధిస్తారు. లైసెన్సులు, లీజులు పొడిగించబడతాయి. మీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలు, సేవాసంస్థలు, అనాథాశ్రమాలు సానుకూలంగా ఉంటాయి. మంచిపేరు వస్తుంది. మీరు చేసిన పోరాటం వల్ల కొంతమంది వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్ వస్తుంది. ఉద్యోగంలో స్థానచలనం తప్పకపోవచ్చు. అయినప్పటికీ మీ ఉనికిని కాపాడుకోగలుగుతారు. పూజలలో, శుభకార్యాలలో సుగంధసిద్ధగంధాక్షింతలను ఉపయోగించండి. నూతన గృహం, వాహన యోగం గోచరిస్తుంది. వ్యక్తిగత జాతకం ప్రధానమైనది. దాని ప్రకారమే జీవితం నడుస్తోంది. భార్యవైపు బంధువులతో విభేదం ఏర్పడే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. బంధువులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్త అవసరం. స్థలాలు కొన్ని చోట్ల అమ్మిన వేరొక చోట కొనుగోలు చేస్తారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సేవాకార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఇంటాబయటా కొంతవరకు అనుకూలంగా వుంటుంది. వృత్తి,వ్యాపారాలలో లాభాలు పొందుతారు. బిజినెస్ మేనేజ్‌మెంట్, ఐ.టి రంగాలలో సాఫ్ట్‌వేర్ రంగాలలో రాణిస్తారు. పూర్వీకుల ఆస్తిపాస్తులకు సంబంధించిన అంశాలు అసంతృప్తిని కలుగజేస్తాయి. సంతాన పురోగతి బాగుంటుంది. సంతానం వల్ల కుటుంబానికి ప్రాధాన్యతనిస్తారు. సంవత్సర ప్రథమార్థంలో ఆత్మీయులు మిత్రులు సహచరులు అన్నివిధాలుగా సహాయపడతారు. నూతన వృత్తి, ఉద్యోగ బాధ్యతల్ని సక్రమంగా నిర్వహిస్తారు. ఇతరుల ప్రమేయాన్ని అరికడతారు. కొత్త బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నారని ఆరోపణలు, అపనిందలు వచ్చే అవకాశం ఉంది. అన్నింటికి మీ శక్తిసామర్థ్యాలే జవాబు అవుతాయి. మామూలు ప్రమిదలతో దీపారాధన చేయటం కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేయటం వలన లక్షరెట్లు ఎక్కువ ఫలితం కలుగుతుంది. నూతన పదవిప్రాప్తి వుంది. గృహయోగం, వాహనయోగం కలుగుతుంది. ఈ సంవత్సరము వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహించండి. సెల్ఫ్‌డ్రైవింగ్ పనికిరాదు. అత్యున్నత సాంకేతిక విద్యకు సంబంధించి మీరు చేసే ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయి. విదేశాలలో ఉద్యోగప్రయత్నాలు చేసే వారికి అనుకూలమైన కాలం. స్త్రీలతో ఏర్పడిన విభేదాలు చాలా విషయాలలో వ్యతిరేక ప్రభావం చూపిస్తుంది. విభేదాలు సమసిపోవడానికి మీరు చేసే యత్నాలు ఫలించవు. స్టేషనరీ, రవాణా సంబంధమైన, ఆహార సంబంధమైన అలంకార సంబంధమైన వ్యాపార వ్యవహారాలు బాగుంటాయి. అలాగే లాయర్లకు, పోలీసు అధికారులకు వృత్తిపరంగా మంచి పేరుప్రఖ్యాతులు లభిస్తాయి. వ్యాపారంలో భాగస్వాములు

మోసం చేస్తారు. నష్టాలు అంటగట్టకపోయినా లాభాలు మాత్రం తుడిచి వేస్తారు. సామాజిక పరిస్థితుల దృష్ట్యా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మిన్నకుంటారు. గతంలో మీ జీవితభాగస్వామి పేరు మీద కొనుగోలు చేసిన భూమికి మంచి ధర వస్తుంది. మంచి ధరకు అమ్మి వేరే చోట వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు. పెద్దల ఆరోగ్యం గురించి కొంత ఆందోళన ఎదురవుతుంది. జీవితభాగస్వామి ఆరోగ్య విషయంలో మానసిక ఒత్తిడి తరుచుగా విసుగు కలిగించవచ్చు. జాగ్రత్త వహించండి. అవివాహితులైన వారికి వివాహం జరుగుతుంది. సంతానం లేనివారికి సంతానప్రాప్తి, పునర్వివాహ ప్రయత్నాలు చేసే వారికి ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయి. నిరుద్యోగులైన విద్యావంతులకు ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆకస్మిక ఉద్యోగప్రాప్తి, ఏ విషయంలోనూ మీ అభిప్రాయాలు తెలియకుండా ఎదుటి వాళ్ళ వ్యూహం గ్రహించి ఎత్తులకు పై ఎత్తులు వేస్తారు. మీ ప్రయోజనాలు కాపాడుకుంటారు. సర్పదోషాలు మరియు గ్రహాల వలన కలుగు బాధలు తొలగిపోవడానికి సర్పదోషనివారణా చూర్ణముతో సర్వరక్షాచూర్ణము కలిపి స్నానం చేయండి (తలస్నానం చేయరాదు). ప్రతికూల గ్రహస్థితి కారణం చేత శత్రువర్గం మీపై దుష్ప్రచారం కొనసాగిస్తారు. వీళ్ళలో మీరు ఊహించని వ్యక్తులు కూడా ఉంటారు. ఆశ్చర్యపోవడం మీ వంతు అవుతుంది. అయితే విమర్శలను పట్టించుకోకుండా నడుచుకుంటారు. సమయం వచ్చినప్పుడు దెబ్బతీయాలని నిర్ణయించుకుంటారు. ఒకానొక రోజున మీ చేతికి అవకాశం వస్తుంది. మీపై దుష్ప్రచారం చేసేవారికి రావాల్సిన రాజకీయ పదవి రాకుండా చేస్తారు. మీతో వైరం పెట్టుకుంటే ఏమి జరుగుతుందో మీ వాళ్ళందరికీ తెలిసివస్తుంది. నిష్కారణమైన ద్వేషానికి తగిన మందు వేయకపోతే లాభం లేదు అనుకొని మీ ప్రతాపం చూపిస్తారు. లోహపు వ్యాపారులకు, ఆహారధాన్యాల వ్యాపారులకు, వస్త్ర వ్యాపారులకు కాలం కలిసి వచ్చే విధంగా ఉంది. సంవత్సర ప్రథమార్ధం కన్నా ద్వితీయార్ధం బాగుంటుంది. పన్నులు వసూలు చేసే అధికారుల వల్ల ఇబ్బందిపడే అవకాశం ఉంది, అందుకు సంబంధించిన చిక్కులు, వేధింపులు కొంతకాలం బాధపెడతాయి. జాగ్రత్త వహించండి. వివాహాది శు భకార్యాలకు సంబంధించి మీరు చేసే ప్రయత్నాలు విసుగు పుట్టిస్తాయి. చిన్నచిన్న కారణాలతో సంబంధాలు తప్పిపోయినా దైవానుగ్రహం వల్ల మీ ప్రమేయం లేకుండానే ఆకస్మికంగా పెళ్ళి సంబంధం కుదురుతుంది. నానారకాలు అరిష్టాలు, చికాకులు పోవడానికి, శత్రుబాధలు, బాధలు నశించడానికి త్రిశూల్‌ని ఉపయోగించండి. ఇది అత్యంత శక్తివంతమైనది. పది రూపాయలు ఖర్చు అయ్యే చోట ఇరవై రూపాయలు ఖర్చుపెట్టి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సనాతన ధర్మసూత్రాల పట్ల ఆకర్షితులు అవుతారు. వాటిని ఆచరిస్తారు. దురభ్యాసాలకు దూరంగా, క్రమశిక్షణాయుతమైన వాతావరణంలో జీవించాలని నిశ్చయించుకుంటారు. అత్యంత సన్నిహితులతో తప్ప విందులు, వినోదాలు తగ్గిపోతాయి. మీలో వచ్చిన ఈ మార్పుకు కుటుంబసభ్యులు సంతోషిస్తారు. మీ సన్నిహిత మిత్రులు ప్రతి చిన్న విషయానికి ఆగడాలు పడడం మీ మనస్థాపానికి కారణం అవుతుంది. అభివృద్ధి సాధించడం కన్నా పనికిమాలిన వివాదాలు, గొడవలు ముఖ్యమని భావిస్తూ అనుకూలమైన కాలాన్ని వృథా చేసే మీ సన్నిహితులకు హితవు చెప్పడం మీకు తలకు మించిన భారం అవుతుంది. మీరు వెళ్ళి చేయలేని పనులను నిర్వహించడానికి అవసరమైన సన్నిహితులు కరువు అవుతారు. యూనియన్‌లను ఏర్పర్చడానికి అనుకూలమైన కాలం, కొనుగోలు, అమ్మకాల విషయాలు వాయిదా పడతాయి. వివాహాది శుభకార్యాలు

నిర్వహిస్తారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది. పోటీపరీక్షలలో ఘనవిజయం సాధిస్తారు. తద్వారా మంచి అవకాశాలు కలిసివస్తాయి. ఒకానొక సందర్భంలో మీ ఉద్యోగానికి సంబంధం లేని చదువుని ప్రారంభిస్తారు. ఇన్సురెన్స్ విషయంలో జాగ్రత్త వహించండి. అందుకు సంబంధించిన పత్రాలను కూడా భద్రంగా ఉంచండి. మేలు చేస్తారని మీరు భావించిన వ్యక్తులు మొహం చాటేస్తారు. కీడు చేస్తారని మీరు భావించిన వ్యకులు మేలు చేస్తారు. వ్యాపార సంబంధమైన విషయాలు నిశితంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటారు. మీ ఆలోచన మీ భాగస్వాములతో చెప్పి, వారిని ఒప్పించి మీరు చేసే నూతన వ్యవహారాల వల్ల లబ్ది పొందుతారు. స్త్రీ సంతానానికి సంబంధించిన విషయాలు సంతోషపెడతాయి. వాళ్ళ పురోగతి బాగుంటుంది. ఫిక్సెడ్ డిపాజిట్‌ల రూపంలో ధనాన్ని పొదుపు చేస్తారు. జీవితంలో ఇది మీరు అనుకున్న వ్యక్తులకు ఉపయోగించాలని ఆశిస్తారు. గడప గౌరమ్మ వాడేటప్పుడు ఇందులో సుమంగళీ పసుపు కలిపి ఉపయోగించండి. ఇతరుల బలవంతం మీద ఫైనాన్షియల్ స్కీమ్‌లో చేరుతారు. అందువల్ల కొన్ని చేదు అనుభవాలు ఏర్పడతాయి. ఆకస్మికంగా ఇంట్లో ఓ శుభకార్యాన్ని నిర్వహిస్తారు. మీ వ్యక్తిగత పరపతి పెరగడంతో పాటు శత్రువులు కూడా పెరుగుతారు. సమాజంలో ఓ స్థాయి కలిగిన వారు మీపై నిష్కారణంగా అసూయాద్వేషాలను పెంచుకుంటారు. మీ శత్రువుల ఆలోచనలు మీపై ఎటువంటి ప్రభావాన్ని చూపలేవు. ఉద్యోగపరంగా మీపై కక్ష్య సాధించాలనుకునే మీ పై అధికారికి స్థానచలనం కలగడంతో మీరు ఊపిరి పీల్చుకుంటారు. మరొకరి తరుపున మీరు లిఖితపూర్వకమైన అభ్యర్థనలు వ్రాయవలసి వస్తే తప్పించుకుపోవడమే ఉత్తమము. ఇతరులకు సంబంధించిన బరువు, బాధ్యతలు మీపై వేసుకోవడానికి ప్రయత్నించవద్దు. బంధువులకు సహాయం చేయడం వల్ల గృహంలో కొన్ని చికాకులు ఎదురవుతాయి. మీ సంతానం విషయంలో ముఖ్యంగా వారి చదువుల నిమిత్తం అధిక ధనం వెచ్చించవలసిన పరిస్థితి రావచ్చు. ప్రతిరోజూ హనుమాన్ సింధూర్ నుదుటన ధరించండి. పెండింగ్‌లో ఉన్న బిల్స్ చేతికి అందుతాయి. వాహనాన్ని మారుస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో, స్వామీజీల ప్రసంగాలలో చురుకుగా పాల్గొంటారు. మనోధైర్యం కోల్పోయే సంఘటనలు ధైర్యంగా ఎదుర్కోవడం మంచిది. వ్యాపారంలో అధునాతనమైన పద్ధతులను అవలంభించి మంచి అభివృద్ధిని సాధిస్తారు. చార్టెడ్ అకౌంటెంట్స్ వారికి ఈ సంవత్సరము బాగుంది. అయితే క్లయింట్స్ నిబద్ధత గురించి ఒకటికి నాలుగు సార్లు ఆలోచన చేయండి. విద్యార్థినీవిద్యార్థులకు ప్రొఫెసర్స్ వల్ల అన్యాయం జరుగుతుంది. రివాల్యుయేషన్స్, రికౌంటింగ్ లాభిస్తాయి. వీసా, స్టాంపింగ్‌కు వెళ్ళేవారికి అనుకూలమైన కాలం. ఆధునిక వ్యవసాయం పట్ల ఆసక్తి పెంచుకుంటారు. మీ అభిరుచికి తగిన విధంగా ఒక గార్డెన్‌హౌస్ ఏర్పాటు చేసుకుంటారు. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. ఈ రాశిలో జన్మించిన వారికి ప్రేమ వివాహాలు చెప్పదగినవి కావు. తాత్కాలిక వ్యామోహంలో జీవితాన్ని కష్టలపాలు చేసుకోవద్దు. అతికష్టం మీద ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది. ప్రాధాన్యతలేని సీటుకు తాత్కాలికంగా బదిలీ అవుతారు. ప్రభుత్వపరమైన ఉత్తర్వులు కాంట్రాక్టులు, మీ అంచనాల మేరకు ఫలిస్తాయి. మీరు కొన్న స్థిరాస్తుల విలువ అనూహ్యంగా పెరుగుతుంది. కానీ వాటిని అమ్మాలని ప్రయత్నించినప్పటికీ సాంకేతిక కారణాల వల్ల వాటిని అమ్మకం చేయలేరు. ఆరోగ్యపరంగా స్వల్ప జాగ్రత్తలు అవసరం. పార్శ్వపు నొప్పి

బాధించే అవకాశం ఉంది, జాగ్రత్త వహించండి. ఇ.ఎన్.టి. సమస్యలు రావచ్చు. అదనపు బాధ్యతలు స్వీకరించకూడదని నిర్ణయించుకుంటారు. గతంలో పాల్గొన్న క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అప్పటి పరిచయాలు సర్టిఫికెట్స్ ఇప్పుడు మీకు బాగా ఉపయోగపడతాయి. సమాజంలో పేరుప్రతిష్ఠలు కలిగిన రాజకీయ నాయకులతో సంబంధబాంధవ్యాలు పెరుగుతాయి. స్త్రీ సంతానం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. నీళ్ళ వ్యాపారం బాగుంటుంది. బ్యాంకు లావాదేవీలు చికాకుపరుస్తాయి. తోలు ఉత్పత్తులతో చేయు వ్యాపారాలు, తక్కువ వ్యవధిలో సాగే తాత్కలిక వ్యాపారాలు కలిసి వస్తాయి. వ్యక్తిగత, కుటుంబ ప్రతిష్ఠలను పెంచుకోగలుగుతారు. కారణాలు ఏమైనా కొంతమంది సన్నిహితులు దూరం అవుతారు. మరికొంత మంది సన్నిహితులు అవుతారు. **ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం అఘోరపాశుపత హోమం చేయాలి, సర్పదోష నివారణా కంకణం లేదా రూపు ధరించాలి.** కార్యాలయంలో రాజకీయాలు అధికం అవుతాయి. వర్గ సంబంధమైన రాజకీయాలు చోటుచేసుకుంటాయి. ఇతరుల సలహాలు నచ్చితే అమలు చేయండి. ఇతరులు సలహాలు చెప్పలేని వాతావరణం మాత్రం కల్పించవద్దు. పట్టుదలతో పాటు పట్టువిడుపులు కూడా మంచికి దారితీస్తాయి. మొత్తం మీద ఈ సంవత్సరం ప్రథమార్థం కన్నా ద్వితీయార్థం బాగుంటుంది.

**స్త్రీలకు ప్రత్యేకం :-** ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు కొంతవరకు అనుకూలంగా వుంటుంది. ప్రముఖ వ్యక్తుల చేతుల మీదుగా అవార్డులు స్వీకరిస్తారు. అవివాహితులైన స్త్రీలకు మంచి సంబంధం కుదురుతుంది. వివాహం జరుగుతుంది. క్రీడారంగంలో అనుకూలమైన ఫలితాలు సాధిస్తారు. ప్రతి విషయానికి ఇతరులపై అధికంగా ఆధారపడటం మంచిది కాదని గ్రహిస్తారు. మీరు మంచి దారిలో వెళ్తుంటే స్నేహితులు ప్రక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తారు. దైవానుగ్రహం వల్ల నష్టపోకుండా బయటపడతారు. రహస్య సమాలోచనలు, రహస్య ప్రయాణాలు లాభిస్తాయి. ఇతర భాషలో ప్రావీణ్యం కొరకు కష్టపడతారు. మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆకర్షితులు అవుతారు. పూర్వీకులు (లేక) పెద్దలు వ్రాసిన డాక్యుమెంట్స్‌లో కొన్ని లోపాలు ఉంటాయి. ఈ లోపాల కారణం వల్ల మీరు లేక మీ జీవితభాగస్వామి నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఐకమత్యంలో ఆర్థికపరిస్థితి సాధిస్తారు. మొండికి పడిన శుభకార్యాలు ఓ దారికి వస్తాయి. బాధ్యతలు నెరవేర్చడానికి అధిక ప్రాధాన్యత ఇస్తారు. దీపారాధన చేసే కుందిలో రెండు చుక్కలు పరిమళగంధం వేసి దీపారాధన చేయండి. ఆత్మీయులతో విడిపోవడం కన్నా కలిసి వుండటం మంచిదని గ్రహించండి. క్రూర మనస్తత్వం కలిగిన వ్యక్తులతో కొంతకాలం సహజీవనం చేయవలసి వస్తుంది. సుందరమైన, రమ్యమైన ప్రదేశాలను సందర్శిస్తారు. వంశాభివృద్ధి జరుగుతుంది. మీ పేరు మీద చేసే వ్యాపారాలు లాభిస్తాయి. పెద్దల ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. దీని గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. విదేశాల నుంచి వచ్చే లేఖలు అనుకూలంగా ఉంటాయి. ఉత్సాహం కలిగిస్తాయి. మీ కష్టానికి దైవానుగ్రహం కూడా తోడై జీవితాశయం సాధిస్తారు. పరీక్షలలో ఉత్తీర్ణులవుతారు. ఉద్యోగం సంపాదించుకుంటారు. సంగీతం, సాహిత్యం మొదలైన రంగాలలో కీర్తిప్రతిష్ఠలు అవార్డులు లభిస్తాయి. జీవితంలో కొత్త వ్యక్తుల ప్రవేశం అనేక మలుపులకు దారితీస్తుంది. దూరప్రాంతాలలో చదువుకోవాలన్న మీ ఆశ నెరవేరుతుంది. జీవితభాగస్వామి (లేక) ఆత్మీయులతో భేదాభిప్రాయాలు రావచ్చు.

నిర్మొహమాటంగా మీ మనస్సులో ఉన్న మాటను తెలియజేసి చాలామందికి విరోధులవుతారు. ఏ దేవుడికైనా, దేవతకైనా పూజ చేసేటప్పుడు అభిషేకంలో మహాతీర్థం పొడిని ఉపయోగించండి. వ్యాపారం మీ అంచనాలను మించి ఎదుగుతుంది. లాభాలు బాగుంటాయి. విద్యాసంబంధమైన విషయాలు, విదేశీయాన సంబంధమైన విషయాలు సానుకూలపడతాయి. గ్రీన్‌కార్డు కోసం ప్రయత్నం చేస్తున్న వారికి ఈ సంవత్సరం గ్రీన్‌కార్డు లభిస్తుంది. ఐ.ఐ.టి, మెడిసిన్, సాంకేతికరంగం, సివిల్ సర్వీస్‌లు, గ్రూప్ సర్వీస్‌లు మొదలైనవి మీకు అనుకూలిస్తాయి. ప్రతివిషయంలోను బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తారు. సెల్ఫ్‌డ్రైవింగ్, స్విమ్మింగ్, జ్యోతిష్యం పట్ల ఆసక్తి పెరుగుతుంది. నేర్చుకునే ప్రయత్నాలు చేస్తారు. విదేశాలలో ఉద్యోగ ప్రయత్నాలు వస్తాయి. ఉద్యోగం చేస్తారు. అయితే మానసిక సంతృప్తి ఉండదు. సంతానపరమైన పురోగతి సంతృప్తికరంగా వుంటుంది. అయితే వాళ్ళ అలవాట్ల గురించి, క్రమశిక్షణ గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం. మ్యారేజ్ బ్యూరోలు నడిపే వారికి కాలం అనుకూలంగా వుంది. పునర్వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇంట్లోనూ, వ్యాపార ప్రదేశాలలోనూ అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. గైనిక్‌కి సంబంధించిన ఆరోగ్య సమస్యలు కొద్దికాలం ఇబ్బంది పెడతాయి. చిట్టీల వల్ల, ఫైనాన్స్ వ్యాపారాల వల్ల నష్టపోతారు. కళా, సాహిత్య రంగాలలో మంచిగా రాణిస్తారు. అవార్డులు, రివార్డులు వస్తాయి. విలువైన బహుమతులు లభిస్తాయి. అనుకూలమైన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటారు. ప్రతిష్ఠాత్మకమైన చదువులు చదువుకోవడానికి ఎంపికవుతారు. మంచి ఉద్యోగం లభిస్తుంది. స్వయం సంపాదన ప్రారంభమవుతుంది. కొన్ని సందర్భాలలో గతాన్ని మరిచి మాట్లాడడం వలన విమర్శలకు గురవుతారు. భార్యాభర్తల మధ్య స్నేహపూరిత వాతావరణం, అభిమాన ఆప్యాయలతో కూడిన వాతావరణం ఉంటుంది. (ఇది కొంతమంది విషయంలో మాత్రమే). ఆర్థిక విషయాలు చాలా బాగున్నాయి. పెద్ద ఆశీస్సులే కాకుండా మంచి సలహాలు, సంప్రదింపులు, ఆర్థిక ప్రయోజనాలు మీ జీవితానికి ఉపయోగపడే విషయాలు అన్ని లభిస్తాయి. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు. అష్టమూలికా తైలంతో, లక్ష్మీతామరవత్తులతో దీపారాధన చేయటం వలన లక్ష్మీకటాక్షం కలుగుతుంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, సామాజిక కార్యక్రమాలకు, సేవా కార్యక్రమాలకు విరాళాలు ఎక్కువగా ఇస్తారు. మిమ్మల్ని నమ్ముకున్న వారికి న్యాయం చేస్తారు. వాళ్ళు ఎలాంటి చిక్కుల్లో ఉన్నా మీ పలుకుబడిని విష్ణుచక్రంలాగా అడ్డువేస్తారు. బంధువర్గం, కుటుంబ స్నేహితులు పిల్లలకు లేనిపోనివి నూరిపోయటం మీకెంతో చికాకు కలిగిస్తుంది. ఒకప్పుడు మిమ్మల్ని కించపరిచిన వాళ్ళు మీ సహాయం అర్థించే పరిస్థితి వస్తుంది. ప్రతీకార చర్యలు చేయకుండా అందరిని కలుపుకొని పోయి, మీ వ్యక్తిత్వాన్ని మంచిగా నిరూపించుకుంటారు. విద్యార్థినీవిద్యార్థులు జ్ఞానచూర్ణాన్ని సేవించడం, సరస్వతీ తిలకాన్ని నుదుటన ధరించడం, మేధాదక్షిణామూర్తి రూపును మెడలో ధరించడం వలన మంచి ఫలితాలు పొందగలుగుతారు. ప్రజాస్వామ్య బద్ధంగా లభించిన పదవి సంతోషం కలిగించదు. పిల్లల చదువు కోసం అధికంగా ఖర్చుచేస్తారు. యోగా మెడిటేషన్, ప్రకృతి వైద్యాల వల్ల అనుకున్న ఫలితాలు వస్తాయి. అలంకార సంబంధమైన వ్యాపారాలు, పరిశోధనలు లాభిస్తాయి. మరో గృహయోగం ఏర్పడుతుంది.కొద్దిపాటి విలువైన స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. ఉద్యోగం మారాలని నిర్ణయించుకుంటారు. మీ అభిప్రాయానికి విలువలేని చోట పనిచేయడం అనవసరమని

భావిస్తారు. ఐశ్వర్యనాగినిని ఉపయోగించడం వలన లక్ష్మీదేవి అనుగ్రహం, లక్ష్మీకటాక్షం కలుగుతుంది. ఎగ్జిక్యూటివ్ పోస్టుల్లో ఉన్నవారికి, అడ్మినిస్ట్రేషన్ పోస్టులో ఉన్నవారికి, జ్యూడిషియల్ ఆఫీసర్లకు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. కుటుంబ విషయాలు అంతగా పట్టించుకోలేరు. ఆత్మీయుల ముసుగులో ఉన్న వ్యక్తుల నిజస్వరూపం ఆలస్యంగా తెలుసుకుంటారు. మీపై వచ్చిన నిందారోపణలు నిజం కాదని నిరూపించుకో గలుగుతారు. దొంగ స్వామీజీలు, దొంగ బాబాలు, దొంగ గురువులు ఇలాంటి వాళ్ళను నమ్మి మోసపోతారు. విలువైన వస్తువుల భద్రతా విషయంలో జాగ్రత్త వహించండి. కుటుంబానికి బరువు కాకూడదని మీరు కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారు. అయితే వాటిని సమర్థించే వారు కరువు అవుతారు. సంతానం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన పరిస్థితులు ఎదురవుతాయి. సంతాన పురోగతి గురించి కొంత ఆందోళన చెందవలసి వస్తుంది. తల్లిదండ్రులు, బంధువుల పెద్దలతో విభేదాలు వచ్చే పరిస్థితులు సంభవం. ఆకస్మికంగా శుభకార్యాలు నిశ్చయమవుతాయి. స్వీయ సంపాదనతో స్థిరాస్తి కొనుగోలు చేస్తారు. కండరాలు, ఎముకలకు సంబంధించిన అనారోగ్యం బాధిస్తుంది. మొత్తం మీద ఈ సంవత్సరం బాగుంటుంది.

**శ్రీమతి ములుగు శివజ్యోతి గారిని కలిసి మీ జాతకంలో ఉన్న విశేషాలను, దోషాలను తెలుసుకోండి.**
**నేరుగా కలవలేని వారు ఫోన్ ద్వారా సంప్రదించండి - 8466932224, 8466932225**

## మహాతీర్థం పొడి

ఏ దేవుడికైనా, ఏ దేవతకైనా పూజ చేసేటప్పుడు మహాతీర్థం పొడి కొద్దిగా ఉపయోగించాలి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహా తీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వన మూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితోచేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. ఇంతవరకు పూజా ద్రవ్యాలతో ఈ రకమైన తీర్థం రాలేదు. ప్రజలకు సౌలభ్యంగా ఉండడానికి పురాతన గ్రంథాలు పరిశీలించి ఇది తయారు చేయడమైనది. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. ఇష్టదేవతా అనుగ్రహం కలుగుతుంది.

## రాహుకేతుగ్రహ దోషపరిహార కంకణం / రూపు

ఎనిమిది దిక్కుల నుండి వచ్చే నరఘోషను నివారించి, ఆర్థిక, ఉద్యోగ, ఆరోగ్య విషయాలలో మేలు కలుగజేస్తుంది. అన్యోన్య దాంపత్యంతో కూడిన సుఖసంతోషాలను ఈ కంకణం ద్వారా సంప్రాప్తమవుతాయి. సమస్తమైనటువంటి సవ్య, అపసవ్య కాలసర్పదోషములు అనువంశిక సర్పదోషము, మొత్తం 12 రకాల కాలసర్పదోషాల నుండి నుండి విముక్తి కావటం జరుగుతుంది. విద్యా విదేశీసంబంధమైన వ్యవహారాలలో, వైద్యవిద్య, సాంకేతిక విద్యలో మీకు ఎదురయ్యే ఆటంకాలను తొలిగించి విజయవంతమైన బాటలో నడిపిస్తుంది. ఇది ధరించిన ప్రతి ఒక్కరిని ఇది మహాకవచం లాగా కాపాడుతుంది. ఇది ధరించడం చాలామంచిది. వివరాలకు సంప్రదించండి – **8466932224, 8466932225**

## మా వద్ద లభించు వివిధ రకాల యంత్రాలు

- ❖ స్వర్ణాకర్షణ భైరవ యంత్రం
- ❖ కుబేర యంత్రం
- ❖ శ్రీ లక్ష్మీ కుబేర యంత్రం
- ❖ శ్రీ ధన్వంతరి యంత్రం
- ❖ నరఘోష యంత్రం
- ❖ జనాకర్షణ యంత్రం
- ❖ మత్స్య యంత్రం
- ❖ భూతప్రేత నివారణా యంత్రం
- ❖ సర్పదోష నివారణా యంత్రం
- ❖ లక్ష్మీ గణపతి యంత్రం
- ❖ ధనాకర్షణ యంత్రం
- ❖ అష్టలక్ష్మీ యంత్రం
- ❖ సుదర్శన యంత్రం
- ❖ వాస్తు యంత్రం
- ❖ గణపతి యంత్రం
- ❖ శ్రీ కనుదిష్టి వినాశక వినాయక మూల యంత్రం

**వివరాలకు - 8466932224, 8466932225**

## లక్ష్మీ ప్రమిదలు

మామూలు ప్రమిదలతో చేసిన దీపారాధన కన్నా లక్ష్మీప్రమిదలతో దీపారాధన చేస్తే లక్షరెట్లు ఎక్కువ ఫలితం ఉంటుంది. ఈ ప్రమిదలను ఒక్క నిమిషం నీళ్ళలో ముంచి తియ్యాలి. తరువాత నూనె పోసి దీపం వెలిగించాలి.

## లక్ష్మీ కటాక్షం

లక్ష్మీకటాక్షం ఒక విశిష్ఠమైన దేవతా వృక్షాల హోమభస్మం. అష్టలక్ష్మీ ఆవాహన చేసి పవిత్రమైన సమిదలతో స్వాతి నక్షత్రం రోజున హోమం చేస్తారు. ఆ హోమ భస్మంలో కొన్ని విశిష్ఠమైన ఆకర్షణీయమైన లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందే మూలికల భస్మాన్ని కలుపుతారు. లక్ష్మీకటాక్షం ముఖానికి రాసుకోవాలి. మామూలు పౌడర్ వాడుకున్నట్లుగా వాడుకోవచ్చు. దీనిని వాడటం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుంది.

## త్రిశూల్

మీకు, మీ కుటుంబ సభ్యులకు దగ్గరివరకు వచ్చిన సంబంధాలు, అవకాశాలు దూరంగా పోతున్నాయా ? నరఘోష, బంధుఘోష అధికంగా ఉందా ? ఉద్యోగంలో శాంతి లేదా ? పిల్లల అలవాట్లు బాగాలేవా ? అనారోగ్యం ప్రతినెలా ఇంట్లో ఎవరో ఒకరికి, డబ్బునష్టం వంటి సమస్యలకు త్రిశూల్‌ని ఉపయోగించడం వలన ఆ సమస్యల నుండి బయటపడతారు. ఇది విజయప్రాప్తికి కారణమవుతుంది.